
# భూదిగంత
# ప్రభుని సాక్షులు

సేకరణ : శ్రీమతి గ్రేస్ విజయ



*In Loving Memory of*

**David Ravi Tsappidi**

# క్రీస్తు మహిమ మహాత్యాలను సాహిత్యరూపంలో చాటి సాక్షమిచ్చిన పురుషోత్తముడు

**పురుషోత్తము చౌదరిగారు**

తెలుగు ప్రజలు తెలియని వ్యక్తిని కనలేరు. గొప్ప ప్రతిభ గడించిన పురుషోత్తమ చౌదరి గారి పాటలు పాడని నోరు లేదు. ఆంధ్రక్రైస్తవ పుస్తకములో అత్యంత మధురమైన కవిత్వముతో గంభీర రాగతాళములు మేళవించిన పాటలు రెండు శతాబ్దాలుగా సుపరిచితమైన గానాలు ప్రాముఖ్యత గడించాయి. వీరి చరిత్ర తెలుసని చెప్పగలరు గాని ప్రతి తరంలో వీరి జీవిత గాథను గుండెల్లో ప్రతిధ్వనించేలా జ్ఞాపకముండదలచి యీ సాహసం చేస్తూ వీరి చరిత్రను నా పుస్తకంలో నింపుట గొప్ప ధన్యతగా భావిస్తూ వారి పాదాలవద్ద ఒక పుష్పగుత్తిగా సమర్పిస్తూ వారి కృషికి అభినందన వందన సమర్పణగా సమర్పించే యీ క్లుప్తజీవిత గాథ ఆత్మీయ ఉజ్జీవాన్ని రగిలిస్తుంది. పురుషోత్తమ చౌదరి గారి జీవిత గాథ భారత దేశములో ఒరిస్సా రాష్ట్రము గంజాము జిల్లా మదనాపురము నందు, నిష్టగల బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. చౌదరి అనగానే కమ్మవారని తలస్తారు గాని అది బిరుదు మాత్రమే వీరు సెప్టెంబరు 5వ తేదీ 1803 వ తేదీ జన్మించారు. నేడు ఉపాధ్యాయుల దినోత్సవముగా కొనియాడే మంచిరోజు జన్మించారు. వీరి పూర్వీకులు గొప్ప పేరున్న పర్లాకి మిడి ఆస్థానకవులు. పౌరాణికులు. ఉత్కళ సంస్కృతాంధ్రభాషలలో ప్రవీణులు. పురుషోత్తమ చౌదరి గొప్ప పండితుడు. సంస్కృతాంధ్ర భాషలలో మృదుమధురశైలిలో కవిత్వము వ్రాయగల సమర్ధులు. వీరు పద్నాలుగు పరగణాల మీద అధికారిగా నుండేవారు. యుద్ధ నీతి తెలిసిన వారిని చౌదరి అనే బిరుదుతో రాజులు గతంతో సత్కరించేవారు.

**బాల్య జీవితము :-**

వీరి తండ్రిపేరు కూర్మనాథచౌదరి, తల్లి పేరు సుభద్రా దేవి చౌధురాణి. వీరికి వీరి ఆచారప్రకారము 10వయేట ఉపనయనము జరిగినది. జంధ్యము అనే కార్యక్రమ మంటారు. వీరు చాల జ్ఞానము గలవారై చిన్నప్పటి నుండి ఏక సంధాగ్రాహి సహజ పాండిత్యము తండ్రిగారి పెంపకములో అబ్బింది. పదిహేను సంవత్సరాలలో పురాణ కాలక్షేపము చేయుటలో శిక్షణ పొందారు. వైష్ణవ సాంప్రదాయాలు పాటిస్తూ బాల్యములో భుజాలమీద శంఖు చక్రాంకితులు వేయించుకున్నారు.

**వివాహము - ప్రతిభా జీవితము :-**

వీరికి రాధామణి దేవితో వివాహమయింది. ఆమె వయస్సు తొమ్మిదేండ్లు మాత్రమె. పరుషోత్తముగారి వయస్సు యిరవై సంవత్సరాలు. అప్పుడే తండ్రిని కోల్పోయాడు. తల్లి సుభద్రాదేవి చాలా గారాబంగా పెంచారు. ఆ రోజుల్లో కవితలు రచించుటకు ఆరంభించారు. కవిత వ్రాయు ప్రతిభకల్గి భావము గల వుత్పత్తులతో రాణించగా కాశీపంపి చదివించదలచారు గాని అవకాశం రాలేదు. శృంగార కావ్యాలు అధ్యయనం చేయుచూ వేదాంత గ్రంధాలు చదవాలని ఆశించాడు. యోగ శాస్త్రము చదివాడు. సాంఖ్యయోగం చదివాడు. ఒరియా భాషలో ఉన్న ప్రేమ భక్తి పంచామృతం క్షుణ్ణంగా చదివేశాడు. గురు శుశ్రూష లేని విద్య వుపయోగం లేనిదని మంచి గురువు కోసం అన్వేషణ ఆరంభించారు. వేదాంతభావాలు నిలిచి అవే మాట్లాడుట గమనించి పిచ్చిపట్టిందని అవమానకరంగా మాట్లాడే వారు, కానీ మౌనం పాటించేవారు చివరకు సన్యసించుటకు సిద్ధపడ్డారు. యోగాభ్యాసం చూస్తూ కొండల్లో కోనల్లో తిరిగేవారు. పాపవిమోచన కావాలనిపించేది. చివరకు ఏడుగురు మయా గురువులు తటస్థపడగా కొన్ని సిద్ధాంతాలు నేర్చుకున్నారు. పూజలకు అసహ్యపదార్థాలు తినిపించేవారు. జీవకారుణ్యం, అహింస మొదలగు ధర్మాలను అక్షరాలా పాటిస్తూ నిష్ఠాగరిష్టుడై కొంతకాలము గడిపాడు. గంజాయి సాధువులతో గడిపాడు. పతంజలియోగ సూత్రాలను అధ్యయనం చేసాడు. యవ్వన కాలమంతా విభిన్న సంఘటనలతో అన్వేషణతో ఆశాభంగాలతో గడిచింది.

**జీవితంలో క్రొత్త మార్గం చేరుట :-**

క్రైస్తవ బోధల్ని విస్తృతంగా ప్రచారం చేయుటకు క్రైస్తవ మిషనెరీలు విశేషాల నుండి వచ్చేవారు. ప్రముఖ సేవలందించి పేరు నిలిచిన విలియం కేరీ కలకత్తాలో అఖండిత దీక్షతో అవిరామంగా సేవ చేసిన రోజుల్లో క్రైస్తవ గురువులు వ్రాసిన కరపత్రికను పురుషోత్తం గారు చదివారు. యేసుక్రీస్తు అనే పేరున వింతైన వివరాలున్నాయి. దేవుడు ఒక్కడే అనియు, విగ్రహారాధన దేవునికి హేయమనియు, దేవునికి మనుష్యులకు మధ్యవర్తి యేసు క్రీస్తు ఒక్కడే అని వ్రాసి వుంది. పాపాల్ని పరిహరించగల్గినది యేసు క్రీస్తు మాత్రమే ననియు యేసు జీవిత వివరాలు మరణము, పునరుత్థానము గూర్చి ఆసక్తికాగా ఆలోచనలో లీనమయ్యారు. మరి ఎక్కువగా క్రీస్తును గూర్చి తెలిసికోవాలనే ఆశతో క్రైస్తవ గురువులను దర్శించి చర్చించాలని ఆశించారు. అతి తెలివిగల జ్ఞానార్జన తపన

గలవాడైనందున క్రైస్తవ సత్యాలను తెల్పు అనేక విషయాలను సేకరించుటలో విజేతగా నిలిచారు. సైతాను, దాని క్రియలు ఆధ్యాత్మిక రహస్యాలను తెలిసికుంటూ క్రైస్తవుల ప్రార్థనా విధానం ఆసక్తి కల్గించింది. గతంలో గాయిత్రి మంత్రాలను వల్లించడంనకు స్వస్థిచెప్పి ప్రార్థన చేయుటకు ఆకర్షితుడయ్యాడు. క్రైస్తవ్యంలోని ఆధ్యాత్మిక శైలి ఆయన మనస్సు ఆకట్టుకున్నది. సాహిత్యము, విద్యలయాల ద్వారా పరిచయం చేయాలనే ఆకాంక్షలో 1832 సంవత్సరములో పర్లాకిమిడిలో పాఠశాలను స్థాపించాడు. ఉపాధ్యాయునిగా నిలిచి ప్రభుప్రార్థన వల్లిస్తూ క్రైస్తవ సత్యాలను మననము చేసికుంటూ వుండేవాడు. క్రైస్తవమతం స్వదేశీ సంస్కృతిని సభ్యతను మలినము చేస్తున్నదనియు నిమ్నజాతీయుల మతమనియు అపోహలుండేవి. ఈ మతం స్వీకరిస్తే నోటితో ఉమ్మి వేసి గేలి చేస్తారని, మాంసాహారం తినిపిస్తారనే అపోహలు చెలరేగాయి.

**సత్యాన్వేషిగా గుర్తింపు, క్రైస్తవునిగా మారుట :-**

విదేశీ మిషనెరీగా వచ్చిన హిలెన్ నాటో అనే భక్తురాలు 1833 సంవత్సరములో పురుషోత్తముని కలిసికొను అవకాశం కల్గింది. వెంటనే ఆయనలో సత్యాన్వేషణకు అభినందించి, క్రైస్తవ మతము స్వీకరిస్తే ఎదుర్కొను కష్టనష్టాలు వివరించి విలువైన సత్యాలున్న పుస్తకాలు బహుకరించింది. లూకా సువార్త, మోక్షయాత్ర, హిందూమత దైవపరీక్షలో వివరాలన్నీ చదివి ఆనందించాడు, ఈ పుస్తకాలలో దాగిన సత్యాలలో పాపమనగా నేమి? పాపమునకు ఫలితమెట్టిది? పాపమునకు పరిహారమేమి? యేసుక్రీస్తు నరావాతారిగా తన రక్తము చిందించి ప్రాయశ్చిత్త బలియాయెనని ఆయన ద్వారా ప్రతి వారు మోక్షమున ప్రవేశించుటకు అవకాశమేర్పడినదని పుణ్యకార్యములు పాపమును రూపుమాపజాలదని స్పష్టంగా అర్థము కాగా మానసికంగా పరమానందంతో తన జీవితాశయము గ్రహించగల్గాడు. తాను పాపినని గుర్తించాడు. మారుమనస్సు అనగా పాపములకై పశ్చాత్తాపపడుట యని గ్రహించి క్షమాభిక్షకై క్రీస్తును కన్నీటితో చేరి బ్రతిమాలుకున్నారు. క్రీస్తు కృపాకటాక్షము వలన పాపభారమంతా తొలగిపోయింది. హృదయము శాంతితో ఆనందంతో పొంగిపొర్లింది.

**బాప్తీస్మము - సేవ :-**

క్రీస్తు శ్రమ పునరుత్థానశక్తితో ఏకీభవించుటకు బాప్తీస్మము అవసరత గ్రహించారు. 1833 అక్టోబరు 6వతేదీ కలుకపురి పట్టణమధ్యలో నున్న కోనేటిలో 1000 మంది

సమక్షములో నీటిబాప్తీస్మము ద్వారా నిజ క్రైస్తవుడయ్యారు. క్రీస్తు అనుచరుడనయ్యానని నా స్వకీయులంతా నాన్నెంతో బాధించారు. పలువురు దూషించారు. అనేకులు హింసించారు. క్రీస్తునాలో నిలిచి హింసకల్గును ధైర్యముగా నుండమన్న హెచ్చరికపాటించి నూతన ఆనందంతో సర్వకష్టనష్టాలను సహించడానికి శ్రమలలో సంతోషించుటకు నాలో నూతన పరిశుద్ధాత్మ వునికి సహకిరంచి ధైర్యపరిచింది. సహనాన్ని నేర్పింది. యెహోవ నా మొఱ్ఱనాలించెను అనే పాట అర్ధవంతము కాసాగింది. చౌదరి గారి ఆత్మ ఘనరక్షానగము ఎక్కినది. సత్ క్రైస్తవ గోష్టి లభించినది. బహు దేవతారాధన పూర్తిగా సమసిపోయింది. యోగమార్గాలన్నీ ఓటికుండలని జ్ఞానోదయమయింది. కులగోత్రాలు పోయాయి. సిలువవేయబడిన క్రీస్తు ఆరాధన దైవముగా స్థిరంగా నిలిచారు. స్వార్ధము నశించింది. యితరుల సంక్షేమము కాంక్షించే మనస్సు కల్గింది. అసత్య దేవుళ్ళను స్తుతించిన గతం నుండి పురుషోత్తముని కలం కూడా పరివర్తన చెంది క్రీస్తు మహిమను ఘనంగా ప్రచురించుపుణికిపుచ్చుకున్న సాహిత్యాన్ని వెలువరించింది.

**శ్రమల జీవనము :-**

పురుషోత్తము చౌదరికి వాక్యానుసారమైన శ్రమల దృక్పధము అలవడింది. అవమానాలు బహుమానాలుగా మారాయి. శ్రమలు కష్టనష్టాలు బాధలు ఆధ్యాత్మిక పరిశ్రమలయ్యాయి. దూషణములు మణి భూషణములుగా, ఇతరుల దుర్భాషలన్నీ చందన సుగంధీలుగా, నంద దూషనలు ఆభరణాలుగా మారాయి. "సువార్తను బట్టి నన్ను బాధిస్తే అది నాకు తైలాభిషేకమేనని" అనేవారు. నాలో నున్న క్రీస్తు ఉనికిని, ఆయనపట్ల నాకుగల భక్తి, ప్రేమాభిమానాలను నా నుండి తొలగించడం ఎవరి తరము కాదు" అంటూ అపోస్తలుడైన పౌలువలె పలికేవారు బరంపురంలో ఆయన క్రైస్తవ మిషనెరీవలె ఘనమైన సేవలు చేసారు. బాలాజీ భక్తుడు ఆయనకు చేదోడుగా నిలిచాడు. సేవారంగంలో ఎన్నో వ్యతిరేఖతలనెదుర్కున్నారు. 1838 సంవత్సరము ఏప్రిల్ 1వ తేదీ బరంపురంలో ప్రధమ బాప్తిస్టు సంఘమేర్పడినది. ప్రప్రధమంగా ప్రపుల్లకుమారి అనే హిందు వితంతువు మరి ఆరుగురు శ్రోతియ బ్రాహ్మణులు ప్రభువును స్వీయ రక్షకునిగా స్వీకరించి, బాప్తీస్మము ద్వారా సంఘమున చేరారు. ఒక మిషనెరీ బహుకరించిన గుఱ్ఱము సహాయంతో అశ్వీక సువార్తికుడయ్యారు. చౌదరిగారి సంతానము డేవిడ్ చౌదరి, మేరీ సుందరి, మార్త మనోరమ, హెలెన్, హేమాంగిని.

చౌదరి గారి ప్రసంగాలు సుమధురసుభాషితాలు. మంచి వాగ్ధాటి గల్గిన బోధకునిగా ప్రశంసలనందుకున్నారు. తన స్వకీయుల రక్షణకై భారంతో ప్రార్థించేవారు నాగావళీ నదీతీరాన ఇసుక తిన్నెలపై మోకరించి ఎంతో సమయము ప్రార్థనలో ఏకాంతంగా ఆత్మల భారంతో కన్నీరు కార్చేవారు. ఆయన అన్నగారైన జగన్నాధంగార్ని దర్శిస్తూ సువార్త తెలిపి క్రైస్తవునిగా మార్చాలని తీవ్రప్రయత్నం చేసారు.

1850 వ సంవత్సరములో డిసెంబరు 31వ తేదీ సామ్యేలు అనేకుమారుని ప్రసవదినాల్లో బార్య రాధామణి మరణించింది. అప్పటికి చౌదరి గారి వయస్సు 47 సంవత్సరములు 1851 వ సంవత్సరములో విశాఖపట్నం చేరారు. చౌదరిగారు వారి సంతానము ఇంగ్లీషు నేర్చుకోవాలని ఆశించి జూన్‌హేగారి మిషనెరీ స్కూలులో చేర్పించారు. మహారాజాగోడే గజపతిరావుగారి పిల్లలతో కలిసి వారి బిడ్డలు చదువు నభ్యసించారు. గజపతి రావు గార్కి సువార్త బోధించేవారు వీరి సువార్త కృషి ఫలితంగా నర్సీపట్నంలో 1861 ప్రాంతాలలో ఉజ్జీవంతో కూడిన సంఘము ఏర్పడింది. వేదాంతులెందరో పురుషోత్తముని కలుసుకొని సువార్తను శిరసావహించారు. కొందరు ముస్లిములు కూడా వీరి సువార్త విన్నారు. ఆసక్తి కనపరిచారు. ధైర్యంగా వీధులలో ప్రసంగాలు చేస్తుండగా త్రాగుబోతులు రౌడీలు ఆయనకు ఎదురు తిరిగారు ప్రభువే దౌర్జన్యపరుల బారినుండి కాపాడారు. చౌదరిగారు ఎన్నో విలువైన భావాలతో పుస్తకాలు పాటలు వ్రాసారు. వీటిని కులీన బ్రాహ్మణ స్త్రీ పురుషులు చదివేవారు. సరసాపురములో జమా బందీ సమయంలో వీరి పుస్తకాలు ప్రసంగాలు ఎందరో చదివారు. గ్రామ కరణాలు, మునసుబులు ప్రభావితులయ్యారు. ఆ రోజుల్లో తునిరాజుగారు గొప్ప పలుకుబడిగలవ్యక్తి. ఆయన సిబ్బందితో వచ్చి పురుషోత్తమునితో యిష్టతతో మాట్లాడేవారు. విశాఖపట్నం పరిసరాలలో అనేకులు వీరి పరిచర్యను ప్రతిభను గుర్తించి ప్రశసించేవారు. మూడు దశాబ్ధాలుగా తన సన్నిహిత బంధువుల కొరకు రక్షనార్ధమై నిర్విరామ కృషిచేసారు. చాలామంది బంధువులు రహస్య విశ్వాసులుగా నుండి పురుషోత్తం గారికి ఉత్తరాలు వ్రాసేవారు. 1862లో అప్పలనరసింహ చౌదరిగారి పినతండ్రిగా చౌదరిగారు సువార్త నందించగా రక్షింపబడగా చాలా ఆనందించారు. సువార్త విత్తనము ఫలించిందని దేవుని స్తుతించారు. 67 సంవత్సరాలవయస్సు వచ్చేవరకు ప్రతి జీవికి ముక్తి ప్రధాత యేసే అని ఘంటా కంఠంతో ప్రకటించిన విశ్వాసవీరుడు. స్టీమరులో ప్రయాణించి భద్రకోటి ప్రాంతాలలో సువార్త బోధించిన

బోధకొత్తముడు విశ్రాంతి ఎరుగని కృషి చేసారు. వీరి రచనలలో వేదాంత పరమైన పదజాలం హెచ్చుగా కన్పిస్తుంది. హిందువులకు వారి పద్ధతిలో అర్థమయ్యేరీతిగా రచించారు. "యేసు సచ్చిదానందుడు. సువార్తలు నాలుగు చతురార్థ సంగ్రహములన్నారు. క్రొత్తనిబంధనలోనుండి ఎన్నో ప్రసంగాలు చేసారు. రెండవ రాకడ గూర్చి హెచ్చరించు బోధలు రచనలు కొనసాగించారు. ప్రార్థన యోధుడై, ప్రసంగం మద్యలో శ్రావ్యంగా పాటలు పడేవారు.

నిరాశకు దూరంగా నిలిచి శోకంలో దుఃఖితులను ఓదార్చి దైవవాక్యంలో ఆదరణ వాక్యాలను ఎత్తి వాగ్దానాలను ఆశ్రయించమని ధైర్యపరిచేవారు.

కష్టాలు జీవిత సముద్రంలో అలలవంటివి. వరిగితే మన మీదుగా పోతాయి. మనకు కీడు చేయవు. వృద్ధాప్యంలో కవితలు చెప్పేవారు. "సుందరమగురని చందమున నా ముందరనడువని"

ఆదియు మద్యము అంతము లేనిపునాదులు గల నీ సౌధము చేర్చుము. అని ప్రాధేయపడేవారు. పంచేద్రియములను సంభోధిస్తూ కవిత పాటలువ్రాసారు. చాలా జనాదరణ పొందిన వీరిగానాలు అద్భుత ప్రశంశలతో గుర్తింపు పొంది అన్ని ప్రాంతాల్లో వీరి కీర్తి వ్యాపించింది. జీవిత చరమదశలో పురుషోత్తముని కవితాత్మ సంపూర్ణ పరిపక్వత నొందినది చివరకు 1980 సం. ఆగష్టు 23వ తేదీ పురుషోత్తమ కవి తన జీవితాన్ని అర్థవంతంగా ప్రశాంతంగా తృప్తిగా ముగించి ప్రభువు ధ్యానంతో ప్రభువునందు నిద్రించారు. వారి వయస్సు 87 సంవత్సరములు. ఈ కవి పరలోక వైభవాన్ని తన కీర్తనలో వర్ణించి గానం చేసారు. కటక్ పట్టణంలో బాప్టిస్టు సంఘమునకు చెందిన సమాధుల తోటలో పాతిపెట్టారు. ఆయన వ్యక్తిత్వంలో దేవుడిచ్చిన తలాంతులు సంఘసంక్షేమాభివృద్ధికి ఎంతో దోహదమై పరిచర్య ధర్మంతో అనేకులకు ఆత్మీయ ఉజ్జీవాన్ని అందజేసారు. వీరి కవితచందోబద్ధమైనది. ప్రాచీన కవితా సాంప్రదాయాలను ఆయన గౌరవించారు. వీరి గద్యపద్య కవిత్వం, గేయరచన బైబిలు బావగంభీర్యాన్ని వెల్లడిచేసాయి. వీరి గేయాలు సంఘూరాధనలో భాగమయ్యాయి.

# పాపిని శిక్షించే దేవుడు - పాపిని రక్షించే దేవుడు

**డాక్టరు ఎన్.పాల్.వి. గుప్తా**

**మత్తయి 5:10**

**"నీతి నిమిత్తము హింసించడు వారు ధన్యులు. పరలోకరాజ్యము వారిది"**

**పరిచయము - బాల్యము :-**

నేను భారత దేశంలో హిందువుగా జన్మించాను. బాల్యం నుండి మత సాంప్రదాయములో నిష్ఠగా భక్తి గౌరవముతో పెరిగాను. ప్రతిదినము బగవద్గీత చదివేవాడిని. మతభక్తితో నిండిన జీవితము గడిపాను. నా విద్యాభ్యాసమునకై మేమున్న ప్రాంతంవదలి పెద్ద పట్టణము చేరాను. తల్లిదండ్రుల దృష్టికి దూరమై, నా స్వేచ్ఛను ఉ పయోగిస్తూ చెడ్డ అలవాట్లకు లోనయ్యాను. ఎవరో స్నేహితులు నా దుష్ట వ్యర్థ జీవితం గూర్చి మా నాన్నగారికి తెలుపగా వెంటనే యింటికి రమ్మని తెల్పారు. చదువుకన్నా గుణము మిన్న అని చెప్పి చదువు కొరకా ప్రాంతం తిరిగి పంపలేదు. యింటిలో నున్ననూ నా దురభ్యాసాలను పూర్తిగా మానుకోలేకపోయాను తల్లిదండ్రులు తమ బిడ్డల నడవడిని గమనించి సరియైన హెచ్చరికలతో సరిచేయు బాధ్యత కల్గియుంటారు కదా! "బాబూ, నీవు చాలా దుష్ట జీవితమునకు అలవాటయిపోయినట్లుగా గుర్తించాను. నీవు నీ దురలవాట్లు మాని చక్కగా జీవించకపోతే నాశనమయి పోతావు. దేవుడు నిన్ను క్షమించడు. నరకాగ్నికి గురిచేస్తాడు. జాగ్రత్త "మానాన్న హెచ్చరికలు నాలో కలవరాన్ని కల్గించాయి. నా మనస్సులో అశాంతి చెలరేగింది. ఎన్నో ప్రశ్నలు నన్నావరించాయి.

1. నాకు మనశ్శాంతి ఎలా కలుగుతుంది?
2. నాకు శాంతినిచ్చే వారెవరైనా వున్నారా?
3. నన్ను యీ బలహీనపరచు పాపములనుండి ఎవరు విడిపించగలరు?

నా బాల్యంలో హిందూ గురువులు మా యిల్లు దర్శించేవారు. నన్ను చూచి ఒక సారి "అబ్బాయి, నీకు మనశ్శాంతి కలగాలంటే ధర్మగ్రంధాలయిన భగవద్గీత చదువు కో" అని ఉపదేశము చెప్పారు. ఆనాటినుడి చదువుట కారంభించాను. భగవద్గీత శ్రద్ధగా చదువుట కారంభించాను. దానిలో శ్రీకృష్ణుడు చెప్పిన మాట నా దృష్టిని

ఆకర్షించింది. "దుష్టశిక్షణ, శిష్టరక్షణకై నేనువచ్చాను." యీ మాటలు కృంగదీసాయి ఈ తలంపులతో నున్న సమయములో మా యింటి వెలుపల ఎవరో మాట్లాడిన మాటలు నా చెవులను తాకాయి. "చెవులుగలవాడు వినును గాక"

మత్తయి 11:16. "మీ చెవులు వినుచున్నవి గనుక అవి ధన్యములైనవి" ఆ క్షణంలో నాకు వినగల మనస్సు కల్గించిన నా ప్రభువునకు కృతజ్ఞత చెల్లిస్తాను.

"పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మదగినదియు పూర్ణ అంగీకారమునకు యోగ్యమైనదిగా నున్నది" ఆరోజుల్లో క్రీస్తు అనుచరుపట్ల చిన్న చూపుండేది ఈ క్రీస్తు, ఆయన బోదనలు నిమ్నజాతులవారికేనన్ను అంతరంగంలో బలంగా ఉండేది. కానీ పరిశుద్ధాత్మ ప్రేరణ నాలో కార్యము నారంభించి ఆలోచన కల్గించింది. నా మనస్సులో ఆలోచనల నెరిగిన దేవుడు నా అంతరాత్మతో మాట్లాడుట కారంభించారు" నీవు రక్షణపొందాలని కోరుచున్నావు కదా! నిన్ను రక్షించే రక్షకుని తిరస్కరించుచున్నావెందుకు? యేసుప్రభువు పాపులను రక్షించుటకు ఈలోకానికి వచ్చాడని విన్నావు కద! ఆయనను అంగీకరించి ఆయనను గూర్చి మరెక్కువగా తెలిసికొనుటకు నీవెందుకు ప్రయత్నించవు? యీ వవరాలన్నీ నాకు వివేకాన్ని కల్గించాయి. క్రీస్తును గూర్చి మరింతగా తెలిసికొనుటకు బైబీలు చదువుట అత్యవసరమని భావించాను నా స్నేహితుని సహాయముతో బైబీలు గ్రంధాన్ని పొందాను. క్రొత్తనిబంధన చదువుట ప్రారంభించగా మత్తయి సువార్తలో కొండమీద ప్రసంగసారాంశము నన్ను అత్యధికంగా ఆకర్శించింది. అష్టధన్యతలు అమృతవాక్కులుగా నా హృదయంలో నిలిచిపోయాయి ఉప్పు వెలుగుగా జీవించాలన్న సత్యం గొప్పది.

మత్తయి 11:28. "ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి. నేను మీకు విశ్రాంతిని కలుగజేతును! యీ మాటలు చాలా స్పష్టంగా నా హృదయాన్ని హత్తుకున్నాయి. నా హృదయము పాపభారంతో వేదనతో బరువెక్కింది. ప్రసయాసలో నున్నాను. రమ్మని పిలిచే ఆహ్వానము అందుకున్నాను. నిస్సారమైన నా వ్యర్ధ జీవితానికి అర్ధం కావాలన్న ఆశకల్గింది. తపనతో శ్రద్దతో క్రొత్తనిబంధన సారాంశం గ్రహించగల్గాను. యేసుక్రీస్తు సుబోధలు మరణము, పునరుత్థానము, ఆసక్తితో గొప్ప అద్భుతమైన మార్పుపొందు జీవితాల గూర్చి

తెలిసికోగల్గాను. నా పాప జీవితాన్ని క్రీస్తు పాదాలవద్ద వుంచి నన్ను స్వీకరించమని బ్రతిమిలాడాను. నాలో వింతమార్పు కల్గింది. హిమముకంటె తెల్లగా కడుగు క్రీస్తు రక్తము ద్వారా రక్షనానుభవం పొంది గొప్ప శాంతిని ఆనందం పొందాను హల్లెలూయ.

**క్రీస్తును నమ్మినందుకై శ్రమలు :-**

నా స్వకీయులు, సన్నిహితులే కాక నా తల్లిదండ్రులు వారు ద్వేషించే క్రీస్తు మతాన్ని నేను స్వీకరించినందున నన్ను అసహ్యంతో తూలనాడారు. ముఖాన ఉమ్మివేసారు. హింసించారు, యివన్నీ క్రీస్తు సిలువలో అనుభవించింది. నా రక్షణ కొరకే గనుక మౌనంగా భరించాను.

జనులు మిమ్ములను నిందించి హింసించి మీ మీద చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు. సంతోషించి ఆనందించండి అని క్రీస్తు మాటలు నాకెంతో ధైర్యం ఆదరణ కల్గించాయి. నేను నమ్మిన నా ప్రభువే నన్ను సంరక్షించారు. నా పాపం ద్వారా నేను పోగొట్టుకున్న శాంతిని, ఆనందాన్ని నిత్యజీవాన్ని నాకు తిరిగి ప్రసాదించారు. నేను పూర్తిగా పాతనిబంధనను తెలిసికొనుట కారంభించాను మోషే జీవితం, దేవుని ఉనికి దేవుని ప్రసన్నత గ్రహించాను. పది ఆజ్ఞల సారాంశాన్ని నమ్మాను. పది ఆజ్ఞలలో ప్రధమ ఆజ్ఞ బహుభయంకర సత్యాన్ని బోధిస్తుంది. “నేను తప్ప వేరొక దేవుడు నీకుండకూడదు. పైన ఆకాశమందే గానీ క్రింద భూమియందేగాని భూమిక్రింద నీళ్ళయందే గాని యుండుదేని రూపమయినను విగ్రహము నయినను నీవు చేసికొనకూడదు. వాటిని పూజింపకూడదు. ఆజ్ఞలను పాటిస్తే వెయ్యి తరముల వరకు కరుణించువాడైయుంటారు.

మా జీవితాలన్నీ విగ్రహపూజలతో దేవుని దుఃఖపెడ్తున్నామని తెలిసి మా స్వకీయులకు క్రీస్తు సుబోధలు చెప్పుటకు త్వరపడుచున్నాను. క్రీస్తే మార్గం సత్యం జీవమైన సజీవుడు. నిన్న నేడు రేపు ఏకరీతిగా నుండి అందరికి ఆయనరక్తం ద్వారా రక్షణ, పరలోక భాగ్యమిస్తారని నమ్మాలి. అట్టి విశ్వాసం కావాలని నా ప్రార్థన. ప్రభూ, నిన్నే ప్రేమింతును, నిన్నే సేవింతును, నిన్నే ఆరాధిస్తాను దేవా ఆమెన్. హల్లెలూయ.

# యేసే నిజమైన దేవుడని దర్శనము ద్వారా తెలిసికున్నాను

శ్రీ వాసుదేవన్, మద్రాస్ , (C.F.B.Director)

**1 యోహాను 5:12**

**"దేవుని కుమారుని అంగీకరించు వాడు జీవముగలవాడు. దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవములేనివాడే"**

**పరిచయము - బాల్యము :-**

ప్రభువు జీవముగల నామములో మీకు నా శుభములు. నేను నిష్టగల హైందవకుటుంబములో 1940వ సంవత్సరములో జన్మించాను. నా పేరు వాసుదేవన్. బాల్యము నుండి మా తల్లిదండ్రులు దేవుళ్లు దేవతలను పూజించేవారు. నా పట్ల చాల గొప్ప ప్రేమ చూపించేవారు. ఆ ప్రేమ ఎక్కువకాలము నిలిచిలేదు.

మా కుటుంబమంతా చాల దీనపరిస్థితిని ఎదుర్కున్నాము. 1950 వ సం॥ నా చిన్న చెల్లి రైలు ప్రమాదంలో మరణించింది. దీనిని తట్టుకొనలేక ముందుగా మా అమ్మ ఆ తర్వాత నాన్నగారు చనిపోయారు. 10 సంవత్సరాలు కళ్ళు కల్గిన నేను ఆ తర్వాత స్పోటకం వచ్చి నా కండ్లు పోగొట్టుకొని గ్రుడ్డివాడనయ్యాను. చెల్లిని, తల్లిదండ్రులను, నా కండ్లను పోగొట్టుకొని అనాధగా అసహాయునిగా మిగిలాను. అప్పటికి మా పెద్దక్కకు పదిహేడు సంవత్సరాల వయస్సు. మా భారము వహించి ప్రేమతో చూడసాగింది. అంతలో వివాహమయింది. మా బావగార్కి మా భారము భరించుట భరించని భారం కాగా ఆమెతో దూరంగా వెళ్ళిపోయారు. ఇక భారమంతా చిన్నక్కపై పడింది. నా బాల్యంతా కన్నీటి మయమయింది. ఆకలితో బాధలతో నలిగిపోయాను. నేను గ్రుడ్డివాడినయినందున నా అక్కకు చాలా భారంగా నున్నానని భావించాను. కానీ ఆమె గొప్ప ప్రేమగల వ్యక్తి గనుక నన్ను దయతో చూచేది. మరియమ్మ దేవత కోపించిందని పిచ్చి భ్రమతో ఆ దేవాలయం చుట్టూ వందసార్లు ప్రదక్షణలు చేయాలని తెల్పింది. అస్థిపంజరమువలె మారాను అన్ని దేవతలను వేడుకొని ప్రార్థించేవాడిని. ఏమార్పులేదు. దేవతకు బంగారు కండ్లు చేయించితే శాంతిస్తు నాకు కండ్లు వస్తాయని

యిరుగు పొరుగువారు చెప్పగా శ్రమతో చేయించాను. ఎన్నో అప్పులపాలయ్యాను గానీ కండ్లు రాలేదు. నేను నమ్మిన దేవతలు వ్యర్ధమని నమ్మకము పోగొట్టుకున్నాను. వారంతా మమ్ములను చాలా మోసపరిచి నష్టపరిచారు.

**క్రీస్తును పరిచయము చేసిన డాక్టరు**

నా కండ్లు చిన్నప్పుడు 10 సంవత్సరాల వరకు సరిగా నున్ననూ, వ్యాధికారణాన పోగొట్టుకున్నందున ఆపరేషన్ చేయించే చివరి ప్రయత్నంగా కంటి ఆపరేషన్ చేయు డాక్టరును ఆశ్రయించాను. "అయ్యా, ఏ దేవుళ్ళైనా దయచూపగలరని ఆశించి మోసపోయాను, యిక మీరే నాకు దైవము" అన్నాను. ఆయన ముఖం ఎంతో శాంతంగా ప్రసన్నంగా ఉంది. అది ప్రేమతో ఆప్యాయతతో పలుకరించారు ఎంతో సౌమ్యంగా మాట్లాడారు. "బాబూ, నాకంటె సమర్ధుడయిన శక్తిగల డాక్టరు ఒకరున్నారు. ఆయన పేరు యేసుక్రీస్తు. ఆయన ఏదైనా అద్భుతములు చేయగల శక్తిమంతుడు. నా స్వశక్తితో నేనేమీ చేయలేదు" డాక్టరు చెప్పిన మాటలు విని ఆశతో అడ్రసు అడిగాను. ఆయన పరలోకంలో నున్నారన్నారు. నాకు ఏ దేవునిపై నమ్మకము లేదు గనుక మీరే దయచూపమన్నాను. ఆయన ఒక క్రైస్తవుడు ప్రార్థించి ఆపరేషను ఆరంభించాడు. యేసు నామములో ప్రార్థించుట స్పష్టంగా విన్నాను. నాకు చాల విడ్డూరంగా ఉంది నా ఎడమకన్నుకు ఆపరేషన్ చేసారు. ఒక వారం తర్వాత కట్లు విప్పారు. ఒక సంవత్సరం తర్వాత మరలా లోకాన్ని చూడగల్గాను. ఏ దేవుడూ చేయలేని గొప్ప క్రియ నాపట్ల చేయగా నాకు దృష్టిలభించినందున ఆయననే నా దేవుడిగా భావించాను.

**దేవుని చిత్తంలో కనుదృష్టి లేకపోవుట :-**

ఒక రోజు ఆస్పత్రిలో తోటలో తిరుగుచున్న వేళలే రంగురంగుల పూలు, సీతాకోక చిలుకలు, పచ్చని గడ్డి, పక్షులను ప్రకృతిని చూస్తూ ఎంతో ఆనందించసాగాను. నా వెనుక నుండి ఎవరో రాళ్లు విసురుచుండగా, అలా విసరవద్దు అంటూ అకస్మాత్తుగా వెనక్కు ఎడమ వైపు తిరిగాను అదే క్షణము పెద్దరాయి విసురుగా వచ్చి ఆపరేషనయిన కన్నును తాకింది. వెనువెంటనే కన్ను చిదికి పోయింది. నేను నిస్సహాయంగా నేలపై కూలిపోయి వెక్కి వెక్కి ఏడ్చాను. ఆ తర్వాత నాకు స్పృహవచ్చేసరికి నా కన్నుకు

కట్టుకట్టి ఉంది. నాకన్ను తీసివేసినట్లు గ్రహించేను మరలా నా చూపు పోయింది. గ్రుడ్డివాడనయ్యాను. డాక్టరు చాలా ఓదార్చారు. క్రీస్తును నమ్మక పోవుటవల్ల నాకీ శ్రమలు వస్తున్నాయని భావించి మరింతగా క్రీస్తుపట్ల ద్వేషాన్ని పెంచుకున్నాను. మద్రాసులో గ్రుడ్డివారికి విద్యాదానము చేయు పద్ధతి బ్రెయిలీ విధానమే గనుక నేను అక్కడ విద్యనభ్యసిచసాగాను. ఉపాద్యాయునిగా బెంగుళూరులో మంచి జీవితంతో స్థిరపడ్డాను. పెద్దవాడినయ్యాను. నాకిష్టము వచ్చినట్లు జీవించుట అలవాటయింది. ఎందరో దేవుళ్ళు దేవతలు దయ చూపగలరని ఆశించి ఆశతో పూజించాను. యిప్పుడు ఈ యేసుకూడ నాపై కక్షసాధించాలని కళ్ళు పోగొట్టారని నాపై దయచూపని వారిపట్ల పగపెంచుకున్నాను. కమ్యూనిష్టుగా మారాను. ఆపార్టీ మీటింగులలో దేవుళ్ళను విమర్శించమని వేదికపై అవకాశాలిచ్చారు. అందరినీ విమర్శించగల్గాను గానీ యేసునుగూర్చి నాకేమీ తెలియదు. ఏరీతిగా విమర్శించి కించపరచగలను? ఈ రీతిగా ఆలోచించి బైబీలు చదివి యేసును అవమానపర్చాలని నిర్ణయించుకున్నాను. యేసుకుపెళ్లయిందా? ఎంతమంది భార్యలు? ఎంతమందిని చంపాడు? యివన్నీ తెలిసికోవాలనే బైబీలు చదువనారంభించాను. నాలో అశాంతి ఆరంభమయింది. నేనెవరిని? అనే ప్రశ్న చేలరేగింది.

యేసులో దోషాలు తెలిసికోదలచిన నాకు నా దోషాలు బయలుపడసాగాయి. నా హృదయం నిండా పాపాలున్నాయని స్పష్టంగా గ్రహించాను. బైబీలు మూసిపెట్టాను. చాలా దుఃఖం కల్గింది. పాపముపట్ల పశ్చాత్తాపం కల్గింది. అద్భుతమైన యేసు సిలువ దర్శనాన్ని చూచాను. యేసే నిజమైన దేవుడని స్పష్టంగా గ్రహించాను. నా జీవితాన్ని యేసు జీవితంతో సరిపోల్చుకున్నాను. ఆయన పవిత్రత్యాగజీవితం ముందు నేనొక భయంకరపాపినని తెలిసికోగల్గాను. గతంలో నేను నమ్మిన హిందూ దేవుళ్ళతో పోల్చిచూడగా చాలా వ్యత్యాసము కన్పించింది. నా పాపభారము భరించిన వాడు నా యేసు అని తెలిసింది. యేసుపాపం లేనివాడు. నా ఆత్మను రక్షించాడు. చీకటిలోనున్న అనేకులు నిజరక్షకుడే నిజమైన వెలుగుగా నిలిచి అందరినీ రక్షించుటకై చేతులు చాచికనిపెట్టుచున్నారని నావలె గ్రహించాలని నా ఆకాంక్ష. నేడు మరణచ్ఛాయగల దేశవాసులందరి మీద ఆ వెలుగు ప్రకాశిస్తుంది. నా పాపములు క్షమించిన క్రీస్తు నేను

ద్వేషించిన క్రీస్తు మాత్రమె యీ లోకమునకు రక్షకుడని చదవరులంతా నమ్మి ఆ క్రీస్తును వెంబడించి సాక్షులుగా జీవితాన్ని సార్ధకము చేసికోవాలని నా దీన ప్రార్ధన. నాకు కళ్ళులేవు కాని ఆ దివ్యవెలుగును నా మనోనేత్రంతో చూడగలను. క్రీస్తే సర్వాధికారి, మోక్షాధికార, పరోపకారి, యుగయుగములకు క్రీస్తుకే మహిమ కల్గునుగాక! ఆమెన్.

భక్తుల జీవిత చరిత్రలు ఆత్మకు పుష్టినిస్తాయి. నిరీక్షణ నిస్తాయి. ప్రియచదువరీ, ఆ భక్తుని నిరీక్షణను గుర్తించి ఆశాశ్వత సంతోషపరలోకంలో ఎల్లప్పుడు ఉండాలని ఉందా? పరలోకమనగా ఆకలి, దప్పిక, కొరత వ్యాధి, చింత, పాపములేని సంతోష రాజ్యము. నరకము అనగా వేదన బాధ, అగ్ని, పురుగులు, కేకలు దప్పిక, వివరింవచలేని బాధ.

యేసు పరలోకభాగ్యాన్ని నీకు, నాకు అందరికీ దాచియుంచారు. యీలోకంలో పాపవిముక్తితోపాటు శాంతి సమాధానములను, స్వస్థతను క్షేమము కూడా ప్రసాదిస్తారు. నీ నుండి దేవుడు నీ హృదయాన్ని కోరగలరంతే. ఆత్మరక్షణ శాశ్వత సంతోషంగల పరలోకం కావాలా? యేసును చేరు ఆయన నిన్ను కాపరిగా ఊపిరిగా నిలుస్తారు. చౌదరి గారితో పాడగలమా? పిశాచికడిమిపడగొట్టెను తన వశాన నను నిలువబెట్టెను. యెహోవా నా మొఱ్ఱలాలించెను ఆమెన్. హల్లెలూయ.

# చరిత్ర గల క్రీస్తు నా ఉపాధ్యాయుడు

**- ఫ్రెడ్ జాన్‌సన్**

నేను బాల్యంలో ఫిలిప్పిన్స్‌లో 3వ తరగతి చదివే రోజుల్లో చరిత్ర పాఠాలంటే చాలా ఇష్టత కలిగి ఉండేవాడిని. మా నాన్న అమెరికా ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగి. బాల్యంలో హిల్లురు జీవిత గాథలు, బ్రిటన్ యుద్ధాలు, టోకియా కథలు, జపాను చరిత్రకు సంబంధించిన వివరాలెన్నో ఇమిడిన పుస్తకాలు నాన్న గారిని కొనమని అడిగి చదివేశాను.

పెద్దవాడనయ్యాక చరిత్ర లెక్చరర్‌గా విద్యార్థులకు సివిల్ యద్ధాల నుండి ఆధునిక ఐరోపా చరిత్ర గురించి తరగతులలో చెప్పే వాడిని. గత చరిత్రతో పాటు వాస్తవాన్ని కలుపుతూ భవిష్యత్తు ఎట్లుండ గలదో వివరించేవాడిని. ఉదాహరణకు ఆధునిక ఐరోపాచరిత్ర గురించి తరగతిలో విద్యార్థులను దగ్గరలో నున్న సమాధులపై వ్రాసిన జనన మరణాల తారీఖులను గమనించమని తెలిపే వాడిని చాలా కాలక్రితం హోలెండ్‌లో జీవించిన వారి చరిత్ర తెలిసుకోమని తెలిపే వాడిని. వారంతా ప్రస్తుతం జీవించిన వారి వలె ఈ భూమి మీద నడిచారు. కలలు కన్నారు. కోరికలు కలిగి ఉండేవారని తెలిపేవాడిని. చరిత్ర అనగా జనన మరణాల మధ్య జరిగిన వివరాలు మాత్రమేనని తెలిపాను. అమెరికా చరిత్ర తెల్పే రోజుల్లో 1861లో ప్రపంచంలో జరిగిన వాషింగ్‌టన్ డి.సిలో శాంతి కాన్ఫరెన్స్ కొరకు దక్షిణ ఉత్తర ప్రాంతాల నుండి విచ్చేసిన సభ్యులు బానిసత్వం గూర్చిన చర్చలన్నీ తెలిపేవాడిని. సివిల్ యుద్ధం లేకుండా చేసిన ప్రయత్నాల వివరాలు తెలిపేవాడిని.

ఆ రోజుల్లో ఎన్నుకున్న నాయకుల పట్ల అపరిమిత గౌరవాన్ని కలిగి ఉండేవారు 2002లో నా ఆశయాలను నా తలాంతులను గురించి ఉపాధ్యాయవర్గంలో గొప్ప సత్యాలన్నీ అవార్డులతో బహుకరించారు. 2003లో గొప్ప ప్రతిభగల ఉపాధ్యాయులకు ప్రశంసలను అందించారు.

గతంలో ప్రసిద్ధి పొందిన సెమినార్ కార్యక్రమాల్లో వ్యర్థము కాకుండా ఉండాలి" అనే అంశంపై క్రీస్తు జీవితముపై అద్భుత పుట్టుక, మరణ పునఃరుద్ధరణ గురించి చర్చించాము. నా జీవితంలో నా ప్రశస్థ జీవితానికి మూలమైన ఆయన సిలువ మరణం ద్వారా పొందిన నా రక్షణను గూర్చి నా కొరకై ఆయన పడిన శ్రమలు ధ్యానించాను..

నా కొరకు ఆయన చేసినదంతా నాకు అనుభవమే దానికి ప్రతిగా ఆయన శ్రమ త్యాగాలు నాయందు వ్యర్థం కానేరదు. దానికి ప్రతిగా నాకెంతో మేలు చేసిన క్రీస్తు పట్ల ఆరాధన కృతజ్ఞతతో నేను ఇతరులకు నాకు చేతనయిన ప్రేమ సహకారాలనందించడంలో నా కర్తవ్యమును నేను తెలిసుకోగలిగాను. నా కొరకు ఆయన చేసిన పనులను నేను ఆయన పక్షంగా ఆయన కొరకై నేను చేయాలి.

నేను నా ఉద్యోగంలో ప్రొఫెసరుగా ఎన్నో సవాళ్ళు ఎదుర్కొవలసి వస్తుంది. నాకు కూడా చేదు అనుభవాల జ్ఞాపకాలున్నాయి. గత గాయాల అనుభవాలు నాకు విలువైన పాఠాన్ని నేర్పించాయి.

నా జ్ఞాపకాలు : నేను 15 సంవత్సరాల వయస్సులో నుండగా మేరీలాండులో నున్న రోజుల్లో పోలీసు ఆఫీసర్లచే తీవ్రమైన దెబ్బలచే గాయపడ్డాను.

ఆ రోజుల్లో నేనొక చెడు సహవాసాల ప్రభావంతో పార్టీలో పాల్గొనడం జరిగింది. అది నల్ల ప్రజల సహవాసంలో తప్పక ఎదుర్కొనే చేదు అనుభవమే. అది చాలా కోపోద్రేకాలకు గురికాగల దుర్ఘటన కావచ్చు. ఈ అనుభవాల చరిత్రను గూర్చి మరింత ఎక్కువ ఆసక్తితో పనులు చేయడానికి దోహదముంది. నేను ఫ్రెడ్రిక్ డగ్లాస్ అనే బానిస వ్యక్తి గూర్చి అధ్యాయనం చేశాను. ఆయన చేసిన చాలా కృషి ఫలితాలు చారిత్రాత్మకమైనవి. వీరందరి గూర్చిన చరిత్ర నేర్చుకోవలసిన అవసరమేముంది? అని గొప్ప ప్రశ్న అందరూ అడిగే వారు. ఆ రోజుల్లో అమెరికా నేవల్ అకాడమీలో యుద్ధ పైలట్‌గా చేరాలని ఆశించిన ఆరోగ్య రీత్యా అవకాశాలు రాలేదు. ఆ తర్వాత మెరైన్‌లో ఆఫీసర్‌గా ట్రైనింగు పొంది నాలుగు సంవత్సరాలు పనిచేశాను. ఆ తర్వాత 8 సంవత్సరాలు రిజర్వ్‌లో ఆఫీసరు పోస్టులో ఉన్నాను. మిలటరీ సర్వీసులు నుండి క్రీస్తు పట్ల ప్రేమ కలిగి మంచి క్రైస్తవునిగా జీవించాను. మంచి సాక్షిగా అందరి అభిమానాన్ని పొందాను. ఆ తర్వాత ఎన్నో కంపెనీలలో ఉద్యోగాలు చేశాను.

క్లోవ్‌లాండ్‌లో వర్జినియాలో, ఓహాయిలో కూడా పని చేశాను. ఓ హాయిలో ఉన్నత విద్యను చేపట్టాను. డాక్టరేటు కూడా తీసుకొని గొప్ప ప్రతిభతో రాణించాను. క్రీస్తును కలిగిన వారెన్నడూ విజేతలుగా ప్రకాశిస్తారు.

కెన్ట్ స్టాటీ యూనివర్సిటీలో చదువు పూర్తి చేసికొని హోప్ కాలేజీలో ప్రొఫెసర్‌గా స్థిరపడ్డాను. నేనొక మంచి మాదిరిగల క్రైస్తవునిగా గొప్ప క్రైస్తవ విలువలున్న విద్యాసంస్థలో

మంచి పేరు పొందగల భక్తి ఆదరణ దేవుడే నాకు సమకూర్చాడు. పుస్తక రచన, రీసెర్చి పనుల కన్నా చక్కగా బోధించుటలో కళ కలిగి అనేకుల ప్రశంసలను అందుకోగలిగాను. నా గురించి నా అధికారులు మంచి మాటలు చెప్పేవారు.

నాతోటి వారిలా అనేవారు 'జాన్‌సన్ చాలా సౌమ్యతగల మంచి వ్యక్తి. ఉన్నత ఆదర్శాలు చాలా గొప్ప ప్రతిభ కనపరుస్తాడు. ఆయనకు దేవుడిచ్చిన తలాంతులకు సరిపడే సంస్థ హోప్ కాలేజీ మాత్రమేనని నా నమ్మకం. విద్యార్థులకు బోధించుటలో గొప్ప ప్రావీణ్యత కనపరుచుట మాత్రమే కాదు. గొప్ప స్కాలర్‌గా, రచయితగా అంకిత భావంతో అంకురిత దీక్షతో తన పనిలో సమర్థునిగా నిలిచాడు. విద్యార్థులను ఎంతగానో ఆకర్షించేవాడు.'

ఎన్నో స్వచ్ఛంద సంస్థలలో ప్రముఖ కార్యకర్తగా నిలిచాడు. ఆర్ట్ విభాగము హిస్టరీ ట్రస్టు లేటిన్ అమెరికా అభివృద్ధి కార్యక్రమాలు, అంగవైకల్యాము గల వారి సేవా కార్యక్రమాల్లో ప్రముఖ స్థానంలో కృషి చేస్తున్నారు. హ్యూమన్ రిలేషన్ కమిటీలో, కామర్స్ కమిటీలో కాలేజీ బోర్డు ట్రస్టీగా ఎన్నో పనులు నిర్వహించగల నేర్పరి.' దేవునికే మహిమ.

బహిరంగ సభలలో వక్తగా రాణించాను. మూడు నవలలు వ్రాసాను. ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటున్నాను. మనం జీవించే జీవితమే ఒక చరిత్ర. ప్రతి జీవితం సమర్థవంతంగా జీవించడం ఒక కళ. ప్రతి వ్యక్తికి ఒక కథ ఉంటుంది. జీవతానుభవాలన్నీ చరిత్ర కాగలదు. అందుకే ప్రతి వ్యక్తి అతి జాగ్రత్తగా ఇతరులు రచించగల చరిత్ర మిగిల్చే రీతిగా సమర్థవంతంగా జీవించాలి. క్రీస్తును ఎరిగి క్రీస్తు కోరిన రీతిగా జీవించుట ప్రతివ్యక్తి ఆశించాలి. నేను ఒక చరిత్ర బోధించు ప్రొఫెసరుగా క్రీస్తు చరిత్ర ఆదర్శంగా చరిత్రను అతి జాగ్రత్తగా వ్రాయగలిగిన సమర్థతో జీవిస్తూ మీరు కూడా అంతే మంచి జీవితం జీవించాలని దేవునిని ప్రార్థిస్తున్నాను. దేవుని కృప మనతోనుండుగాక ఆమెన్.

# యేసే పాపుల రక్షకుడని నమ్మాను

**- చంద్రలీల, నేపాల్**

'దానియేలు నీవు బహు ప్రియుడవు' (దానియేలు 10:11)

నేను నేపాల్ దేశంలో ఉన్నత కులంలో జన్మించాను. నా పేరు చంద్రలీల. మా తండ్రి ఆస్థాన పురోహితుడు. నాకు బాల్యములోనే వివాహము జరిగింది. దురదృష్టవశాత్తు భర్త చనిపోయారు. ఆ రోజుల్లో ఆచారాలను బట్టి విధవలకు తలవెంట్రుకలు కత్తిరించి, తెల్లచీర కట్టబెట్టి, శపించబడిన స్త్రీగా భావించేవారు. ప్రేమ ఆదరణ కరువైంది. ఆప్యాయతలను వెదకుచు, ఆత్మశాంతికై ఎన్నో పుణ్యక్షేత్రాలను దర్శిస్తూ, పుణ్యనదులలో మునుగుచూ పాపాల్ని, శాపాల్ని పోగొట్టు కొనుటకై అనేక దేవుళ్ళను పూజించసాగాను. చివరకు భారత దేశమంతా ప్రయాణం చేశాను.

పుణ్యం లభిస్తుందనే భ్రమతో సకల శ్రమలను సహించాను. గంగానది పూర్వీకుల నుండి గొప్ప మహిమగల పుణ్యనదిగా భావించి, అందు మునిగితే పాపాలన్నీ పరిహరింపబడాయని నేను దృఢంగా నమ్మాను. నా ఆశ నిరాశే అయింది. కాళికా దేవి యెదుట భక్తి శ్రద్ధాశక్తులతో సాగిలపడ్డాను. అనేక పేదలకు అన్నదానము చేశాను. మా నాన్న గారు మేకను దేవికి బలిగా అర్పించారు. ఏదైనా నా ఆత్మకు శాంతి లభించలేదు. చివరకు పూరి పట్టణము చేరాను. పూరీ జగన్నాథ స్వామి భారతీయులకు పూజ్యనీయుడు గనుక ఆ విగ్రహానికి పూజచేశాను. భక్తి పారవశ్యంతో జగన్నాథ స్వామి రథాన్నిలాగుతూ ప్రమాదవశాత్తూ మా నాన్న దాని క్రింద చక్రాల భారానికి పడి నలిగి మరణించాడు. చాలా దుఃఖించాను. ఒంటరిగా కొన్ని వందలమైళ్ళు పాదయాత్ర కొనసాగించాను. శ్రీలంకకు పోయి ఆ దేవాలయంలో శ్రీరాముని విగ్రహానికి భక్తితో పూజలు చేశాను. మనశ్శాంతికై ఒక సాధువును కలిశాను. సుఖాసక్త జీవితానికి స్వస్తి చెప్పి శరీరాన్ని శ్రమలపాలు చేసుకుంటేనే గాని ఆత్మశాంతి లభించదని ఆ స్వాముల వారు నాకు సలహాయిచ్చారు. ఆయన ఉపదేశానుసారము నేను కాషాయ వస్త్రాలు ధరించి విభూది పూసుకొని పగటి సమయమంతా ఐదు అగ్నిగుండముల మధ్య కూర్చుండి జపము చేస్తూ గడిపాను. రాత్రి సమయములో చన్నీటితో నిలబడి 108 మంది దేవుళ్ళ పేరులను వెయ్యిమార్లు స్మరిస్తూ మూడేండ్లు వ్రతము చేశాను. దీనివల్ల శాంతి లేక

పోయినా మగ్నపూర్‌లో ఒక ఆశ్రమంలో అనేక శిష్యులకు ఆత్మశాంతి సాధనా విధానాన్ని గూర్చి ఉపదేశిస్తూ గడిపాను.

సర్వము సృష్టించిన సృష్టికర్త చూపులు సంవత్సరాది నుండి అంతము వరకు కనుదృష్టితో గమనించి రక్షణ ప్రసాదించుటకు ఇష్టపడి అందరూ దేవుడందించే ఉచిత కృప గల రక్షణానుభవం ద్వారా పరలోక వారసులను చేయుటకు ఆశిస్తారని నేను త్వరలో గ్రహించాను. ధన ధాన్యాలను ధర్మం చేశాను. గోదానము చేశాను. ఎట్టి పుణ్య కార్యాలు చేసినను నిజమైన శాంతి లభించలేదు. నెమ్మది కలుగలేదు. నిష్టతో అనేక దేవతలకు అకుంఠిత దీక్షతో పూజలు చేశాను. శ్రీ రాముడు నా కిష్ట దైవము. ఒకసారి బదరీనాథ దేవాలయాన్ని చూడాలని ఆశించాను. బంగారముచే పొదగబడిన బదరీనాథ దేవాలయ గోపురాన్ని చూచి పరమానందభరితురాలనై తన్మయత్వం చెందాను. అక్కడైనా భగవంతుడు ప్రత్యక్షముకాగలడని ఆశించాను. స్వామికి సాష్టాంగపడ్డాను. ఆత్మశాంతి కరువైంది. కాశీయాత్ర చేశాను. ఎన్నో తీర్థ యాత్రల తర్వాత అలసిసోలసి నేపాల్ చేరుకున్నాను.

శ్రీరాముడు, శివుడు, కృష్ణుడు మొదలగు ఇష్ట దైవముల పేరున వేర్వేరు దేవాలయాలను కట్టించాను. అందునిమత్తం ధూప, నైవేద్యములను పెడుతూ గడిపేదాన్ని సువార్త బోధించు వారి పాదములు సుందరములు. క్రీస్తు ప్రేమ బలవంతము చేయగా ఎందరో దేశాన్ని సుఖానుభవాన్ని త్యాగం చేసి అన్యదేశాలలో శ్రమలు సహించి క్రీస్తును గూర్చి వివరించి రక్షణానుభవముదించుటకు ప్రయాస పడిన మిషనరీ నా దగ్గరకు వచ్చి యేసు క్రీస్తును గూర్చి బోధించారు.

క్రీస్తు మన దోషాలు క్షమిస్తారు. కరుణా కటాక్షము గలవాడు. దయాదాక్షిణ్యపూర్ణుడు. కోప పడనివాడు. దీర్ఘశాంతుడు, కృపా సమృద్ధిగలవాడు, జాలి గలవాడు, పాపపరిహారకుడు, యెహోవా అందరికీ ఉపకారి, సకల మానవుల పాపముల కొరకు యేసు క్రీస్తు సిలువలో మరణించాడనియు, యేసుక్రీస్తు ద్వారా పాపక్షమాపణ ఉచితముగా దొరుకునని ఆ మిషనరీలు నాకు బోధించగా దానిని తక్షణము నమ్మాలనే ఆశ కలిగింది. వెంటనే బైబిలు గ్రంథము అడిగి తీసుకొని చదువుట ఆరంభించాను.

దేవుని వాక్యము రెండంచుల ఖడ్గము. ఆయన వాక్యము నా పాదములకు దీపము. నా త్రోవకు వెలుగై మోక్షమునకు మార్గము చూపింది. యేసే రక్షకుడని నమ్మాను. నా

గత పాపాలకు క్షమాపణ పొందాను. నా హృదయాన్ని సమర్పించుకున్నాను. నా ఇంటి వారంతా స్నేహితులు, సన్నిహితులు అంటరానివారితో కలసి మన బ్రాహ్మణ గౌరవాన్ని మంటకలిపినందున అవమానం జరిగిందని భావించి హేళన చేసి వెలివేశారు. నేను నా గతానికి మరణించి క్రీస్తు జీవంతో లేచాను. నూతన జీవితం జీవిస్తూ క్రీస్తే దేవుడని సాక్ష్యమిస్తూ  నా శేషజీవితము గడపాలని నిర్ణయించుకోగలిగాను. క్రీస్తు భక్తుల సహవాసాన్ని వెదకి వారితో క్రీస్తును ఆరాధించసాగాను. నా వలె సత్యాన్వేషణలో నున్న అభాగ్యులకు ఊరటనిస్తూ, విధవరాళ్ళ దీన స్థితిని గ్రహించి, అనాధలకు, అభాగ్యులకు అండగా ఉండి ఎన్నో సేవలు చేసే కార్యక్రమాలు చేపట్టి ఆనందించాను. అనేక ఆత్మలను ప్రభువు చెంతకు నడిపించాను. క్రీస్తే సర్వాధికారి, క్రీస్తే మోక్షాధికారి, క్రీస్తే మహోపకారి, ఆ క్రీస్తే సిల్వధారి. హల్లెలూయా ఆమెన్!!

# విద్యాభ్యాసంలో స్నేహితుని ద్వారా రక్షకుని కనుగొన్నాను

*- పాండియన్, ధర్మలింగం*

కీర్తనలు 150:6

'సకల ప్రాణులు యెహోవాను స్తుతించిదురు గాక. యెహోవాను స్తుతించుడి'

నా బాల్యమంతా కౌలాలంపూరు ప్రాంతంలో గడిపాను. నాకు డాక్టరు చదివే ధన్యత లభించింది. అదే రోజుల్లో నా తల్లి చాలా వ్యాధిగ్రస్తురాలై ఆస్పత్రి చేరి, ఒక వారంలో మరణించింది. చాలా దుఃఖము బాధ బెంగతో చాలా రాత్రులు ఏడ్చాను. నాపై తరగతిలోనున్న సీనియర్లు నన్ను చేరి చాలా ఆదరించేవారు. నేను హిందువుగానే ఉ న్నాను. నన్ను అతి ఆప్యాయంగా ఆదరించిన ఒక విద్యార్థి క్రైస్తవ విశ్వాసి. నన్ను ఆ మతంలో మార్చాలని చాలా ప్రయత్నించేవాడు. మొదట్లో చిరాకుపడినను, ఏమాత్రము కోపము తెచ్చుకొనక చాలా ఓర్పుతో దయతో నాకు క్రీస్తు దయను గూర్చి సహనము త్యాగము, మరణము, అద్భుతాలు గూర్చి ఎప్పుడూ మాట్లాడుతూ ఉండేవాడు. ఎందుకో అతని ప్రేమతో కరిగిపోయి అతని నమ్మకాన్ని గౌరవించసాగాను. నాకు లేని మెడికల్ పుస్తకాలు ఇచ్చేవాడు. అవసరాల్లో ఆదుకొనేవాడు. డబ్బులు కూడా అప్పుగా ఇచ్చేవాడు. అతను వెళ్ళే క్రైస్తవ సహవాస కూడికలలో క్రీస్తు గూర్చి పాటలు ప్రార్థనలు జరిగే స్థలాలకు నన్ను ఆహ్వానించేవాడు. పిక్‌నిక్‌లు, పార్టీలు ఎన్నో కార్యక్రమాల్లో అల్లరితో కూడిన ఆటపాటల్లో నుండి ప్రత్యేకించుకొని ప్రార్థనలకు వెళ్ళేవాడు. నా స్నేహితుడు వెళ్ళు మెథడిస్తు సంఘ ప్రార్థనలు మేముండు స్థలానికి 5 నిమిషాల దూరముగా నున్నందున నా వలె హిందు మతస్తులు కూడా సరదాగా వేచ్చేవారు. కొన్నిసార్లు క్రైస్తవ భక్తుల బోధలలో హిందూ ఆచారాలన్నీ దేవుళ్ళను జీవములేవని విమర్శించేవారు. అయినను నేను కోపము తెచ్చుకొనక క్రమంగా హాజరయ్యేవాడిని. నన్ను పరిచయం చేసిన క్రైస్తవుడు ఒకప్పుడు హిందువుగా నుండిన వాడే. పిళ్ళయ్ జాతికి చెందినను ఎవరో ప్రభావితం చేయగా క్రైస్తవుడయ్యాడని తెలిసికొని చాలా ఆశ్చర్యపడ్డాను. నేను నా స్నేహితుని జీవిత గమనాన్ని ఒక పత్రిక వలె చదివే వాడిని. అతని అలవాట్లు క్రమము, భక్తి విధానము, విధేయత, నమ్రత, సహనం నన్ను ఆకర్షించాయి. నన్ను

ఒకసారి ఆయన గ్రామానికి నన్ను ఆహ్వానించాడు. వారింట్లో కుటుంబ ప్రార్థనలు వారి వాక్య ధ్యానాలు మరికొంత వివరంగా తెలుసుకున్నాను. మోషే ద్వారా దేవుడిచ్చిన పది ఆజ్ఞల సారాంశము విన్నాను. యెహోవా తప్ప వేరే దేవుడుండరాదని తెలిసింది. క్రీస్తు సజీవుడు, నిన్న నేడు రేపు ఒకే రీతిగా నుండే దేవుడని తెలిపారు. 'మీరు సర్వ లోకానికి వెళ్ళి భూదిగంతాలలో సాక్ష్యులుగా ఉండాలని అర్థమయింది. దేవుని రాజ్యము త్వరలో రాబోతుంది. నిత్యజీవం పొందాలంటే క్రీస్తును రక్షకునిగా అంగీకరించాలనియు, ఆయనను నమ్మితే సర్వ సత్యములోనికి నడిపించగలరని నమ్మాను. క్రీస్తే మార్గం సత్యం జీవం గనుక గొప్ప మంచి దేవుడగు క్రీస్తు అన్ని అవసరాలలో ఆదుకొని అద్భుతాలు చేస్తారని చెప్పారు. నా స్నేహితుని గ్రామము ఉత్తర మలేషియా ప్రాంతంలో ఉంది. ఆ ప్రాంతంలో ద్వీపాలు చాలా అందంగా ఉంటాయి. క్రిస్‌మస్ కాలం చాలా సంబరంగా ఉంటుంది. 3 రోజులు గడుపుటకు ఉత్సాహం చూపాను.

**నా స్నేహితుని కుటుంబీకుల విశ్వాసం :**

నా స్నేహితుని తండ్రి ఒక సంఘానికి పాస్టరుగా నున్నారు. వారికొక పిండి మర ఉంది. వీరంతా హిందువుల మధ్య క్రీస్తును గూర్చి పరిచర్య చేస్తారు. అతని తల్లి చుట్టు పక్కల వారి పిల్లలకు తమిళ భాష నేర్పు ఉపాధ్యాయినీగా ఉంటుంది. వారికి భాష నేర్పుటతో పాటు క్రీస్తు సువార్త బోధిస్తూ ప్రేమను కనపర్చేవారు. వీరు దూర ప్రాంతాలకు తరలి వెళ్తూ అనేక హిందు స్నేహితులకు సువార్త బోధించి క్రైస్తవులుగా మార్చారు. వారు పొందిన సంపాదనంతా క్రీస్తు సేవకై పేదలకే వినియోగించేవారు. ఆ క్రొత్త ప్రాంతమైన పెరాక్ ప్రాంతంలో సంఘము స్థాపించారు. వారు గొప్ప ధనవంతులు కారు గాని ఆదర్శలన్నీ చాలా గొప్పగా ఉండేవి. వారు అమాయక పేద ప్రజల సేవలు అసాధ్యమైన సమస్యలకై ప్రార్థిస్తూ స్వచ్ఛందంగా చేసే సేవను చూచి చాలా ఆశ్చర్యపడ్డాను. అపురూపమైన ఆప్యాయతతో నన్ను ఆదరించారు. వారి కుటుంబం ఒక ప్యాకెట్టు అందించి 'బాబూ, నీవు నీ గదికి వెళ్ళి విప్పుకో. ఇది మా క్రిస్‌మస్ బహుమానం' అన్నారు. వారికి కృతజ్ఞత తెలిపి చాలా ఆనందంగా నా గదికి చేరాను. వారిచ్చిన ప్యాకెట్టు విప్పగా అది క్రైస్తవులు ఉపయోగించే బైబిలు గ్రంథము. అది ఎంతో అందమైన కవరుతో ఉంది. ఒక ఉత్తరము కూడా కనిపించింది. 'బాబూ, నీవే స్వయంగా క్రీస్తులో శక్తిని గ్రహించి రక్షణానుభవం పొంది, బాప్తీస్మం ద్వారా ఆయన

బిడ్డవుగా మారితే మేము ఆనందిస్తాము. నీ కోసం ప్రార్థించగలము. నిర్భందము కాదు. నీవే ఆలోచించు ప్రేమతో ఆంటీ, ఆంకుల్. నేనీ ఆలోచనలలో నుండగా 2003లో మా నాన్న మరణించారు. నాతోబుట్టువులు నన్ను అనుమానంతో చూడసాగారు. స్నేహితుని ప్రభావంతో క్రైస్తవ మతాన్ని స్వీకరించగలనేమోనని వారి భయం. అప్పటికే నా స్నేహితులు కొందరు క్రైస్తవులై బాప్తీస్మం తీసుకొని మంచి విశ్వాసులయ్యారు. ప్రభువు ఆత్మ నాలో పని చేస్తుంది. నేను ఈ అనుభవాన్ని వ్రాయుటలో ప్రత్యేక ఉద్దేశ్యమేమనగా క్రీస్తును నమ్మిన విశ్వాసి సాక్ష్యమిచ్చుటకు సిగ్గుపడరాదు. ఆపదలలో స్నేహితులను ఆదుకోవాలి. క్రైస్తవ ధ్యేయము నిన్నువలె పొరుగు వానినిప్రేమించుట తల్లిదండ్రుల భక్తి, సేవ, త్యాగము బిడ్డలలో ప్రతిబింబిస్తుందని నా స్నేహితుని అనుభవమే సాక్ష్యం. క్రీస్తు అనుచరులలో నున్న వింత శాంతి గొప్ప కాంతి నా జీవితంలో నేను ప్రభావితుడనయ్యాను. నీవు నేను అట్టి మంచి క్రైస్తవునిగా ఉందామా? దేవుడు దీవించుగాక ఆమెన్! ‘తన స్నేహితుని కొరకు ప్రాణంబునిచ్చినచో ఆ ప్రేమకంటే మిన్నయైన ప్రేమ మరేమీ లేదని క్రీస్తు తెలిపారు. ప్రతి పనీ ప్రేమతో చేయాలి. హల్లెలూయా.

# స్నేహితులను క్రీస్తు పాదాలకు చేర్చుట ప్రభువు నేర్పించారు

**– డాక్టరు నాబీల్, ఈజిప్టు**

'ఆత్మ విషయమై దీనులైన వారు ధన్యులు పరలోకరాజ్యము వారిది' (మత్తయి 5)

నేను డాక్టరుగా నా పరిచర్యలో అనేక ప్రాంతాలు తిరిగే వాడిని. ఎందరో పరిచయమయ్యారు. క్రీస్తును పరిచయము చేయుటలో కొందరికి ప్రత్యేక నిపుణత వుంటుందని సామ్యూల్ జీవితంలో గ్రహించాను. మనమంతా క్రైస్తవులము అని చెప్పుకోగలము గానీ క్రీస్తు అనుచరులుగా ఇతరులు మనలో క్రీస్తును ప్రతిబింబించే రీతిగా జీవిస్తున్నామా? నేను 1973 నుండి 1990 సంవత్సరం వరకు ఈజిప్టులో జీవించాను. ఆ తర్వాత 1991 నుండి అమెరికాకు వచ్చేవచ్చేశాను. నాకొక క్రైస్తవ స్నేహితుడుండేవాడు. అతని పేరు సామ్యూల్. మేము క్రమంగా బైబిల్ స్టడీ చేసే చోటు చేరేవారము. ఎంతో ఉజ్జీవంగా ప్రభువును ఆరాధించేవారము. సామ్యూల్ ఒక చిన్న టీచరుగా ఉద్యోగము చేసేవాడు. 5 నిమిషాల దూరంలో అతని నివసించేవాడు. ఉదయము 8 గంటల నుండి మధ్యాహ్నం వరకు పనిచేసేవాడు. చిన్న జీతంతో సర్దుకొనేవాడు. ఎక్కువ సమయము సంఘ పరిచర్య పట్ల ఆసక్తి కలిగి ఉండేవాడు. పెద్ద వారి మీటింగులో పాల్గొని సంప్రదించుటలో చురుగ్గా, సరదాగా ఉండేవాడు.

ఒక రోజు నన్ను సమీపించి 'డాక్టరు గారూ, నాకొక పెద్ద ఉద్యోగము వచ్చిందని' అని తెలిపాడు. అది ఒక స్టీలు ఫ్యాక్టరీలో ఉద్యోగము. పెద్ద జీతము వస్తుంది గానీ, ఎక్కువ కాలము ఉద్యోగములో గడపాలి. గనుక క్రీస్తు కొరకు సాక్ష్యమును, క్రీస్తును సంతోషపెట్టే సమయము మిగలదు. గనుక చాలా దుఃఖంగా ఉంటుందన్నాడు. ఆత్మీయ జీవితంలో ఆనందం కరువవుతుంది. గనుక ప్రార్థించి స్పష్టమైన దేవుని చిత్తాన్ని కనుగొనుటకై ఉపవాసముంటానన్నాడు. ఆఫీసులో ఎక్కువ మంది ముస్లిము సోదరులుంటారు. వారితో ఎట్లు మెలగాలో ఆలోచించ సాగాడు. అనుకోని రీతిగా మరొక స్నేహితుడు క్రైస్తవుడు తనతో ఉద్యోగము చేయుటకు సిద్ధపడినందున సహవాసం సరిపోవునని ఆనందించాడు. జానీ, సామ్యూల్ స్నేహతుడు ఉద్యోగము ఆరంభించాడు. ఉదయము 6 గంలకే బస్సు చేరాడు. అప్పటికే బస్సులో అందరూ కూర్చున్నారు. అరబ్బీ భాషలో గ్రీటింగ్స్ తెలిపాడు. ప్రక్కనున్న వారతనిని లక్ష్య పెట్టలేదు. సరికదా,

కూర్చోనుటకు స్థలమివ్వలేదు. చాలా దిగులుగా చివరి సీట్లో కూర్చున్నాడు. ఇంతలో సామ్యూల్ అదే బస్సు ఎక్కాడు. అరబ్బీలోనే గ్రీటింగ్స్ చెప్పాడు. దేవుని కృపలో మీకు శాంతి కలుగును గాక. మీకు ఆశీర్వాదాలు లభించునుగాక అంటూ అప్యాయంగా పలుకరించాడు. ఈ మాటలు వింటూ ఉల్లాసభరితులై తమ వద్ద కూర్చోమని ఆహ్వానించారు. సామ్యూల్ అతని స్నేహితుడైన జానీని చూపించి, తామద్దరూ కొత్తగా ఉద్యోగంలో చేరామని పరిచయం చేసుకున్నారు. ఈ రీతిగా ఒక్కవారం రోజుల ప్రయాణంలో క్రమముగా అలవాటయిపోయి క్రమంలో పడ్డారు. స్నేహభావంతో చిరునవ్వు, ఒక మంచి మాట, ముఖ వైఖరి సౌమ్యంగా ఉంచుకో గలిగితే స్నేహశీలిగా ఇతరులు గౌరవించగలరు. క్రీస్తులో ఆత్మీయంగా పరిపక్వత పొందాలంటే విశ్వాసంతో కొనసాగాలంటే క్రీస్తు తలంపులతో ఉదయముననే వాక్య ధ్యానం, ప్రార్థన చేసుకోవాలి. ప్రార్థన విశ్వాసికి ఊపిరి వంటిది. దేవుడిచ్చిన ప్రతి కొత్త దినాన్ని భక్తితో ఎదుర్కొనుట సామ్యూల్‌కు అతి ప్రీతిపాత్రము. రోజూ ఉద్యోగమునకై ఉదయము ప్రయాణము చేయుట వల్ల తన కిష్టమైన సమయము దేవుని కొరకు గడపలేకపోతునందుకు చాలా విచారించేవాడు. ఆదివారాలు మేము కలిసికుంటున్న సమయాల్లో ఆత్మీయ జీవితం ఎట్లుందని సంప్రదించే వేళల్లో తన కొత్త ప్లాను వివరించాడు. ఏదోరీతిగా బస్సు ప్రయాణంలో బైబిలు చదువుకోవాలని ఆశిస్తూ మార్కు సువార్తతో ఆరంభించాడు. ప్రక్కనే కూర్చున్న ముస్లిమ్ సోదరుడు మన్నించగా వెంటనే మౌనంగా ప్రార్థించాడు. ' ప్రభువా ఏ ఆటంకం లేకుండా నిన్ను గూర్చి ధ్యానించే అవకాశమివ్వండి' పక్కనున్న ముస్లిమ్ యువకునితో మాటలు కలిపాడు. అయ్యా, నేను క్రైస్తవుడను. బైబిలు పఠనము నాకిష్టము. నేను బైబిలు చదువుకుంటున్నాను. కాస్త గట్టిగా చదవమంటారా?' ఈ రీతిగా సామ్యూల్ ఇంటిలో కొంత సమయము ధ్యానించి, బస్సులో పక్క వారు వాక్యము వినుట వల్ల విశ్వాసము కల్గునన్న ఆశతో చదువుట ఆరంభించాడు. దుష్టుల ఆలోచన చొప్పున నడువక పాపుల మార్గంలో కాకా దివారాత్రములు వాక్యము ధ్యానించుట మంచిది. కొన్నిసార్లు వాక్య భాగాన్ని కంఠతాపెట్టుటలో బస్సు ప్రయాణంలో కాలము వినియోగించేవాడు. ఉదయ కాలంలో నేర్చుకొనవలసిన వాక్య భాగాల్ని ముందుగా నిర్ణయించుకొని వాటినే నేర్చుకొనుటకలవాటు చేసుకొనుటను బట్టి ఒక వారంలో, నెలలో ఎన్నో వాక్యాలను బట్టీ పెట్టుట ద్వారా సంభాషనలతో క్రీస్తు గురించి సువార్త బోధించునప్పుడు ఎంతో సులభరీతిగా ప్రతిభతో తోట్రుపడక సంభాషించుట వల్ల

సామ్యూల్ సంభాషలన్నీ చాలా ఆకర్షణీయముగా, అర్థవంతంగా మారాయి. సామ్యూల్ చేయు ఉద్యోగము మూడు సార్లు విరామసమయములు ఉండేది. తన తోటి వారైన ముస్లిమ్ సహోదరులకు కంఠ పెట్టవలసిన చీటీలనిచ్చి సరిగ్గా నేర్చుకున్నానో లేదో సరి చేయండి అంటూ వారి చేతికిచ్చేవాడు. సరి చేస్తున్న సమయంలో వాక్యం గమనించే అవకాశము వారికిచ్చుట ద్వారా ఆ వాక్యము వారి మనస్సులను తాకునట్లుగా చూచేవాడు. నా వృత్తిపరంగా డాక్టరను గనుక సమయమున్నపుడు సామ్యూల్ భక్తి జీవితంలో అమలు చేస్తున్న విలువైన చిట్కాలు తెలుసుకొనుటలో నాకు వింతైన ఆసక్తి ఉండేది. 'సామ్యూల్, నీ కంఠత వాక్యాల అనుభవం నీ తోటి వారిలో ప్రభావం కలిగిస్తుందా?' అని ప్రశ్నించాను. మరొకసారి అతను వాక్యాన్ని ముస్లిమ్ స్నేహితులు చదివే అవకాశం కల్గించుటకు క్రొత్త పథకం వేశాడు. తన అనుభవాన్ని చెప్పట విని చాలా ఆశ్చర్యం ఆనందం కల్గింది. సామ్యూల్ వద్ద నున్న ఒక తోలు సంచిలో కార్డులున్నాయి. ఒక్కొక్క కార్డుపై అరబ్బీ భాషలో బైబిలు వాక్యాలున్నాయి. విరామ సమయాల్లో, బస్సు ప్రయాణాల్లో ఒక్కొక్క కార్డు పక్క ముస్లిమ్ సోదరునికిచ్చి నేను వ్రాసిన భాషలో తప్పులు కనిపించినచో సరిచేయండి అని అడిగేవాడు. ఈ పద్ధతి ద్వారా తాను వాక్యం నేర్చుకోనుటతో పాటుగా క్రీస్తు వాక్యాన్ని ఇతరులు చదివే అవకాశాన్నందించేవాడు. ఈ పరిచర్యలో మౌనంగా క్లుప్త ప్రార్థనలు చేసేవాడు. కొందరు చాలా చిరాకుపడేవారు. విసుక్కునేవారు. క్రీస్తు ప్రేమ బలవంతపర్చగా ఓర్పుతో తాను మనస్సులో నుంచుకున్న ఉన్నతాశయాల కొరకు శ్రమను సహించగల్గేవాడు. ఉ ద్యోగం చేయు స్థలంలో చాలామంది ముస్లిములే ఉండుట వలన ఉపవాస క్రమాలు చలి కాలంలో జరిగేవి. ల్యూనార్ క్యాలెండరుపయోగించేవారు. వారంతా ఏమీ తినకుండా పనిచేసే సమయంలో సామ్యూల్, అతని స్నేహితుడు జానీ వారు తెచ్చుకున్న కొంచెము భోజనము చిన్న గదిలో తినేవారు.

ఆ సమయంలో వారంతా వీరిద్దరినీ తృణీకరించి అసహనంతో ఉండేవారు. ఈ అనుభవం తప్పించుకొని వారి అసహ్యం పోగొట్టాలంటే ఏదైనా ఆలోచన నిమ్మని ప్రభువుని ప్రార్థన చేశారు.

'యూదులను సంపాదించుటకు యూదుని వలె నుంటిని' ధర్మశాస్త్రములేని వారిని సంపాదించుటకు ధర్మశాస్త్రం లేని వాని వలెనుంటిని. బలహీనులను సంపాదించుటకు

బలహీనుడనైతిని. ఏ విధము చేతనైనను కొందరిని రక్షింపవలెనని అందరికీ అన్ని విధములవాడనైయున్నాను.

ఈ ఆలోచన రాగానే, మేము కూడా భోజనము మానివేశాము. ఆ ఫ్యాక్టరీ ఇంజనీరు గమనించి ప్రశ్నిచారు. ఇదే సదవకాశముగా నెంచి వెంటనే జవాబిచ్చాడు.'దేవుడు ఒక బంతిని పై నుండి విసిరి వేసినట్లు చేయగల్గి సందేశాలు పంపవచ్చుననుకో'లేదు గానీ మానవ రూపంలో భూమిపై జీవించి మాదిరి జీవితము జీవించారు. విలువైన సువార్తనందించి, మరణించిన వారిని లేపారు. తానే మరణించి పునఃరుద్ధానుడై జీవమునిచ్చి అనేకులను శక్తివంతులుగా చేయుచున్నారు. నాలాంటివారికి మంచి తలంపులనిచ్చి జీవించుటకు నేర్పిస్తున్నారు. ఆ ప్రేమను నేను అనుభవించుచున్నాను. గనుక నేను కూడా నాతోటి వారిని ప్రేమించుటకు ఆశిస్తున్నాను' ఈ మాటలు చెప్పిన రోజు సామ్యూల్ ఉపవాసం వల్ల నీరసంతో క్రింద పడిపోయాడు. ప్రథమ చికిత్స చేయుట వల్ల లేచాడు. ఈ అనుభవం వల్ల తోటివారిపై అతనికి గల ప్రేమను గుర్తించారు. క్రీస్తును ప్రేమించుటలో ఆసక్తి కనుగొనగల్గారు. గతంలో వాక్యముతో పరిచయం ఉన్న వారు క్రమంగా క్రీస్తు ప్రేమకు స్పందించి వాక్య శక్తి ప్రభావం వల్ల క్రీస్తు విశ్వాసులుగా మారుట సామ్యూల్ హృదయానందం పొందాడు. తన ప్రార్థన ఫలించింది.

'ప్రభువునందు ప్రయాస వ్యర్థం కాదని స్థిరులుగా ఉండి ఆసక్తితో ఉండాలని ఆశించాడు'. సామ్యూల్ ప్రపంచంతో కలిసి ఉన్నాడు. గాని ప్రజలతో వారి హృదయాలకు దగ్గరగా ఉన్నాడు. క్రీస్తును అందరికీ అందించాలనే ప్రగాఢ వాంఛ కలిగి ఉన్నాడు. నేను సామ్యూల్ సాక్షి జివితాన్ని అతిసన్నిహితంగా గమనించిన నేను అతని గూర్చి వివరించుటకు ఎంతో అతిశయిస్తున్నాను. అతను క్రీస్తు సువార్త తెల్పుటలో ఉపయోగించిన సృజనాత్మక పద్ధతులు, అతనికున్న అవకాశాలు ఉపయోగించుట క్రీస్తు ప్రేమ అతనిని ప్రభావితం చేయు రీతి ప్రశంసనీయము. ప్రతి దినము క్రీస్తు సిలువ మోస్తూ ప్రియ యేసుని సైన్య వీరులమని లోకానికి చూపించగల సాక్ష్యులముగా ఉంటున్నామా? నీవు నేను సామ్యూల్ వలె మనకున్న ఉద్యోగాల్లో, పరిస్థితుల్లో నూతన పద్ధతులలో క్రీస్తు సువార్తనందించుటకు దేవుని ప్రార్థించి వివేకాన్ని జ్ఞానాన్ని, సమయస్ఫూర్తిని పొందాలని నా ప్రార్థన గొంతెత్తి సామ్యూల్‌తో పాడగలమా? సాక్ష్యమిచ్చెదా మన స్వామి యేసు దేవుడంచు సాక్ష్యమిచ్చెదా!!

# ఎన్నిక లేని జాతి నుండి లేపి నన్ను జాతి రత్నంగా క్రీస్తు మార్చారు.

**– బాలు, బంజరా**

ప్రకటన 5:10

'ప్రతి వంశములోను ఆయా భాషలు మాటలాడు వారిలోనూ, ప్రతి ప్రజలలోను, దేవుని కొరకు మనుష్యులను కొనుచూ దేవునికి వారిని ఒక రాజ్యముగాను, యాజకులను గాను చేసితివి"

**<u>పరిచయము :</u>**

ప్రభువుకే స్తుతి మహిమ. నా పేరు బాలు. మేము లంబాడీ సంతతివారము. జిప్సీలని కూడా పిలుస్తారు. బంజారా కొండల ప్రాంతంలో జీవిస్తూ వ్యవసాయము కుల వృత్తిగా నుంటుంది. పచ్చికగల చోట్ల వలసపోతూ దండుగా ఊరూరా తిరుగుతాము. మట్టిరాళ్ళ విగ్రహాలను దేవుడుగా పూజిస్తాము. జంతువులను చంపి దేవతలకు బలులిస్తాము. ఆ జంతువుల దేవతలకు మాంసము భుజిస్తాము. నేను కూడా సంచారము చేస్తూ నా బాల్యమంతా గడిపాను. క్రీస్తు నన్ను దర్శించారు. నా సాక్ష్యము వివరించాలని నా ఆశ. నా తల్లిదండ్రులు కాపరులు. ఆంధ్రప్రదేశ్‌లో అటవీప్రాంతంలో నివసించేవారము. మా తల్లిదండ్రులు నిరాక్ష్యరాసులు. ఆవులు, గేదెలను పెంచేవారు. వాటిని బజారులో అమ్మగా వచ్చిన సొమ్ముతో మేము బ్రతికే వారము. మాకు గల స్వల్ప రాబడిలో పొలము సంపాదించాము. కొన్ని స్వంతంగా జంతువులుండేవి. మా అన్న మా న్నాన్నకు పొలము పనిలో సహాయము చేయగా నేను పశువులను కాసేవాడిని. నాకు నలుగురు అన్నలు, ముగ్గురు అక్కలు ఉన్నారు. నేను అందరిలో చిన్నవాడిని. నలుగురము చదువుకున్నాము. మిగిలిన వారు చదువులేనందున వివాహాలు చేసుకొని స్థిరపడ్డారు. మా నాన్న 82 సంవత్సరాలు కలిగి కష్టము చేసేది. నేనను దగ్గరలో నున్న పాఠశాలలో విద్యనభ్యసించే స్థలములో అన్ని మతాలవారుండేవారు. హిందువులు, క్రైస్తవులు, మహమద్దీయులు నాకు స్నేహితులుగా ఉండేవారు. నాకు కొందరి భోజన అలవాట్లు నచ్చేవి కాదు. నేను పెద్ద చదువులు చదివి కలెక్టరు కావాలనే కోరిక ఉండేది. మా ఇద్దరి అన్నయ్యలు పక్క గ్రామంలో చదువుకొనేవారు. నేను స్కూల్‌లో

చేరక మునుపు ఆవులు, గేదెలను కాస్తూ పనిలో పెట్టాలని మా నాన్న ఆశతో నుండేవాడు. మా అన్నయ్యలు వాడి పడవేసిన చొక్కాలు, పలకలు పట్టుకొని చదువున్న విద్యార్థివలె నటించేవాడిని. నాకు చదువుకోవాలన్న తపనతో నేను మా నాన్నతో సూటిగా చెప్పేశాను. నేను గేదెలు కాసేదిలేదు. చదువుకోవాలని ఉంది అని తిరగబడి అలిగాను. మా అమ్మ నన్ను కర్రతో బాదింది. నీటిలో ముంచి జుట్టుపట్టుకుని బాధించింది. నేను నా మొండి పట్టుదల వదులుకోలేదు.

చివరకు ఒక మైలు దూరంలోనున్న ఒక స్కూల్‌లో నన్ను చేర్చారు. పెద్ద చొక్కా తొడుక్కొని, కాళ్ళకు చెప్పులు లేని దీనస్థితిలో నున్న నన్ను ఉపాధ్యాయిని గమనించి మా నాన్నను పిలిచి, నాకు మంచి సరియైన సైజు బట్టలు కుట్టించి బడికి పంపాలని ఆదేశించింది. వెంటనే రెండు నిక్కర్లు కుట్టించాడు. నాకు మేము ఇంటిలో మాట్లాడే బంజారా భాష మాత్రమే తెలుసు. నాకు తెలుగు రాదు. ఒకటవ తరగతిలో చేరి చదువు ఆరంభించాను.

మా నాన్నకు తెలిసిన బ్రాహ్మణ ఉపాధ్యాయుడు నాపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పాఠాలు నేర్పించగా, 3వ తరగతిలో ప్రథమ స్థానంలో విజయాన్ని పొందగలిగాను. అదే శ్రద్ధ జ్ఞాన వివేకముతో 10వ తరగతిలో కూడా మొదటి ర్యాంకు పొందాను. 6వ తరగతి నుండి ప్రత్యేక హాస్టల్‌లో మా అన్నయ్యలతో పాటు ఉండేవాడిని. కొన్నిసార్లు లోకంలో జరిగే పరిస్థితులన్నీ గమనించి, అందరూ బ్రతికిన తర్వాత చనిపోయే వారమే కదా! ఏమీ వింతగా ఉందని బ్రతకాలని నిరాశ కల్గి పురుగుల మందు త్రాగి చనిపోవాలని తలంచాను. రెండుసార్లు ప్రయత్నంలో ఏదో రీతిగా అదృశ్య హస్తము ద్వారా క్రింద పడిపోయిన మందు ద్వారా రక్షింపపడ్డాను. ఇంగ్లీషు బాగా చదివితే కలెక్టరు పదవి చేరగలనని ఆశించి కష్టపడి చదివేతీరును బట్టి ఉపాధ్యాయులు విద్యార్థులు నన్ను చాలా అభిమానంగా, ప్రేమగా చూచేవారు. మా నాన్న సివిల్ ఇంజనీరుగా చదవమని చెప్పేవాడు. మేము రోజూ పూజించే ఆరాధ్య దైవము పేరు తుల్జాభవాని ఆ దేవత దయ వల్లనే మా ఇల్లు కాపాడి సర్వరోగాల నుండి మమ్ములను సంరక్షించి పాడి పంటలు సమృద్ధిగా ఉండు రీతిగా దీవిస్తుందని గాఢ నమ్మకంతో ఉండేవారం. ఆ దేవతకు బలులు నైవేద్యాలు అర్పించే వారము. ఆడ, మగ అంతా కలిసి కల్లు అనే

మత్తు పదార్థం త్రాగే వారము. భాంగ్ అనే మరొక ద్రావకం మత్తు కొరకు తీసికొనేవారము. వేరే దేవతలను కూడా పూజించేవారం. వారిలో హనుమంతుడు ఒకరు. వెంకటేశ్వరుడు, రాముడు, కృష్ణుడు, శివుడు, దుర్గ కాళిక, శిర్డిసాయిబాబాను సేవించేవారము. మా ఇల్లు ఒక పూరి తాటాకుల గుడిసె మాత్రమే. దానిలో ఈ బొమ్మలన్నీ తగిలించుకొనేవారము. నేను చాలా చిన్న వాడిని గనుక శరీరమంతా నేలపై నుంచి బోర్లాగా పడుకొని సాష్టాంగ నమస్కారము చేయాలని నాకు తర్ఫీదునిచ్చారు.

మా నాన్న తెల్లవారును లేచి చల్లనీటి స్నానం చేసి పూజలు చేసేవాడు. శ్రీరామనవమి నాడు అందరము కొబ్బరి కాయలు అర్పించేవారం. అప్పుడు (బాలాజీ) వెంకటేశ్వర్లు దేవస్థానము తిరుపతిని దర్శించేవారము. మూడుసార్లు సంవత్సరంలో తలవెంట్రుకలు దానం చేసేవాడిని చనిపోయిన వారి శాంతికై ప్రసాదాన్ని సమాధిపై ఉంచేవారం. అందరూ దేవు ళ్ళు ఒక్కటేననియు, వేరే సమయాల్లో, వేరే రూపాలలో ఉంటారని తలంచేవాడిని. రెండవ జన్మ ఉందని నమ్మేవారము. జంతువుగా గాని, మనిషిగా గాని జన్మించగలరని మా నమ్మకం. కర్మను నమ్మి, మంచిగా జీవిస్తే గొప్ప కుటుంబంలో జన్మించగలరని ఆశ ఉండేది.

ఈ గతంలో నేను బాగా చదివి ఇంజనీరు కోర్సులో ప్రవేశించాను. బిర్లా భవనంలో దేవుడును దర్శించేవాడిని. నా విద్యాభ్యాసం సమయంలో నాకు ప్రియమైన స్నేహితుడు బస్ ప్రమాదంలో మరణించాడు. నా జీవితం ఇదే రీతినా మరణిస్తే నా గతి ఏమని భయం ఆవరించింది. భయము లేకుండా తాయత్తు కట్టుకొని సైతాను ప్రభావం వల్ల దయ్యం ఆవరిస్తుందని ఒక ద్రావకం తీసికొని దయ్యంపట్టిన వ్యక్తిని చీపురుతో కొట్టి 2, 3 మైళ్ళు అలసిపోయే వరకు పరుగెత్తించి కొట్టేవాడు. నల్లకోడిని బలియిచ్చేవారు. తుర్జాభవానీ ఇష్టదైవం కొందరు దుష్టశక్తి ప్రభావంతో ప్రవచనాలు చెప్పేవారు. గోపూజలు చేస్తూ ఆశీర్వాదాలు కోరేవారము. కుక్కలకు పూజచేయుట ప్రత్యేకత. సజాలు అనే తీపి పదార్థం తీసుకొని కుక్క పూజ చేయుట బంజారీ ప్రజల ప్రత్యేక పూజాచారము. ఏదో పూజలు చేసి నా భయాలన్నీ పోవాలని 10 రోజులు చదువుమాని ఇల్లు చేరాను. ఈ స్థితిలో బస్సును తగుల బెట్టి నా స్నేహితుని చావుకు కారణాన్ని బట్టి దుఃఖించాము.

తిరిగి కాలేజీ చేరగానే మరొక స్నేహితుడు స్కూటరు ప్రమాదంలో మరణించుట స్వయంగా చూచాను. నాలో వింత ఆలోచనలు ఆరంభమయ్యాయి. మనమంతా తప్పక మరణిస్తాము. అయితే తర్వాత ఏమి జరుగుతుంది? వృద్ధులమయ్యాక ఈ ప్రశ్నలు కావాలి. ఇప్పుడుకాదని ఎందరో సలహాయిచ్చారు. నా స్నేహితులిద్దరు మరణించారు. వారు వృద్ధులు కాదు కదా! నా సృష్టి కర్త ఎవరో నాకు తెలియదు. నా జీవితం తర్వాత మరొక జీవితం ఉందో లేదో నాకు తెలియదు. ఈ ఉమ్మడి భావాలు నన్ను మరింత ఎక్కువ పూజలు చేసే అవసరత కలిగించాయి.

**క్రైస్తవ విశ్వాసుల పరిచయం :**

నా విద్యాభ్యాస సమయంలో నాకు మంచి క్రైస్తవులు స్నేహంగా ఉండేవారు. క్రీస్తు సువార్త, పరిచర్య, మహిమలెన్నో కథలుగా ఆకర్షిణీయంగా చెప్పేవారు. వారు మంచి ఆదర్శ జీవితం జీవిస్తూ ప్రేమామయులై మా ఆచారాలకు చాలా విభిన్నంగా ఉండేవారు. వారు హాస్టలులో దినచర్యగా ఉదయ్యాన్నే లేచి బైబిలు చదువుకొనేవారు. రేడియో సందేశాలు వినేవారు. క్రైస్తవ సమవేశాలకు వెళ్తూ వాటి సారాంశము గూర్చి చర్చిస్తే ఆనందంతో చాలా ప్రశాంతంగా ఉపకారులుగా జీవించేవారు.

నేను కూడా వారిని అనుకరిస్తూ, భజనలు చేస్తూ మా దేవతల ప్రభావాన్ని గూర్చి ప్రచురణ చేస్తూ ఎన్నో పుస్తకాల కబుర్లు చెబుతూ కాలయాపన చేసేవాడిని. నా గది ఒక గ్రంథాలయంగా మారింది. గాంధీ, వివేకానంద, రామకృష్ణ పరమాహంస పుస్తకాలు చదివి వారంతా క్రీస్తు బోధలు వీటిని మించినవని చెప్పేవారు. నాకు చాలా ఆగ్రహం కల్గేది. వారంతా క్రీస్తును గూర్చిన సందేశాలున్న పుస్తకాలను ఇచ్చారు. ఎవ్వరూ చూడకుండా ఈ క్రీస్తు ఎవరు? ఈయన ప్రత్యేకత ఏమిటి? అంటూ రహస్యంగా చదువసాగాను. అంతే కాదు మహమద్దీయుల ఖురానులో ఏముందో సురా మరియమ్ అనే పుస్తకాన్ని కూడా చదివాను. ఆ పుస్తకంలో క్రీస్తు గూర్చి వివరాలుండుట నన్ను ఆశ్చర్యపర్చింది. ఈ క్రీస్తే రక్షకుడా, సృష్టికర్త గూర్చి అర్థంకా గలదా? ఈ రీతిగా ఆలోచిస్తూ బైబిలు కొనుక్కొని మత్తయి సువార్త నుండి చదువుట ఆరంభించాను.

నేను చదవిని పుస్తకాలకు భిన్నంగా పాపులు, వ్యభిచారం చేసేవారు. హంతకులు గూర్చిన వివరాలు చాలా ఆసక్తి కల్గించాయి. నిజంగా నా జీవిత విధానం పాప

పూరితమని గ్రహించుట ఆరంభించాను. బైబిలు పరిమాణాలు నా వంటి పాపికి తగినవికావని సరిరాని అయోగ్యుడనని పూర్తిగా స్వయముగా నాకు నేనే గ్రహించుకోగలిగాను. క్రీస్తే నా పాపాలకు విముక్తి నిచ్చి రక్షించగల సమర్థుడని బైబిలు సత్యాల ద్వారా గ్రహించగలిగాను. ఆయన శ్రమలు అన్యాయంగా సిలువ బాధలు భరించి మరణించింది నా పాపం కొరకని నమ్మి ఆయన రక్తం నిజమైన పాప పరిహార బలిగా నమ్మి, నేను చేసిన పూజలన్నీ అర్థము లేనివని సిగ్గుపడ్డాను. నాకు ప్రార్థించుట రాదు.

"క్రీస్తూ, నీవెవరో నాకు బైబిలు నేర్పింది. నీవు రక్షకుడిగా నా హృదయములోకి రండి. నేను పాపిని నా పాపాలు పరిహరించుటకు నేనేమీ బలిని ఇవ్వనవసరము లేకనే 2000 సంవత్సరాల క్రితమే బలిగా నిన్ను నీవే రక్తం చిందింది నాకు మేలు చేశావు. ఇక నిన్నే నమ్ముతానయ్యా" అన్నాను. నేను ఒంటరిగా గదిలోనికి వెళ్ళి తలుపు వేసుకొని రహస్యమందున్న క్రీస్తుకు నా జీవితాన్ని సమర్పించుకున్నాను. నా స్నేహితులెవ్వరూ లేని సమయంలో దేవునిలో సమయాన్ని గడిపాను. వింతైన శాంతి సంతోషము నా హృదయంలో నిండిపోయింది. ఇది చాలా కొత్త అనుభవం. గతంలో ఎన్నో పూజలు చేసినను ఈ అనుభూతి పొందలేదు. నాలో లోకాశలు, గర్వము, చిరాకు అన్నీ సమసిపోయాయి. నా క్రైస్తవ స్నేహితుల వలె నా జీవితం సౌమ్యంగా ప్రేమ నిండిన తగ్గింపు జీవితంగా క్షణంలో మారిపోయింది. హల్లెలూయా. మనము దేవుని చేతి పనివారమై యున్నామని గ్రహించాను. దేవుని సంతోష పెట్టుటకు నా వంతు ప్రయత్నం చేయాలని గ్రహించాను. బైబిలు పదేపదే శ్రద్ధతో చదివి దాని సంపూర్ణ సారాంశాన్ని తపనతో గ్రహించాలని ఆశించాను. నా కిష్టమైన రీతిగా ఇంతవరకు జీవించాను కాని ఇక నుండి ఆయన చిత్తానుసారంగా జీవించాలని ఆశించి జీవించసాగాను.

నాకు ఎలా జీవించాలో మెళకువలు, వివేకాన్ని ఇవ్వమని ప్రార్థించుకొనేవాడిని. దైవ వాక్యం ద్వారా, భక్తులు, స్నేహితుల సందేశం ద్వారా సూటిగా క్రీస్తు మాట్లాడారు. ప్రతి అనుభవం బైబిలు ఆధారంగా సంపాదించుకొను ధన్యత ప్రభువే ప్రసాదిస్తున్నారు.

నా విద్యాభ్యాసం పూర్తయింది. నా నూతన విశ్వాసాన్ని నా లంబాడీ ప్రజల మధ్య క్రీస్తే రక్షకుడనియు, బలులు పూజలు ఆచారాలన్నీ వ్యర్థమని చాటి చెప్పుటకై

ప్రయత్నిస్తున్నాను. ఎన్నో ప్రశ్నలు వ్యతిరేకతలు హింసలు, శ్రమలు నాకు దాగి ఉన్నాయని నాకు పూర్తిగా తెలుసు. క్రీస్తు కొరకు పౌలు భరించిన శ్రమలు నాకు ఆదర్శము. సువార్తకై సిగ్గుపడువాడను కాను అనే నినాదముతో సువార్త ప్రకటించు పాదాలు సుందరమని నమ్మాను. నా ఈ కొత్త విశ్వాసము నాకెంతో నెమ్మది, శాంతి, నిరీక్షణను ప్రసాదించింది.

ప్రియ చదువరీ, ఎన్నికలేని పేద జాతి నుండి క్రీస్తు ప్రకటనలో చెప్పినట్లు ఆయా జాతుల నుండి, భాషలు మాట్లాడు వారి నుండి క్రీస్తు ఆకర్షించుకొని తన వారిగా మార్చినట్లు నన్ను పూర్తిగా మార్చారు. నా బాల్యము హీనస్థితి గలది. చదువు పై ఆసక్తిని బట్టి నాకు దేవుడే తపననిచ్చి విద్యావంతుడిని చేశారు. నా లంబాడీ జాతిలో గొప్ప విద్యావంతులు చాలా అరుదు. నాకీయోగ్యత నిచ్చి క్రీస్తు ప్రేమను గ్రహించే ధన్యత నిచ్చినందుకై క్రీస్తుకు నా జీవితాన్ని సమర్పించి నిత్యత్వంలో చేరు ధన్యత నా లంబాడీ ప్రజలు పొందుటకు నావంతు ప్రయాసపడాలని నా నిర్ణయము. నా ఈ సవాళ్ళు గల జీవితంలో క్రీస్తు అద్భుతాలు చేయునట్లు నా కొరకు ప్రార్థించండి. మీరు కూడా క్రీస్తే గొప్ప రక్షకుడని నమ్మండి. ప్రభువు మనలనందరికీ నిత్య జీవాన్ని ప్రసాదించు గాక. ఆమెన్! హల్లెలూయా.

'యే యోగ్యత లేని నాకు జీవ కిరీటమిచ్చుటకు.. నీ కృప నన్ను వీడక, శాశ్వత ప్రేమగా మారెను.. కృపామయుడా నీలోనా నివసింప చేసినందున ఇదిగో నా స్తుతుల సింహాసనం..

# ప్రేమించి నన్ను వెదకి రక్షించిన క్రీస్తు నా ప్రభువు

**మమత, హైదరాబాద్**

మత్తయి 7:7 ‘అడుగుడి మీకు ఇవ్వబడును. వెదకుడి మీకు దొరుకును. తట్టుడి మీకు తీయబడును’ ఉత్తర భారత దేశంలో అగ్రకులంలో జన్మించాను. నాకు ఇద్దరన్నయ్యాలు ఒక సోదరి ఉన్నారు. నా తల్లికి పూజలిష్టము. హైందవ ధర్మాలను, పారంపర్యాచారాలను సాంప్రదాయాలను నేర్పించింది. మాకు చాలా పెద్ద ఇల్లుండేది. ఉదయాన్నే స్నానము చేసి పూజల చేయుట పరిపాటి. మా ఇంటి మధ్యలోనే ఒక పాముల పుట్ట ఉండేది. నాగ దేవత మా ఇష్ట దైవము. సజీవ పాములను పూజిస్తూ శ్లోకాలు, మంత్రాలు వల్లించేవారము. ఆ పాము మా ఇంట్లో ఒక వ్యక్తిగా వ్యవహరించేది. భయం లేకుండా జీవించుట కలవాటయింది. మాకు సంతోషమాత ఇష్ట దైవముగా కూడా పూజించేవారము. అనుదినము పూజలు చేస్తూ శుక్రవారం, శనివారాలు ఉపవాస దీక్షతో ఆవుని పూజిస్తూ ఆ ప్రసాదాన్ని తీసుకొనేవారం. మా నాన్న చాలా కష్టించి పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. స్వంత వ్యాపారము కూడా స్నేహితుల సలహాపాటించి ఆరంభించి తీవ్ర నష్టాన్ని పొందాము. ఇక బాధతో ఇల్లు విడిచి దూరదేశాలు మమ్ములను కూడా మరచి వెళ్ళిపోయారు. మేమంతా చాలా ఏడ్చాము. ఎంతో కాలము మా నాన్న సమాచారం అందలేదు. చాలా దుఃఖపడి కృంగిపోయాము. మేము బాధలో నుండగా క్రీస్తును నమ్మిన క్రైస్తవులు చాలా ప్రేమతో మెలిగే వారు. దయతో కష్టాలలో ఉన్న వారికి ఊరటనిస్తూ దైవ ప్రార్థనలు జరిపేవారు. మా దుఃఖము గమనించి మా ఇంటికి వచ్చారు. ఎన్ని కష్టాలు వచ్చినా మా దేవుడు తప్పక పిలిస్తే వింటాడు. శ్రమలు తొలగిస్తాడు. ఆ క్రీస్తు సువార్త చాలా గొప్పవి వరాలు గలవి. మీరు వినాలి అంటూ రోజూ వచ్చి బోధతో పాటు మంచి మాటలతో ప్రార్థించేవారు. మొదటిగా మా అక్క వారి బోధలన్నీ నమ్మింది. క్రీస్తుపై నమ్మకం కల్గింది. క్రీస్తును రక్షకునిగా స్వీకరించి వారితో సహవాసం చేస్తూ ప్రార్థించుట నేర్చుకొనగల్గింది. నాకైతే మా అక్కపై చాలా కోపం వచ్చింది. మన మతముండగా క్రొత్త మతంలోకి పూర్తిగా మారుతుందని వ్యతిరేకించాను. ఆమెను చాలా దుఃఖ పెట్టి వాదించేదాన్ని క్రీస్తును వదిలి పెట్టమని వేధించేదాన్ని.

నన్ను నా ఆలోచలనను మా ఇంటికి వచ్చిన క్రైస్తవుల పాస్టరు గారు పిలిచి 'అమ్మా నీవు ఈ భక్తుల జీవితాలు చదువు' అంటూ సాధు సుందర్‌సింగ్ కైలాస మహర్షి వంటి క్రీస్తు భక్తుల జీవిత గాథలు, మంచి మాటలున్న కరపత్రాలందించే వారు. ఎందుకైనా మంచిది అంటూ ఈ క్రీస్తు ఎవరు? ఎందుకని అక్క ఇష్టపడిందనే ఆలోచనతో క్రమంగా చదువుట కారంభించాను. కొన్ని సిడిలు కూడా విన్నాను. నా వలె హిందువులు నా నుండి క్రీస్తును నమ్మిన విశ్వాసుల జీవితాలు నాకు వింతగా తోచాయి. ఆసక్తి పెంచాయి. నిజంగానే గొప్పతనము ఏదో వింత శక్తిగలదే ఈ క్రైస్తవులు నమ్మిన మతమని ఆలోచించి క్రమంగా ఆకర్షింపబడి ఈ క్రీస్తు ప్రేమగలవాడు గనుక ఆయనను నమ్మిన వారు మా కష్టాలలో ఆదుకున్నారు కదా! అని నేను కూడా అక్క వలె క్రీస్తును అంగీకరించను నా జీవితంలో అశాంతి, విచారం ఎందుకని బాధిస్తుందో అర్థమైంది. నా పాపము గూర్చి ఒప్పుకొని దేవుని క్షమాపణ కోరాను. క్రీస్తును నమ్మిన వెంటనే వింతైన ఆనందం నా హృదయంలో నిలిచింది. ఈ క్రీస్తును ప్రేమించాలని ఆయనే ప్రతి వ్యక్తి రక్షణకై ఒక ప్రత్యేక పద్ధతి ఉపయోగించగలరని అక్క, నేను బాధలో నుండగా పరియమైన క్రైస్తవుల విశ్వాసం గొప్పదని నమ్మాను. నా కెందుకో వేయి ఏనుగుల శక్తిని పొందిన భావంతో శాంతి పొందాను. ఆర్థిక ఇబ్బందుల వల్ల మా ఇల్లు అమ్మాము. అదే ధరతో మరొక ఇల్లు కొన్నాము. నా చదువు మరలా పూర్తి చేసి ధైర్యంగా నిలచి ఆ కాలంలో ప్రభువుతో సమయము గడిపి ఆధ్యాత్మిక శక్తిని పొందాను.

నేను కొత్తగా క్రీస్తును వెంబడించుట ఆరంభించిన తర్వాత గతంలో నేను పూజించిన దేవతలను పూర్తిగా మర్చిపోయాను. బైబిలు చదువుట, ప్రార్థించుట క్రైస్తవులతో సహవాసం కల్గి యుండుటలో ఆనందాన్ని పొందాను. మరెక్కువ క్రీస్తును గూర్చి తెలుసుకోవాలనే తపన నాలో ఆరంభమైంది.

నా విద్యాభ్యాసంలో దేవుని హస్తము స్పష్టంగా చూచాను. అప్పట్లో బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసి రిజల్ట్స్ కొరకై వేచియున్నాను. ఆశతో కనిపెట్టిన రిజల్ట్స్‌లో నా మార్కులు రెండు తక్కువైనందున ఫెయిల్ అయ్యాను. చాలా దుఃఖంతో కృంగిపోయాను. నాకు బైబిలు చదివి ప్రార్థించాలనే ఆశ కల్గింది. మత్తయి 6:33 'మీరు దేవుని రాజ్యాన్ని నీతిని మొదట వెదకాలి. అప్పుడు మీ కన్నియు లభిస్తాయి' అని క్రీస్తు స్పష్టంగా

బోధించారు. దేవుని నీతిని వెదకినచో విజయము ఆనందము ఐశ్వర్యము ఇస్తారని గ్రహించాను.

ఉద్యోగాన్వేషణ ఆరంభించాను. లంచము ఇవ్వాలంటే మనస్సు రాలేదు. లంచం లేనిచో ఉద్యోగం లేదు. అసాధ్యములను సుసాధ్యము చేయగల ప్రభువునే ఆశ్రయించాను. ప్రార్థన ద్వారా నేను కోరిన స్థలంలో లంచం లేకుండా నాకు ఉద్యోగమిచ్చారు. ప్రార్థనా శక్తి ద్వారా నా వివాహము జయకరంగా జరిగింది. అందరూ ఆశ్చర్యపడు రీతిగా ప్రభువును నమ్మిన విశ్వాసి లభించారు. మాకు దేవుడొక బాబును కూడా ఇచ్చారు. లెక్కించలేని మేళ్ళు చేసిన క్రీస్తుకు నేనేమివ్వగలను. నా రక్షణ పాత్రను చేబూని కృతజ్ఞతలర్పిస్తున్నాను. లెక్కించలేని స్తోత్రములే దేవా నీ కొరకై చెల్లింతును. ఆమెన్!

# నా రక్షకుడైన క్రీస్తు నమ్మి ఆత్మీయ బలం పొందాను

**– డెన్నిస్, కాలిఫోర్నియా, అమెరికా**

యెహోషువా 3:5 'యెహోవా మీ మధ్య అద్భుత కార్యము చేయును. గనుక మిమ్మును మీరు పరిశుద్ధరచుకొనుడని జనులకు ఆజ్ఞ ఇచ్చెను'

ప్రభువు నామములో మీకు నా వందనాలు నా జీవితము సినిమా రంగంలో ప్రతిభ పొందింది. ఆ పేరు డెన్నిస్ గతంలో గొప్ప సంచలనాన్ని కల్గించిన సర్ఫర్ బేతనీ గాథ సినిమా తీయుట వల్ల ఆ సినిమాలో స్వయంగా నటించాను. నేను బేతనీ తండ్రి పాత్రను పోషించాను. నేను ఒక తండ్రిగా ఎన్నో శ్రమలు ఎదుర్కొన్నాను. దేవుడు నాకు అద్భుత విడుదల నిచ్చారు. నేను కథ నిజమైనదని తెలిసినను అందు జరిగిన అనుభవం తెలుసుకోకుండా తండ్రిగా నటించుటకు ఒప్పుకున్నాను.

**<u>బేతజనీ నిజ అనుభవం :</u>**

బేతనీ సరిగ్గా 13 సంవత్సరాల వయస్సులో నీటిపై సర్ఫర్‌గా ప్రతిభ పొంది ప్రయోగం చేస్తుండగా భయంకరమైన బాధ ఎదుర్కొంది. షార్క్ చేప ఆమె చేతిని కొరకేసింది. 60 శాతం రక్తము కారిపోయి నీరు రక్తమయమైంది. ఆమెకు కన్నీరు రాలేదు. అతి ధైర్యంగా క్రీస్తును కీర్తిస్తూ దావీదు కీర్తన 23 పాట పాడుకోగల్గుట అద్భుత అనుభవం. ఆ వయస్సులో ఆమెకు ఆధ్యాత్మికత అనుభవాల్ని అందించగల్గిన కుటుంబీకులను ప్రశంసిచాలి. తల్లిదండ్రులు బైబిలు జ్ఞానములో జీవితానికి అన్వయించగల్గిన భక్తిని అందించారంటే అది ఏంతో ఘనమైన అద్భుత తర్ఫీదుగా తలంచాలి. వారు వెళ్ళు సంఘము మంచి క్రైస్తవ విలువలున్న సభ్యుల సమాజమైనందున ఆ కుటుంబము సాక్ష్యము. వివిధ ప్రాంతాలలో గొప్పగా పేరు పొందింది. నేను నటించిన సినిమా పేరు పొందింది. వీరి తల్లిదండ్రుల భక్తి విశ్వాసాలు నాకు ఆదర్శంగా నిలిచాయి. ఆయన అనుభవం నాకు సహానుభవం కల్గించుట విశేషము. బిడ్డలు తల్లిదండ్రుల సమక్షంలో శ్రమ బాధ అనుభవించుట వారి మానసిక క్షోభవర్ణనాతీతము. బిడ్డల శ్రమను తొలగించాలని విశ్వప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ఏమి చేయాలన్నా తెగింపుతో చేయుటకు చూస్తారు. కొన్నిసార్లు వారి చేయి దాటి పోయి దుఃఖ పరిస్థితులు ఎదుర్కొని కృంగిపోయే అనుభావాలు మిగులుతాయి.

నా జీవితంలో 2007 నవంబరు నెల మరుపురాని సమయము. నేను నా భార్య కింబర్లీ జీవితంలో బిడ్డలు కావాలని ఆశించగా ఎన్నోసార్లు నా భార్యకు గర్భస్రావం జరిగింది. చివరకు అద్భుతంగా కవల పిల్లలు జన్మించారు. ఎంతో ఆరోగ్యంగా ఒక బాబు పాపకు తల్లిదండ్రులుగా దేవుని స్తుతించాము. బాబు పేరు థామస్, పాప పేరు గ్రేస్. మా ప్రార్థనలు దేవుడు ఆలకించి అందించిన దీవెనగా మేము చాలా ఆనందించాము. అప్పట్లో నా బిడ్డలిద్దరూ 12 రోజులు వయస్సున్నవారు. చాలా సన్నగా పీలగా జన్మించారు. నా రెండు చేతుల్లో ఇద్దరినీ ఇముడ్చుకోగల సైజులోనుండే వారు. ఒక రోజు వారిద్దరికీ వింతైన గుర్తులు శరీరముపై కనిపించాయి. చిన్న బాబు బొడ్డు వద్ద, పాప వ్రేలి వద్ద ఎర్రని గుర్తులున్నాయి.

నా భార్య వెంటనే డాక్టరును పిలిచి చెబుదామండీ అని అడిగింది. కొత్త తల్లిగా ఆమె ఆతృత గ్రహించాను. నా బిడ్డలను సంరక్షించే పిల్లల డాక్టరును సంప్రదించిన వెంటనే ఆస్పత్రికి తెమ్మని తెలిపింది. ఏదో గణనీయమైన ఇన్‌ఫెక్షన్ మందుల వల్ల చెడు మార్పులు కలిగాయని గుర్తించి విరుగుడు మందులు వాడండి. మీరేమి భయపడవద్దని అభయమిచ్చారు. మేమిద్దరము బిడ్డలను వదలి ఒక్క క్షణం కూడా వదిలి వెళ్ళాలని లేదు. ఆ రాత్రంతా ఆస్పత్రిలోనే గడిపాము. ఆ తర్వాత రోజు నర్సు నరాలలో ఎక్కించే మందుల్లో ఏదో కలిపినట్లుగా స్పష్టంగా గుర్తించాము. ఏమి చేస్తున్నారని ప్రశ్నించగా రక్తము గడ్డగట్టకుండా సంరక్షిస్తున్నామన్నారు. వారు క్రమంగా చేసే పరిచర్యగా తెలిపారు. ఇక ఈ పరిస్థితుల్లో మేము రాత్రంతా నిద్రలేక చాలా అలసిపోయాము.

నేను నా భార్య ఇంటికి వెళ్ళి కాసేపు విశ్రాంతి తీసుకోవాలని ఇల్లు చేరాము. ఆ రోజు 9 గంటల సమయంలో నా భార్య 'డెన్నిస్, నాకెందుకో సందేహంగా ఉంది. ఇద్దరు బిడ్డలు మరణానికి చేరువవుతున్నట్లుగా భావిస్తున్నాన'ని తెలిపింది. మన బిడ్డలు దేవుని మంచి చేతుల్లోనే ఉన్నారు. అని ధైర్యం చెప్పాను. నేను వెంటనే ఆస్పత్రికి ఫోను చేసి కనుక్కొన్నాను. బిడ్డలిద్దరూ బాగున్నారని జవాబిచ్చారు. తెల్లవారిన వెంటనే 6 గంటలకు ఆస్పత్రి వెళ్ళాము. మేము వెళ్ళే సరికి చాలా కంగారుగా డాక్టర్లు, నర్సులు బిడ్డల చుట్టూ చేరి యుండుట గమనించి ఏదో ఉపద్రవము ఎదురైందని గ్రహించాము.

ఏమైయుంటుందోనని మౌనంగా ప్రార్థిస్తూ దరికి చేరాము. మా పిల్లలను సంరక్షించే నర్సు తన పొరపాటు వల్ల పిల్లల డోసు వేయుటకు బదులు పెద్ద వారికుపయోగించే మందు వేసిందట పిల్లల డోసు 10 యూనిట్లు వేయాల్సింది 10,000 యూనిట్లు వారి శరీరానికి చేరింది. ఒక్కసారి కాదు ఆ మందు రెండుసార్లు వేసిందట. అత్యధికంగా వేసిన మందు ఫలితంగా బిడ్డలిద్దరి రక్తము నీటి వలె పల్చనగుట ఆరంభించింది. అది ఆగుట లేదు. రక్తము ధారగా ప్రవహించుట ఆరంభించి బ్యాండేజీలను తాడిపేస్తుంది. అది అతి భయంకరమైన దృశ్యంగా మమ్ములను భయభ్రాంతులను చేసి ఆందోళనకు గురి చేసింది. ఇదే పరిస్థితి మరొక ఆస్పత్రిలో జరిగిందని పిల్లల డాక్టరు వివరించసాగింది. అది అమెరికాలో ఇండియాపోలిస్ ప్రాంతంలో ఆరు మంది పసివారికి ఈ రక్తము పల్చనగుటకు వాడే మందు వాడినందిన వారు మరణించిన వార్త వివరించింది. మాకు వెన్నులో నుండి చలివణుకు ఆరంభం అయింది. ప్రభువా, మా బిడ్డలనీ ప్రమాదం నుండి తప్పించండి. మరణానికి అప్పగించకండి. బ్రతికించండి. మాపై దయ చూపండి ఈ రీతిగా ప్రార్థించాము. నా జీవితంలో అతి ప్రాముఖ్యమైన అంశము ప్రభువుని ప్రార్థించుటయే. నా బాల్యంలోనే ఆత్మీయంగా ఆధ్యాత్మిక ధ్యానం ప్రాధాన్యత గల కుటుంబంలోనే పెరిగాను. నా ప్రార్థనా జీవితానికి పునాది అదే. అమెరికా టెక్సాస్ ప్రాంతంలో నా బాల్యంలో నేను వెళ్ళిన చర్చి ప్రముఖ స్థానం వహించింది. నాతో పాటు డజను మంది బాలురంతా  ఆ గొప్ప చర్చి సండేస్కూలు సభ్యులుగా పెరిగాము. ఒకసారి కేక వేస్తే బాలురంతా పోగయ్యేవారము. ఇక సైకిళు ్ళలతో తిరుగుచూ, ఆటలు ఆడుచూ తిరిగేవారము. మా తాతగారు అనగా అమ్మనాన్న బాప్టిస్టు పాస్టరుగా మంచి పేరు ఉండేది. నేను మా అన్నయ్య కలిసి భక్తి జీవితానికి అలవాటయ్యాము. అది మా అమ్మమ్మకు ప్రసాదించిన గొప్ప సంపద భక్తియే. మేము క్రమంగా కాలిఫోర్నియా తరలి వెళ్ళాము. ఆ తర్వాత ఆట పాటలన్నీ కట్టిపెట్టి విశ్వాసజీవితానికి అలవాటయ్యాను. దేవుని అన్వేషించుట అలవాటైంది. ఆధ్యాత్మిక అనేక పుస్తకాలు చదువుట కలవాటయింది. మా తాతగారి ప్రసంగాలకాధారమైన బైబిలులో ఎల్లగా గుర్తున్న దైవ వాక్యాలన్నీ నాకు అతిప్రీతి పాత్రంగా మారాయి. అందులో తప్పిపోయిన కుమారుని గాథ నాకు అతి ప్రాముఖ్యత వహించిన భాగమైంది. నాకు నచ్చిన ఆ కథలో తండ్రికున్న ఇద్దరు కుమారులు నా జీవితంలో నేను

సమన్వయంచుకోగల వారని భావించాను. ఈ రీతిగా ఆలోచనలు నన్ను నా గతంలో ఆత్మీయానుభవాలన్నీ జ్ఞాపకం చేయగా వాస్తవంలో ప్రవేశించాను. నా బిడ్డలిద్దరు ప్రమాదకరమైన స్థితిలో ఉన్నారు. తప్పిపోయిన కుమారుని కథలో తండ్రి ఆవేదన గుర్తుకువచ్చింది. ఆయనలో అవ్యక్తం కాని ప్రేమ, భయము, అసహాయత, చింత ఈ భావాలన్నీ కలబోసి తిరిగి వస్తాడో రాడో లేదా ఎప్పుడు ఇల్లు చేరగలడో నన్న బాధతో వేచియున్న ఆతృత గల తండ్రిగా నిలిచాను.

నా భార్య నా బిడ్డలిద్దరి బాదను చూస్తూ సముదాయించాలనే ప్రయత్నంలో ఉంది. మేమిద్దరము ఎంతగా ప్రయాస పడిననూ వారికి నెమ్మది దొరకలేదు. మేము వేదనతో దేవుని పదే పదే ప్రార్థించసాగాము. 'ప్రభువా మా బిడ్డను బ్రతికించండి' ఇదే మాటను మేము ఉపయోగించాము. మేము ఎంతో ప్రార్థించినందునే మేము ఈ బిడ్డలను పొందగలిగాము. ఎన్నో గర్భస్రావాల అనుభవంలో ఎంతో నిరీక్షణతో కనిపెట్టగా పొందిన ప్రథమ సంతాను మరణము చేరువగా నున్నారనే బాధ మమ్ములను కృంగదీస్తుంది. నా హృదయాంతరంగాల్లో దేవునిపై గల ప్రగాఢ విశ్వాసం వల్ల నాలో నిరీక్షణ మిగిలింది. ప్రతి వ్యక్తి పట్ల దేవునికి ఒక ప్రత్యేక ఉద్దేశ్యము తప్పక కల్గియుంటుంది. ఈ పరిస్థితుల్లో నా బిడ్డల పట్ల దేవుని ప్రణాళిక ఏమైయుంటుంది? ఈ విషాదము నుండి ఏమి సంభవించగలదు? దేవా, సమస్తము నీ చిత్తమే సిద్ధించాలి ప్రభువా అని ప్రార్థించాను. ఒక్కసారిగా కోపం చెలరేగింది. ఎందుకీ మెడికల్ నర్సు లేబిల్ చూడక తప్పు మందు ద్వారా ఎంతటి ప్రమాదస్థితికి గురి చేసిన స్థితికేమి శిక్ష వేయవచ్చును? ఎందుకీ స్థితి సంభవించింది? మేము నర్సు మందు ఇచ్చిన సమయంలో సమీపంగానే ఉన్నాము. మందుపై జాగ్రత్తను సరిగ్గా ఎందుకు చూడలేకపోయింది? అది ఆమె బాధ్యత కదా! ఎంత ఘోర పరిమాణాలనెదుర్కొంటున్నామో గ్రహించలేకపోతున్నామని దుఃఖించసాగాము. డాక్టర్లు నర్సులు కంగారు పడుతూ తిరుగు చుండగా నిశ్చేస్టులమై జరుగబోవు అనుభవం కోసం కనిపెట్టి ప్రార్థించసాగాము. నేనే ఒక సినిమా యాక్టరును గనుక నా వ్యక్తిగత అనుభవాలన్నీ బయట ప్రపంచంలో పేపర్లో, టివి వార్తలలో మారుమ్రోగుతాయేమోనన్న భయంతో నుండగా నేను ఊహించినట్లే కంప్యూటరు ప్రపంచంలో మా అనుభవం ప్రచారమైపోయింది. ప్రభువు మహా కృప వల్ల ప్రమాదకరమైన మందు తీసుకున్న మా బిడ్డలకు సరిగ్గా 41 గంటలు గడిచిన తర్వాత

పరిస్థితి కుదుట పడింది. రక్త ప్రసరణలో గణనీయమైన స్థిరత కల్గింది. ప్రశాంతంగా నిద్రపోయారు. నరాల డాక్టర్లు ప్రత్యేకంగా పరీక్షలు జరిపి మెదడు సరిగ్గానే పనిచేస్తుందని తెలిపారు. అన్ని అవయాలపై స్పెషలిస్టులంతా పరిశోధనల ఫలితంగా సంపూర్ణ ఆరోగ్యంతో నా బిడ్డలు థామస్, గ్రేస్‌లు ఇల్లు చేరారు. మా జీవితాలు సరియైనవని మౌనంగా గడపాలని తోచలేదు. నా భార్య తీవ్రంగా పరిశోధన కొనసాగించింది. ఎంతో మంది వ్యక్తులను సంప్రదించి వైద్య రీత్యా ఎన్నో పొరపాట్లు జరిగినందున ఎందరో ప్రాణ నష్టం పొందుట మాకు బాధ కల్గించింది. దేవుని కృప వల్ల మా బిడ్డలు బ్రతికారు గాని ఎందరో ప్రాణాలు కోల్పోయిన సత్యాలు వెలువడ్డాయి. ఈ పరిస్థితులన్ని మెరుగుపర్చాలన్న భారం కల్గింది. వైద్యరీత్యా జాగ్రత్తలు తీసుకొని ప్రతి వృత్తిలో రెండుసార్లు లేదా మూడుసార్లు సరిగ్గా సరిచూచుకొని మందులివ్వాలని వైద్యం జాగ్రత్తగా చేయాలని గతంలో 6 మంది ఇండియానాలిస్ ప్రాంతంలో మరణించిన గతి ఎవరికీ పట్టరాదని మా భావం. దీనికై మేము ఒక ఫౌండేషన్ సుస్థిర పరిచి ఆరోగ్య పద్ధతులు మెరుగుపర్చదలిచి మాకు జరిగిన దుస్థితి మరెవ్వరికీ రాకూడదని మా పరిస్థితి ఆస్పత్రిలో దుఃఖకరంగా నుండగా ఎందరో అపరిచితులు మా బిడ్డలకై భారంతో ప్రార్థించేవారు. నేటికీ సంఘటన జరిగి మూడు సంవత్సరాలు గడిచినను, నా భార్య నేను రెస్టారెంట్లులో భోజనం చేయు సమయంలో ఎవరో అపరిచిత వ్యక్తి సమీపించి అయ్యా మీ బిడ్డల గూర్చి ప్రమాదం జరిగినప్పటి నుండి నేటి వరకూ ప్రార్థిస్తూనే ఉన్నాను అన్నారు. మేము వారికి ధన్యవాదాలు తెలిపాము. దేవుని అద్భుతమైన ప్రేమ వల్ల అందరి ప్రార్థనల ఫలితంగా అద్భుత చిన్నారులుగా పేరు పొందిన నా బిడ్డలనుబట్టి దేవుని స్తుతిస్తాను.

కేవలం ప్రార్థనాశక్తి వల్ల నా బిడ్డలు బ్రతికారని నా దృఢ విశ్వాసము. ఒక్కొక్కసారి నా బిడ్డలున్న గదిలోనికి ప్రవేశించి వారు పుట్టినప్పుడు నా రెండు అరచేతుల్లో నుంచుకున్న రోజుల్లో అతి చిన్న వారిగా నున్నారు. ఆ రోజుల్లో నేను పొందిన అనుభవం జ్ఞాపకం చేసుకొని, వారు పెద్ద వారై ఆరోగ్యంగా నిద్రలో నుండగా చూచి దేవుడు రక్షించిన విధానం బట్టి దేవుని స్తుతిస్తాను. నేడు మేము అతి జాగ్రత్తలు తీసుకోవలసిన సంస్థల నేర్పరుచుట ద్వారా అనేక పసి బిడ్డలు రక్షింపబడుచున్నారు. ఇది కేవలము నా చిన్న బిడ్డల ఉనికి వలననే జరిగింది. ఎవరైన మానవ శక్తితో ఎన్నో కార్యక్రమాలు చేపట్టవచ్చును. కానీ మానవ శక్తికి అతీతమైన గొప్ప దైవ శక్తి ఉంది. నేను ఆ దివ్య

శక్తిని ఆశ్రయిస్తాను. ఎన్నటికైనా ఆ దేవుని నమ్ముటలో ఘనపర్చుటలోనే గొప్ప కార్యాలన్నీ అసాధ్యాలు సుసాధ్యాలుగా మారతాయని నా దృఢ విశ్వాసం. ఎన్ని పెడదారులు త్రొక్కినా చివరకు తప్పిపోయిన కుమారుడు తండ్రిని చేరాడు.

రోమా 5:3,4,5 'శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగుజేయునని ఎరిగి శ్రమలయందు అతిశయింపడుదము' ఈ శ్రమలో పరిశుద్ధాత్మ యందు అతుకబడినవారమై సకల ఐశ్వర్యం గల వారమగుదుమని నమ్మాలి. ఆత్మీ వర్ధిల్లాలి అన్ని విషయాల్లో వర్ధిల్లగలము. మన అవసరాలలోనే ఆక్రందన ఉందా? మన ఆత్మ ఎంత బరువుందో ఆత్మల పోషణకై జాగ్రత్త వహించాలి. దేవుని కొరకై దుప్పి నీటి వాగుల కొరకై ఆశించిన తృష్ణ గలవారమై ఇతరుల క్షేమాన్ని కాంక్షిస్తూ విశ్వాస జీవితాన్ని క్రీస్తుపై ప్రతి భారము పెట్టుట ద్వారా అసాధ్యాలన్నీ సుసాధ్యాలుగా మార్చగము. అట్టి ధన్యత మీకు లభించాలని నా దీన ప్రార్థన. నేను సినిమా రంగంలో ఎంత ప్రగతి సాధించిననూ అదంతా దేవుని హస్తము నాపై ఉండుటయేనని నా నమ్మకము. అందరము దేవునిపై ఆధారపడుదాం. దేవుని కృప అందరిలో ఉండుగాక ఆమెన్!

ఈ కష్టాలు, బాధలు, కఠిన శ్రమలు, అవమానములే కల్గిన వేళ, నీ కొరకై మరణించిన ఆ యేసు ప్రేమను తలపోయుమా! అల్పకాల శ్రమల పిదప, ప్రేమతో నింపును నా ప్రభువు"

# అద్భుతంగా ప్రాణం పోసి నా పాపను నా క్రీస్తు బ్రతికించారు

**- సుపర్ణ, అమెరికా**

నా పేరు సుపర్ణ. నా భర్త అమెరికాలో ఉద్యోగి గనుక అమెరికా వచ్చాను. నా వివాహ జీవితానికి సంతానం పరిపూర్ణానందం ఇస్తుందని ఆశతో కని పెట్టేదాన్ని అది నవంబరు 9వ తేదీ 2010వ సంవత్సరం ప్రతి పరిస్థితిలో ఆస్పత్రిలో పరీక్షలు జరుపుట పరిపాటిగా నుండగా రెండవసారి అల్ట్రాసౌండు రిపోర్టునకై 20 వారాల తర్వాత ఆస్పత్రికి వెళ్ళాము. ఆ సమయంలో ఆడ పిల్లగానీ మగ పిల్ల గాని చెప్పారు. చాలా ఆత్రంగా ఎదురుచూస్తున్న సమయంలో సరిగ్గా చెప్పలేకపోతున్నాము. స్పష్టంగా లేదని చెప్పారు. ఇక గంట తర్వాత మరలా వచ్చాము. మరలా పరిక్షా సమయంలో ఆడ పిల్ల అని చెప్పారు. నా గుండె వేగంగా కొట్టుకోసాగింది. అల్ట్రాసౌండులో తీసిన ఎక్స్‌రే పటాలు మా చేతికివ్వగా జాగ్రత్తగా గట్టిగా పట్టుకున్నాను. డాక్టరును కలిసి సంప్రదించాము. నాకు తెలిసిన జ్ఞానమును బట్టి ప్రసవ సమయంలో ఈ అనుభవం జరగనై యుంటుంది కదా! వెంటనే సెయింట్ పీటర్స్ డాక్టర్లతో సంప్రదించాను. ఎందుకనగా తర్వాత ఏమి చెయ్యాలో వివరాలు తెలుసుకోదలిచాను. నాకేమైనా ప్రమాదం సంభవించబోతుందా? నేను బిడ్డను కోల్పోతానా? అప్పటికే మెల్లగా లోపల పాప గోళ్ళతో గీరిన భావం కల్గింది. నా భర్తతో తెలిపాను. పాప గోళ్ళు తప్పక పెద్దవై యుంటాయండి అన్నాను. మెల్లగా దేవుని ప్రార్థంచాను 'ప్రభువా, నన్ను నా బిడ్డను రక్షించు. నా ప్రథమ బిడ్డ నాకు కావాలి. ఎన్నో కోరికలతో నిలిచాను. నీవునోఅనే జవాబు నాకివ్వాలని కోరుటలేదు. నీవే సమస్తమూ నీ చిత్తంలోకి తీసుకోండి. ఇదే రీతిగా నీ సహాయాన్ని కోరుకుంటున్నాను' అని దేవుని ప్రాధేయపడ్డాను. నేను సెయింట్ పీటర్స్ ఆస్పత్రిలో చేరాను. నా గర్భ సంచి సరిచేయాలని దానికి కుట్లు వేయవలసి యుంటుందన్నారు. నా పరిస్థితి చాలా అరుదుగా ఉండే స్థితిగా తోచింది. అది నవంబరు 10వ తేదీ 2010. నన్ను పూర్తిగా పడకపై ఉంచారు. రెండు వారాలు గడిచాయి. మరలా అల్ట్రాసౌండ్ జరిగింది. నా గర్భ సంచిలో తేడాలు గ్రహించి నాకు పిచ్చిక్కెపోతుందా? ఈ పరిస్థితి నన్ను తప్పించండి ప్రభువా అని ఎలుగెత్తి ప్రార్థించాను. ఎందుకో అంతర్ఘతంగా నాలో గొప్ప శక్తి ప్రవేశించి నన్ను ఉత్సాహపరిచింది. ఆపత్కాలములో మొఱ్ఱ పెట్టినప్పుడు ఉత్తరమిస్తానన్న దేవుడు

నాకు ఇమ్మానుయేలుగా తోడుగానున్న భావం కల్గింది. ఎన్నో మలుపులు మార్పును నా గర్భంలో జరిగిపోవుతున్నాయి. నన్ను పూర్తిగా పడకకే అంకితం చేసేశారు.

23 వారాలు గర్భంలో నుండగా ఆస్పత్రిలో పడక నుండి లేచి రెండడుగులు వేయాలని ప్రయత్నించగా జారెడు కుర్చీ తెచ్చి నన్ను ఈ రీతిగా తిరిగాలని పరిమితం చేసారు. ప్రభువా, సమస్తను నీ స్వాధీనంలో ఉంటాయి గనుక నేనేమీ చింతించాలనికొనుట లేదని ప్రార్థించి నిబ్బరంగా కనిపెట్ట సాగాను.

ఈ రీతిగా డిసెంబరు 2వ తేదీ నా పుట్టున రోజు వేడుక గుర్తుగా ఎన్నో బెలూన్స్ తెచ్చి నర్స్ నాకు శుభాకాంక్షలు తెలిపింది. పుట్టిన రోజు కేక్ తెచ్చారు. ప్రప్రథమంగా నా పుట్టిన రోజును ఆస్పత్రిలో జరుపుట నాకు చాలా వింతగాతోచింది. నా బిడ్డ నా కడుపులో ఉందన్న సత్యం నన్ను అత్యంత ఆనంద భరితురాల్ని చేసింది. మరొక రెండు వారాలు గడిచాయి నా కడుపులో నొప్పి ఆరంభమైంది. ఆ రాత్రంతా నాకు విశ్రాంతి కరువైంది. నాకు తోడు నా తల్లి ప్రతిక్షణం నాతో ఉంది. 25 వారాలు గడిచేసరికి నాకు గర్భ సంచి తెరచుకొని డెలివరీ జరిగే పరిస్థితి ఎదుర్కొనవలసి మందులు ద్వారా రెండు రోజులు నొప్పులు ఆప జూచారు. నేను 40 వారాలన్నా ఆగాలని డాక్టర్లను బ్రతిమిలాడాను. నా కడుపులో బిడ్డ లోపల నిలిచే పరిస్థితిగా లేదు. 25 వారాల 3 రోజులకు నా బిడ్డ బయట ప్రపంచంలోకి ప్రవేశించింది. నాకు ప్రసవ సమయం చాలా ముందుగా జరుగుట వల్ల అతి చిన్న బిడ్డగా తక్కువ బరువుతో నా పాప 690 గ్రాముల బరువుండుట అతి ఆశ్చర్యమైన వింతగా నాకుతోచింది. నాతో ఎవరున్నారని ఆశ్చర్యంగా అడిగేసరికి నా చిన్నబిడ్డ కేక వినిపించింది. ‘నీ పాప సవ్యంగా ఉంది. అందుకే కేక వినిపించింది విన్నావు కదా! అని డాక్టరు తెలిపారు. నేను ఆతృతగా ఉండుట నా బిడ్డకు తెలిసిందేమోనని తలంచాను. ఆ చిన్న పాను ఐసియు చిన్న పిల్లలకు ఎన్ఐసిడబ్ల్యు ఇవో నెటన్ ఐసియులోనుంచారు. నా బిడ్డను నా నుండి దూరంగా ప్రత్యేక స్థలంలో ఉంచగా నేను విజటరుగా దర్శించ వలసి వచ్చింది. నా చేయి చాచియుంచగా నా వ్రేలు గట్టిగా పట్టుకుంది. నా జీవితంలో అతి చిన్న పాపను నేను చూడలేదు. కేవలము ఒక పౌను 9 ఔన్సులు బరువుతో సజీవంగా నిలిచింది. హల్లెలూయా. ఆ పాపకు ఎన్నో ట్యూబులు, వైర్లు అమర్చారు. నా గుండె బరువెక్కింది. నాకేమీ అర్థము కాలేదు. ఆ ఖంగారులో డాక్టర్లు ఏదో చెప్పేవారు నాకు అర్థమయ్యేది

కాదు. నా పాపను బట్టి నేను నా భర్తతో పాటు మాతో ఉన్న నా తల్లి ప్రార్థనల శక్తితో ఏమీ ప్రాణాపాయం లేకుండా సజీవంగా నుండుట కేవలం ఒక గొప్ప అద్భుతమే. పర్వతా రోహణములో గమ్యం చేరని ప్రయాణంలో నున్నట్లు భావించేవారము. సాధారణంగా ప్రిమోచూర్ బేబిలందరికి ఎన్నో అవరోధాలెదురవుతాయి. వారికి ప్రతి దినము ఒక పరీక్షా కాలము. ప్రతి బిడ్డ పరిస్థితి విభిన్నంగా ఉంటుంది. ఇదే నేను గ్రహించిన సత్యము. ఈ స్థితిలో నున్న తల్లులకు నర్సులు డాక్టర్లు చెప్పే వివరాలన్నీ కొన్నిసార్లు సహాయ పడేవి కావు. నేనయితే కేవలము మౌనంగా దేవుని ప్రార్థించుట కనిపెట్టుట నేర్చుకున్నాను. ప్రభువా, ప్రతిదినము నా బిడ్డను సజీవంగా నిలిపి, ఎదుర్కొంటున్న అన్ని అవరోధాలు అధిగమించి విజేతగా సజీవంగా నిలపండి అని ప్రతి దినమూ దీనంగా ప్రార్థించేదాన్ని. ప్రప్రథమంగా కాళ్ళు చేతులు చాలా త్వరితంగా కదిలించే నా చిన్నారి పాపకు నర్సులు నిక్‌నేమ్స్ పెట్టేవారు. ఆ తర్వాత క్యూట్ అందగత్తె అనేవారు. ఈ రీతిగా చాలా ముద్దుగా చూచేవారు. సరిగ్గా 45 రోజులుగా ఎన్నో ట్యూబులతో శ్రమంతా ఓర్పుగా సాకులు చెప్పే స్థితి లేక నా చిన్నతల్లి భరించింది. ఒక్కొక్కసారి నా కళ్ళల్లోకి మెరుపు మెరిసినట్లు చూచేది. అదంతా చిత్రంగా తోచేది.

ఎన్నోసార్లు రక్తము ఎక్కించ వలసి వచ్చినా మౌనంగా భరించింది. ఆ చిన్న బిడ్డ ఎన్నో సవాళ్ళన్నీ ఎదుర్కొనవలని ముందే తెలుసుకొన్నదా? అని నేను ఆశ్చర్యపడేదాన్ని. ఒక తల్లిగా నా బిడ్డ పడుతున్న వింతైన బాధలు శ్రమలు భరించుచున్న స్థితి చూస్తూ చాలా దుఃఖించేదాన్ని. నేను మామూలు తల్లిగా లేనా? ఎన్నో శ్రమలు ఎదుర్కొంటున్న ప్రిమోచూర్ బేబికి తల్లిగా నా వింత ప్రయాణం ఆందోళనకు గురై సుదీర్ఘ నిరీక్షణతో కూడిన శ్రమ కాలము. సరిగ్గా 3 నెలల 4 రోజుల తర్వాత నా బిడ్డ నాతో మా ఇల్లు చేరింది. ఈ 95 రోజుల సుదీర్ఘ కాలం అసమానమైనది. ప్రతి అడుగులో ప్రభుని హస్తం మా యాత్రలో ఉంది. సర్వశక్తిమంతుడైన సృష్టికర్తకు అన్నీ సాధ్యము కాగలవు. అసమాన అద్వితీయ దేవుడు తన గుప్పిలి విప్పి తన ధన నిధి నుండి అన్ని ఐశ్వర్యాలను వాగ్ధానాలను నెరవేర్చగల సమర్ధుడని అనుభవ పూర్వకంగా నేర్చుకోగలిగానని సాక్ష్యమిస్తున్నాను నా పాప మొదటి పుట్టిన రోజు అతి త్వరగా రాబోతుంది. ఆమె అతి శీఘ్రంగా తన ప్రగతి పెరుగుదలతో మైలు రాళ్ళను ఎదుర్కొంటుంది. అత్యంత అధిక స్థానంలో నున్న ఘనమైన దేవునికే స్తుతి మహిమా సదా చెల్లును గాక! మా చేతుల్లో

నిండుగా నవ్వుతూ, తృప్తిగా ఆహారము తింటూ ఆరోగ్యంగానున్న నా బిడ్డను రోజూ చూస్తున్నప్పుడు నా బిడ్డ పుట్టిన స్థితి జ్ఞాపకం చేసుకొని చాలా ఆశ్చర్యపడతాను. నమ్మలేని నిజమా? ప్రతి దినము నా కళ్ళముంది. మెదిలే అద్భుత కార్యంగా నేను దేవుని స్తుతించక మానను. హల్లెలూయా. దేవుడు అద్భుతకరుడ,. ఆశ్చర్యకరుడు, బలవంతుడైన తండ్రి, నిత్యుడు, సమాధానకర్త లెక్కించలేని స్తోత్రం నీకే దేవా నేనెప్పుడు పాడెదన్. ఇంతవరకు నా బ్రతుకులో నీవు చేసిన మేలులకై  స్తోత్రాలు చెల్లించెదను. ఆమెన్! హల్లెలూయ.

# అన్ని సమయాల్లో ఆదుకున్న ఆపద్భాంధువుడే నా రక్షకుడు క్రీస్తు

*- జాన్ మణికుమార్, అమెరికా*

కీర్తనలు 91:14 "అతడు నా నామము అమెరికా ఎరిగిన వాడు గనుక నేనతనిని ఘనపర్చెదను అతడు నాకు మొఱ్ఱపెట్టగా నేనతనికి ఉత్తర మిచ్చెదను" ప్రభువు కృపలో మీకు నా శుభములు.

**బాల్యము :**

నా బాల్యము ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు జిల్లా నరసరావుపేటలో సేల్వేషన్ ఆర్మీ పాస్టరుగా నున్న జకర్యా గారు, ఉషా రాజు గార్లు మా తల్లిదండ్రులుగా నేను జన్మించాను. నాకు ఒక సోదరి ఒక సోదరుడున్నారు. ఆయా ఊర్లు ఉద్యోగ రీత్యా తిరుగుట వల్ల నా విద్యాభ్యాసము బాపట్ల చెన్నూరు, హైదరాబాద్ ప్రాంతంలో జరిగింది. చివరకు ఇంజనీరింగ్ దిగ్విజయంగా పూర్తి చేయగల్గిన కృప దేవుడిచ్చారు. బాల్యంలో నుండి క్రీస్తు నన్ను ప్రత్యేకించుకోని ఆయన అద్భుత స్వస్థత ద్వారా నన్ను కనికరించారు. నాకు బాల్యంలో 8వ ఏట నాకు పక్షవాతము వచ్చింది. ఒక కన్ను మూసినా రెండ కన్ను తెరుచుకొని వుండేది. (బెల్ల పాలసీ) అంటారట. ఒకరోజు అమ్మ నాకు యేసు పిలుచుచున్నాడు. మాస పత్రికనిచ్చి చదువుకోమని ఇచ్చింది. విశ్వాసంతో ఆ సాక్షాలన్నీ చూచి నా తలక్రింద పెట్టుకొని ప్రార్థన చేసుకొని విశ్వాసంతో నిద్రపోయాను. సజీవుడైన క్రీస్తు నన్ను దర్శించారు. ఆయన నాకు నా పసి వయస్సులోనున్న క్రీస్తు నన్ను స్వస్థపర్చిన నాటి నుండి నేటి వరకు అచంచల విశ్వాసముతో ప్రార్థిస్తూ దైవ వాక్యం చదువుతూ మంచి విశ్వాసుల స్నేహితులతో నాన్న గారి పరిచర్యను గౌరవిస్తూ నా ఇంజనీరింగు ముగించాను.

నా తమ్ముడు డిప్లమోలో చదువు ముగించాను. నేను అమెరికాలో పైచదువులు చదివి స్థిరపడాలని ఆశ ఉండేది. దానికి తగిన పరీక్షలు శ్రద్ధగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణుడయ్యాను. అమెరికా ప్రవేశానికి వీసాలభించాలంటే ఆర్థిక స్తోమత ఉండాలి. లేదా విద్యార్థిలోను బ్యాంకు వారి ద్వారా పొందాలి. మా నాన్న సామాన్య పాస్టరుగా నున్నందున నేను చదివింపలేనని చెప్పారు. నేను విశ్వాసంతో ప్రార్థించి మార్కుల

ద్వారా బ్యాంకు లోనూ లభించగా అమెరికా ప్రవేశానికి అర్హత లభించింది. ప్రప్రథమంగా నా స్నేహితులున్న ప్రాంతం లాగ్‌వేగస్ చేరాను. విశ్వాసులైన స్నేహితులు సహాయపడ్డారు. మొదటి సెమిస్టరు వరకు డబ్బులు సరిపోయాయి. నా అమెరికా జీవితంలో ఎప్పుడు డబ్బులు సరిపోతాయో లేవోనని భయంతో దేవునికే అవసరాలు తీర్చమని ప్రార్థించేవాడిని. యేసేబు పట్ల పోతీఫరుకు దయ కల్గిన రీతిగా నా ప్రొఫెసరుగారు నాపై దయతో ఉద్యోగం చూపించి ధన సహాయం అందించారు. అత్యవసర పరిస్థితిల్లో 10 రోజుల్లో ధన సహాయం లభించుట అద్భుతము. నేను విశ్వాసములో స్థిరపడిన తర్వాత నమ్మి బాప్తీస్మం పొందుటను గూర్చి ప్రార్థించి, దేవుని ప్రత్యేక నడిపింపులో నీటి బాప్తీస్మము అమెరికాలో తీసుకొన గలిగాను. నా ఆత్మీయ జీవితానికాముద్ర వలన గొప్ప శాంతి నెమ్మది కలిగాయి. దీనప్రియక్క నా ఆత్మీయతకు సహకారిగా సహవాసంలో నుండగా న్యూజెర్సీలో ప్రార్థనా గుంపు సెల్ ఫోను పరిచర్యలను పరిచయం చేసింది. తెలుగు సంఘం రావేలో నిర్వహించే కార్యక్రమాల్లో సెల్ ఫోన్ ప్రార్థనా సమయం రాత్రివేళ గనుక నాకు అనుకూలంగా ఉండేది. ఎందరో ప్రముఖ ప్రసంగీకుల ప్రసంగలు నాలో జీవాన్ని పోశాయి. ప్రార్థన, వాక్యము, సహవాసం, పరిశుద్ధాత్మ కన్నీటి ప్రార్థన అవసరము, యెహోవా నా బలముగా ఉన్నావని చెప్పు సందేశాలు నాకెంతో ఆత్మీయ బలాన్నిచ్చాయి. వాక్యం తర్వాత కొందరి విశ్వాసుల ప్రార్థనలు నాకు ప్రార్థనామెళు కువలను నేర్పాయి. విజ్ఞాపనా ప్రార్థనలలో ఇతరుల అవసరతల కొరకై కన్నీటితో భారంతో ప్రార్థించగా ఎన్నో ప్రెయిజ్ రిపోర్టులు ప్రోత్సాహాన్నిచ్చాయి.

సెల్ ఫోను ద్వారా నేను నేర్చుకున్న సత్యాలు మరువలేనివి. నాకు ప్రభావితం చేసిన ఒక వాక్యము వివరించాలని నా ఆశ. అది విశ్వాసులందరకు ఉపయోగ యుక్తాలు. 112 కీర్తన ధ్యానంలో ఆశీర్వాదానికి యోగ్యులు. ధన్యులు ఎలా ఉంటే ఆశీర్వాదం పొందగలము.

112.1- భయము, భక్తి అవసరము.

112.2- వారి హృదయము యెహోవాను ఆశ్రయించి బ్రతుకుతుంది. పెద్ద చిన్న విషయాలలో ఆధారపడలేరు.

112.3–వారు దైవ లక్షణాలు కల్గియుంటారు. వారు కటాక్షము వాత్సల్యము, నీతి కల్గియుంటారు.

నేచుర్ ఆఫ్ ఆశీర్వాదాలు 7 రకాలున్నాయి

12:1– దేవుని ఆజ్ఞలను బట్టి అధికముగా ఆనందిస్తారు. (కీర్తన 1:1, 1 యోహా. 5:3)

12:2 – వారి పిల్లలకు ఆశీర్వాదం కలుగుతుంది. తనదంతరం ధన్యులు

12:3 – కలిమి సంపద ఉంటుంది. అవసరాలు తీర్చబడతాయి.

12:4 – నీతి నిత్యము నిలుచును. ఐశ్వర్యం చొప్పున ప్రతి అవసరం తీర్చబడతుంది. చీకటిలో వెలుగు పుడుతుంది.

12:5 – గాడాంధకారంలో భయం లేదు

12:6 – దుర్వార్తకు జడియడు, మనలో నున్నవాడు గొప్పవాడు.

12:7 – అతని కొమ్ము హెచ్చింపబడును. ఘనత వస్తుంది.

బాల్యము నుండి నేను ప్రార్థించుటలో దేవుని ప్రేమించుటలో ఇష్టత చూపించే నాకు ఈ సహవాసం ఇంటిని మరిపిస్తూ అందరూ ఆంటీలు, అన్నలు, అక్కలు, అంకుల్ గార్లు బంధు ప్రేమలో నన్ను ఆప్యాయంగా పలుకరించుట అత్యానందాన్ని కల్గించేది. ఈ మంచి ప్రేమకు ఆకర్షింపబడి క్రిస్టఫర్ బండారీ గారు సతీమణి పెర్సిస్ అక్క పిలుపుతో విజయ్ గారిని పరిచయం చేస్తూ న్యూజెర్సీకి నన్ను ఆహ్వానించారు. మంచి సంఘ సహవాసం ప్రేమతో సులోచనాంటీ మేరీ పట్టాభి గార్ల అభిమానంతో నేను కొంతకాలం స్థిరపడ్డాను. కొంత కాలం ఖాళీగానే ఉన్న తర్వాత 3 నెలల అనంతరం వీసా పొడిగించుట ద్వారా దేవుడు అపార ప్రేమను చూపాడు.

కాలేజీలో 9 వేల డాలర్లు ఖర్చును రోజుల్లో పూర్తిగా సహాయము దొరికింది. 6 వేల డాలర్లు అదనపు డబ్బు అందిస్తూ 6 నెలలు అదనపు కాలమునకు ఒక ప్రొఫెసరు గారు సహాయమందించారు. డబ్బుకేమీ ఇబ్బంది కలుగకుండా దేవుడే తగిన వ్యక్తుల ద్వారా పోషించారు. అనుదినము నూతనముగా దేవుని వాత్సల్యము ప్రార్థనా సెల్

సమయం ద్వారా కాక ప్రొఫెసర్ గారి ద్వారా ఆర్థిక సహాయము అందించి అమెరికాలో నా జీవితం విజయవంతమగుటకు నా విశ్వాసము ప్రభువు అంగీకారించుటయేనని సాక్షమిస్తున్నాను. నా వలె విద్యార్థులుగా వివధ సమస్యలలో నలిగిపోతున్న వారిటప్ల భారం కల్గి, స్నేహితుల ద్వారా మరికొందరి స్నేహితులతో స్నేహం కొందరిని చేర్చుకొని నేనే ప్రత్యేక శ్రద్ధలో శనివారము యవ్వనస్తుల కొరకు ప్రత్యేక ప్రార్థనా సమయాన్ని ఆరంభించుటకు ప్రభువే సహాయం చేశారు. అందరూ నా తోటివారే గనుక మా అవసరాలే స్వచ్ఛగా దేవుని సన్నిధిలో తెలిపి ప్రార్థించుట చాలా ఆసక్తికరంగా సాగిపోతుంది. పాటలు పాడుట, క్విజ్ జరిపించుట ముఖ్యంగా ఒక అరగంట వాక్య ధ్యానంకై జాన్ బ్రదరస ప్రసంగాలు మమ్ములను ఆధ్యాత్మికంగా ఎంతో శక్తివంతమైన విశ్వాసులనుగా మార్చగలుతూ ప్రభుని కృప. ఎన్నిక లేని నన్ను స్వస్థపర్చి, స్వరంతో మాట్లాడి నన్ను మంచి విద్యావంతునిగా అమెరికాలో ఇంజనీరింగ్ నిలిపి గొప్ప సహవాసమిచ్చిన క్రీస్తునకు నేనేమివ్వగలను. పాపము చేరనీయక శోధన నుండి క్రీస్తు తప్పించి పరిశుద్ధంగా జీవించే ధన్యత నాకిచ్చారు. నేటి యువతీ యువకులంతా నా జీవితంలో అద్భుత సహాయాలు పొందగల్గినట్లే ప్రార్థనా విశ్వాసం ద్వారా క్రీస్తులో నిలిచి సాగిపోవాలని ప్రార్థిస్తూ నా ఈ చిన్న సాక్ష్యం ప్రభువు దీవించాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్!

కన్నాలునెత్తి పైరును చూడు కోయగలేరేవ్వరూ ఓ సేవకుడా ఓ యువతీ తినుచు త్రాగుచూ సుఖింతువా!

# అభాగ్యులను ఆదరించే క్రీస్తు ప్రేమను రుచి చూచాము

**పార్ట్ ఎ, బి & సి**

**కీర్తనలు 147:**

ప్రభువు నామములో మీకు వందనాలు. మా పేర్లు ఆల్ఫా, శిబా, స్మిత. మేము ముగ్గురు ఒకే కుటుంబీకులము.

పిండతరామాబాయ్ గారు స్థాపించిన ముక్తి ఆశ్రమములో ఆశ్రయము పొందాము. మా అమ్మకు చిన్నతనంలో 13వ ఏటా పెండ్లయిందట. అందరూ ఆడపిల్లలను చూచి పోషించలేక మా నాన్న మమ్ములను ఒంటరిగా వదలి ఎటో వెళ్ళిపోయాడు. మా అమ్మకు చదువు రాదు. పని లేదు. ఎవరో దయగల వారు మాపై దయ చూపించి ఈ ఆశ్రమములో చేర్చారు. కోర్టు నెలలోనే మేము చాలా నేర్చుకోగలిగాము. క్రీస్తు ఎవరో మాకు తెలియదు. పిల్లలను ప్రేమించే రక్షకుడని ఎన్నో కథలు అక్కయ్యలు చెప్పారు. మాకు చాలా ప్రేమ, భద్రత లభించింది. మా నాన్న మీద బెంగగా ఉండేది. మమ్ములను వద్దని వెళ్ళారనే బాధ ఉండేది. ఇవన్నీ మర్చిపోయి చదువు ధ్యాసలో పడిపోయాము. మేము ముగ్గురము ఒకే ఇంటి వారమైనను, మా బుద్ధులు నేర్చుకునే శక్తి చాలా విభిన్నముగా ఉంటాయి.

స్మిత : అందరిలో పెద్దక్క 9 సంవత్సరాలుంటాయి. అమ్మవలె చెల్లిళ్ళద్దరినీ క్రమములో పెట్టుటకు చూస్తుంది. అమ్మ భారము బాధ్యత తెలిసినది. అమ్మ కోసం ప్రార్థిస్తూ వుంటుంది. పెద్ద వారంటే చాలా భయం భక్తితో మెలుగుతుంది.

పార్ట్-3

అనాధలకు అండగానున్న ఆశ్రమములో చేరిన అభాగ్యులెందరో? వారిలో పాయల్, వారి సోదరి స్వీటీ ఒకరు. ఆడపిల్లలు గల తండ్రి పేదవాడలై పోషించలేక పారిపోగా తల్లి ఆత్మహత్య చేసుకుంది. ప్రతి రాత్రి పాయల్ హాస్టలులో చేరిన నాటి నుండి రాత్రివేళ కలవరింతలు, రాత్రివేళ తిరుగుల అల్లరి చేయుట పరిపాటి. భాష తెలియని

స్థితి. ఆ స్థితిలో క్రీస్తు ప్రేమను పంచే సలోమి మంటి అక్కలు ప్రభువే ఉంచినట్లు పాయల్‌ను రాత్రివేల ఆదరించి అక్కున చేర్చుకుంటుంది. ఒకసారి సలోమి జ్వరంతో నుంటే చిన్నారి పాయల్ తన చిన్ని చేతులతో తలపై చేయి నుంచి యేసు నామంలో ప్రార్థిస్తే వెంటనే జ్వరం పోయింది. పాయల్ ఉనికి సలోమికెంతో ఇష్టం. ఉదయాన్నే అక్కా శుభోదయం అని లేపే పాయల్ మాటలు సలోమికి ఆనందం కల్గించగా ఆ రోజంతా సంతోషమే.

## పార్ట్-4

నోరు లేని అస్మితకు చేతులున్నాయి. ఒక పేద దంపతులకు మూగమ్మాయి. బుద్ధిమాంద్యంగల ఆడపిల్ల పుట్టింది. వీరి పాపం వల్ల పుట్టిందన్నారు. అందరి నిరాదరణకు గురైన అస్మితాను ప్రక్క వారు ముక్తి ఆశ్రమంలో చేర్చారు. ఆ వూరి గ్రుడ్డి అమ్మాయి రమణను చేర్చగా గ్రుడి వారికి ఉపాధ్యాయినిగా అదే స్థలంలో నుండగా అస్మిత చేరింది గాని మాట ఆయ్ అంటే అమ్మ మాట మాత్రమే పలుకగలదు. స్కూలు అంటే ప్రాణం. ఎవరైనా స్కూలు అంటే చూచుటకు వచ్చిన వారిని లాగి వారిని తన చిన్న చేతులతో ఆలింగనం చేసి కొనుటలో ఆనందిస్తుంది. ఎంత గొప్ప క్రీస్తు ప్రేమ ఆమె చూపగల్గుతుంది. సీతాకు, ఆల్ఫాకు చదువు ఎక్కువ లేదు. వ్రాయుటకు చేత కాదు. అక్కయ్యలు చెప్పగానే చాలా భయంతో నేర్చుకుంటుంది. 5 సార్లు వ్రాయించగా నేర్చుకొని ఆనందిస్తుంది. క్రీస్తు కథలంటే ప్రాణం. ఆల్ఫా అందరిలో చిన్నది. భయము అంటే ఏమీ తెలియదు. ఏమి తోస్తే అది మాట్లాడగలదు. వీరందరినీ హోమ్‌లో చేర్చుకొనుటకు ఫారము పూర్తి చేయగా కొన్ని లోపాల వల్ల తిరిగి పంపేయాలని తలంచగా అందరిలో చిన్న పాప 'మేము దిక్కులేని వారం. మా నాన్న లేదు. మేమిక్కడే ఉంటామని దీనంగా ఏడ్చింది. జాలి కల్గి అందరినీ చేర్చుకున్నారు. నిజమే దిక్కులేని వారికి దేవుడే దిక్కు. పండిత రామాబాయి ఆరంభించినది గనుక అదే స్ఫూర్తితో ఎందరో అవిరామంగా నిర్మల హృదయంతో సేవ చేస్తూనే దీనులను కటాక్షిస్తూన్నారు.

సువర్ణ అనే చిన్న బాలిక 6 నెలల వయస్సులో ఎవరో అనాధగా ఉండగా ఆశ్రమంలో చేర్చారు. అమ్మనాన్నల ప్రేమ తెలియని వయస్సులో క్రీస్తు ప్రేమ తెలిసిన వారి ప్రేమలో

పెరిగింది. 12వ ఏట ఊహ తెలిసి క్రీస్తును రక్షకునిగా అంగీకరించింది. ఆమెకు సువార్త చెప్పుట ఇష్టము. ఇతరులకు క్రీస్తు ప్రేమ ప్రకటించుటలో ఆనందించేది. బైబిలు బోధకురాలిగా ఆ సంస్థలో విలువైన సేవ ద్వారా గొప్ప గుర్తింపు పొందింది. ఆ సంస్థలో అనాధలకు హౌస్ మదర్‌గానుండేది. పెదబాల శిక్షలో నేర్పరి. క్రమశిక్షణ గల బోధకురాలు. పిల్లలకు సండే స్కూల్ నిర్వహిస్తుంది. అవివాహితగా నుంటూ చెరగని చిరనవ్వుతో అందరినీ ఆలింగనం చేసుకొని పలకరిస్తుంది. హాస్యంగా మాట్లాడుతూ ఎందరినో ఆకట్టుకుంటుంది. కొందరి అనామకా జీవితాలు ప్రభువు చూచి భళానమ్మకమైన సువర్ణ అని పిలుస్తారు.

లూకా 18 :16

బాల వాక్కు దేవుని వాక్కు అంటారు. మంచి పెంపకంలో క్రీస్తు కొరకు సాక్ష్యమిచ్చే స్ఫూర్తి పసి పిల్లలలో స్పష్టంగా కనిపిస్తుంది. తల్లిదండ్రుల జీవితాన్ని పిల్లలు చదవగలరు. పత్రికలు మీరే అన్నాడు పౌలు. అరుణ్ భక్తిగల సంస్థలో ముక్తి ఆశ్రములో పనిచేస్తున్నాడు. భార్య ఒక అనాధ జయగీత. హిందూ కుటుంబంలో నుండి వచ్చి క్రీస్తును సంస్థలో తెలిసికొనగా తన బిడ్డలను భక్తిలో పెంచారు. వారి పాప ఆనీ తన తోటి స్నేహితులతో చెప్పింది. మనము క్రీస్తునే ప్రేమించి ప్రార్థించాలి. ఎందుకంటే ప్రార్థనలకు జవాబిస్తారు అని చెప్పింది. ఒక ముస్లిం చిన్నారి వారింట్లో రోజూ క్రీస్తును ప్రార్థించుటకారంభించింది. గట్టిగా ప్రార్థించుట చూచిన తండ్రి బాధించగా మౌనంగా ప్రార్థిస్తూనే ఉంది. మనము క్రీస్తు కొరకేమి చేస్తున్నామో పరిక్షించుకోవాలి. బీదలను ప్రేమిస్తే దేవునికానందం అభాగ్యులను ప్రేమిద్దాం.

# సాక్ష్యాలు సేకరించిన సోదరి సాక్ష్యము

**- శ్రీమతి గ్రేస్ విజయ**

పరలోకపు శక్తిని దింపగల్గిన భూలోక భక్తి ప్రార్థన. ఉగ్గుపాలతో ప్రార్థన, వాక్యాన్ని నా ప్రియమైన తల్లిదండ్రుల ద్వారా అందుకున్నాను. మంచి కుటుంబాన్ని బాల్యంలో నాకిచ్చిన దేవునికి నా నిండు కృతజ్ఞతాస్తుతి స్తోత్రము. మా తల్లిదండ్రులు గంటా జాను గారు సంతోషమ్మ గారు డబ్బు ఉన్నా లేక పోయినా, తృప్తి ఉన్న వాడెంతో ధనవంతుడు. సంపద ఉండి తృప్తి లేనివాడు దరిద్రుడని వారి బోధన నాకు ఇష్టంగా ఉండేది. నీవు చేయరాని పనులు చేయాడానికి కారణం నీవు చేయవలసిన పనులు చేయకపోవడమే. ఇదే పద్ధతి తొమ్మిది మంది సంతానాన్ని ఒక్క త్రాసు మీద క్రమశిక్షణలో పెంచిన ఘనులు. ఒక అన్నను, చెల్లిని కోల్పోయాక, మిగిలిన ఏడుగురిని ఉన్నత స్థితికి చేర్చారు.

ఇరు పక్షాల బంధువులను ప్రేమాభిమానాలతో ఆదరిస్తూ, సంతోషపరుస్తూ మంచి భక్తుల సహవాసాన్ని, స్నేహితులనుగల్గి, మంచి విలువైన జ్ఞాపకాలనందించారు. అందరినీ సమర్థవంతుల్ని చేసారు. మంచి పేర్లు పెట్టారు. విద్యనందించి, మంచి వివాహాలు నిర్వహించారు. అంతిమ యాత్ర దిగ్విజయంగా కొనసాగింది. పరలోక యాత్ర పూర్తి చేసారు. బంగారు వీధుల్లో సంచరిస్తూ మాకై కనిపెట్టుచున్నారు. ఆ నిరీక్షణ గొప్పదని ఆ భావాలు నాలో ఎల్లప్పుడూ ఉండి విధేయత అనే మేలిమి బంగారము, శ్రమలు అనే కొలిమిలో తయారగునని నేర్చుకున్నాను.

యవ్వనములో ద్వంద్వ మనస్థత్వం అలవడింది. బాల్యంలో సినిమా అంటే తెలియకుండా పెరిగాను. కాలేజీ చదువులు, స్నేహితులు, ఆటలు, పాటలు భక్తిగా ఉంటే వీటికి దూరంగా ఉండాలనుకొని బైబిలు పర్సులో, క్రమమైన ఉపవాసాలు, అయినా కథలు, మాస పత్రికలు, సినిమాలు ఇష్టంగా ఉండేవి. చెడు సహవాసాలంటే చాలా భయం దానికి దూరంగానే ఉన్నాను.

రక్షణ స్థిరత్వం లేదు. భక్తిగల సంబంధాలు వస్తేకాదన్నాను. సినిమా షోకులకు దూరంగా ఉండాలనే ఆశ. ఆ పరిపక్వ ఆలోచనా సరళిలో ఉండేదాన్ని. మంచి క్రైస్తవ కుటుంబీకుడు, బాధ్యతగల, వ్యసనాలులేని భర్త సుందరరావు గారికి భార్యనయ్యాను.

నిజ జీవితం అక్కడే ఆరంభమైంది. నవ్వుతూ తుళ్ళుతూ జీవించే పరుగు ఆగింది. బాధ్యతలు, ఉద్యోగ ఒత్తిడుల మధ్య నలిగిపోతూ దుఃఖిస్తున్న రోజుల్లో ప్రభువు నన్ను దర్శించారు.

నా తల్లిదండ్రులు ఉయ్యూరు, అవనిగడ్డ, సామర్లకోట సి.బి.ఎమ్ స్కూల్ కరెస్పాండెంట్ మరియు హెచ్.ఎమ్.గా బాధ్యతాయుతమైన ఉద్యోగంలో ఉంటూ ఆధ్యాత్మికంగా ప్రార్థనాపరులతో సమావేశాల ఏర్పాటులో మా అందరికీ గట్టి బండపై పునాది వేశారు. మేమంతా కలిస్తే ఎన్నో అనుభవాలు, కబుర్లు, మెళకువలు, జీవితాన్ని అక్కడే నేర్చుకున్నాను. అప్పటికే తమ్ముడు దేవానంద్ బాబు గొప్ప విశ్వాసి. చిన్నవాడు నాకు హెచ్చరికలు చెప్పేవాడు.

ఏకాంతంగా ఒంటరిగా ఉన్న సమయంలో హోమర్ డంకన్ గారి పుస్తకము ప్రార్థనా విజ్ఞాపన, చదువుతూ ఉండగా ప్రభువు ఆత్మ నన్ను తాకింది. దర్శనం పొందాను. దూత గానాలు నన్ను పలుకరించడం, మరుసటి రోజు మరొక గొప్ప దర్శనం. ఇట్లు రక్షణనిచ్చి చెప్పనశక్యంగాని ఆనందాన్నిచ్చి నన్ను 1973 సంవత్సరం జులై నెలలో దర్శించారు. నాకు అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రియమైన నేస్తం క్రీస్తే, నా అండ, కొండ క్రీస్తే.

కుటుంబ దీవెనగా క్రొత్త యింటిని దేవుడు మాకిచ్చారు. ఆర్థికంగా లోటులేదు. పెద్దగృహం, ఉద్యోగం, బిడ్డలు, బలగం, నాలో ఒంటరితనం. దేవుని తోడుతో సాగుతున్న నాకు సరిగ్గా ఎదురింట్లో నా ప్రియమైన విద్యార్థిని స్కూలు ఎస్.పి.ఎల్. తరగతి ప్రధాన స్థానాన్ని అలంకరించే అమ్మాయి. పెండ్లయి నావలె ముగ్గురు పిల్లలతో కన్పించి ఆహ్వానించింది.

మా యిద్దరి కలయిక దేవుని సంకల్పంలో జగత్తుపునాది వేయబడకముందే ఏర్పరచారు. వారి అమ్మ పెద్దమ్మలకు నేనొక Royal Guest "పంతులమ్మ గారొచ్చారు పాట పాడితే నాకిష్టం ప్రార్థన చేయండి. మా యిద్దరి పిల్లలు విజయలక్ష్మి (బేబి), విజయకుమారి బిడ్డలందరిపైన చేతులుంచి ఆ క్రీస్తుతో చెప్పండి" అంటూ విలువైన ప్రేమ అందించేవారు. పెద్దమ్మగారు వారమ్మాయి వారి కుమార్తె సుశీల, సునీత మున్ని (USA) వారి ప్రేమ స్పర్శ నాకు నిత్య నూతనం.

విజయకుమారికి సమస్యలలో ప్రభువు దర్శనమిచ్చి సిలువ వద్దకు పరుగెత్తచేసి, పసిపాపలా క్రీస్తును దర్శించి, విశ్వాస జీవితంలో స్థిరపడి అక్కయ్య బేబి (మొదటి సాక్షి) ని స్థిరపరచింది. అక్క ప్రథమ పుత్రుడు మణి (బుజ్జి) భార్య డాక్టరు లత అక్క వల్లిక, తల్లి ఝాన్సీ వారి ప్రేమ బంధం నన్ను బలవంతం చేయగా వారికొరకై ఎన్నో జీవిత చరిత్రలు అన్వేషించి, నాకీ జీవితం చాలు, దాగెడు స్థలము (తెర చినిగెను) ముస్లిమ్ సాక్ష్యము, జోనీ ఎరిక్సన్, సాధు సుందర సింగ్, భక్త సింగ్ గారు పరమానందభరితుడు,

డెమోస్ సకారియన్ జీవితం వీరిని చాలా ప్రభావితం చేసింది. వ్యాపారస్తుల సేవ అది. సమయమనక అసమయమనక ఎడతెగని ప్రార్థన ఎన్నో వివిధ ఫెలోషిప్ వారిని కనీసం విభిన్నంగా 20కు పైగా విశ్వాసులతో పరిచయాన్ని కల్గించాను. ప్రభువుతో సంఘానుభవాన్ని బాప్తీస్మ అనుభవాన్ని యివ్వాలని నా కోరిక. ఎవరినీ నమ్మేవారు కాదు. పద్ధతులు, కట్టడలు ఆచారాలంటే కంగారుపడేవారు నేను మౌనంగా ప్రార్థించేదాన్ని. నేడు అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ (AIG Church) సహవాసంలో స్థిరపడ్డారు. మూడవ సాక్షి విజయలక్ష్మి తోడికోడలు అమాయకురాలు, మూఢ భక్తిగలది. ఆప్యాయత గలది. యిద్దరూ అక్కా చెల్లి నన్ను ప్రాణంగా ప్రేమిస్తూంటే తను కూడా కలిసిపోయి మాట్లాడేదంతే.

రమా విశ్వాసి కాక మునుపు నాకొక రాత్రి కలలో నాయింటి తోటలో మంచి మట్టిలో పసుపు గులాబీ అందంగా నాటాను. దానిని చూచి చాలా సంతోషిస్తూ పరవశిస్తున్నట్లు వెలుగులో అందమైన కలగా అందరితో చెప్పి రమా కావచ్చు కొత్త పువ్వు అన్నాను.

ఒక వ్యక్తి బైబిలును పరిశీలిస్తే అతనిని వందమంది పరిశీలిస్తారు. రమా కూడా ఆశ్చర్యంగా ఆ వారంలో క్రీస్తును అంగీకరించింది. అందరిని వేయి కళ్ళు పరీక్షించగా చూస్తూ విమర్శిస్తూ ఉండేవి. రమ జలజ, దుర్గకు ధైర్యం చెప్పి రక్షణలో స్థిరపర్చారు. రహస్యంగా ప్రార్థన చేస్తూ భర్తగారు హిందూ ఆచారాల్లో ఉన్న స్వకీయులు బంధువులు చూస్తారని బెదిరిపోయేవారం. భయం కల్గియుండుగాని పిరికిగా మారకు. ధైర్యము కల్గి ఉండుగాని బండరాయిగా మారకు అని అన్నది. ఈ మాటతో ఆదరింపబడ్డాము.

ముఖ్య ఆత్మీయ సత్యాలు వివరిస్తూ బైబిల్లో అనుభవాన్ని కథలు, పాటల రూపంలో అందిస్తూ నా తోబుట్టువుల కంటే సన్నిహితంగా వీరందరి సహవాసంతో ఇరవై యైదు సంవత్సరాలు పైగా సత్సంబంధాలు కల్గి ఉన్నామని చెప్పుకోవడానికి ప్రభువులో ఎంతో ఆనందం, అతిశయం. ఇంతలో బేబీ (విజయలక్ష్మి) మొదటి సాక్షి ఇంటి ప్రక్క భారతి కొద్ది రోజులలోనే గొప్ప విశ్వాసిగా మారిపోయింది. భారతి ప్రోత్సహించింది. జయలక్ష్మి, పంచిశీలపార్వతి, సుధ USA. సుధ స్నేహితులైన గొప్ప విశ్వాసులే కోటేశ్వరరావు కవిత ఇంజనీర్లు.

రమా మూడవ సాక్షి అమ్మాయి విజయలక్ష్మి ఎమ్.ఎ., తల్లి కన్నీటి ప్రార్థన (నాల్గవ సాక్షి) ఆధ్యాత్మిక శక్తికి ప్రభావితమైన ప్రభువు మాట మేరకు నాల్గవ సాక్షి అయింది. ఆ రోజుల్లో నా జీవితం ప్రభువులో మండుచున్న అగ్ని కణికలాగా సాక్షిగా మారాను. స్కూలులో పరిచర్య భారం నన్ను ప్రేరేపించగా మా అధికారితో సహోద్యోగులతో

ఆత్మీయంగా పుస్తకాలు పంచుకోవడం, ప్రతి గదిలో స్కూలు అయిపోయిన తర్వాత దేవుని ప్రార్థించడం, సలోమి అనే చిన్న విద్యార్థినికి ప్రభువు ఆత్మతో అభిషేకించి గొప్ప ప్రార్థనాత్మ ప్రవచనాత్మతో మాలో సభ్యురాలిగా చేరింది. ఇప్పటికీ ప్రసాదమ్మ టీచరుగారు, సలోమి నాకు సన్నిహితంగా ఉంటారు. ఒకరినొకరము ప్రార్థనలో ప్రోత్సహించుకొనేవారము. ఒకరోజు, నాకు తెలిసిన సావిత్రమ్మ గారు ఏకాంత ప్రార్థనలో ఉంటారని, విజ్ఞాపన వరముందని తెలిసి "మీ కోసం, మీ బిడ్డల కోసం ప్రార్థించండి. రేయి మొదటి ఝామున మీ పసి పిల్లల ప్రాణం కోసం కన్నీరు కార్చి మొర పెట్టండి" అనే వాక్యాన్ని స్వతంత్రించుకొని ప్రార్థనలో ఉన్న సమయంలో అందంగా గుండ్రని ముఖంలో గుండ్రని కుంకుమ బొట్టుతో పెద్ద పట్టుచీరతో ఉష మొదటి పరిచయం. మా సహోద్యాపకులందరికీ ఉషను పరిచయం చేసాను. ఉష ద్వారా క్రొత్త విశ్వాసులు చేరారు. శాంతి, స్వాతి, సుగుణను ఆదరించి ధైర్యపర్చారు. ఉష (5వ సాక్షి). ఆమె సాక్ష్యము వివరాలున్నాయి ప్రభువు ఏర్పరచుకొన్న గొప్ప పాత్ర. ఉష రామకృష్ణ గారు మా వారికి విద్యార్థినులు. ఎ.సి. వ్యాపారం. మాకు ఎ.సి.ఏర్పరచింది వారే. ఉషతో ఆప్యాయత పెంచుకొని విజయ కుమారి, విజయలక్ష్మి రమను పరిచయంచేసాను. అంతా కలిసి భారతితో రమా అమ్మాయితో ఏడుమంది కలిసి బాగా ప్రార్థించుకొనేవారం. అప్పుడే ప్రభువు కృపానిధి సంఘం ఏర్పడింది. అపో॥కార్య॥ 6:3 ఏడుగురును ఏర్పరుచుకోండి. "గ్రేస్ టీచరు గారు మీకు కంచెగా ఉంటారు. ఆమెకు మీ పట్ల ఆత్మల భారమిస్తాను" అని మాట్లాడారు. అందరికీ విలువైన అనుభవాలు, సాక్ష్యాలు ప్రభువిచ్చారు. అపొ॥కార్య॥ వీరు అపొస్తలుల బోధయందు, సహవాస మందు, రొట్టె విరుచుట యందు, ప్రార్థించుటయందు ఎడతెగక ఉండిరి.

విలువైన సందేశాలనిచ్చే పాస్టర్ జాకబ్ జాన్ గారు, వారి సతీమణి. వీరి ఆత్మల భారాన్ని భరించి ఎంతో గణనీయమైన సేవలు చేస్తూ ప్రభువు ప్రశంసలందుకుంటున్నారు.

అందరము కలిసి ఉన్నాము. విజయలక్ష్మికి ఆత్మల భారం ఏడుగురితో ఆరంభించి, చిట్టిబాబు అనే విజయ బేబీ సన్నిహిత బంధువు 17 రోజులలో రక్షణ బాప్తీస్మములో గొప్ప విశ్వాసిగా నిలిచి సాక్షిగా వుంటున్నారు. భారతి ఆదరించిన జయలక్ష్మి చేరింది. మరొక గొప్ప కుటుంబము వ్యాపారం చేస్తున్న రంగారవు గారు, వారి మొత్తము కుటుంబాలన్నీ రక్షింపబడి ఆత్మీయంగా ఎదుగుచున్నారు. వారి సాక్ష్యం చాలా విలువైనది. రంగారావు గారి అబ్బాయి డా॥ గిరి, యం.బి.బి.యస్, చదువు నిమిత్తము ఇండియాలో ఉండగా జోయల్ అనే విద్యార్థి ద్వారా రక్షింపబడి, తనతో చదువుకుంటున్న మరొక హిందూ వనితను ప్రభువులోకి మార్చి వివాహ జీవితంలో

లండన్‌లో సాక్షులుగా ఉంటూ, వారి తల్లిదండ్రులను తోబుట్టువులను ప్రోత్సహించి ఎన్నో సుదీర్ఘ సంవత్సరాల తదనంతరము అదరూ రక్షింపబడిన అనుభవంలో డా॥ గిరి ఎంతో ఆనందిస్తున్నారు. అమెరికాలో జోయల్ గారి భార్య లీలా నాకు సుపరిచితురాలు. ఇ-మెయిల్ స్నేహితులమంతా ఆత్మీయ అనుభవాలు పంచుకుంటాము. ఇలా క్రీస్తు రక్తంతో కడుగబడిన పెద్ద కుటుంబంలో చిన్న సాక్షులము. గిరి తోబుట్టువులు కృపానిధి సంఘ సభ్యులు.

నేను 35 సం॥ల ఉద్యోగ జీవితంలో పాత విద్యార్థులను కలుస్తూ ఉంటాను. మస్తాన్‌బీ అనే అమ్మాయి 1992 సం॥లో మాతో కలిసింది. ఎందుకంటే ఆమె క్రీస్తును అంగీకరించిన విశ్వాసి. విశ్వాస యాత్రలో తోటి సహోదరి ప్రియమైన కుమార్తె మస్తాన్ బీ (ఇవాంజిలిన్‌గా పేరు బాప్తీస్మము తర్వాత మారింది).

క్రీస్తు ప్రేమలో ఎంతో మంది కోసం ప్రార్థించే ఒక కన్నీటి పాత్ర. ఎన్నో కష్టాల్లో, నిందల్లో, లేమిలో బాధలో క్రీస్తు కొరకు నడుముకట్టి ఇంటింటికి చేరి సువార్తనందించే ఒక పత్రిక. ఈ విశ్వాసము బట్టి భర్త దూరమయ్యాడు. ఒంటరిగా దేవునితో నడిచింది. ఇటీవల నా సన్నిహితురాలైన ఎవాంజిలిన్ జీవితంలో జరిగిన అద్భుతాన్ని ఆమె విశ్వాసంలో స్థిరపర్చింది. నిజంగా నన్ను లోక తాపత్రాయలన్నీ యజమానిగా ఏలే సమయంలో నేను అనారోగ్యానికి గురి కావల్సి వచ్చింది. ఒంటరితనంలో ప్రభువు ఇచ్చిన ఆత్మీయ అనుభవాలన్నీ ఇప్పుడేమయ్యాయి? నీ కొరకు నేనెన్నో గొప్ప కార్యాలు చేసి నీ బిడ్డలను స్థిరపరిచి నీకు, నీ భర్తను సజీవంగా ఉంచి, ఆనందాన్నిచ్చి మంచి స్నేహితులనిచ్చారు. ఇదేనా నీ సేవ? అని ప్రభువు నన్ను వాక్యం ద్వారా హెచ్చరించారు.

“నన్ను సజీవంగా ఉంచు ప్రభూ. లేదా నన్ను క్షమించి నీ రాజ్యానికి తీసుకో... బ్రతికితే నీకు బలమైన సాక్షిగా ఉంటాను” అని ప్రమాణం చేశాను. ప్రభువు కృప వల్ల ఈ సాక్ష్యాలు సేకరణలో దేవుని హస్తాన్ని స్పష్టంగా చూచాను. ఇ-మెయిల్ ద్వారా రాధిక, హరిత, రాశి, శివరామ్ కుటుంబం మాకు గతంలో పరిచయాలున్నాయి. వారి సాక్ష్యాలు పొందుపరిచాను.

ఫిలదెల్ఫియా బేతనీ సంఘం వారు, బ్రదర్ అనిల్‌పాల్ గారు, డాక్టరు మధుగారు, డాక్టరు సూర్యగారు, పిట్స్‌బర్గ్ సంఘ పాస్టర్ గారు, సభ్యులు, ఇండియాలో కృపానిధి సంఘ పాస్టరు గారు, సభ్యులు, బంధువులు స్నేహితులు అంతా బాగా కన్నీటి ప్రార్థనలతో నన్ను నిలబెట్టారు. అమెరికాలో నాలుగు సంవత్సరాలుగా మా అమ్మ బంధువులు ఆత్మీయులు డా॥ డేవిడ్ చిగురిపాటి అన్నయ్య, డా॥ సుశీలక్క, చెల్లి కుమారి డా॥

భాస్కర్ అన్నయ్య, వదిన గారు లలిత, శ్రీ జగదీష్ రత్నగారు, దేవీ ఆంటీ కుటుంబీకులు ఫ్రాన్సీ, భాస్కర్ అన్న పాప జ్యోతి, నిడదవోలు విజయలక్ష్మి అక్కయ్య బాబు ఆనంద్, మా అల్లుడి గారి అన్నయ్య బెనర్జీ గారి కుటుంబము, ఫోను ద్వారా సిస్టరు లలిత, కాంత ప్రసాద్ గారు పలుకరించేవారు. మా ఇద్దరి తమ్ముళ్ళు దేవానంద్ ఆండమాన్ ఫ్రాన్సీ బాబు, ఆస్ట్రేలియా వాణి, అక్క కొడుకు జానీ క్రమమైన ఇ-మెయిల్స్ ద్వారా వీరంతా నా బాదలో ఆదరించి ఎంతో ధైర్యం చెప్పి ఆత్మీయంగా నిలబెట్టారు. నా బిడ్డలు నాకు రోజు ధైర్యం చెప్పారు.

రాధిక చెప్పిన మాట “ఆంటీ” పెద్ద తుఫాను, నాకు గొప్ప దేవుడున్నాడు అనాలాంటీ. “గొప్ప దేవా, నాకీ పెద్ద తుఫాను భయాన్ని కల్గిస్తుంది” అని పిరికి తనం వద్దు. హరితా రెడ్డి “ధైర్యంగా మోషే మహిమ చూచినట్లు నీవు క్రొత్త అనుభవాలలో భయపడక ప్రభువు చిత్తాన్ని కనిపెట్టు ఆంటీ అని అన్నది. మంచి దర్శనాలు మాతో పంచుకో అవసరమైతే ప్రభుని చేరుకో, మనకు గొప్ప క్రీస్తు మన హీరో, బ్రతికితే సాక్షిగా ఉండు”. ఆమెకు పరిచయం చేసిన సునీతతో, మరికొందరి విశ్వాసులతో హరిత, ప్రతి రాత్రి ఫోను సహవాస ప్రార్థనలు ఆదర్శం. సెల్‌ఫోన్ రావే సంఘం www fbcts org. వారు నిర్వహించే సెల్‌ఫోన్ సభ్యులలో ఒకరిగా ఆత్మీయ మేలు పొందుట నా భాగ్యం.

# కృపానిధి సంఘములో సాక్షుల పరిచయం

ఏడుగురు మనుష్యులను మీలో ఏర్పరచుకొనుడి. వారిని ఈ పనికి నియమింతుము.

అపోస్తలుల కార్యములు 6:3 ప్రోత్సహిస్తూ అనేక విశ్వాసుల సహవాసంలో విజయలక్ష్మి, విజయకుమారి, రమా, ఉష, రమ కుమార్తె విజయలక్ష్మి, విజలక్ష్మి యింటి ప్రక్కన అమ్మాయి భారతి, చివరగా నేను ఆత్మీయ మేలు పొందుధన్యత పొందుచున్నాము.

యిటీవల నా పెద్ద బాబు మరణం నన్ను గుండెల్లో గాయపర్చగా నా ప్రభువు ఆదరించారు. ప్రభువు ప్రేమగల ఆదరణ గలవాడు నాకు ఇమ్మానుయేలుగా నున్నాడని సాక్ష్యమిస్తున్నాను. కొన్ని సంవత్సరాలుగా ఈ సభ్యుల సాక్ష్యాలు, ప్రార్థన, ఉపవాస ప్రార్థనల ఫలితంగా నేడు ఫలభరితమైన ఆత్మీయ ఫలాల పంట. వీరంతా పాస్టరు గారి ఆధ్వర్యాన సాగిపోతున్నారు.

అపో॥కార్య॥ 2:46, అపోస్తలుల బోధయందు సహవాసమందును రొట్టెవిరుచుట యందును ప్రార్థనచేయుట యందు ఎడతెగక ఉండిరి. ఉష, వేర్వేరు ప్రాంతాలలో

యిచ్చిన సాక్ష్యానికి జవాబు జలజ, శ్రీదేవి, దేవుని కృపలో నమ్మకమైన సాక్షులుగా క్లుప్తంగా ప్రచురించాము. మరొక విశ్వాసి దుర్గ సాక్ష్యం, కృపానిధి సంఘ విజ్ఞాపనా ఫలితమే.

అట్లే పార్వతీ రమణ గారు శ్రీ పంచశీలా బంగారు ఆభరణాల వ్యాపారము ఎన్నో వందల మంది పేరు గాంచిన బలగం వారికి. హిందూ ఆచారాలకు దూరమై కృపానిధి సంఘంలో బాప్తీస్మ అనుభవాన్ని పొందారు. ఆ సాక్ష్యం అనేకులకు మేలుకొలుపుగా, దేవుని మహిమపర్చాలని నా ప్రార్థన.

సుగుణ, రంగారావుగారి మరొక కోడలు స్వాతి, శాంతి రంగారావు గారి కుమార్తె, శాంతి వారి అన్నయ్య డాక్టరు, విజయవాడ కుటుంబీకుల సాక్ష్యము వారి నమ్మకమైన ప్రేమ ఆశ్చర్య చకితుల్ని చేస్తుంది. వస్త్రలతలో 14వ నెంబరు షాపులో దేవుని వాక్యాలు పది ఆజ్ఞలు ప్రతి క్రైస్తవునికి సవాలు. జోయల్ డాక్టరు గారిలా తోటి స్నేహితునికి సాక్ష్యమిస్తే పరలోకం నిండిపోతుంది. ఒక్క గిరి గారి ద్వారా యిరవై యిద్దరు సభ్యులు క్రీస్తును వెంబడిచడానికి నిలిచారు. జోయల్ గారి భార్య డాక్టరు లీలా గారి వల్ల డాక్టరు జయరామ్ పరిచయం నాకు కల్గింది. దేవునికి నిండు కృతజ్ఞతలు. నా కోసం ప్రార్థించండి.

మీ సోదరి **గ్రేస్ విజయ**

# ప్రేమించే హస్తం

ఆటగాళ్ళకు మెళకువలన్నీ నేర్పించే వారిని కోచ్ అంటారు. (Coach) అసలు 1500 సం॥లో గుర్రం బండివెనుక భాగాన్ని ప్రత్యేక ఉద్దేశ్యంతో ఒక స్థలం నుండి మరొక స్థలానికి చాల గౌరవంగా తీసికొని వెళ్ళే వాహనాన్ని కోచ్ అనేవారు.

ఆధునిక యుగంలో యువతను క్రీడల ద్వారా కోచ్ తర్ఫీదు. యివ్వడం విజయోత్సాహంతో చాంపియన్లు తయారు చేయడమే కాదు. ఒక స్థాయినుండి ఉత్తమ పౌరులుగా రూపొందించి మరొక స్థాయికి క్రొత్త ఆశయాలతో స్ఫూర్తితో సృజనాత్మకంగా ఉత్తములుగా ప్రావీణ్యతలో రూపొందించడం చాలా అవసరం అని గ్రహిస్తున్నారు. జో, చాల ఉత్సాహవంతుడైన కోచ్‌గా ప్రసిద్ధి చెందాడు. ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడలలో తర్ఫీదునిచ్చే పని చేపట్టాడు. జో, పని సమర్థులుగా నిర్మాణాత్మకంగా యితరులకై యువతను సంసిద్ధులను చేయడం. ఋతువులు కాలానికే కాదు. జీవితానికి వర్తిస్తాయి శీతాకాలందాటితే వసంతం పునరుద్ధాన శక్తి నింపుతుంది. ముసుగుతన్నే వర్షాకాలాలు కూడా వుంటాయి.

Seasons of life జీవిత ఋతువులు అనే పుస్తకంలో గిల్‌మేన్ అనే గొప్ప క్రీడాబృందం గూర్చి వివరించారు.

మేరీలాండ్‌లో అపజయమెరుగని కాలం అందరినీ ఆశ్చర్యపరిచింది. యీ క్రీడా బృందం ప్రగతి సాధించింది. విజయపరంపర మాత్రమేకాదు. సఖ్యత, సహజీవనం, సమైక్యత దయ అనే సహవాస గుణాలు సమృద్ధిగా నెలకొన్న బృందంగా కీర్తి గడించారు.

మిఖాయేలు వారిలో ముఖ్యుడు. పుట్‌బాల్ క్రీడలో చేరడానికి చివరివాడు అతను కాస్తపొట్టివాడే కానీ చాలా నెమ్మదస్తుడు.

గిల్‌మేన్ దగ్గరకు చేరవలసి వచ్చింది. జో కయితే క్రొత్తవారిని చేర్చుకొని వారికి ఆదర్శాలు అవగాహన కల్గేలా నేర్పించడం చాలయిష్టం. అది వారిని ఆశ్చర్యపర్చడం అంనందంగా భావించే వాడు.

జో 6 అడుగుల 4 అంగుళాల ఎత్తు, 260 పౌన్లు బరువుతో పెద్ద విగ్రహం కల్గి ఉంటాడు. ఒక క్రీడా బృందానికి గిల్‌మేన్ బృందమని పేరు. ఒక రోజు క్రొత్తగా చేరిన మిఖాయేలు ఒక పెద్ద అరుపుతో "సరిగా నిలువబడు" అన్న కోచ్ జో స్వరం విన్నాడు. టీములోని వారంతా గుండ్రంగా నిలువబడ్డారు. మిఖాయేలు బిక్కముఖంతో అంచున నిలిచాడు. జో మళ్ళీ అరిచాడు.

"మనం చేయవలసిన కర్తవ్యమేమిటి? జో తన కోసం తనలాంటి కోచ్‌లందరిని దృష్టిలో ఉంచుకొనే ఉన్నాడు. విద్యార్థులంతా మూకుమ్మడిగా అరిచే జవాబిచ్చారు.

మమ్ములను ప్రేమించడం. అయితే మీ పనేమిటి? జో రెట్టించాడు "ఒకరి నొకరు ప్రేమించుకొనుట" గిల్‌మెన్ ఆట గాండ్లతో మాట్లాడే ఒప్పందాలుంటాయని మిఖాయేలుకు తెలీదు. ఎగాదిగా దిక్కులుచూడసాగాడు. అంతలో విద్యార్థులో సీనియర్ ఆటగాడు, ఒడ్డూ పొడుగు ఉన్నబ్బాయి, మిఖాయేలు చేయి ఆప్యాయంగా తాకాడు.

"సరిగ్గా విను ఈ ఆటలు నేర్చుకొనే పద్ధతులలో చాల ప్రత్యేకత ఉంది. అదేమనగా మానవత్వం నిండిన మనిషిగా పరిపూర్ణ వ్యక్తిత్వం మూర్తీభవించిన పరిపూర్ణ వ్యక్తిగా తీర్చిదిద్దే తీరు గొప్పది. మౌనంగా విని తలూపాడు మిఖాయేలు.

జో, జీవితంలో 28 సంవత్సరాల వయస్సు వరకు జీవితమంటే అవగాహన లేదు. అతనికి అతిప్రియమైన సోదరుడు బిల్లీ మరణం తన జీవితానికి ప్రత్యేకమైన నూతన మలుపు. మరువలేని మమతల పెన్నిధి బిల్లీ, చిన్నప్పటినుండీ తమ్ముడు బిల్లీ జో, స్నేహితుల్లా మెసిలేవారు. బిల్లీకి అన్నయ్యతో కలిసి క్రీడల్లో టీమ్ మెంబరుగా కలిసి

ఉంటూ, ఆటలాడాలనే అభిలాష జో, కోరిక కూడా అదే. వారిద్దరి వియోబేధం పది సంవత్సరాలయితేనేమి. అతి సన్నిహితంగా మెసిలేవారు. వారిద్దరి అభిరుచులు ఒకటే. ఒక కంచం ఒకే మంచంగా గడిపారు.

ఉన్నట్లుండి బిల్లీ కాస్త నీర్సంగా ఉండడం, అలసిపోయి ఆటల్లో చురుగ్గా పాల్గొన లేక పోవడం ఆందోళనకల్గించింది. ఆ ఆందోళనలోనే ఆస్పత్రిలో వైద్యపరీక్షల ఫలితాలు అందరినీ దుఃఖసాగరంలో ముంచేసింది. భారీ మనిషైన జో కుప్పకూలిపోయాడు.

బిల్లీకి తప్పుకోలేని వ్యాధి కేన్సరు. సరిగ్గా ఐదునెలలు జీవించాడు.

అన్నయ్యా, జో, నన్ను బ్రతకనియ్యి, చనిపోనీయకు. ప్లీజ్ అన్నయ్యా అని ఏడ్చేవాడనని ఓదార్చడానికి అన్నయ్య జో కు మాటలు రాలేదు. అమితంగా ప్రపంచంలో ప్రేమించిన ఒకేవ్యక్తి తమ్ముడు మాత్రమే. కాని అతని కోసం ఏమీ చేయలేని నిస్సహాయిస్థితి. కక్కలేక మ్రింగలేక పడే మానసిక వేదనతో గుండె బరువెక్కింది. మంచి ఆటగాడిగ పేరు ప్రతిష్ఠలు. అందమైన భార్యకు భర్తగా ఎన్నో విజయాలు సాధించగల్గినప్పటీ జోకివన్నీ ఏమీ ఆనందాన్నివ్వలేదు. యీ జీవితం అర్థం లేనిదా? ఈ బాధలు ఎందుకువస్తాయి? బిల్లీ నాతో కలిసి జీవించే అవకాశాలు లేకపోతే ఒక్కడినే ఎలా బ్రతకాలి? ఎవరితో కబుర్లు చెప్పుకోవాలి? బిల్లీ తమ్ముడు చివరి క్షణాల్లో, దగ్గరగా మసిలే జో, చేతుల్లోనే బిల్లీ ప్రభువునందు నిద్రించాడు. వారి ప్రాంతమైన న్యూయార్క్‌లో సమాధిచేసారు.

**ప్రసంగం :**

పాస్టరుగారు ప్రసంగం చేసారు. కన్నీరేలేవు, కష్టాలు లేవు వ్యాధి, బాదలేలేవు ఎల్లప్పుడూ ఆనంద గాన తరంగాలలో స్తుతిపాటలు పాడే స్థలంలో దూతలు వీణెలతో పాటలు పాడతారు. బిల్లీ పరలోకవాసి.

బంగారు వీధులలో విహారిస్తారు. క్రీస్తు బాధపడుతున్న మన కన్నీరు తుడిచి ఆదరిస్తారు.

రోమా 8:26 మరణమైన హింసయైన ...... దేవుని ప్రేమనుండి వేరు చేయలేవు.

బిల్లీ మరణం దేవుని చిత్తమైతే ఆ బిల్లీ జీవితాశయమేమి? అకాల మరణంలో సాధించిందేమిటి? ఈ లోక భారాలన్నీ తప్పించుకొని, సుఖజీవనాన్ని ఆహ్వానించాడా?

ఇక నా జీవిత గమ్యం ఏమిటి? ఒక్కసారిగా ఆలోచించసాగాడు జో, బిల్లీ జో, క్రైస్తవకుటుంబంలో పెరిగారు అన్న మాట వాస్తవమేకానీ, అన్న కంటే బిల్లీకి దైవభీతి

ఎక్కువ ప్రార్థన, వాక్యధ్యానం, సంఘకార్యక్రమాల్లో యిష్టత ఉండేది. తమ్ముడు అన్నయ్యను ప్రోత్సహించేవాడు గానీ జో కివేమీ పట్టేవికావు. బిల్లీ మరణంతో ఏకాకిలా ప్రశ్నించుకోసాగాడు.

"నేనెవర్ని? జీవితంలో వాస్తవమైన విలువగలదేముంది? ఆ రోజు ఆ ప్రశ్నకు జవాబు తెలియలేదు.

సరిగ్గా యిలా ఆలోచిస్తూ ఏడు సుదీర్ఘ సంవత్సరాలు గడిచాయి.

జో, 1986 సంవత్సరంలో 13 సంవత్సరాల కోచింగ్ అనుభవంలో ఉన్నాడు జో, ఇక్కడ కోచింగ్ పని వివరించదలచాడు. అతనివలె 53మంది క్రీడాకారులను తర్ఫీదునిచ్చే బృందంవారు అన్ని రంగులవారు, విభిన్నవర్గాలవారు, వివిధ ప్రాంతాలవారు, పల్లెటూరు, పట్టణస్తులు ప్రతి సంవత్సరం కలిసేవారు. వారి బృందంలో కొందరి ఆప్యాయత, హెచ్చరికలతో ప్రభుని ప్రేమ పరిచర్య గురించి సంప్రదించగా ప్రభువు తన ఉచిత కృపతో జో జీవితాన్ని తాకారు. అద్భుత ప్రేమలో నింపారు.

జో, దైవసేవకుడి పిలుపునందుకున్నాడు. స్వయంగా తనకున్న ప్రాంతంలో జాతి విబేధాలు ముమ్మరంగా ఉన్న ప్రాంతంలో సహనంతో విభిన్న జాతులవారిని మన్నించడం ఆదర్శంగా ఒక సమాజాన్ని స్థాపించాడు.

4,000 మంది ఆరాధించే ఒక సంఘమునకు కాపరిగా ఉంటున్నాడు.

మొదటినుండి క్రీడాసక్తిగల వాడు గనుక ఫుట్ బాల్‌లో బాగా నేర్పరి గనుక, గిల్‌మెన్ టీమ్‌కు అధినేత, జో స్నేహితుడు తన ఉపనాయకుని నా పదవి నలంకరించమని ప్రాధేయపడ్డాడు. చూడు డేవిడ్, కేవలము నా జీవితం ప్రాముఖ్యం కాదు. ఎందరో విద్యార్థులకు నేర్పి సంసిద్ధం చేయాలి. నవసమాజ నిర్మాణంలో పరిపూర్ణ పరిపక్వత అవగాహనలో మనిషి కావాలి. నేను నీతో ఉద్యోగం చేస్తాను. గానీ, నా విద్యార్థులందరికి సమాజము, సహ జీవనంలో ఒకరి అవసరాలు ఒకరు గమనిస్తూ ప్రతి ఒక్కరిలో మంచిని గుర్తించాలి.

ఎల్లప్పుడు ఆశాభావంతో ముందుకు చూడాలి, ప్రగతి సాధించాలి. విలువైన వ్యక్తిత్వమున్న సమర్థుడైన సుగుణ సంపన్నుడైన వ్యక్తిగా రూపు దిద్దుకోవాలి.

ప్రతి ఒక్కరూ సమాజంలో ప్రతినిధులే. ఒక్కొక్కరూ జాగ్రత్తగా ఆలోచించాలి. ప్రతి ఒక్కరూ మరొకరికేమి చేయవచ్చు? యిదే మాట ఆదర్శాలు అనేకులకు

స్ఫూర్తినిచ్చాయి. అనేకులుపయోగించుకొనేవారు ఇళ్లల్లో, జైళ్ళలో కూడా, గతంలో మిఖాయేలు మౌనంగా బిడియంగా ఉండేవాడు. జో, సాహచర్యంతో ఆ బృంద జీవితంలో నేర్చుకొన్న విలువైన పాఠాలు మననం చేసికోసాగాడు. క్రీడోత్సవ అభినందనకై ప్రత్యేక సంచికలో వ్రాసిన వ్యాసం పలువరి ప్రశంసలందుకుంది. రచయిత మిఖాయేలు "నేనీ ఆటలో నేర్పరిగా ఉండడమే కాదు మంచి మనిషిగా స్ఫూర్తి పొందాను.

"అందరికీ మిఖాయేలు ఒక ఉన్నతాధికారిగా నిలిచారు. అతని సాక్ష్యము. నచ్చినవి నేను మెచ్చినవి క్రీడాకారుడు జో కోచ్ నేర్పించే మానవతా విలువలు అవి నేనెన్నటికి మరువలేదు. సమాజసేవ, యితరుల క్షేమాన్ని కాంక్షిస్తూ నన్ను నేను మరచిపోయేవాడిని తను చూపించిన ప్రేమ, మమతలను మరువలేను. యింత మహోత్తరమైన, మహనీయమైన టీములో కలిసి జీవిస్తు ఆటలాడే పరిస్థితి నాకిక రాకపోవచ్చు నాకు తీయని జ్ఞాపకాలనిచ్చిన స్నేహితులను జీవితంలో మరువలేను. నేను బాధ్యతగల వ్యక్తిత్వమున్న పరిపూర్ణ మానవుడిగా నిలుస్తాను. అందరినీ సమకూర్చి మంచిని పెంచే మనిషిగా నిలుస్తాను. నిర్మాణాత్మకమైన అపురూప సేవలనందిస్తూ సమాజ శ్రేయస్సుకై ప్రతి వ్యక్తికి తగిన ప్రేరణనిచ్చి యితరుల సంక్షేమానికి పాటుపడే పరోపకారులుగా తీర్చిదిద్దుతాను." ప్రత్యేక సన్మాన ఆహ్వానం చదివిన జో, ఆనందంతో పరవశించాడు. మిఖాయేలు అత్యున్నతస్థాయికి, ఎదిగిన రీతిని ప్రశంసించి అభినందిస్తూ గర్వపడ్డాడు. అతనికి క్రీడలలో, కోచ్‌గానే కాదు. జీవిత విలువలు నేర్పిన వ్యక్తిగా నిలిచిన తృప్తి, గమ్యంచేరని, అమాయక స్థితిలో నున్న బాలురను, ఆదర్శాలుగల వ్యక్తులుగా రూపొందించే భాగ్యం దేవుడిచ్చినందుకు జో నిండు మనస్సుతో దేవుని ఘనపరిచాడు. అట్టి దివ్య ఆశీర్వాదానికై ఎంతగనో ఆనందించాడు. బిల్లీని కోల్పోయి సర్వం కోల్పోయిన నిరాశతో మరెందరి తమ్ముళ్ళకో సహాయపడుతూ బ్రతికే కృప నిచ్చిన దేవుడు స్తుతికి పాత్రుడు. యిది జో తన తమ్ముడు పట్ల బిల్లీ కోరిన జీవితమే.

దేవుడే యీ రీతిలో జో జీవితాన్ని ఎందరికో మార్గదర్శకుడయ్యే గొప్ప విశ్వాసిగా జోను దీవించారు.

యెహెజ్కేలు 33:67 దేవుడు మనలను కావలివారినిగా నియమించారు. మన వృత్తిలో కొందరికి కావలివారిగా గృహంలో బిడ్డలకు కావలి వారిగా బాధ్యతలు నిర్వహించాలి దేవుడు విచారణ చేయునప్పుడు "భళా నమ్మకమైన మంచిదాసుడా" అనే ప్రశంస కొరకు పోరాడాలి. నీ పరిచర్యలో ప్రేమించే హస్తముందా?

# ఇదే నా పాట, నా సుకథ

హెబ్రీ 1:11 నీవు నిలిచియుందువు.

యెషయా 40:31 వారు పక్షిరాజువలె రెక్కలు చాపి పైకి ఎగురుదు. పక్షిరాజువలె ఒంటరిగా నిలిచే విశ్వాసి ప్రభువుకు దగ్గరగా ఉంటారు.

ఒంటరితనం ఒక శ్రమ. అది భరించరానిదైనా వాటి నుండి క్రమశిక్షణలో మన ఔన్నత్యం, ఉదాత్తగుణం పెరిగి, యితరులకు సహాయపడే నిపుణతను పొందుతాము. దేవుని చిత్తంలో యీతరం వారికి సేవచేయగల్గే విధంగా శ్రమల సహాయం తీసుకోవాలి.

తమ గదిలో ఒక్కరే కూర్చుని ఉబికి వచ్చే కన్నీళ్ళను అదుపు చెయ్యలేని వారుంటారు. కాని వాళ్ళకు కనిపించకుండా వాళ్ళ దగ్గరే ఒక వ్యక్తి ఉన్నాడు. ఆ అదృశ్య సన్నిధిని గుర్తుపట్టాలి. సేదతీర్చేది, ఆదరించేది ప్రోత్సాహాన్నిచ్చేది మన ప్రభువే. సదాకాలం మీతోనే ఉంటానన్న వాగ్ధానాన్ని ఆశ్రయించాలి.

జీవనగమనంలో ఎవరు నన్ను వదిలినా స్నేహాలు, సుఖసంతోషాలు అన్నీపోయినా దుఃఖం నన్నంటదు. నా పాటలు ఆగిపోవు. ప్రభూ నీవే నాతో ఎప్పుడూ ఉంటావు.

కెవిన్ చికాగో వాస్తవ్యుడు క్రీ.శ. 1988 సం॥లో కెవిన్ (Kevin) హైస్కూలు విద్యార్థిగా సామాన్యమైన తెలివితేటలు గలవాడు. అతనికి అత్యధిక ఆసక్తి కల్గించిన రంగాలలో ఒకటి క్రీడలు, రెండవది సంగీతము.

పల్లెటూరి గాయకునిగా రాణించాలనే తపన ఉన్నప్పటికీ, క్రీడాసక్తివల్ల, పుట్‌బాల్, బాస్కెట్ బాల్ ఆటలలో విజేతగా ప్రశంసలనందుకునే తరుణములో అకస్మాత్తుగా ఎడమకాలులో నొప్పిప్రారంభమయింది. సరదాగా కొట్టిపారేసే నొప్పి అనుకున్నాడు. అయతే అది తీవ్రంగా బాధించసాగింది.

ఆస్పత్రిలో డాక్టర్ల పరీక్షలో కనిపెట్టిన వివరములను బట్టి గతంలో గాయాలవల్ల కల్గిన బాద నివారణ సాధ్యమే అన్నారు. కానీ ఏమీ మార్పులేదు. ఆటపాటలలో పాల్గొనే అవకాశాన్ని కోల్పోయాడు.

శరీర బరువు కోల్పోయి నీరసించాడు. చిన్నపాటి గాన కచేరీ పోటీలలో పాల్గొనే అలవాటుండేది. ఒకసారి వేదిక మీద నిలిచి పాటపాడే సమయంలో కెవిన్ కుప్పకూలిపోయాడు. మౌనంగా ప్రార్థించాడు.

“ప్రభూ, ఏం జరుగుతుంది నాకు? నాకు అతిప్రీతిపాత్రమైన ఆటపాటల కెందుకిలా దూరమైపోతున్నాను?”

ఊతకర్రలతో నడిచే స్థితికి చేరాడు. ఒక రోజు కెవిన్ తనున్న గదిలో అపస్మారకస్థితిలో పడిఉండగా స్నేహితులు చూచి తల్లిదండ్రులకు తెలియజేసారు.

తక్షణమే తల్లి దండ్రులు కెవిన్‌ను ఎత్తుకొని తీసుకవెళ్ళి ఆస్పత్రిలో చేర్చారు.

కెవిన్ అమ్మ మౌనంగా రోదిస్తూ ప్రార్థించడం. నాన్నగారు ఓదార్చడం లీలగా గుర్తుంది. వైద్యపరీక్షలన్నీ జరిపారు. (X ray) ఎక్స్‌రేలు MRI ప్రత్యేక పరీక్షల రిపోర్టు చూచి దిగ్భ్రాంతులయ్యారు. కెవిన్ ఒక కేన్సరురోగి బాధకరమైన ఎముకల కేన్సరు. (Ewings sarcom, bone cancer)

కెవిన్ అమ్మనాన్న దైవభక్తిగల విశ్వాసులు. మంచి సంఘకాపరి ఆధ్వర్యాన కుటుంబం ఆధ్యాత్మిక లోతుల్లో నడపింపబడుతుంది. క్రమమైన కుటుంబారాధన, సండేస్కూలు క్రమజీవితంలో హాయిగా సాగిపోయే జీవితంలో గొప్ప తుఫాను చెలరేగింది. "శ్రమ ఎందుకు? అని ప్రశ్నించాలని లేదు. ప్రభూ, ఈ బాధలన్నీ భరించడానికి చాలిన నీ శక్తి, ఓరిమి దృఢవిశ్వాసాన్ని పెంపొందించి, ఆత్మ స్థైర్యంతో ఈ వ్యాధితో పోరాడి పరమ వైద్యుడవైన నీ వాగ్దానాలను ఆశ్రయించి నిబ్బరంగా సాగిపోయే నీ కృప మాపై ఉంచండి. ఆమెన్."

ప్రార్థనా సహవాసంలో విశ్వాసులు, కెవిన్ కుటుంబం ఏక కంఠంతో విజ్ఞాపన భావము ఒకే ప్రార్థన. గెత్సెమనే ప్రార్థన.

'నీ చిత్తమే సిద్ధించుప్రభూ' ఇక రేడియేషన్, కీమోథెరఫీ యధాప్రకారము వ్యాధి నివారణ చికిత్సలన్నీ ప్రారంభమయ్యాయి. గ్యారెంటీగా కేన్సరు వ్యాధికి నివారణ అరుదు. వైద్యాన్ని నిరీక్షణతో కొనసాగించారు. ఆ చికిత్సలో శరీరాత్మలకు విషం పెట్టినట్లు విపరీతమైన బాధా భావం వెంటాడి, వాంతివచ్చినట్లు, కళ్ళు తిరగడం ప్రారంభమయ్యాయి. అన్నిటికి మించి ఆస్పత్రిలో ఒంటరి తనంలో నిరాశానిస్పృహలతో బెంబేలెత్తి విపరీతంగా దుఃఖపడేవాడు. అన్నిబాదల్లో ఒంటరితనమే భయానక అనుభవం అనేవాడు కెవిన్. ఎందరో స్నేహితులు, బంధువులు పరామర్శించడానికి వచ్చేవారు.

స్వకీయులు దగ్గరగానే ఉండేవారు. అయినా సముద్రంలో దొరకని మంచినీరులాగా హృదయంలో తీరని బెంగ సుడులు తిరిగేది. జీవచ్ఛవమైనట్లు బాదపడేవాడు కెవిన్. చేసిన ప్రార్థన ప్రభువు ఆలకిస్తున్నాడని నమ్మేవాడు. క్షణ క్షణం ప్రభు నామాన్ని స్మరిస్తూ గడిపేవాడు. "ప్రభూ, నా స్నేహితులంతా ఆయా స్థలాలలో హాయిగా చదువుకుంటూ కేరింతలు కొడుతూ ఆడుకుంటూ, పాడుకుంటూ ఉల్లాసంగా ఉంటున్నారు. మంచి ఆహార పదార్ధాలు కడుపునిండా తింటూ, పార్టీలు చేసికొని కులాసాగా ఉన్నారు.

ఎప్పుడూ గడపని, అలవాటులేని స్థలంలో నన్ను ఒంటరిగా ఉంచావు. బ్రతుకుతున్నానా లేదా చనిపోయానా అర్థం కావడంలేదు. తెల్లని గోడల మధ్య ఖైదీగా ఉన్నాను. నీ సన్నిధి నాతో ఉండనీయి. నా చేయి పట్టుకొని నన్ను ఆదరించి ధైర్యపర్చు ప్రభూ" అని ఏడ్చేవాడు. కెవిన్‌లోని సంగీత ప్రీతి రవ్వంతైనా తగ్గలేదు. గిటారు వాయిస్తూ శ్రావ్యంగా గానం చేయగలడు. తను పాడే ప్రతి పాటను గూర్చి తెలిసికొనేవాడు. ఆ పాట ఎవరువ్రాసారు? ఏ పరిస్థితుల్లో వ్రాసారు? భావమేమి? ఆ పాట అసలు గాయకులెవరు? రికార్డు చేసిందెవరు ఆ ప్రొడ్యుసరు ఎవరు? వివరాలన్నీ హృదయంలో పదిలంగా దాచుకొనేవాడు.

అదే రీతిలో ఆటల పోటీలు ఏ ప్రాంతంలో జరుగుతున్నాయి? ఎవరు ఆడుతున్నారు? ఏ దేశస్తులు పాల్గొంటున్నారు? ఏఏ రోజుల్లో నెలల్లో ఆటల పోటీలున్నాయి. గతంలో విజేతలెవరు? ప్రతి వివరమూ తెలిసికొని ఆనందించేవాడు. అదేకాక క్రైస్తవ సువార్త సంగీతాలన్నీ గిటారుపై వాయించడంలో సంతృప్తి, ఉత్సాహాన్ని పుంజుకొనేవాడు. అన్ని రకాల గీతాలు పాప్ సంగీతంలో సహా ఏ పాటకు ఏ ప్రాంతంవారు ఆదరిస్తున్నారో గ్రహింపులో ఉండేవాడు. అతనికి పాటల పిచ్చి, ఆటలపిచ్చి అని అనేవారు.

వ్యాధిబాధలో ఉంటూ కూడా కెవిన్ తరుచుగా పాటలు గిటారుపై వాయిస్తూ ఉపశమనాన్ని పొందడం చూపరులను ఆకర్షించేది. ఎంతగానో అభినందించేవారు. తోటి వ్యాధిగ్రస్తులు ఆశతో పాటకొరకు ఎదురుచూచేవారు.

బాధ ఎక్కువైనప్పుడు, పాడలేని రోజుల్లో ఊహా లోకాల్లో విహరించేవాడు. కెవిన్‌కు దైవ ప్రార్థనపట్ల ప్రీతి ఉండేది. ప్రార్థనా ఫలితంగానే తనకు పాటపాడే కోరికనిస్తూ మంచి ఊహాగానాలతో ఆదరిస్తున్నందుకు కతజ్ఞత భావంతో స్తుతించేవాడు.

పెద్ద ఆడిటోరియంలో కెవిన్ రచించిన పాటలు పాడుతున్న అనుభూతి పొందేవాడు. సముద్ర సమీపాన యిసుక తిన్నెలపై జనసమూహాల మధ్య నిలిచి ఉర్రూతలూగే సంగీత కచేరిలో చప్పట్లు వింటున్న అనుభూతి బాధలో నెమ్మదినిచ్చేది

ఇక డాక్టర్ల చికిత్స విధానంలో మార్పువల్ల మరింత వేదనకు గురి అయ్యేవాడు శక్తివంతమైన మందుల వాడకంలో జరిగే పరిమాణములో రెండు రకాలున్నాయి. ఒకటి బాగుపడవచ్చు లేదా మరణించవచ్చు. ఇక ఆస్పత్రిలో గడిపేరోజుల్లో సంఖ్య అధికమయింది. కనీసం తన స్వంతయింటిలో తన గదిలో పరుపుపై పండుకున్న అనుభవం కోసం తపించేవాడు. "దేవుడు, నిజంగా తనకు దూరమైపోతున్నాడా? నా సంగీత సాధన గతి యింతేనా? నాకు భవిష్యత్తు ఉందా?" ఒంటరిగా రోదించి ప్రార్థించుకొనేవాడు.

లూకా 8:42. ఒకడు వచ్చి పాదాలమీద పడి బ్రతిమిలాడిన తండ్రిని గౌరవించి, తన కుమార్తె పండ్రెండేండ్ల యీడుగల పాప చావసిద్ధంగా ఉందని రమ్మన్నాడు. అంతలో యాయీరు లూకా 8:43. అదే సంఖ్య పన్నెండు సంవత్సరాల రక్తస్రావ రోగియైన స్త్రీ అవమానాలు సహిస్తూ భయంకర రోగంతో విశ్వాసంతో పాకుతూ క్రీస్తు యాయీరుతో మాట్లాడే సమయంలో నిలిచి ఉండడం అవకాశంగా తీసికొని అభ్యంతరాలు అధిగమించి వస్త్రపు చెంగు తాకి స్వస్థపరిచి, ఆమెను బహిరంగ సాక్షిగా నిలిపి అభినందించి "కుమారీ నీ విశ్వాసము నిన్ను స్వస్థపరిచెను. సమాధానంగా వెళ్లు" అన్నారు. లూకా 8:48.

భయపడవద్దు. నమ్మిక మాత్రముంచుము ఆమె స్వస్థపడునని అభయమిచ్చారు. లూకా 8:50. ఆరోగ్యమే మహాభాగ్యమని రెండు అద్భుతాలు పన్నెండు సంఖ్య, విశ్వాసమునకు గుర్తింపు స్పష్టంగా తెలిపిన క్రీస్తు కెవిన్‌ను స్వస్థపర్చగలడని దృఢంగా నమ్మాడు. నాలుగు నెలలు గడిచాయి. ఒక రోజు ప్రార్థిస్తున్న సమయంలో ఒక అపరిచిత స్త్రీ లోనికి ప్రవేశించి "కెవిన్, బాగున్నావా?" అని పలుకరించింది. ఆశ్చర్యంగా చూచాడు. ఎంతో ఆనందంగా, సౌమ్యంగా పలుకరించిన ఆమె ముఖంలో వింతకాంతి ప్రతిభింబిస్తుంది. ఆప్యాయంగా భుజము తట్టి" నేను ఒక ప్రత్యేక సంస్థలో పనిచేస్తున్నాను.

"ఒక కోరిక కోరుకో" అనే సంస్థ. ఆ సంస్థ ప్రధాన లక్ష్యం ఒక్కటే నిన్ను ఆనందపర్చాలి.

1. నీవు కోరిన స్థలానికి తీసికొని వెళ్ళుట.

2. నీవు కోరిన వ్యక్తిని కలిసేలా ప్రణాళిక రూపొందించడం.

3. ఎన్నడూ చేయలేని పని చేసిపెట్టడం.

4. నీవు కోరిన వస్తువును అందించడం.

కెవిన్ ఆశ్చర్యంతో నోరు తెరిచాడు. ఆనందంతోపాటు సందేహం కల్గింది. "ఒకవేళ నేను చనిపోతానని తెలిసికొని ఆఖరు కోరిక తీర్చే సంస్థవారా?" అన్నాడు. దుఃఖంతో గొంతుపూడింది అయినా లేని ఉత్సాహాన్ని పుంజుకొని" అమ్మా రూత్‌గారు, నాకు సంగీతము చాల యిష్టం. నేను ఆరాధించే ఒకే వ్యక్తి సంగీతంలో ప్రొడ్యుసరు గారైన డేవిడ్ పాస్టరు కాలిఫోర్నియాలో ఉంటారు." అని చెప్పాడు. చికాగోలో కెవిన్ తన స్నేహ బృందంతో డేవిడ్ పాటల కచేరి జ్ఞాపకాలు సుడులు తిరిగాయి.

"సరే కెవిన్, చాల గొప్ప కోర్కెకోరావు. చూద్దాం." అని జవాబిస్తూ అతిత్వరలో రూతు ఒక ప్రత్యేక ప్రయాణ సన్నాహాల వివరాలు తెల్పింది.

అతి నీరసంగా ఉన్న కెవిన్‌కు వేయి ఏనుగుల బలం వచ్చినట్లు, ఉత్సాహంతో విమాన ప్రయాణం సాగింది. జీవితంలో కెవిన్ తలంచని అందుకోలేని మధుర ఘడియలు రానే వచ్చాయి. అందమైన డేవిడ్ స్టుడియో చేరాడు. చిరునవ్వుతో కరచాలనం చేస్తూ ఆప్యాయంగా సాదారణంగా ఆహ్వానించాడు. జేమ్స్ అనే ప్రముఖ గాయకుడ్ని కూడా పరిచయం చేసారు.

ప్రక్కకు తిరిగి చూడగానే తన స్నేహ బృందం కన్పించారు. కెవిన్ నీ కోసం నీ స్నేహబృందాన్ని కూడా రప్పించాను. వీరంతా నీ అభిమానులే కదా!
"ఒక కోరిక కోరుకో" సంస్థవారిని మనస్సులోనే ప్రశంసించాడు కెవిన్. చాల శ్రమించి కొండమీద కోతిని తెప్పించగలవారు అభినందనీయులు అని లంచాడు.

అంతా చాల సందడిగా ఉంది. డేవిడ్ బృందమంతా ఒక పాట రికార్డింగుతో లీనమయ్యారు. కెవిన్‌ను ప్రత్యేకంగా తీసికొని ప్రక్కగా నిలిచి,

బాబూ, నీ జీవితాశయాలేమిటి? నీ అభిరుచులేమిటి? పాటలా? ఆటలా? ఒక్క ప్రశ్న అడగనా? "నీవు మరణించ బోతున్నావా" ఒక్కసారిగా సూటిగా అడిగిన ప్రశ్నకు స్థంబించాడు.

"డేవిడ్‌గారూ, నాకేమీ తెలియదండీ. మరణాన్ని గూర్చి నేనేమీ ఏర్పాటు చేసికోలేదు. కేవలము అది దేవుని చిత్తంలో జరిగేది" స్థిరంగా జవాబిచ్చాడు. తన సమర్పణ హృదయాన్ని దేవుడు చూడగలడని నిరీక్షణ కనపరిచాడు.

మన హృదయస్థితి ప్రభువుకు క్షుణ్ణంగా తెలుసు. తలంపు నోటికి రాక మునుపే గ్రహించగల శక్తిమంతుడు మన ప్రభువు. ప్రతి మాట ప్రతి తలంపు పరలోకంలో తిరిగి బయలుపర్చబడతాయి. అందుకే దావీదు మాట "నా నోటి మాటలు నా హృదయ ధ్యానం నీ దృష్టికి అంగీకారమగును గాక" అన్నారు.

యిహలోక యాత్రలో క్రీస్తు స్పష్టంగా ప్రతి రోగిని, దావీదు కుమారుడా కరుణించు అనగానే నేను నీకేమి చేయాలని కోరుతున్నావు? అని జవాబు అడిగి తెలిసికొనేవారు. హృదయంలో భావమే నోరు మాట్లాడుతుంది. కెవిన్ హృదయఘోషను దేవుడు చూచాడు. తెరతొలగింది తళుక్కున మెరుపు మెరిసింది. తెలియని హృదయ స్పందన, సందడి, శాంతినెలకొంది. ఆ మెల్లని స్పర్శ గుండెల్లో ఆరంభమై నరనరాల్లోకి పాకి నిలువెల్లా పులకించిన అనుభూతి కల్గి మరణభయం పోయి నెమ్మది పొందాడు. క్రీస్తు వస్త్రపు చెంగుతాకిన స్త్రీ వంటి అనుభవమిదేనా అని తలంచాడు.

ఈ తర్వాత అద్భుతంగా కీమోథెరఫి చికిత్స ఆఖరు మోతాదులో కేన్సరు కణాలన్నీ మటుమాయమయ్యాయి. దేవుని కుటుంబ సభ్యులు దేవుని స్తుతించి ఆరాధించి సాక్షులుగా నిలిచారు.

నీకు ఉరిశిక్షవేస్తున్నామనే వార్త ఎంత బాధాకరమో, నీపై మోపిన ఉరిశిక్ష తొలగిస్తున్నామన్నప్పుడు ఆ దివ్యానుభూతిలో పునరుజ్జీవాన్ని పొందాడు.

ఊడిపోయిన జుట్టు, వంకర కాళ్ళు, కుంటి నడక, చిక్కిశల్యమైన శరీరం తిరిగి సహజ ఆరోగ్యం పొందాలంటే చాల నెమ్మదిగా, కాలానుగుణంగా సాగే ప్రక్రియ. గుండుచేసికొన్నాను కానీ సంగీత ప్రీతి వదులకోలేక స్నేహబృందంతో తన యింటి గ్యారేజిలోనే స్టుడియో స్థాపించి తన స్నేహితుడే పాట రచన ప్రారంభించగా ఆ పాటల కాపీలు అమ్మకం చేయడం కచేరీలు ఆరంభించి పూర్వస్థితి పొందుకున్నాడు డేవిడ్‌తో పరిచయాలు పెరగసాగాయి.

అనుకోని రీతిగా డేవిడ్ ఆహ్వానాన్నందుకొని తన స్టుడియోలో కెవిన్ పాటను రికార్డు చేసే అవకాశాన్ని కల్గించారు.

# కెవిన్ జీవితాశయం నెరవేరింది.

"No body knows"

ఎవరికీ తెలియదు. .. అదే వంటరి బ్రతుకులో బాధ అనే పాట జనాధరణ పొందింది. ఆస్పత్రి పడకలో సహజ జీవనానికతీతంగా అనుభవించిన వారే చెప్పగలరు.

విషతుల్యమైన రేడియేషన్లు, కీమోథెరఫీలతో నలిగి కృశించిన జీవితంలో నుండి సురాగాలు చికాగోలో నున్న కెవిన్‌కి ఆహ్వానం వచ్చింది. ఎవరా అని చూస్తే Make a wish సంస్థ "ఒక కోరిక కోరుకో" వారు తనవలె వ్యాధిగ్రస్థుడై మరణ పడక చేరిన ఏడు సంవత్సరాల వయుస్సుగల మాథ్యూ అనే బాలుడు కెవిన్ పాట ప్రఖ్యాతి గాంచినది విన్నాడు. కెవిన్‌ను చూడాలన్నాడు. తను డేవిడ్ అంత ప్రముఖుడు కాదు గానీ అటువంటి స్థానంలో తను విమానంలో టెక్సాస్ చేరి మాథ్యును కలిసాడు.

చావు బ్రతుకుల పోరాటంలో నలిగిపోయిన అసహాయుడిగా గొట్టాల మయమై పడకలో నీర్స స్థితిలో మాథ్యును చూడగానే గుండె తరుక్కుని పోయి కంటనీరు అవిరామంగా ప్రవహించగా మాథ్యూని పొదివి పట్టుకొని ఆప్యాయంగా పలుకరించాడు కెవిన్, మోషే, గిద్యోను, యిర్మియా భక్తులు చేతకానివాడనని సాకులు చెప్పి తప్పించుకో జూచిననూ దేవుడు ధైర్యమిచ్చి నిలబెట్టిన విధంగా కెవిన్‌ను ధైర్యపరచి మరొక అసహాయునికి చేయూత నివ్వడానికి తనను శ్రమపెట్టుట మేలాయెనని తలంచాడు. కీర్తన 119:71.

మాథ్యూ మాటలు వినే స్థితిలో లేడు. నెమ్మదిగా గిటారునందుకొని మాథ్యూ యిష్టపడిన పాట శ్రావ్యంగా పాడసాగాడు. అదే కెవిన్ యిదే నా పాట, నా సుకథ అన్నట్లు చూపులు కలిసాయి. ఒక్కమాట నీతో చెప్పాలి మాథ్యూ అనగానే అక్కడి వారంతా విడ్డూరంగా తోచవచ్చు, నేను నీలాగే మంచం మీద ఒంటరిగా చాలాకాలం బాధతో గడిపాను. దేవుని సన్నిధి చాలా సన్నిహితంగా అనుభవించాను. మరణం దగ్గరగా ఉందని భయం కల్గేది.

రోమా 8:38,39 కానీ దేవుని ప్రేమనుండి మరణమైనను, హింసయైనను ఏదీ వేరు చేయలేదని నమ్మాను. ఈ లోకంలో ఆదరించేది దేవుడే, పరలోకంలో కూడా కన్నీరు, కష్టాలు లేని ఆనందతరంగాల్లో తేలిపోగల అవకావాన్నిచ్చేది దేవుడే. నీవు అర్థం చేసికోలేనంతగా నిన్ను దేవుడు ప్రేమిస్తున్నాడు. నీవు ఒంటరివి కావు.

మత్తయి 28:20 దేవుడు సదాకాలం నీకు తోడుగా ఉంటాడు. శ్రమల బడిలో పట్టా పుచ్చుకొనేవారు చాలా కొద్దిమంది మాత్రమే. “నాకు దేవుని నుండి దొరికిన ఓదార్పుతో నిన్ను ఓదారుస్తున్నాను. నా పగిలిన హృదయంనుండి వచ్చిన నా పాట ప్రపంచములోనికి నిన్ను కూడా చేర్చింది. నీ బాదలకు నీవు అలవాటు పడి, వాటి ద్వారా నేర్చుకున్న పాఠాలు నీకు ధైర్యాన్నిస్తాయి.

అనేక దీవెనలు బాధల ద్వారా కల్గినవే సుమా, ధైర్యంగా ఉండు,” అంటూ ప్రార్థించాడు. యిద్దరూ కలిసి ఆమెన్ అన్నారు. ప్రశాంతతలో విడిపోయారు.

కొద్దిరోజులకే మాథ్యూ మరణించాడు. వారి తల్లిదండ్రుల వివరాలను బట్టి చివరి క్షణాల్లో ఎంతో ఆనందంగా కెవిన్ పాట పాడుతూ నెమ్మదితో ప్రభువులో నిద్రించాడు.

కెవిన్ జీవితంలో మరుపురాని మనిషి మాథ్యూ అద్భుత అనుభవంగా గుండెల్లో తాజాగా నిలిచి ఆహ్లాదాన్నిస్తుంది. మాథ్యూ మరణం, నిశ్చింతగా నిలిచిపోవడానికి కెవిన్ పాటను ఉపయోగించుకున్న దేవుడు స్తుతిపాత్రుడు. యిర్మియా 29:11. నేను మిమ్ములను గూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును. రాబోవు కాలమందు మీకు నిరీక్షన కలుగునట్లుగా అవి సమాధానకర ఉద్దేశములే గాని హానికరమైనవి కావు, హల్లెలూయా.

# ఆదర్శ ఉపాధ్యాయిని స్ఫూర్తి

సామెతలు 9:6 ఇక జ్ఞానము లేనివారై యుండక, బ్రతుకుడి తెలివి కలుగజేయు మార్గములో చక్కగా నడువుడి.

సామెతలు 9:9,10 జ్ఞానము గలవారికి ఉపదేశము చేయగా వాడు మరింత జ్ఞానము నొందును.

యెహోవాయందు భయభక్తులు కల్గియుండుట జ్ఞానమునకు మూలము. దీర్ఘాయువు కల్గును. నీతిమంతుని నోరు జ్ఞానోపదేశము పలుకును.

జోన్, ఇండియానాలో ఒక పట్టణంలో పబ్లిక్ స్కూలులో ఉపాధ్యాయినిగా 25 సుదీర్ఘ సంవత్సరాలు అత్యున్నత ప్రేమపూర్వక సేవలనందించి 1984 సం॥ పదవీవిమణ కావించింది. ఆమె సామెతలు 31 అధ్యాయంలోవలె అర్హతగల అభినందనలు పొందగల ఉత్తమ ఆదర్శ మహిళ. దైవభక్తిగల స్త్రీ. ఆమెకు విరామ సమయం ఆనందాన్నివ్వలేదు.

ఆమె ఉపాదాధ్య వృత్తిలో బెల్, బిల్ ధ్యేయాన్ని వ్యతిరేకిస్తూ, పేద విద్యార్థులు, చదువుపట్ల ఆసక్తి లేని తుంటరి విద్యార్థులపై తీసికొనే శ్రద్ధ ఆ ప్రాంతంలో తల్లిదండ్రులకు ఎంతగానో ఆలంబనగా ఉపయోగయుక్తంగా ఉండడంవల్ల ఆమెను మరువని వారు లేరు. స్టేట్‌లో ఉత్తమ ఉపాధ్యాయినిగా పలువురి ప్రశంసలూ, వేదికపై అభినందన సభలూ, శాలువాలు చప్పట్లు ఆమెకు తృప్తినివ్వలేదు. ఎందరో అబాగ్యులకు తనకు తోచిన సేవలనందించాలనే ఆశతో తల్లి దండ్రులు విసిగిపోయిన బిడ్డలు, వితంతువుల సంతతి, త్రాగుబోతులైన తల్లిదండ్రుల ప్రేమకరువైన విద్యార్థులు, ఆర్థిక సహాయము లేనివారిపట్ల జోన్ హృదయం ద్రవించేది. ఎవరూ కోరుకోని వారిని ప్రేమించాలనే క్రీస్తు ప్రేమతో పౌలువలె, "నీదు ప్రేమ నన్ను బలవంతం చేస్తుంది ప్రభూ, ఎన్నికలేనివారిని, నీకు దూరంగా జీవించేవారిని, అర్హతలేని వారిని, వ్యాధిగ్రస్తులను కుష్టువారిని, గ్రుడ్డివారిని చూచి "నాకిష్టమే, శుద్ధుడవు కమ్మని వారిని స్పర్శించే ప్రేమించే క్రీస్తు ప్రేమ జోన్‌లో పొంగిపొర్లేది.

తన విద్యార్థులకు చేయు బోధలో కల్వరిప్రేమ అపూర్వ ప్రేమ నీ కడవరకు నిలిచియుండేదనీ, ఎన్నడెన్నడూ మారనిదనీ వీడనిదని బోధించేది.

ఎంత పాపినైనా క్షమించే ప్రేమ. తల్లిదండ్రుల ప్రేమ తాత్కాలికమే నీడలా తరిగి పోతుంది. కన్నబిడ్డల ప్రేమ. తల్లిదండ్రుల ప్రేమ తాత్కాలికమే నీడలా తరిగిపోతుంది. కన్నబిడ్డల ప్రేమ భ్రమగా, కలగా మిగిలిపోతుంది. బంధువుల ప్రేమ, పెత్తనాలు చేస్తూ స్వార్థంతో నిండి, మనమేమి చేస్తే దానికి ప్రతిగా కండిషన్లతో నిండి ఉంటుంది.

వెలుగుచున్న ప్రేమ దీపానికి నూనెలేక ఆరిపోయినట్లు మన డబ్బు సహాయ సహకారాలు లేనిచో ఆరిపోతుంది.

జీవిత భాగస్వామి అని భ్రమిస్తే కట్టుబానిసగా సేవలందించే యంత్రంగా అవసరాలకు ఆసరాగా ఉపయోగించుకొనే ప్రేమ, వికసించిన ప్రేమపుష్పంగా జీవితం మధురాతి మధురం అని పాట పాడేవరకే ఉండి పాట అగగానే, కాలము గడిచేకొద్దీ వాడిపోయే ప్రేమ మిగులుతుంది. అనుభవాలలో తెలుస్తుంది. జీవిత సత్యాలన్నీవివరిస్తూ బోధించేది.

1. Be Joyful always : **ఆనందంగా జీవించండి.**

నెహెమ్యా 8:10 మీరు దుఃఖపడకుడి. యెహోవాయందు ఆనందించుటవలన మీరు బలమొందుదురు.

2. Gaurd your heart : **హృదయాలోచనలకు కావలి ఉండాలి.**

సామెతలు 4:23 హృదయమును భద్రముగా కాపాడుకొనుము.

3. Declare Blessing : **దేవుని సన్నిధికాంతి నీకు అండగా ఉండని ఆశీర్వాదాన్ని ప్రకటించు.**

సంఖ్యా 6:23-26 దేవుడు తన సన్నిధికాంతి ఉదయింపజేసి, సమాధానంతో నింపుతారు. ఆయన నామము పలుకుటచే ఆశీర్వాదము పొందగలము.

4. Live a balanced life : **సమదృష్టిగల జీవితం జీవించు.**

సామెతలు 4:25 నీ కనుదృష్టి సూటిగా ఉండాలి. అటు ఇటు చూడక సరిగా నుండాలి.

5. Forget Your your past hurts : **గత జీవిత గాయాలు మర్చిపోవాలి.**

ఎఫెసి 4:31 సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి.

6. Focus On the future : **ఉత్తమ భవిష్యత్తుకై కాంక్షించు**

హెబ్రీ 10:35 ధైర్యము విడిచిపెట్టకుడి, ప్రతి ఫలముగా గొప్ప బహుమానము కల్గును.

7. Develop a Restoration mentality : మీ దేవుడైన యెహోవా నామమును స్తుతించునట్లు నేను పంపిన మిడుతలును, గొంగళిపురుగులును అను నా మహాసైన్యము తినివేసిన పంటను మీకు మరలా నిత్తును. కోల్పోయిన ఆశీర్వాదమును దేవుడు తప్పక యిస్తారని నమ్మాలి.

8. Expect favour : **దైవానుగ్రహానికై నిరీక్షించాలి.**

యదార్ధముగ ప్రవర్తించువారికి యే మేలు చేయక మానడు. మేలు చేయు దేవుడు సహాయకుడని నమ్మాలి.

9. Feed your faith : **విశ్వాసాన్ని పోషించాలి. అనగా పెంపొందించుకోవాలి.**

1యోహాను 5:4 లోకము జయించిన విజయము మన విశ్వాసమే.

విశ్వాసాన్ని పోషించి బలపర్చి నిరీక్షించాలి.

10. Focus On the future : **పరిశుద్ధాత్మ నడిపింపుతో జీవించాలి.**

గలతి 5:16 ఆత్మనుసారంగా నడుచుకోవాలి. ఆంతర్యములో స్వరాన్ని వినాలి. జోన్ విలువైన జీవిత పాఠాలు దైవ వాక్యానుసారంగా ఉంటూ ఆత్మ ఫలితాలనిచ్చేవి. భక్తుల త్యాగ జీవితాలు ఆసక్తికరంగా కథల రూపంగా వివరించేది.

జోన్ మనుమ సంతతి తరుచుగా వాళ్ల అమ్మమ్మ లేదా నానమ్మతో వృద్ధాప్యంలో యింకా విద్యార్థుల ప్రగతికోసం తాపత్రయాలన్నీ ఎందుకు? విశ్రాంతి తీసికో, డబ్బులు నీకు అవసరాలన్నిటికి పెన్షన్ ఉంది. దాచుకున్న సొమ్ముంది. అది చలదా?" అనేవారు.

జోన్ తన ఆలోచనలన్నీ కార్యచరణగా 1995లో తన ఆస్తినంతా వెచ్చించి మూడు గదులున్న ఎఱ్ఱయిటుకల యిల్లు అస్లాన్ (Aslan learning center) విద్యాలయము అనే పేరున స్థాపించింది. తెగిన పటంలా, చింపిన విస్తరిగా ఉన్న విద్యార్థులనాహ్వానించింది కొందరైనా ఆదరించబడి పోషింపబడి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడి సమాజానికి చేయూతనివ్వాలనే తపనతో అన్ని పత్రికలలో ప్రకటనలిచ్చింది. తన స్వంత డబ్బుతో ఎవరినో సంప్రదించి తక్కువ ఖరీదునకు లభించే పాఠ్య పుస్తకాలు, పెన్నులు పెన్సిళ్ళు, స్కూలు సంచులు కొనిపెట్టింది. జోన్ పాఠశాలలో ప్రవేశించినయిద్దరిలో ఒకరు పెండ్లికాని తల్లి మరొకరు స్కూలు నుండి బహిష్కరించబడిన బాలుడు.

జోన్ ప్రారంభించిన కొన్ని నెలలోనే మరెందరో చేరారు. ఆమె నిర్వచనీయమైన మాతృమమతానురాగాలతో ఉత్తమ విద్యనభ్యసించి దైవ భక్తితో కొత్త భావాలతో నవ సమాజ నిర్మాతలము మేమేనని గర్వపడేలా నిలిచారు. నేటికి 10 సంవత్సరాల కాలం వృద్ధాప్యంలో జోన్ చేసే పవిత్ర సేవాకార్యక్రమంలో ఒకటవ తరగతి నుండి 15 సంవత్సరంలోపు పిల్లలెందరో ఉన్నారు. ఆమెకు అధికారయుతంగా గవర్నమెంటు వారి గ్రాంటు లేదు. ఎవరో బహుమతిగా అందించిన ఫోటోకాపీ యంత్రం మాత్రమే ఉంది.

ఒక్కొక్క విద్యార్ధికి 150 డాలర్లు నెల జీతంగా తీసికొనేది. ఆ సొమ్ము చెల్లించలేనివారికి ఉచితంగానే భరించేది. ఎవరినీ పొమ్మని పంపించేదికాదు. చదవడం, సోషల్, సైన్సు, లెక్కలు ఇంగ్లీషుతోపాటు దైవ గ్రంథంలో కీర్తనలు 1,23,91, పది ఆజ్ఞలు 1 కొరింథి 13 అధ్యాయము తప్పక నేర్చుకొని తీరాలి. ప్రార్ధన నిత్యావసరంగా ఉండేది. జోన్ తన ఉపాధ్యాయ వృత్తిలో నివసించి బాధించిన ఒకే వ్యక్తి తుఫాను (storm) పేరే స్ట్రామ్ అని పెట్టారు. 19 సంవత్సరాల వయస్సులో తల్లిదండ్రులు విసిరిపారేసిన వ్యర్థ వ్యక్తిగా ఆశ్రయము చేరాడు. జోన్ ఆప్యాయంగా ఒడిలో చేర్చుకొని ఆదరించేది.

మట్టిలో మాణిక్యానివి నీవే బాబూ, అని అభినందిస్తూ, ప్రోత్సహిస్తూ బుజ్జగించి పాఠాలు బోధించేది ప్రార్థించడం నేర్పేది.తుఫాను పేర ఒక పద్యముండేదని జోన్, అది కేవలము తుఫాను కొరకే వ్రాసారా? అని ప్రశంసించేది. ప్రేమ, దయ, గుర్తింపు కరువైన ఆ కుర్రాడు జోన్ అంటే పంచప్రాణాలుగా ప్రేమతో మెలిగేవాడు. ఆమె చెప్పింది చేసేవాడు. విధేయతతో విధ్యనభ్యసించి ప్రముఖ లాయరుగా పేరు ప్రతిష్టలనందుకున్నాడు. అభినంధన సభలో తన గురువైన జోన్‌ను సన్మానించాడు. విధ్యయొక్క ప్రాముఖ్యత జోన్ తెలిపినంత వివరంగా, ఏ ఉపాధ్యాయినీ బోధించలేరని నొక్కి వక్కాణించాడు. ఆ తర్వాత తుఫాను మరెన్నో శిఖరాలనదిరోహించి నేడు ఎయిర్‌ఫోర్సులో ఆఫీసరు ట్రయినింగులో ఉన్నాడు. 'తల్లిదండ్రులు చేయివిడిచినా దేవుడు చేరదీస్తాడన్న' వాక్యం జోన్‌కు దేవుని ప్రేమ ప్రతిరూపం గనుక ఆమె అండదండలతో అంచెలంచెలుగా ఎదిగిన తుఫాన్ తన ఉపాధ్యాయిని చేయి ముద్దాడి ఆనంద బాష్పాలతో కృతజ్ఞత తెల్పేవాడు.

జోన్ చేపట్టిన ఉన్నత బాధ్యతల భారం, ఆమె అమోఘమయిన ఉత్తమ విద్యార్ధులను తీర్చిదిద్దిన తీరు ఆ ప్రాంతంలో పత్రికల్లో ప్రచురించారు. మా అమ్మమ్మ నిజంగా ఆదర్శ ఉపాధ్యాయినే కాదు. అందరికీ ఉత్తమ ఉపాధ్యాయినే. దేవుడెప్పుడూ ఒకే విధంగా పనిచేయడు. ఆయన చేతులలో వాడబడేందుకు యిష్టపడి లభ్యమయ్యే ప్రజలకోసం ఆయన కనిపెడుతున్నాడు. దేవుడు స్త్రీని గౌరవించి ఎన్నో తలాంతులనిచ్చాడు.

ప్రతి మానవుడ్ని అసాధారణంగా దేవుడు సృష్టిస్తాడు. వారి ప్రజల్ని శక్తివంచన లేకుండా వినియోగించు కోవడం బార్య భర్తల బాధ్యత. దేవునితో యధార్ధంగ నడవడంవల్లే జోన్ సృజనాత్మక శక్తిని పొందింది. నేరుగా పరలోకం నుండి దైవ సంబంధమైన తలంపులు పొంది. దేవుని సేవించాలని ఆశించింది జోన్. తన శక్తిపరిధిలో ఆ తలంపును ప్రయోగాత్మకంగా కార్యాచరణలో పెట్టింది. ఆమె సృజనాత్మక శక్తిని పరిశుద్దాత్మ ద్వారా బలపర్చి ఆమె ఆస్తి యితరుల మేలుకై వినియోగించిన ఆదర్శ ఉపాధ్యాయిని ధన్యురాలు.

# నా బెట్టీయేనా! నా కుమార్తేనా!!

కీర్తనలు 119:9 యవ్వనస్థులు దేనిచేత తమ నడత శుద్ధిపరచుకొందురు? నీ వాక్యమును బట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే కదా!

ఎఫెసి. 5:18 మద్యముతో మత్తులై యుండకుడి దానిలో దుర్వ్యాపారముకలదు. ఆత్మపూర్ణులైయుండుడి. ఎఫెసి. 6:1,2 పిల్లలారా ప్రభువునందు మీ తల్లిదండ్రులకు విధేయులై యుండుడి.

అనేక క్రైస్తవ కుటుంబాల్లో యౌవనస్తులు చెడుసహవాసాల ప్రభావంతో, మాదకద్రవ్యాలకు బానిసలై, అపురూపమైన అనంతమైన విశ్వాస జీవిత సంపదను తూలనాడి భ్రష్టులై పతనమైపోతున్న బిడ్డలకై అంగలార్చే తల్లిదండ్రులకు నిరీక్షణ ఉంది.

ప్రార్థించే తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధతో బిడ్డల నడవడిని గమనించాలి. వారి సమస్యలను గూర్చి ఎడతెగక విజ్ఞాపన చేయ నేర్పించాలి. మన దేవుడు కునుకడు నిద్రపోడు అనే సత్యాన్ని నమ్మాలి. గతంలో సర్దుబాటు చేసికోగల క్రైస్తవుడెప్పుడూ నిరీక్షణ గలవాడే. పాపపుడాగుల్ని శుద్ధిచేయు క్రీస్తు రక్తము, ఇమ్మానుయేలు రక్తము ఇంపైన ఊట గనుక అందు మునిగి ప్రక్షాళన చేసికోవడం అవసరంగా ప్రార్థించి శోధనలో విజయాన్నిమ్మని క్రీస్తును యజమానిగా నిలపాలి.

జిమ్, స్టెల్లాలు క్రీస్తును వెంబడించే విశ్వాసులే. క్రొత్త స్నేహితులతో యవ్వనంలోనున్న కుమార్తె బెట్టీ దారి తప్పి, మధ్యపానానికి బానిసై తీరని వ్యధకు గురిచేసింది. ఓర్పుతో విజ్ఞాపన ప్రార్థన ద్వారా దేవునికి సమస్యను సంపూర్ణులుగా సమర్పించినా అద్భుతమైన రక్షణానుభవంతో నవజీవనాన్ని పొందిన బెట్టీని బట్టి దేవుని ఘనపర్చారు.

జిమ్ బెట్టి పట్ల చాల ప్రేమ కనపరచేవాడు. ఒకరోజు తన వృత్తిపరమైన ఒత్తిడులతో యిల్లుచేరిన వెంటనే క్రొత్తరూపంలో కుమార్తె బెట్టీయేనా! అని ఆశ్చర్యపడ్డాడు. పసితనం, అమాయకత్వం నిండిన నీలికండ్లు మెరిసే చిరునవ్వుతో ఆప్యాయంగా అలింగనం చేసే బెట్టీల తీవ్రమైన మార్పు కొట్టొచ్చినట్లు కనిపించింది. అపరిమితంగా బాధపడసాగాడు.

బాల్యంలో బెట్టీ గులాబి చెక్కిళ్ళతో, తరగని చిరునవ్వుతో అందమైన రంగురంగుల ప్రాకులతో హుషారుగా గెంతులేసేది. బెట్టీని చూచిన వారంతా "ఆహా, ఎంత అందమైన పాప! వయస్సు వస్తే మోడల్‌గా తప్పక రాణిస్తుంది." ఎన్నో ప్రశంసలతో జిమ్, స్టెల్లాలు మురిసిపోయేవారు. క్రమేణా, చక్కని మేనిచ్ఛాయతో ఒంకీల జుట్టు, విశాల నేత్రాలతో చూడచక్కని అందాలరాశిగా నిలిచింది బెట్టీ.

కానీ యీనాడు, ఆ బెట్టీలో గొప్ప మార్పుంది. నల్లనిరంగు పూసిన జుట్టు, తూలిపోయేకండ్లు కాంతిని కోల్పోగా, ముఖంతో కఠినత్వం గూడుకట్టుకుంది. బెట్టీ ఎక్కడికో ప్రయాణసన్నాహాలతో హడావిడిగా మెట్లుదిగే ప్రయత్నంలో ఉండగా జిమ్ ప్రశ్నించాడు. “ఎక్కడికీ ప్రయాణం? రాత్రయింది కదా!” “బయటికెళ్ళాలి. యిప్పటికే ఆలస్యమయింది” నిర్లక్ష్యంగా జవాబిచ్చింది బెట్టీ. ఎదురుగా నున్న కారులో బెట్టీ కొత్త స్నేహితులను చూడసాగాడు. అందవికారమైన మేకప్, చేతులు కాళ్ళపై పచ్చబొట్ల బొమ్మలగీతలు ముక్కు చెవులకు తగిలించిన వికృత ఆకృతిలో చెత్త ఆభరణాలు, వెకిలినవ్వులతో కేరింతలు కొడుతున్న వాళ్ళను చూస్తూ నివ్వెరపోయాడు జిమ్.

“అమ్మా బెట్టీ, దయచేసి ఆగు. వాళ్ళతో తిరగవద్దు. నీవు వెళ్ళడానికి వీలులేదు.” అన్నాడు జిమ్. “నా స్నేహితులతో వెళ్లవద్దనడానికి వారిని విమర్శించడానికి నీకేమీ అవసరములేదు. నీవంటే నాకు పరమ అసహ్యం. తెగపెత్తనాలు చేస్తున్నావు. “జరుగు” అరుస్తూనే కారుదగ్గరకు దూసుకుపోయింది బెట్టీ.

అప్పటికే కనిపెట్టి చూస్తున్న స్నేహితులు వింత శబ్దాల నవ్వులతో చేతులు చాచి బెట్టీని అందుకొని కారులో సాగిపోతున్న వారినిచూస్తూ అసహాయంగా నిట్టూర్చి కూలబడ్డాడు. తల్లి స్టెల్లా ఏడ్వసాగింది. బెట్టీ పతనానికి దుఃఖంతో కుమిలిపోసాగారు. ఎంతో మంచి బాల్యాన్ని భక్తివాతావరణంలో క్రైస్తవ సంగీతాలతో, మంచి స్నేహతులతో కేరింతలతో సందడిగా గడిపిన గతం నేడు తీవ్ర పరిమానాలకు గురైందని వగచారు.

బైబిలు వాక్యాలు సండేస్కూలు తరగతిలో ఎంతో క్షుణ్ణంగా నేర్చుకొని, వి.బి.ఎస్ కార్యక్రమాల్లో నాటికల్లో చురుగ్గా పాల్గొంటూ ఎన్నో హుమతులందుకుని ప్రశంసలతో ప్రజ్వరిల్లిన బెట్టీ జీవితంలో తల్లిదండ్రులుగా ఎంతవరకు బాధ్యులము? పెంపకంలో ఏం లోపం చేసాము? దేవుడున్నాడు అందరినీ సంరక్షించే రక్షకుడని ఆశ్రయించాము. ఆరాధిస్తున్నాము కూడా యీ సమస్యకు పరిష్కారం మా చేతిలో లేదు. బాల్యంలో బెట్టీని తండ్రి ప్రేమిస్తూ, ఆమె జఠిల ప్రశ్నలన్నీ శ్రద్ధతో, ఓర్పుతో ఆలకిస్తూ, తగిన జవాబిస్తూ కోరిన వస్తువులనందిస్తూ, ఆనందంగా గడిపే బెట్టీ నిర్భయంగా ఆత్మస్థైర్యంతో సహృదయంతో విద్యలో ప్రథమస్థానాల్ని కైవసం చేసి కుంటూ ఉల్లాసంగా గడిపే బెట్టీ ఏం చేస్తుందీ రోజు? తండ్రిని దిక్కరించే స్థితిలో ఉందా? బాల్యంలో నాల్గవ యేట బైక్ త్రొక్కడంలో నైపుణ్యం, 3వ తరగతిలో బాస్కట్ బాల్ ఆటలో ప్రావీణ్యత, తండ్రి కారు కడిగే సమయాల్లో చేయూతనిస్తూ షాపింగ్ సమయాల్లో టోపీపెట్టుకొని తండ్రి చేయిపట్టుకొని ఠీవిగా నడిచే తోడున్న బెట్టీయేనా?

జిమ్ ఆలోచనలలో కాస్త పదునుపెట్టిన అనుభవలో తేలిన వివరం ఒక్కటే వృత్తిపరంగా యింటిపట్టున లేక వారాంతరాలు రెండవ వృత్తి చేపట్టి బిడ్డల విద్యాభ్యాసాలకై ఖర్చుకొరకు సమయాన్ని వెచ్చించడంలో కుటుంబ ప్రార్ధనలలో హెచ్చరికలు కరువై, ప్రార్ధనలో చురుకుదనం తగ్గిన స్థితిలో, తల్లి గారాభము వల్ల, గమనిక లోపంవల్ల, బెట్టీ వారి చేతికందలేదు. జిమ్ పోలీస్ శాఖలో పనిచేసిన నేర్పుతో కఠినంగా మాట్లాడినప్పటికి,, వెన్న వంటి ప్రేమగల మెత్తని మనస్సు ఉండేది.

ఈ మధ్యకాలంలో ఒకరోజు బెట్టీ జిమ్‌లో "నాన్నగారూ, మనిద్దరం, రెస్టారెంట్‌లో భోంచేయాలని ఉంది. వెళ్ధమా?" అంది ఎంతో ఆనందంగా వెళ్ళారు. అకస్మాత్తుగా బెట్టీ వెక్కి వెక్కి ఏడ్వసాగింది. "అమ్మా బెట్టీ ఎందుకలా ఏడుస్తున్నావ్" అన్న ప్రశ్నకు జవాబుగా, "నాన్న నా స్నేహితుల ప్రోద్భలంతో నేను బీర్ రుచిచూచాను అది చాలా భయంకరం అనుభవం నన్ను క్షమించండి" అంది.

బెట్టీలో నిజాయితీని, తప్పును ఒప్పుకొని పశ్చాత్తాపపడిన తీరును గుర్తించి కాస్త గర్వపడ్డాడు. కానీ భయం ఆవరించింది. పార్టీలు, బీరు త్రాగడం, యిలా మరెన్ని అనర్ధాలకీ అనుభవం దారి తీస్తుందో? బెట్టీ ఆటలలో దిట్ట ఆ స్టేటు ఆటగాళ్ళలో ఒకరిగా ఉంటూ ఆమె పాల్గొనే ఆటలను చూడడానికి తల్లిదండ్రి వెళ్ళేవారు. ఆ క్రీడోత్సవ వేడుకల్లో ప్రముఖ క్రీడాకారిణిగా పేరుతెచ్చుకొన్న కుమార్తెను చప్పట్లతో అభినందిస్తూ గొంతెత్తి జేజేలు కొడ్తూ గడిపిన క్షణాల్లో తమ కౌగిలిలో చేరిన బెట్టీ నేడు ఎక్కడుంది?

బెట్టీ, తన పదునేడవ ఏట ఆటల్లో శ్రద్ధ తగ్గించింది. సరియైన ప్రాక్టీస్ లేనికారణాన ఆటలబృందం నుండి. తొలగించి వేసారు. అప్పటినుండి గమనించదగిన మార్పు బెట్టీలో స్పష్టంగా కన్పించింది. ముఖ్యంగా యింట్లో సందడి తగ్గింది. క్రొత్త స్నేహాలు, ఒక్కోరోజు మౌనంగా ఇంట్లో ఉండేది. మరొక రోజు వింతైన సంగీతాలు మారుమ్రోగేవి. తలకు గోళ్ళకు పిచ్చిరంగులు పూసుకోవడం, వింత అలంకరణతో చిరాకుగా కన్పించేది

జిమ్, స్టెల్లాలు మౌనంగా వారి తప్పును గ్రహించి. దేవుని పాదాల చెంత చేరారు. సంఘ పాస్టరు గారైన మోషేగార్ని ఆశ్రయించారు. ప్రత్యేక ఉపవాస ప్రార్ధనలో బెట్టీ మానసిక పరివర్తన రక్షణానుభవానికై గోజాడారు. ఒక ఆదివారం మోషేగారి ప్రసంగములో సముద్రంలో ఒక రాత్రి క్రీస్తు అద్భుతం గూర్చి విన్నారు మార్కు 4:39-41

నాల్గు సువార్తలలో మార్కు మాత్రం, క్రీస్తు ఎవరు? ఏంచేసారు? ఎక్కువ వివరాలు లేకుండా గొప్ప అనుభవాల్ని సూటిగా వివరించే నేర్పు ఉంది. యేసు గత దినాల సేవ ఫలితంగా అలసిసొలసి నిలిచిన వేదిక తలగడగా నిద్రించారు.

1. అకస్మికంగా సంభవించిన తుఫాను. యోబు 14:1 శ్రమలు తుఫానులు స్త్రీ కనిన నరుడు కొద్దిదినములవాడై మిక్కిలి బాధనొందును. యోహాను 16:32,33, లోకంలో మీకు శ్రమకల్గును. నేను లోకమును జయించియున్నాను. ప్రతి వ్యక్తికి అకస్మికంగా ఎదుర్కునే సమస్యలు శ్రమలు తుఫానుల భయానకమైనవే కానీ క్రీస్తు ఆవలి ఒడ్డుకు చేర్చగల సమర్థుడు.

2. ఆ తుఫాను తీవ్రత గొప్పది. ఎంత తీవ్రమైన తుఫానునైనా యేసు మాటతో అది నిమ్మళించును. సమస్త తుఫానులను గాలిని ఆధీనములో ఉంచగల శక్తిమంతుడే మన క్రీస్తు.

3.తుఫాను సంభవించగల సంభవాలు గలలియ సముద్ర సమీపాన గల పర్వత శ్రేణులలో, అకారణంగా అసందర్భంగా సంభవించేవి. నిజ జీవితంలో తుఫానులు, కష్టాలు, బాధలే.

1. మన వంకర టింకర నడతలవల్ల
2. అనాలోచిత నిర్ణయాలవల్ల
3. క్రీస్తు సహవాసాన్ని దూరం చేసికొని లోక వ్యామోహాల్లో గడపడం వల్ల
4. ఆజ్ఞలను ఉల్లంఘించి స్వంత నిర్ణయాలు చేసికొని సైతానుకు లోబడడంవల్ల
5. యోబును పరీక్షించడానికి పెట్టి శ్రమలు రెట్టింపు ఆశీర్వాదాలకు దోహద మయ్యాయి. 2కొరింథి 7:5 ఎటుపోయినను మాకు శ్రమ కల్గెను శ్రమ దేవుని విశ్వాస పాఠశాల.

జీవితంలో ఆడుతూ పాడుతూ సుఖించేకంటే దేవుని మీద ఆధారపడడం నేర్చుకోవాలి. నిరీక్షణ లేకుండా సంపన్నులమైనా, నిరుపేదలమే కృంగదీసే బరువులే క్రైస్తవునికి రెక్కలనిస్తాయి. పరిశుద్ధ భారాలు దేవుడిచ్చినవే. 1పేతురు 4:12 అగ్నివంటి మహాశ్రమలను బట్టి ఆశ్చర్యపడవద్దు. శ్రమలో పాలివారై సంతోషించండి. వ్యక్తిత్వం అనే మొక్కకు శ్రమలు మంచి ఎరువులు. దర్శన పర్వతానికి వెళ్ళాలంటే ముళ్ళదారి తప్పదు. పరలోకపట్టణ నిర్మాణానికి ఉపయోగించే వనరులు నిజజీవితంలో కష్టంగా కన్పించే సలహాలు, సందేశాలు, విమర్శలు, అసహనాలు విభిన్న శ్రమలు మాత్రమే. ఈనాటి శ్రమలు మన వినాశనానికి కాదుగానీ విమోచనకే. ప్రత్యేక ఉద్దేశమునకై మనలను ఎన్నుకొని మంచి జీవితాన్నిచ్చారు. ఎగుడు దిగుడులలో నున్న జీవితగమనంలో ఆరంభం కన్నా అంతం తేజోవంతంగా ముగించగల సమర్థుడు. శిష్యుల భయమును బాపి ఆవలొడ్డుకు క్షేమంగా నడిపించారు.

జిమ్, స్టెల్లాలు ఆత్మీయంగా లోతైన అనుభవానికి నడిపించిన దేవునికి కృతజ్ఞతతో చురుకైన భక్తితో శ్రద్ధతో ప్రార్థించసాగారు. విశ్వాస సహితమైన ప్రార్థన బెట్టీ అసాధారణ వైఖరిని మార్చి, రక్షణానుభవంలోకి నడిపిస్తుందని ఆత్మీయ స్వస్థత చేకూర్చగల ప్రభువును దృఢంగా విశ్వసించారు.

ఒక రోజు అకస్మాత్తుగా ఫోను రింగయింది పాస్టరు మోషేగారు మాట్లాడారు.

"జిమ్, మీ అమ్మాయి బెట్టీ చాల ప్రమాదపరిస్థితుల్లో రోడ్డుపై పడి ఉంది. మత్తుపానీయాల ప్రభావమని తెలుస్తుంది. ఆస్పత్రికి తీసికొని వెళ్తున్నాను. మీరు వెంటనే బయలుదేరి రావాలి" అన్నారు. జిమ్ అయితే గతరాత్రి బెట్టీలో నేరబావన, చూపులలో ఖంగారు, బెదురు చూస్తూనే ఉన్నాడు గానీ యింతఘోర స్థితికి దిగజారుతుందని గమనించనందుకు తన్ను తాను నిందించుకుంటూ ఆస్పత్రిచేరారు. తల్లి స్టెల్లా శోకాలు పెట్టసాగింది. మన ప్రార్థనబలం, నిరీక్షణ ఏమయ్యాం.. మన బిడ్డను ప్రభువు చేతికి మసర్పించడానికి నిర్ణయించాము. తుఫానులో అద్దరికి చేర్చే ప్రభువునే ఆశ్రయిద్దాం అని జిమ్ ఒక్క క్షణంలో స్పీడుగా కారును పోనిచ్చి ఆస్పత్రిలో ఎమర్జన్సీ వార్డులో నిస్త్రాణగా పడిన బెట్టీని చేరారు.

శూన్యంలోకి చూస్తూ మౌనంగా కన్నీరు కారుస్తున్న బెట్టీని చూచారు.

డాక్టర్ల కథనం "గతంలో ఆరునెలలుగా మత్తు పదార్థాల ప్రభావం వల్ల బెట్టీ ఆరోగ్యం దిగజారింది. కాస్త నిదానంగానే కోలుకోవాలి. ప్రత్యేక శ్రద్ధ అవశ్యకత ఉంది" అని తేల్చారు.

సన్నిహితులు బంధువులు, సహవిశ్వాసులు బెట్టీని దర్శించి తగిన సలహా సహకారాలందించారు. వారి సలహామేరకు పునరావృత సంస్థలలో మాదకద్రవ్యాల మమత మరిపించి సామాన్య జీవిత యోగ్యులుగ తీర్దిదిద్దే ఒక సంస్థ సమరయ ఆశ్రయంలో చేర్పించారు.

ఆ సంస్థలో కొన్ని నియమాలున్నాయి. అది తొమ్మిది నెలల కోర్సు. ఫోను వాడరాదు. ఉత్తరాలు వ్రాయవచ్చు. సంస్థ నియమాల్ని శ్రద్ధగా అనుసరించగల్గితేనే సత్ఫలితాలు. అన్నీ అంగీకరిచారు. ప్రార్థనలు చేయుటలో వెనుదీయలేదు.

కొన్ని రోజులు జిమ్ ఉద్యోగానికి సెలవుపెట్టి తన ప్రార్థనలో గడిపాడు. ఒక రోజు చల్లని వేళ, పిల్లగాలులు వీచే వేళ దేవుని స్పర్శానుభవాన్ని కల్గిస్తుండగా గుండెల నిండా నిరీక్షణా భావం నింపుకొని ముఖంపై చేతులు కప్పుకొని మోకరిల్లి, "ప్రభూ, నా బెట్టీ

మీకు దూరమై తన పరిస్థితికి దుఃఖంతో నీ సన్నిధిని చేరి పదే పదే మొర్రపెడ్తున్నాను. భరించరాని వేదన, దిగులు ఆవరిస్తున్నాయి కానీ యీ బాదలనుండి విముక్తి నిచ్చేది నీ నామమే. నీ పవిత్ర హస్త స్పర్శ నా బిడ్డకు చేరనీయ్యి నీవీక్షణం యాయీరు కుమార్తెను బ్రతికించిన సమయంలో తండ్రిని అభినందించిన విశ్వాసం నాకివ్వండి.

మాట మాత్రం సెలవివ్వండి. ఈ క్షణం ఆమె హృదయాన్ని స్పందించండి. ఒక్క ఉత్తరమైనా వ్రాయని దుస్థితిలో ఉంటుంది.

నీ వీక్షణం ఆమెను చేరినట్లు నాకు స్పష్టంగా తెలుపండి. అల్పవిశ్వాసిని, గిద్యోనువలె గుర్తు అడుగుతున్నాను. నీ సాక్షిగా మా కుటుంబము సదా నిన్నే సేవిస్తాము. ఆమెన్" ప్రభువు మెల్లని స్వరంతో "నా శాంతి, నా శాంతి" అన్నట్లు భావన కల్గి హృదయభారం తేలికై శాంతితో నిండింది. వెంటనే ఉత్తరం వ్రాయసాగాడు సమయం రాత్రి.

అమ్మా బెట్టీ, నిన్న గాఢంగా ప్రేమిస్తున్నాము. మాకన్నా సృష్టించిన పరమకుమ్మరి నిన్ను తన చిత్తస్వరూపంలోకి మలుస్తారని నమ్ముతున్నాము. నీవు ధైర్యంగా ఉండు" ప్రేమతో నాన్న.

బెదిరింపులు హెచ్చరికలేమీ లేవు. ఆ మరుసటి రోజు మెల్లగా పోస్ట్ అన్న కేక విన్పించి ఉత్తరం చూచాడు. అతి సంబ్రమాశ్చార్యాలతో కవరు తెరిచాడు. బెట్టీ ఉత్తరం.

సమయం 8. PM స్థలం సమరయ ఆశ్రమం.

ప్రియమైన నాన్నా, అమ్మా, నేను క్షేమము. ఈ స్థలంలో నేర్పేపాఠాలు, చిన్న తనంలో నేర్చుకున్న పాటలు, దైవవాక్య ద్యానం, జ్ఞాపకాలతో నన్ను కళ్ళు తెరిపించింది. ప్రభువు నన్ను క్షమించారు. నేను రక్షణానుభవంలో క్రొత్త బెట్టీని. నీ ప్రియమైన బెట్టీనే. గత జీవితానికి పశ్చాత్తాపపడుతున్నాను. నన్ను క్షమించండి. ఇప్పుడు సరిగ్గా సమయం 8. PM ఇక నవజీవనంలో క్రీస్తుకు సాక్షిగా, మీరు గర్వపడేరీతిగా మంచి బిడ్డగా జీవిస్తానని మాట యిస్తున్నాను. నా కొరకు ప్రార్థించండి. ప్రేమతో మీ బెట్టీ.

ఆహా, ప్రభు ప్రేమ ఎంత గొప్పది? సమర్పణ ప్రార్థనలో బలం ఎంతగొప్పది? కొంతకాలానికి బెట్టీ నూతన బలంతో యిల్లు చేరింది. శారీరకంగా ఆత్మీయంగా స్పష్టమైన మార్పుతో యవతరాన్ని మేల్కొల్పు ఉత్సాహంతో సంఘకార్యక్రమాల్లో ఆ కుటుంబం సజీవ సాక్షులుగా నిలిచి అనేకులకు ఆదర్శప్రాయులయ్యారు.

యౌవ్వనస్తులున్న తల్లి దండ్రులారా, జాగ్రత్త! మరణమనే తలుపు మార్చి ప్రకాశించే తలుపులు అమర్చగలవాడు క్రీస్తే.

# ప్రార్థనా శక్తితో దొరికింది.

మత్తయి 7:7 అడుగుడి మీకియ్యబడును. వెదకుడి మీకు దొరుకును. తట్టుడి మీకు తీయబడును. మత్తయి 8:13 ఇకవెళ్ళుము. నీవు విశ్వసించిన ప్రకారము నీకు అవును గాక.

విశ్వాసంతో ప్రార్థించే విశ్వాసి జవాబు తప్పక పొందగలడు. పరలోకాన్ని భూమిని కలిపే టెలిగ్రామ్ తీగ విశ్వాసమే. దేవుని ప్రేమ సందేశాలు ఆ తీగె ద్వారా ఎంత వేగంగా పరుగెడతాయంటే మనము పిలువకముందే మాట్లాడక ముందే దేవుడు అర్థంచేసి కొంటాడు. గర్భంలో పిండంగా చూచిన వాడు, ఎముకలను తలవెంట్రుకలను లెక్కించగల్గినవాడు. తలంపు మదిలో పుట్టక ముందే గ్రహించేవాడు నిన్న నేడు రేపు ఒకేరీతిగా ఉండేవాడు మన ప్రభువు.

కష్టాలా? శత్రువు లొంగతీస్తున్నాడా? విశ్వాసం ద్వారా ఆశ్రయదుర్గాన్ని చేరగలము. విశ్వాసం దైవత్వంలో సబంధ బాంధవ్యాలేర్పరచుకోవడం. ఆయన శక్తిని ఆవరింపజేస్తుంది. శత్రునెదుర్కొనే ప్రతి ఆయుధమై, అనుకూలంగా అంధకార శక్తుల్ని అధిగమించడానికి సాయపడ్తుంది.

నమ్మేవాళ్ళకన్నీ సాధ్యమే. విశ్వాసం దేవుణ్ణి ఘనపరుస్తుంది. దేవుడు విశ్వాసాన్ని గౌరవిస్తాడు. కిరణ్ ఒక యౌవ్వనస్తుడు ఉద్యోగం లేని స్థితిలో బాధలో పాస్టరుగారిని ప్రార్థించమని ప్రాథేయపడ్డాడు.

"కిరణ్, నీవు దృఢవిశ్వాసంతో ప్రార్థించి కనిపెట్టు. దేవుని దయ, ఉచిత కృప, ఆయన ప్రసన్నతను తరుచుగా ధ్యానిస్తూ, ఎక్కువ సమయము ఆధ్యాత్మిక విషయాలను మనస్కరించి, నీ ఉద్యోగ ప్రయత్నాలు ఆరంభించుకో" అని ప్రార్థించారు.

1. దేవుని దయ నాపై ఉంది. ఏ పరిస్థితినైనా ధైర్యంగా నిబ్బరంగా నిలిచి ఎదుర్కొనగలను. నేను కోరిన కంపెనీలో ఉద్యోగం దేవుడేనాకు తప్పక అనుగ్రహించి, అధికారుల దయకు ముఖ్యంగా దేవుడు అనుగ్రహానికి పాత్రుడనవుతాను." పదే పదే ధనాత్మక భావాలతో గుండె నిండా నిబ్బరంతో ప్రార్థిస్తూ ఉండేవాడు కిరణ్.

ప్రార్థనాశక్తితో దొరికింది అని సాక్ష్యమివ్వాలి. అని నిరీక్షనతో కనిపెట్టిన సమయంలో అనుకోనిరీతిగా తను ఆశించే కంపెనీ ఇంటర్వ్యూకై కిరణ్‌ను ఆహ్వానించారు. ఆఫీసు బయట కొందరు యువకులు తనతోపాటుగా తమవంతు పేరు కోసం కనిపెడ్తున్నారు. పాస్టరు గారి ధైర్య వచనాలు జ్ఞాపకమొచ్చాయి.

బాబూ కిరణ్, ఉద్యోగం కోసం వెళ్ళి కనిపెట్టావనుకో. దేవుని ప్రసన్నత యిప్పుడే నాపై నిలిచింది. నన్ను తప్పక లోనికి పిలుస్తారు. నాకు ఉద్యోగ మిస్తారు. నన్నే ఎన్నుకుంటారు. అలా దయగల హృదయాన్ని అధికారులకు ఇచ్చేవాడు దేవుడే. ఎస్తేరు పట్ల రాజు దయ ఉండేకదా. ప్రార్థనకు జవాబు దొరికింది. నాకు ఉద్యోగం దేవుడే యిప్పించగలరు.” యీభావాలన్నీ నెమరువేసికో, ఆశాభావంతోనే ఉండాలి సుమా!

ఆ సలహాను కిరణ్ అక్షరాలా పాటించాడు. ఉద్యోగం వచ్చింది. హల్లెలూయా అని అరిచాడు. వెంటనే పాస్టరు గారింటికి వెళ్ళి జరిగిందంతా చెప్పగా యిద్దరూ స్తుతిగానాలు చేసారు.

కిరణ్ చెప్పిన వివరాలు” అయ్యా నేను అధికారుల మద్యకు వెళ్ళగానే కాస్తభయం కల్గింది. వారంతా అడిగిన ప్రశ్నలకు సవినయంగా జవాబులు చెప్పాను.

వారంతా చెప్పిన మాట ఒక్కటే” కిరణ్ నిన్న మీ కంపెనీ ఉద్యోగిగా ఎందుకు ఎన్నుకుంటున్నామో మాకే అర్ధము కావడంలేదు.

నీవంత అర్హతగల గొప్ప వాడివేమీ కాదు. అనుభవముందా? అని ఆలోచిస్తే అదీ లేదు. నిన్ను గూర్చి సమాచారము సంతృప్తికరంగా లేదు కానీ....

నీలో ఎంతో వింతకాంతి ఉంది. అదే మమ్ములను నిన్ను యిష్టపడి కోరుకోవాలనే భావం కల్గించింది. ఏదో ప్రసన్నతలోని వింత మమ్ములనందరినీ ఒకే మనస్సులో నీకీ ఉద్యోగాన్ని యిస్తే నమ్మకంగా చేయగలవనీ, విశ్వాసనీయంగా నిలుస్తావని నిర్ణయించాము.” అదే అధికారుల మన్ననపొందిన కిరణ్ ప్రార్ధనా శక్తితో దొరికింది. అదే నా క్రొత్త ఉద్యోగం అని వివరించాడు. కీర్తనలు 8:5 మహిమా ప్రభావముతో వానికి కిరీటము ధరింపజేసియున్నావు.

ఆయనను నమ్ముకొనుట ద్వారా ప్రార్థించుట ద్వారా ప్రసన్నత పొందగలము. దేవుని సంకల్పమనే మగ్గాలు తిరుగుతున్నాయి. ఆయన కిష్టమైన నేత నేస్తున్నాడు. వచ్చే మడతల్ని కలిసే నల్లదారాల్ని అయిష్టంగా చూడకు ఆ నల్లదారాల వెనుక బంగారు తీగెఉంది. ఉల్లాసంగా అల్లుకుంటూ వెళ్లు దారాన్ని ఆయనే యిస్తాడు. ప్రార్థనతో జాగ్రత్తగా అల్లు. నమ్మిక విశ్వాసానికి ఊపిరివంటిది. నమ్మిక హృదయ భాష విశ్వాసం అంటే ఒక విషయం గురించి నిర్ధారణ ఏర్పడి అది జరుగుతుందని భావించడం.

నమ్మిక ఎలాంటిదంటే దానికి దృష్టి ఉంది. అనుభూతులున్నాయి. ఎన్ని ఆలస్యాలయినా కష్టాలు వచ్చిపడినా, నిరాకరణలు ఎదురైనా, పరిస్థితులు ప్రతికూలమైనా

మార్గం అర్థంకాకపోయినా సంగతేమిటో తెలియకపోయినా మార్గం సుగమమవుతుంది. స్థితి గతులు మబ్బులు విడిపోతాయి. నిత్య ప్రకాశం నెలకొంటుంది.

2. మరొకరి అనుభవంలో సోహన్ ఒక వ్యాపారికి తన యిల్లు అమ్మాడు. పిల్లలు స్కూలుకు దగ్గరలో మరొక యిల్లు కొనాలనే ప్రయత్నంలో చెక్కును కారులో ప్రక్కన పెట్టి అతివేగంగా యిల్లు చేరాలని ప్రయాణిస్తూ, అలసటతో చెమటలు పట్టాయని కారు కిటికి అద్దాలుకాస్త ఎత్తిపట్టాడు.

అంతేసంగతులు. గాలికి ఆ చెక్కుకాస్త ఎగిరి పోయింది. విపరీతమైన ట్రాఫిక్, రహదారి ప్రాంతం దగ్గరగానే యిల్లుంది. గనుక కారుదిగి అంతా వెదకసాగాడు. దగ్గరలో రోడ్డుప్రక్కనున్న పొదల ప్రాంతం ఎగిరి పడిన చెక్కుదొరుకుతుందనే ఆశాభావంతో గాలించి, నిరాశతో యిల్లు చేరి భార్యకు అత్తగార్కి చెప్పి మీరుకూడా రండి. అందరం కలిసి వెదుకుదాము దొరుకుతుందేమో అంటూ తిరిగి దారంతా చూచారు.

అత్తగారు కాస్త ఆలోంచారు. "మనము ఉదయాన్నే చదివిన వాక్యభాగంలో మత్తయి 7:7 వెదకుడి మీకు దొరుకును అని ఉంది. ఆశతో ఎదురుచూచేవారికి నమ్మకంతో ప్రార్థించే వారికి జవాబు సిద్ధంగా ఉందని నమ్మాము కదా"

సర్వసమయాల్లో స్తుతిగానాలు చేయాలి. ఎడతెగక ప్రార్థించాలి. యివేకదా మన జీవితాల్లో ప్రాముఖ్యంగా అవలంబించే క్రైస్తవ నియమాలు మౌన ప్రార్థన చేస్తూ, వెతుకుదాము" అత్తగారి మాటలతో సోహన్ కాస్త ధైర్యం పుంజుకొని ప్రార్థించసాగాడు. గతంలో ప్రార్థనాభావాలు జ్ఞాపకంవచ్చాయి.

అపో 12:5 సంఘమయితే ప్రార్థించారు. మేము ముగ్గురం ఒక సంఘమే. ప్రార్థన మనలను దేవునితో కలిపే లింకువంటిది. అగాధాలను దాటించే వంతెన. ప్రమాధాలు, అవసరాలు అన్నీ నా తలమీదగా దాటివస్తుంది.

దేవునికి గొప్ప వాళ్ళు అక్కరలేదా? తమ దేవుడి గొప్పతనాన్ని నిరూపించే మనుష్యులు కావాలి. ప్రార్థించే సమయంలో మౌన ముద్రవహించి ఆయన మహిమలో ఆయనను ఆరాధించు ప్రార్థన నీ శ్రమను ఆందోళనను మధురంగా శక్తిపూరితం చేస్తుంది.

ఉల్లాసం, సమయాల్లో ఉత్సాహ పరిమళాన్ని కలుపుతుంది. "ప్రభువా, చెక్కు విలువ చాల ఎక్కువ. దాన్ని పోగొట్టుకోలేను. అది నాకు నాకుటుంబానికి అత్యవసరం. అపత్కాలంలో నమ్మదగిన సహాయకుడవు. నీ చిత్తమైతే నా పట్ల దయకల్గి పోగొట్టుకొన్న చెక్కు దొరికిన రీతిగా నన్ను అనుగ్రహించు. నీ దయకొర్కై కనిపెడుతున్నాను నీ నామానికే

స్తుతి. ఆమెన్." అని ప్రార్థించాడు. సరిగ్గా కారు కిటికీ తెరిచిన స్థలం చేరారు. ముగ్గురూ మూడు వైపులకు వెళ్తూ వెతకసాగారు. సోహన్ వెదుకుతూ కాస్త దూరంలో చర్చి ఆవరణముపైగా వెదకడానికి బయలుదేరిన భర్తతో భార్య అంది. "ఏమిటిది? నీకు పిచ్చిపట్టిందా?

నీవు పోగొట్టుకున్న స్థలమేది? నీవు వెదికే స్థలమేది? అది సాధ్యమా?" అంది సోహన్ మాట్లాడలేదు. మౌనంగా చర్చి అవరణాలనికి 40 అడుగుల దూరంలో పచ్చని దిబ్బ మీద వెదకాలనే ప్రేరేపణ కల్గి, ఆప్రాంతములో పదే పదే కలియ చూడసాగాడు. వెదకుడి మీకు దొరుకును. దొరుకును అనే మాట కొండపై మాటల ప్రతిధ్వని నా చెవిలో మారు మ్రోగిన శబ్దాల అనుభూతి భ్రమ అనుకున్నాడు. క్రిందికి చూడగానే ఆశ్చర్యంతో నోరు తెరిచాడు.

తను పోగొట్టుకున్న చెక్కు అదే దీర్ఘచతురస్రాకార కాగితము కనిపించింది. ఆత్రంగా రెండు చేతులతో అందుకున్నాడు. పైకి చూడగానే వెదకుడి మీకు దొరుకును చర్చి ఆవరణంలో మత్తయి 7:7 వ్రాసిన బోర్డుకనిపించింది. ప్రెయిజ్‌దలార్డ్ అన్న ఒక్క కేకతో భార్య, అత్తగారు సోహన్‌ను చేరారు. నమ్మదగిన దేవుడు ప్రార్థనాశక్తితో దొరికింది కేవలము చెక్కుకాదు. సడిలిన విశ్వాసము తిరిగి దొరికింది. వాస్తవంగా వాక్యరూపంలో సజీవునిగా నున్న క్రీస్తుని శ్లాఘించారు.

3. మరొక సందర్భములో దొరికిన అనుభవం రూత్ అనే వృద్ధ మహిళ, సైమన్ భర్తతో వారింటికి 1000 మైళ్ళ దూరంలో నున్న రిట్రీటు క్యాంపుకై తరలి వెళ్ళవలసి వచ్చింది. రూతు కళ్ళద్దాలు దారిలో ఎక్కడో కారుదిగి కాఫీత్రాగే సమయంలోనో లేదా పండ్ల దుకాణము వద్దనో పోగొట్టుకుంది. గమనించలేదు. భర్తకు కారు నడపలేని కళ్ళ బలహీనతవల్ల రూత్ కారు నడిపే పనిలో అలసిపోయింది. సరిగ్గా 75 మైళ్ళదూరంలో నున్న సాండ్ పాయింట్ అనే ప్రాంతం వద్దనే అద్దాలు పోగొట్టుకున్నారు. అయితే క్యాంపుస్థలము చేరారు. అద్దాలు వృద్ధులకెంతో అవసరం. అది వృద్దులకే తెలుసు.

ఏం చెయ్యాలి? క్రొత్త అద్దాలు కొనాలంటే క్రొత్త ప్రాంతం షాపులవివరాలు తెలియదు. ప్రభువా? నాకు అద్దాలు అవశ్యకత మీకు తెలుసు. నిన్ను ధ్యానించాలని సహవిశ్వాసులతో నీ ప్రేమ అనుభవించాలనే యింత శ్రమతో మీటింగులకై వచ్చాము. నన్ను ఎలా కరుణించగలరో మీ చిత్తము ప్రభూ" అని ప్రార్థించి ఆ రాత్రి ఎలాగో గడిపేసారు. ఉదయాన్నే వివరాలను బట్టి కాస్కోషాపు కేవలం ఒక మైలు దూరంలో ఉంది. క్రొత్త అద్దాలు కొనాలని ఆ షాపు చేరారు.

"అమ్మా, మా షాపుకు సుపరిచితుడైన పీటరు గారు మీ అద్దాలకేసుపై ఉన్న వివరాలు చూచారు. అమెరికాలో కాస్కోలో ఏ రాష్ట్రంలోనైనా ఒకే ఖరీదుతో ఒకే రకమైన వస్తువులు లభ్యమవుతాయి. ఒక వేళ వద్దు అనుకున్న వస్తువులకు రసీదు ఉంటే మార్పిడీ చేయడానికి ఏ ప్రాంతములోనైనా కాస్కో ఉంటేచాలు అద్దాల కోసం ఎవరైనా వస్తే ఇవ్వండి. ఎవరో వ్యక్తి రిట్రీటుకోసం వచ్చిన వారెవరైనా తప్పక దారిలో పోగొట్టుకొని ఉండవచ్చునన్న ఒక్క ఊహతోనే పీటరుగారు మాకు తెచ్చిచ్చారు. ఆయన ఒక విశ్వాసి ఎవరైనా అద్దాలు అవసరమైన వారికి ఉచితంగా అందించండి. యిది కేవలము వృద్ధులదే కదా అన్నారు.

యాదృచ్ఛికం అంటే యిదేనా! నా అవసరతకు ప్రార్థన చేయడం ప్రేరేపించి అత్యంత రమణీయంగా అద్భుతంగా సహాయ మందించిన ప్రభుని మనసారా కొనియాడింది రూత్. యిదే ప్రార్థనాశక్తితో దొరికింది నా అద్దాలు కానీ, నా ఆత్మీయ దృష్టిలో ఎంత గొప్ప విశ్వాసాన్ని ప్రార్థనా బలాన్ని అనుభవపూర్వకంగా తెలిసికొన్నానని ప్రభుని స్తుతించి, సహకరించిన షాపుయజమానికి పీటరుగార్కి పరోక్షంగా కృతజ్ఞతలందించింది. దేవుడెప్పుడూ సరియైన పరికరాలు లేకుండా ఏ ప్రయాణానికి పంపవు. బ్రతుకులో నిరాశలన్నీ దేవుని ప్రేమ విశేషాలే. ప్రార్థనా శక్తితో దొరికేది వస్తువులతోపాటు విశ్వాసం కూడా.

# పునరుత్థాన మేల్కొలుపు

కీర్తనలు 37:7 యెహోవా యెదట మౌనముగా నుండి ఆయన కొరకు కనిపెట్టుకొనుము. రోమా 8:25 ఓపికతో దానికొరకు కనిపెట్టుము. దేవునికికొరకు సహనముతో కినపెట్టే ఓర్పు దేవుని ఆరాధిస్తుంది. మార్కు 9:27 నమ్ముట నీ వలనైతే నమ్మువానికి సమస్తము సాధ్యము. దేవుడు అవును అన్న మాటకు విశ్వాసము అమెన్ అనే మాట బోధిస్తుంది. జీవంగల విశ్వాసం కారు చీకట్లో కూడా కీర్తిస్తుంది. గొప్ప విశ్వాసమైతే పరలోకాన్నే మన హృదయంలోకి తీసికొని వస్తుంది.

క్రైస్తవ విశ్వాసికి క్రీస్తు మరణం, పునరుత్థానం గొప్ప అండ, నిరీక్షణ, మరియు పెన్నిధి, చావు పొంచియుంది అనే చోట రక్షకుడు వేచియుంటాడు. ఆశలు ఎండిపోయిన తావుల్లో ఫలభరితమైన ప్రారంభం ఎదురుచూస్తూ ఉంటుంది. పేరుకుపోయిన కారు చీకటిలో తిరిగి మరెన్నటికి అస్తమించని చిరుకాంతికిరణం తళుక్కుమంటుంది.

ఆ నీడల్లో పూసిన పూలు ఇంపుగా కనిపించక పోవచ్చు కాని అవి ఆత్మ పుష్పాలు ప్రేమ, ఆశ, విశ్వాసం, శాంతి, సంతోషాలు ప్రతి క్రైస్తవుడి అంతరంగంలోను ఉన్న విచారపు సమాధిచుట్టూ వికసించే పరిమళ సుమాలు.

డేవిడ్, విక్టోరియాల ప్రేమ పంట యిద్దరు అమ్మాయిలు జోనీ, నోరాలు భక్తిగల కుటుంబం మంచి ఆత్మీయ సంపదలగల యోనాగారు సంఘ కాపరిగా వారిని ఆధ్యాత్మిక లోతుల్లో వాక్యాన్నందిస్తూ సహకరిస్తున్నారు. అది 2003 సం॥ ఎప్రిల్‌నెల 10వ తేదీ. ఉదయం చలి పూర్తిగా తగ్గలేదు. పైగా పొగమంచు దట్టంగా ఉంది.

బిడ్డలిద్దరినీ స్కూలులో దింపే కార్యక్రమం యిద్దరిదీ గనుక ఉదయాన్నే పెద్దమ్మాయి స్కూలుకు వెళ్ళగా చిన్నమ్మాయిని విక్టోరియా తీసికొని, తలుపు గడియకు కీర్తనలు 34:17, 19 వాక్యాన్ని వ్రేలాడదీసి వెళ్లిపోయింది. భర్త తీరిగ్గా తలుపు మూస్తూ వాక్యభాగాన్ని చదివాడు. “నీతిమంతులు మొఱ్ఱపెట్టగా యెహోవా ఆలకించును. వారి శ్రమలన్నిటిలో నుండి వారిని విడిపించును.” నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు. ఆయన విడిపించును. ఆపద విడిపించడం వాక్యం వచ్చేదేమిటి? గతంలో స్వస్థతపర్చు యెహోవాను నేనే అనే వాక్యం వచ్చిన రోజుల్లో భయంకరమైన జ్వరం రావడం తర్వాత తగ్గిన సంగతి జ్ఞాపకం వచ్చింది. యిది మరొక సూచనా? “ప్రభువా మీరే మమ్ములను నీ హస్తాల క్రింద దాచి కాపాడండి” అని ప్రార్థించుకున్నాడు. కళ్ళుతెరిచే లోగా ఫోను మ్రోగింది. అది యోనా పాస్టరుగారి స్వరం.

"డేవిడ్ గారూ, ధైర్యంగా ఉండండి. మీ భార్య విక్టోరియా కారు ప్రమాదంలో చిక్కుకుంది. మీరు రెడీగా ఉండాలి. నేనే స్వయంగా మిమ్ములను తీసికొని వెళ్లగలను. మన దేవుడే మనకు ఆశ్రయము."

కాసేపట్లో ఆస్పత్రి వైపు పయనించారు. అక్కడ అంబులెన్స్ వెనుక సీటులో అసహాయంగా అపస్మారక స్థితిలో పడిన విక్టోరియాను చూచాడు చల్లని పానీయాన్నందిస్తూ ఎమర్జన్సీ డాక్టర్ల బృందము ప్రథమ చికిత్స ప్రయత్నాల్లో ఖంగారుగా ఉన్నారు.

విక్టోరియాను తాకాలని ఆత్రంగా ముందుకు దూసుకెళ్తున్న డేవిడ్‌గార్ని ఆపడానికి శ్రమించవలసి వచ్చింది. "మేమంతా ఉన్నాము. మీరు ఓపిగ్గా ఉండాలి. మీ పాపను కాస్త చూచుకోండి." అక్కడ నర్సులు హెచ్చరించారు.

పెద్దపాపను ఫోనుద్వారా పిలిపించగా వాళ్ళ టీచరు సహాయంతో ఆస్పత్రికి చేరింది. చిన్న పాప నోరాను డేవిడ్‌గారే తెచ్చుకొని యిద్దరి బిడ్డలను చేతుల్లోకి తీసికొని మెల్లగా వారితల్లి పరిస్థితిని స్పష్టంగా చెప్పసాగారు. ఆ క్షణంలో తల్లిని చూడాలనే బిడ్డల తపన చూస్తూ డేవిడ్ గారు దుఃఖంతో కుమిలి పోయారు. రక్తం కోల్పోయిన తల్లికి చికిత్సచేస్తూ హడా విడిగా పరుగులెత్తే జనాల్ని దూసుకొని డేవిడ్ గారు బిడ్డలు పడక చేరారు. ఆమె పడక చేరినా తాకే అవకాశం లేక తలలువంచి ప్రార్థించారు. తండ్రి బిడ్డలకు ధైర్యం చెప్తూ ఆపత్కాలంలో నమ్ముకొనదగిన సహాయకుడు. వైద్యుడు, మన దేవుడు మనకు అమ్మను ఆరోగ్యంగా యిస్తారు ఈ రోజు అమ్మ స్వయంగా వ్రాసిన వాక్యం మనకు అభయం అంటూ బుజ్జగించాడు. మంచు మసగ్గా ఉంది. గుండెల్లో బాధతో దిగులుతో నీర్సమావరిస్తుంటె, వైద్యబృందం క్షణం క్షణం మారుతున్న దేహ పరిస్థితి రిపోర్టులు మరీ భీభత్సంగా భయకంపితుణ్ణి చేస్తున్నాయి.

"ఆ శరీర లోపలి భాగాలు రక్తస్రావం జరగటమే కాక కొన్ని అవయవాలు గాయాలు శస్త్రచికిత్స ద్వారా నయం చేయడం తప్పదంటున్నారు. బంధువులు, స్నేహితులు, స్వకీయులు అపరిచితులు సహ విశ్వాసులంతా చేరారు. కొందరు మౌనంగా, కొందరు ఎలుగెత్తి ప్రార్థించసాగారు. "నా నామమున ఏమి అడిగినను మీ కనుగ్రహిస్తాను." యీ వాగ్దానాన్ని నమ్మి ఒక కాగితంపై వ్రాసుకొని జేబులో పెట్టుకున్నారు. డేవిడ్ గారు.

మరొక బాధకరమైన రిపోర్టు అందింది. నడుము చితికింది. చిన్న ఎముకలు కూడా విరిగాయి. తలలో మెదడు గాయాన్ని ప్రత్యేక పరీక్షలు కేట్‌సేన్ ద్వారా తెలియాలి. కొన్ని ప్రశ్నలకు జవాబులేదు. వంటినిండా గొట్టాలు, కట్లతో భీభత్సస్థితిలో విక్టోరియాను చూస్తుంటే ఏడ్పు ఆగడంలేదు. డేవిడ్‌గారు ధైర్యం తెచ్చుకొని బిడ్డలను ఆదరించడం తప్పడంలేదు.

విక్టోరియా స్థితలో మార్పు లేదు. ఊపిరి సన్నగా వినిపిస్తుందేగాని, శవరూపంలోనే ఉంది. అయినా వింటున్న భ్రమలో డేవిడ్‌గారు మాట్లాడసాగాడు. "హనీ, విక్టోరియా, ధైర్యతో ఉండు. మన బిడ్డలు పసివారే. నీ అవసరమెంతో ఉంది. నాకు నీవు కావాలి. దేవుడు మన ప్రార్థన ఆలకించి, అందరినీ కాపాడుతారు. సరేనా, నమ్ము" అంటూ చేతిని మెల్లగా స్పర్శించాడు.

స్కాన్ రిపోట్లు తెలిసాయి. మెదడులో గాయం దెబ్బలేదు. రేపటికి మార్పుండవచ్చునన్నారు. యింట్లో అమ్మలేని లోటు బాధిస్తుందని అమ్మమ్మ గారింటికి బిడ్డలను చేర్చాడు. ఆ తర్వాత రోజు మరొక దుర్వార్త. విక్టోరియాకు స్పృహ రాలేదు. మెదుడుకు మరో పరీక్షవివరానుబట్టి పూర్తిగా నలిగిపోయిందనీ, తిరిగి ఎన్నటికీ మెళకువ రాదని తెలిసిన వెంటనే డేవిడ్ కూలబడ్డాడు.

ఆమెలేని జీవితం శూన్యం ఎంతో చాక చక్యంగా, ఉత్సాహంతో ఆరోగ్యంతో గృహ నిర్వహణలో నేర్పరిగా నడిపించే ఆమె శాశ్వతంగా దూరం చేసే రోజులు ఎదుర్కొనాలా?

అది మట్టలాదివారం. ప్రమాదం జరిగి మూడు రోజులయింది. పాస్టరు జోనా గారు సంఘంలో ప్రార్థనా గుంపులను ఉజ్జీవపరచి ఉధృతంగా భారంతో విజ్ఞాపన ప్రార్థనల సహకారమందుంచసాగారు. బిడ్డలిద్దరూ కాస్త ఊరట చెంది, వారు నమ్మిన దేవుడు అమ్మను బాగుచేస్తారనే నిరీక్షణతో ఉన్నారు. అమ్మ వినలేని స్థితిలో ఉన్ననూ, వారి హృదయంలో వేదన, వారి స్కూలు కబుర్లు చెప్తూ ఆమె కిష్టమైన పాటలు పాడుతూ వినిపించేవారు. నవ్వులేని, మాటలేని సంజ్ఞలు లేని నిర్జీవ స్థితిలో కూడా వారి ధైర్యం సడలలేదు.

ఈస్టరు బన్నీకి ప్రార్థనా క్లాత్ పిన్నుతో గుచ్చి పడక పక్క అమర్చారు. లావండెరు రంగు యిష్టమని ఆరంగు బొమ్మనే ఉంచారు. మంచి శుక్రవారం వచ్చింది. ఈ కోమాస్థితినుండి కోలుకొన్నవారి సంఖ్య మిలియన్లలో ఏ ఒక్కరో ఉంటారు. మన పరిధిలో అసాధ్యమేకాని దైవికమైన స్పర్శతోనే ఆమె కోల్పోయిన స్పృహ పొందగలదు అన్న డాక్టరు మాటలు వింటూ కూడా డేవిడ్‌గారు వారి బిడ్డలు విశ్వాసాన్ని కోల్పోలేదు. జేబులో వాక్యాన్ని తడిమి చూచుకొనేవారు.

యేసు నామము ఏది అడిగినా పొందగలరని అబద్ధాలు చెప్పే దేవుడు కాదు. సత్యం మార్గం జీవమన్నారు. జీవమిచ్చే సజీవుడు తప్పక నా భార్యకు జీవమిస్తారని ధృఢంగా నమ్మాడు. కాగితంపై వ్రాసిన వాగ్దానం గుండెల్లో ముద్రించినట్లు ధృఢంగా నమ్మి ప్రార్థిస్తూనే ఉండేవాడు డేవిడ్. మంచి శుక్రవారం ఆరాధనకు వెళ్ళలేదుగానీ

ప్రత్యేక ప్రార్థనలో "దేవా, సంపూర్ణంగా నీ ప్రాణాన్ని అప్పగించుకున్న యీ దినం అందరికీ ప్రత్యేకం. నన్ను నేను నీకు నీకర్పించుకొంటున్నాను. నీ చిత్తమైతే నా భార్య జీవితాన్ని నాకు ప్రసాదించండి. నీ చిత్తం కానిచో నీ చిత్తమే జరిగించండి." అదే సమర్పణ ప్రార్థన, తెల్లవారింది. ఈస్టరు ఆదివారం. దేశమంతా సందడిగా ఉంది. అకస్మాత్తుగా ఫోను రింగయింది. పాస్టరుగారి భార్య స్వరంలో వింత శక్తి ధ్వనించింది.

విశేషవార్త ఒకటే విక్టోరియా కోమానుండి బయటికి వచ్చింది దిగ్భ్రాంతితో ఉలిక్కిపడ్డాడు. ఉన్నపాటున ఆస్పత్రిచేరారు.

ఎమర్జన్సీరూములో అడుగిడగానే విప్పారిన కండ్లతో చిరునవ్వుతో పలుకరిస్తున్న విక్టోరియాను చూచారు.

పునరుత్థానశక్తిని నింపుకున్న కళతో పునరుత్థాన దినాన్న, మనోహరంగా, మహిమాన్విత దృశ్యాన్ని చూస్తున్న చూపులో ఎన్నో ఊహకందని ఊసులు. అందరూ చుట్టూ చేరారు. వింతగా వినోదంగా పెదవులు కదిలాయి. బిడ్డలిద్దరూ అమ్మ గుండెలపై వ్రాలిపోయారు. భర్త ఆప్యాయంగా నుదుట ముద్దుపెట్టుకొని దేవుని స్తుతించాడు. జేబులోని వాక్యాన్ని తడిమాడు. అద్భుత కృప నన్ను తాకింది. అన్న గీతాన్ని అందరూ పాడారు. అందరికండ్లల్లో కన్నీరు జలజలా పారాయి.

డాక్టరుగారన్న మాట

"యివి మా చేతిపనికాదు. కేవలము పైన దేవుని గొప్ప శక్తి ద్వారానే అందించబడిన మహా అద్భుత క్రియ. నా అనుభవంలోనే వింత." నేటికి మూడేండ్లు గడిచాయి. మరువలేని అద్భుతాన్ని ప్రతిపునరుత్థాన దినాన్న సాక్ష్యముగా స్థిరపడిన అనుభవంతో నూతన శక్తితో నింపబడేవారు. వారు నేర్చుకొనిన విలువైన పాఠాలు ఎందరినో విశ్వాసంతో బలపర్చాయి.

బాధలద్వారా నేర్చుకొనే పాఠాలు లాభాలనిస్తాయి. ఎంత తరుచుగా ప్రార్థిస్తే అంతబాగా ప్రార్థించడం వస్తుంది. ప్రార్థన ద్వారా దేవుని గొప్ప శక్తి అందుబాలులోనికి వస్తుంది.

పట్టుదల ప్రార్థన ఫలభరితమైనది ప్రార్థన కోసం ప్రార్థించాలి. ప్రార్థనలు కొనసాగడం కోసం ప్రార్థించాలి.

తన ప్రేమ భారం తన శక్తి తన నమ్మదగిన వాగ్దానాల భారం ఉంచడం కోసం తగిన మనుష్యుల కోసం దేవుడు వెదకుతున్నాడు. "పరమవైద్యుడా, తేలిక చేయి మా భారం శాంతి, మాలో స్థాపించు తెల్లవారే దాకా నీతో మమ్ము నడవనీయి నీడలు పోయేదాకా మాకు నీడగా ఉండు."

# నవజీవిత పటాన్ని చిత్రించు

కీర్తనలు 43:5 నా ప్రాణమా, నీవేల కృంగియున్నావు?

దిగులు బాధల్లో కారణాలు మనకర్థం కావు దేవుని కన్నీ తెలుసు.

మత్తయి 6:32 నీ పరలోకపు తండ్రికి తెలియును.

ఊహించని విధంగా హృదయ విదారకమైన వేదనలు వచ్చిపడి, క్రుంగిపోయినప్పుడు అంతా అయోమయంగా అనిపించవచ్చు. ప్రభువు నిశ్శబ్దం ఆయన మాటలకంటె ఎక్కువ అర్థవంతంగా ఉంటుంది. అదిసూచన కావచ్చు తిరస్కారానికి కాదు గానీ సమ్మతికే. మనల్ని మరింతగా ఆశీర్వదిచడంకోసమే.

విలువైన పేయింటింగులతో అందమైన కుంచెతో గీయలేని అందాలు ప్రకృతిలో దేవుని సృష్టిలో నిత్యం చూస్తే నీలి ఆకాశపు రంగు, పచ్చని గడ్డి రంగు, సూర్యోదయం సూర్యాస్తమయంలో బంగారు కాంతులులలో పసుపు, ఎరుపు మేలికలయిక, రంగు రంగుల పుష్పాల గుచ్ఛాలలో గులాబీ, తెలుపు, వంటి రంగుల సొంపు. మేఘధనస్సులో రంగుల యింపు యిలా ఆలోచిస్తే మన జీవితమనే కాన్వాసుపై మన జీవితానుభావాలను నేర్పుతో చిత్రించిన పటంలో మనలను మనము ఆత్మీయ నేత్రాలతో చూడగలము. విరామంగా అవగాహనతో అందమైన చిత్రపటంగా మన తర్వాత తరం వారికి ఆనందాన్ని అందించగలమా?

మెరీనా, బాధ్యతగల గృహిణి. ఉద్యోగంలో ఒత్తిడి తట్టుకోలేని పరిస్థితులలో ఉద్యోగానికి రాజీనామా యివ్వాలని కుటుంబముతో సంప్రతించే అవకాశం యివ్వకుండగానె ఒక రోజు అధికారికి చెప్పి పని విరమించింది. అనుకోని నిరాశ, బాధ ఆవరించాయి.

వైద్య పరికరాలు కొనుగోలు చేయు ఆఫీసులో అధిక సమయం వెచ్చించడంవల్ల, భర్తా బిడ్డలతో గడిపే అవకాశం తగ్గడం మెరీనాను బాధించింది. విలువైన జీవితాన్ని ధనార్జనకై వెచ్చించి ప్రేమానురాగాలకు దూరంకావడం బాధించింది. జీవితానికి డబ్బు అవసరమేగానీ కానీ ఆవేశంతో చేసిన పనివల్ల యింటిల్లిపాదీ ఇబ్బందితో సతమతం కావాలి కదా అని కాసేపు ఆలోచించింది. తన తాత్కాలిక తొందరపాటు పనివల్ల రేపు జరగబోయే పరిస్థితులెలా ఎదుర్కొనాలో అర్థంకానిస్థితిలో పడకమీద వాలి రోదిస్తూ గడిపింది. మగత నిద్రలో తన బాల్యం గుర్తుకు వచ్చింది. అందమైన బాల్యదినాలు అపురూపమైన జ్ఞాపకాలలో తెప్పరిల్లింది. దైవభక్తి ప్రధానంగా, కంఠత వాక్యాలు ఉజ్జీవ గీతాల జోరులో యిల్లంతా సందడిగా, భక్తిగల సన్నిహితుల రాకపోకలు, వారకూడికలు,

పార్టీలు క్రైస్తవనాటికలు, పాటల ఆటల పోటీలు, కారల్ సంగీతాలతో ఆనందంగా గడిపింది.

మెరీనాకు చిన్ననాటి అనుభవాలన్నీ గుర్తుండేవి. తనకు ఐదు సంవత్సరాల వయస్సులో ఒకటవ తరగతి చదవే రోజుల్లో ఆమెకు చాలా ప్రీతిపాత్రయైన ఉపాధ్యాయిని మెరీనాను ప్రేమగా చూచేది. చాలా విషయాలు చెప్తూ, అందమైన బొమ్మలు గీయడానికి సహకరించేది. ప్రతి ఒక్కరికి చిన్న పెట్టెలో క్రేయాన్లు (మైనపు పెన్సిళ్ళు) పసుపు పచ్చని రంగును, వసంత శోభరంగనీ, ఎరుపురంగు పండుమిరప రంగనీ, గులాబీరంగు, రాజకుమారీ రంగని ఆ రంగుల వాసన ఎంతో ఆహ్లాదంగా ఉండేది. ఇక 6వ సంవత్సరంలో తెల్లని కాగితాలబొంత పట్టుకొని, వాళ్ళమ్మ వంటపని చేసే సమయంలో బూడిదరంగు బల్లపై కాగితాలన్నీ పరచి, ముదురు రంగులన్నీ కలిపి, సూర్యకాంతివంటి ఆరెంజి, బ్లూ, వైలెట్ యిట్టి ఇంద్రధనస్సు రంగులతో వివిధ దృశ్యాలు గీసేస్తూ ఆ రంగులను చూస్తూ గంతులు వేస్తూ ఆనందించేది.

అసలు రంగు అనే భావం దేవుని గొప్ప అపురూపబహుమతిగా అనుభూతినిచ్చి ఉత్తేజాన్నిచ్చేది. బాల్య జ్ఞాపకాలు ముగిసాయి. వాస్తవంలో కన్నీటితో ఉద్యోగంలేని మెరీనాకు మెల్లని స్వరం వినిపించింది. "లేమ్మా మెరీనా, నీ పడకగది గోడపై అందమైన చిత్రాల్ని గీయి." పదేపదే అదే భావం చెవుల్లో ప్రతిధ్వనిస్తున్న స్థిరమైన నడిపింపుగా గ్రహించింది.

"బొమ్మలు గీస్తూ కూర్చుంటే డబ్బేలా వస్తుంది? సరదాగా చేసే పనికిది సమయంకాదు అని తలంచి ఆలోచించసాగింది. "సమస్యలన్నీ సర్దుకుంటాయిలే. లేచి పటాన్ని గీయమ్మా" ఆప్యాయంగా హెచ్చరించిన ప్రభోదాన్ని స్వీకరించింది.

"తెల్లని గోడ, అందమైన రంగులు, చేతిలో కుంచె. యివే నీకొక గమ్యాన్ని సూచిస్తూ అవసరాలన్నీ చక్కబెట్టగలవు. నా మాట నమ్ము" నొక్కి వక్కాణించిన భావం,

నా ప్రాణమా, నాలో నీవు ఎందుకో కృంగియున్నావు.

యెహోవా యందే యింకనూ.........

నిరీక్షణ ఉంచుము నీవు

ఆ పాట నోటికి అప్రయత్నంగా రా సాగింది. నిరీక్షణ, ప్రోత్సాహం, ఉత్సాహం యివన్నీ ఆవరించిన ఆనందంతో చిన్న నిచ్చెన, గ్యారేజిలో రంగుల డబ్బాలు చేపట్టి, బట్టలు మార్చుకొని కళ్ళు మూసికొని ప్రార్థించింది.

"ప్రభూ, నీవు నన్ను చూస్తున్న రీతిగా నాలోని తలాంతును గ్రహించి, ఉపయోగించడం నేర్పండి. క్రొత్త అనుభవాలు అవకాశాలుగా, ప్రగతి పథంలోకి నడిపించండి!! ఆమెన్."

బాల్యంలో బూడిదరంగు బల్లపై గీచిన పూలు స్మరణలో అందమైన జినియాలు, ట్యూ లిప్స్ గులాబీ అలా రకరాకాల పువ్వుల గుచ్ఛాలను, రంగులతో ఆకుల కలయికతో చిత్రించింది.

మంచంపై పరుండి చూసే స్థలాల్లో కూడా అందంగా చిత్రాలు గీయగల్గింది.

చిత్రీకరణ పూర్తికాగానే పడకనుండి పైకి చూస్తున్నప్పుడు ఆ అందమైన చిత్రంలో దేవుని రూపాన్ని లీలగా స్మరించుకుంది.

బాధలో వెల్లికిలా పడుకొన్న సమయాల్లో చూచేదిక్కు పై వైపే. ఆయన వైపు చేతులు చాచినప్పుడు ఆయన ఆ చేతులనందుకొని అక్కున చేర్చుకొని తడికండ్లను తుడిచి తలనిమిరిన స్పర్శాను భూతి ఎంత అపురూపమైనదో ఊహించింది.

వింతైన ఉత్సాహంతో భర్త బిడ్డలు యిల్లు చేరే సమయము ఆసన్నమైనదని గ్రహించి ప్రత్యేక వంటకాల తయారీలో మునిగిపోయింది. ప్రతిరోజూ మెరీనా ఉద్యోగంనుండి నీరసంగా యిల్లుచేరేసరికి ఏదో పాత ఆహారం ఫ్రిజ్‌లో తీసికొని తినేవారు గానీ, ఆ రోజు కోడి ఫ్రైతో పాటు రుచికరమైన వంటకాల వాసనలతో మెరీనా తలపై పచ్చని రంగు పెయింటింగ్ తో ఉత్సాహంగా తిరిగే మెరీనాను యింట్లో చూడడం, అందరినీ ఆశ్చర్యచకితుల్ని చేసింది.

ఉద్యోగ విరమణ వార్త అందర్నీ ఆశ్చర్యపర్చింది. కాస్త కలవరపడ్డారు కూడ. ఆర్థిక యిబ్బంది అనే సమస్య పర్వతంలా బాధించగా పాల్ తేరుకొని, మెరీనా, మనము దేవుని చిత్తంలోనె ఉన్నాము. అనుదినం ప్రభువు నడిపింపు మనకుంది. మనకిష్టమైన పాట గుర్తుందా? ఉద్యోగ లేమిలో ధైర్యంకావాలి.

"శక్తి చేత కాదనెను
బలముచేత కాదనెను
నా ఆత్మద్వారా దీనిచేతునని
యెహోవా సెలవిచ్చెను."
గొప్ప పర్వతమైన, నీవెంత దానవు?

చదును భూమిగా చేయగల శక్తి మంతుడే మా దేవుడు అన్న భావం వారిని

ఆదరించింది. పర్వతమును తొలగించగల, శాసించగల యేసు నామములో వారి ప్రతి అవసరంతీరుననే విశ్వాసం పాల్‌గారిలో సమృద్ధిగా ఉంది. "మెరీనా మనము ఎదుర్కొనే గొల్యాతులు, దాట వలసిన ఎఱ్ఱసముద్రాలు, పడగొట్ట వలసిన యెరికోగోడలు, యివన్నీ మన దేవునికి తెలుసు ఆ దేవుడే మనకు సరియైన మార్గాన్ని చూపి తన ఐశ్వర్యం చొప్పున మన ప్రతి అవసరాలు తీరుస్తారు. నీవీ రోజు బ్రష్‌పట్టుకొని పాటలు పాడుతూ క్రొత్త చిత్రాల చిత్రీకరణతో ఎంతో ఆనందంగా, ఉత్సాహంగా ఉన్నట్లు గమనిస్తున్నాను. దేవుడే క్రొత్త మార్గం చూపిస్తాడు. మెరీనా బిడ్డలు భర్త పడకగదిలో పటాన్ని అభినందిస్తూ చప్పట్లు కొట్టి కృతజ్ఞత తెల్పారు. మెరీనా వారి గుర్తింపుకై దేవుని స్తుతించింది.

మెరీనా కుమార్తె రోజీ పుట్టిన రోజు వేడుకకు కృతజ్ఞతగా ప్రార్థనా సమావేశాన్ని ఏర్పరచారు. బంధువులు స్నేహితులు విచ్చేసారు. యిల్లంతా అందమైన పెయింటింగ్‌లు వారిని విపరీతంగా ఆకర్షించాయి. వారిలో ఒక వనిత తల్లి కాబోతుంది. "పిల్లలు మెచ్చే చిత్రాలను మాయింట్లో చిత్రించగలవా మెరీనా?" అని ప్రాధేయపడింది. సరేనని మరుసటి రోజే వెళ్ళి చిత్రించింది. కార్టూనులో డిస్నీ బొమ్మలతో అందమైన చిత్రాలు చిత్రంగా గీచి అందరినీ పరవశింపజేసింది.

"నీవు గీచిన పటము నాకెంతో నచ్చింది. నా చిన్న బహుమతి యిదిగో" అని కవరులో థ్యాంక్యూ కార్డులో 200డాలర్ల (సుమారు 10వేల రూపాయలు) సొమ్ము పెట్టి యిచ్చింది. "మెరీనా, డబ్బుతో విలువ కట్టలేని నీ కళాత్మక సృజనాత్మక తలాంతులు దేవుడు నీకిచ్చిన వరం. ఎంతో విభిన్నమైన యీ కళ నిచ్చిన దేవుని స్తుతిస్తూ యిది నీవు వృత్తిగా చేయగల్గితే నీ కుటుంబ అవసరాలకు ఉపయోగ పడతావు. ఆలోచించు"

మెరీనా ఆశ్చర్యంగా భర్తకందించిన కవరును బట్టి మెరుపువలె దేవుని స్వరం జ్ఞాపకము వచ్చింది. మెరీనా, నీ చిత్రాలలో వసంతం చిగురించిన భావాలు, ప్రకృతి దృశ్యాలతో కీర్తనలు 19 అధ్యాయంలో ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. సర్వ సృష్టి దేవుని స్తుతిస్తాయి. ఆ భావం ప్రతి క్రైస్తవ హృదయాల్లో తళుక్కు మంటుంది.

మెరీనా చిత్రాలు దేవుని నడిపింపుతో ఆ ప్రేరణలో ఆరంభించినవి గనుక, అవి చూచిన వారిలో కొందరు ప్రత్యేకంగా ఆమె చిత్రపటాలు చిత్రించుకొన్న చిత్రాలకు సొమ్ము చెల్లించడం పరిపాటిగా, మెరీనా కూడా ఆర్థికంగా పాల్‌గార్కి సహాయపడసాగింది.

రంగురంగుల గులాబీలు, లిల్లీలు, మబ్బుల్లో సూర్యకాంతి. చంద్రకాంతిలో సెలయేటి అందాలు, వీటిలో ప్రత్యేకాకర్షణగా దైవగ్రంథంలో అమూల్య వాగ్దానాలను లిఖించడం ప్రారంభించింది.

**ఉదా :-** God Cares : దేవుడు సంరక్షకుడు

The Lord is my shepherd : యెహోవా నా కాపరి

Prayer changes things : ప్రార్ధన పరిస్థితులను మార్చును.

I will never leave you nor forsake you : నిన్ను విడువను ఎడబాయను.

Lo, I am with you always : ఇదిగో, సదాకాలం మీతో ఉన్నాను.

అవసరాలు తీరడం, డబ్బుదొరకడం, ప్రాముఖ్యమైన విషయం కాదు. ప్రపంచానికేమి అవసరమో అది దేవుడిచ్చిన తలాంతులను ఉపయోగించే స్థలంలో మనమున్నామో లేదో స్పష్టంగా గ్రహించాలి.

మెరీనా పసిపిల్లగా అమ్మ వంటగదిలో బూడిద రంగు బల్లపై కాగితాలుంచి గీచిన రంగుల పటాల చిత్రీకరణలో పొందిన ఆనందం, నేడు ఆమె దేవుని వాక్యాల పొందికలో నేర్పుతో గీస్తున్న చిత్రాలు దేవుడిచ్చిన స్ఫూర్తిగా స్తుతిస్తూ, ఆనందిస్తుంది.

జీవితం ఒక తెల్లని కాగితం రంగులన్నీ, మన బంధాలు, కుటుంబం, బంధువులు, స్నేహితులు దేవుడే కాలమనే కుంచెతో చిత్రిస్తారు . మన జీవితాన్ని, మన ప్రవర్తన బట్టి అర్ధవంతంగా జీవిస్తే అందమైన చిత్రపటంగా మిగులుతాము. అస్తవ్యస్తంగా జీవిస్తే పిచ్చివాడి చేతిలో కుంచెవలె రంగులు పులిమిన కాగితంలా అసహ్యకరంగా మిగులుతాము. ఆ దేవుడు శిల్పి నిర్మాణకుడు గనుక మన జీవిత చిత్రపటంపై ఆ దేవుని చేతిలో ఆకర్షణీయమైన చిరస్మరణీయమైన కళాఖండంగా మిగలాలంటే నవ జీవన సరళిలో విశ్వాసిగా క్రీస్తును పోలినడుస్తూ క్రీస్తునామాన్ని రక్తాన్ని పోటీ ప్రభావంతో జయశీలునిగా జీవించాలి అదే నవ జీవన చిత్రపటం

# న్యాయాన్ని ప్రేమించే నాన్సీ

ఫిలిప్పీ 4:8 ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో వాటి మీద ధ్యానముంచు కొనుడి. కొలస్సీ 3:17 మాటచేతగాని క్రియచేతగాని....సమస్తము ఆయన పేరట చేయండి.

నాన్సీ ఒక ప్రముఖ ప్లీడరుగా, వీరవనితగా న్యూయార్కు వార్తల్లో పేర్కొన్నారు. నేరస్తులచే బాధింపబడిన వారి పక్షంగా నిలబడు వృత్తిని చేపట్టింది.

ఉన్నత శిఖరాలనధిరోహించి, అత్యున్నతబాధ్యతలను స్వీకరించి, అవిరామంగా, అఖండ విజయాలతో అకుంఠిత దీక్షతో సాగిపోయే నాన్సీ గతం చాల బాధకరమైన ముగింపు. అందమయిన బాల్యంలో గొప్ప కలలుకనే యువతిగా, అందమైన ప్రకృతిని యిష్టపడుతూ, ఎన్నో పుస్తకాలు చదివే అభిరుచితో వర్ధిల్లిన తన స్ఫూర్తి, దేవుని ప్రసన్నత వల్లేనని దృఢంగా నమ్మింది.

**నాన్సీని ప్రభావితం చేసిన భావాలు**

1. **Stand Strong during advercity :**
**బాధల్లో దృఢ నిశ్చయతలో నిలవాలి.**

1 పేతురు 4:12 శ్రమలో ఆనందించడం నేర్చుకోవాలి.

2. **Make a Plan : ప్రణాళికలను సంసిద్ధం చేసికోవాలి.**

సామెతలు 16:3 నీ పనులభారము యెహోవా మీద నుంచుము. నీ ఉద్దేశములు సఫలమగును.

3. **Speak what you seek : ఏది అన్వేషిస్తావో అదే మాట్లాడాలి.**

యెషయా 42:7 అన్యజనులకు వెలుగుగా నుంచాను.

4. **Think the way God thinks :**
**దేవుని ఆలోచనాసరళి అవలంబించి ఆలోచించాలి.**

1 కొరింధి 2:9 దేవుడు తన్ను ప్రేమించువారికి ఎన్నో సిద్ధపరచగలరు.

5. **Pursue your victory : విజయాన్ని వెంటాడు.**

ఫిలిప్పి 3:13,14. ఉన్నత పిలుపుకు బహుమానముంది. గురిచూడాలి.

6. **<u>Have an attiude of gratitude</u> :**
**కృతజ్ఞతా ప్రవృత్తిని అవలంబించుకో.**
ఫిలిప్పీ 4:6 చింతవలదు. ప్రార్ధనలో కృతజ్ఞత అవసరము.

7. **<u>You are approved</u> : నిన్ను ఎన్నుకున్నాను. నిన్ను అంగీకరించాను.**

యిర్మియా 1:5 నిన్ను అంగీకరించాను.

"గర్భంలో ఉండగానే నిన్ను చూచాను. నిన్ను ఎన్నుకోవడమే కాదు, నిన్ను అంగీకరించి స్థిరపరచాను". నాన్సీ ఈ మంచి భావాలన్నీ మనస్సులో భద్రపరచుకొని మౌనంగా ప్రార్థించేది. "ప్రభూ, ఎల్లలు లేని నీ ప్రేమ గొప్పది. విజయ పథంలో నీతో సాగిపోతాను. ఆనందం, శాంతి, సమాధానం నీవిచ్చే యీవులే. సృజనాత్మక శక్తి, ధైర్యం, తలాంతులు, మంచి బాల్యం, స్నేహితులు, మంచి ఆరోగ్యం మంచి విశ్వాసం, మంచి అనుగ్రహ ప్రసన్నత పొందిన పరంపర విజయాలు అసమాన శక్తులు, దైవిక భద్రత, ఉన్నత స్థాయికి ఎదిగే కృప, గుర్తింపు పొందగల ప్రగతి, మీ దానమే ప్రభూ, సదా నీసేవలో తరించే ధన్యత ప్రసాదించండి."

అమెరికాలో జార్జియాలో మారుమూల గ్రామం Macan (మాకన్) లో నాన్సీ జన్మించింది. పీచ్ (Peach) పండ్ల వృక్షాల నీడలలో పచ్చని పైరు, గాలి, స్వచ్ఛమైన ప్రకృతి దృశ్యాల సమృద్ధితో గడిచిన బాల్యం నాన్సీకి మరపురానిది.

పుస్తక పఠనం అంటే ప్రాణం. చలికాలంలో మరీ విపరీతంగా చదివేది. పుస్తకాలే అమెకు మంచి స్నేహితులు. నాన్నగారు రైల్వే ఉద్యోగి. తల్లి చిన్నపాటి ఉద్యోగం చేసేది. తల్లికి సంగీతమంటే వల్లమాలిన అపేక్ష. ఆమె ప్రతి ఆదివారం క్రమంగా వెళ్ళే చర్చిలో పాటలు పాడేవారికి వాయిద్యాల సందడి నిచ్చేది. దైవభక్తి పాపభీతి, సంఘనీతి వీరికి ఆదర్శము.

ఇంగ్లీషులో షేక్సిపియర్ పుస్తకాలన్నీ చదివింది. ఆ కథల పొందికనభి నందించేది. ఆ చదివిన కథలలో పాత్రలతో, ఊహాలోకాల్లో లీనమై గడిపేది.

బాల్యం నుండి నాన్సీకి స్వతంత్ర భావాలుండేవి. ఎప్పుడేమి చేయాలో తెలుసునన్న భావం కల్గియుండేది. ఏమి చూడగలదో అది వివరంగా చెప్పగలిగేది. వినగల్గేది. ఎన్నో బైబిలు వాక్యాలు నేర్చుకొనేది. భవిష్యత్తు గూర్చిన కమ్మని కలల ప్రపంచంలో విహరించేది. యుక్తవయస్సులో ఆశలు సామాన్యంగా ప్రతి వ్యక్తికి ఉంటాయి. అందమైన కలల రాజకుమారుడు వరించి వస్తాడు. మంచి గృహం, అందమైన సంతానం, అభిమానాలతో మధురంగా గడపాలని ఆశించేది. ఆమె ఊహలకనుగుణంగా చర్చి

గంటల సవ్వడి, క్రైస్తవ సంగీతం పాటల్లో భావాలు సమ్మతించిన అనుభూతితో ఆనందించేది. తన కతిప్రీతిపాత్రమైన పాట

"God will take care of you"

"దేవుడే నీ గూర్చి శ్రద్ధవహిస్తారు సుమా"

అనుకున్నట్లే ఒక రోజు సాయంత్రం ఆనందంగా షికారుకెళ్ళింది. కలల రాకుమారుడి వంటి అందమైన యువకుడెదురయ్యాడు. నాకు ఊహల్లో కన్పడిన వాడితడే అని నమ్మింది. అతని పేరు Keith (కీత్) అది 1970-80 మధ్యకాలంలో జరిగిన సంఘటన. ఆటల నిమిత్తం తరలివచ్చాడు. బేస్‌బాల్ క్రీడాకారుడు. నీలికండ్లు, చెరగని చిరునవ్వుతో అందంగా పలుకరించి, మొదటి చూపుతోనే అనుబంధ మేర్పడగా కబుర్లలో పడ్డారు. క్రమంగా వారి మధ్య ప్రేమ అంకురించడం, "పరవశంగా ఆ నీలికండ్ల సముద్రంలో ఈత కొడ్తున్న భావం ఉండేది" అనేది నాన్సీ.

కీత్ బాధ్యతగల ఉద్యోగి. Colorado (కొలరాడో) నివాసి. భూగర్భశాస్త్రంలో ప్రవీణుడు. నాన్సీ ఇంగ్లీషు లెక్చరరుగా ఉద్యోగి వివరాలు చెప్తూ పెండ్లి నిర్ణయాలు ముచ్చటించుకొని, అందుకై అందమైన గౌను ఎన్నుకొని దాచుకుంది.

**పెండ్లి సన్నాహాలారంభకాలం...**

దేవుని చిత్తంలో జరిగే సంఘటనలకర్థం. మానవ హృదయానికి గోచరం కాదు. ఒక రోజు భయంకర వార్త నాన్సీని కూకటి వ్రేళ్ళతో కూలబడిన వట వృక్షంలా చతికిలపడచేసింది. 1981 సంవత్సరం, మండు వేసవిలో వారాంతరం సరదాగా గడపాలని నాన్సీ వాళ్ళ యింటికి బయలుదేరిన కారు ఘోర ప్రమాదానికి గురైంది. ఎవరో దుండగులు తుపాకీ కాల్పులతో కీత్ ఆ క్షణంలోనె మరణించాడు.

నాన్సీ ఉద్యోగరిత్యా మాకన్ లైబ్రరీలో పనిచేస్తూ ఉండగా కీత్ సోదరి ఫోను వార్త ఆమెను దిగ్భ్రాంతిలో తల్లడిల్లజేసింది.

దగ్గరలో ఉద్యోగిగా నాన్సీ అన్నయ్యను చేరింది. వాళ్ళ అన్నయ్య చేతుల్లో ఒదిగి పోయి భోరున ఏడ్వ సాగింది. చేసేది లేక దగ్గరలో వాళ్ళ సంఘ పాస్టరు గారు ఆదరించగలరనే ఆశాభావంతో వాళ్ళన్నయ్య, అక్కడికి చేర్చాడు.

ఆ సంఘ పాస్టరు గారు బాల్యం నుండి నాన్సీని, వారి కుటుంబాన్ని బాగా ప్రేమించే వ్యక్తి. ఆమె కలలు, ఆమె తలాంతులు ఆశయాలన్నీ బాగా ఎరిగిన వ్యక్తి. నాన్సీకి కీత్ మరణవార్త నమ్మాలని లేదు. చనిపోలేదేమో!

ప్రమాదంలో ఉండిఉంటాడేమో! అని అరుస్తూనే ఉంది. పాస్టరుగారి ఫోను స్వరం బట్టి స్థిరపడ్డ సమాచారంతో Brnslein funeral home లో కీత్ నుంచాలని నిర్ణయించారన్న వార్త. (సమాధి చేయుటకు ముందు భద్రపర్చు స్థలము) లో ఉంచు ప్రయత్నంలో ఉన్నారు. మత్తుమందుకు బానిసలై ఒళ్ళుతెలియని స్థితిలో డబ్బుల కాశపడి ప్రయాణికుల నడ్డగించి, లేదా చంపి వారికవసరమైన డబ్బు, వస్తువుల నపహరించడం దుండగుల పరిపాటి. ఐదుసార్లు పేల్చిన తుపాకీ గుండ్లు కీత్ తలలో దూసుకుపోయాయి. అపస్మారకంగా పడి తలవాల్చి వెంటనే మరణించాడు. నాన్సీ ఊహించిన కలలేమయ్యాయి?

అందమైన పూల చెట్ల గుబుర్లలో గుసగుసలన్నీ భవిష్యత్తుకై నిర్ణయించిన ఆశయాలన్నీ ఏమయ్యాయి? చర్చి సంగీతాల్లో అభయమిచ్చి ఆదరించిన దేవుని వాగ్దానాలన్నీ ఏమయ్యాయి? మౌనంగా ఆగని కన్నీటి ప్రవాహంలో ప్రార్థించడం ఒక్కటే ఓదార్పుగా కనిపించింది. ఎందుకీ బాధ? జవాబు లేదు. ఎవరితో మాట్లాడాలనిపించక, ఒంటరిగా చాల రోజులు ఉద్యోగ విరమణ ప్రయత్నాలతో శూన్యంగా ఉన్న నాన్సీని సోదరి ఆహ్వానించింది. ఫిలడెల్ఫియాలో సోదరితో కొంత కాలంగడపాలని వెళ్ళగా, అక్కడ కూడా ఒంటరితనమే. ఆ రోడ్లన్నీ పిచ్చిదానిలా తిరిగేది. ఒక్కతే రోడ్డు ప్రక్క బెంచీలో కూర్చొని గంటలుకొలదీ ఆలోచిస్తూ గడిపేది.

రహదారిలో సంచరించే అనేకమంది ముఖాలను చూస్తుంటే, వారందరికి ఏదో పని ఉందని, వారినవ్వులు, కేరింతలు, కబుర్లు చూస్తే వేరే ప్రపంచంలో ఉన్నారా? అని తలంచేది. ఒక రోజు ఆలోచనా సముద్రంలో మునిగి ఉన్నప్పుడే చల్లని గాలి వీస్తూ ఆహ్లాదకరమైన ప్రకృతి దృశ్యాలమధ్య యిద్దరు వ్యక్తులు ముచ్చటిస్తూ కన్పించారు. స్వచ్ఛమైన స్ఫటికాన్ని పోలిన నిర్మలమైన మందహాసంలో మౌనసందేశాన్ని పొందింది నాన్సీ. వారి చేతుల్లో పుస్తకాలున్నాయి. భద్రంగా పట్టుకొన్నారు.

నాన్సీ, నేను నీతో ఉన్నాను. నీవు చూచే వీరితో ఉన్నాను. సదాకాలం నీతో ఉంటాను. ఉంటాను ఉంటాను. మెల్లనిస్వరం గాలిలో తేలి గుండెల్లోచేరింది. నీలి ఆకాశంలో కీత్ కండ్లు జ్ఞాపకం వచ్చాయి. లాయరు కోటుతో అందంగా నవ్వుతూ చేయిపట్టుకొని క్రొత్త భవిష్యత్తు చూపిస్తూ నడిపిస్తున్న అనుభూతి.

ఆ క్షణంలో నాన్సీ మంచి నిర్ణయాన్ని తీసికుంది. ఆ ముచ్చటగా నవ్వుతూ కన్పించిని విద్యార్థుల పుస్తకాలు న్యాయశాస్త్రమని గ్రహించి, కీత్ కోటు దృశ్యం లాయరు చదవాలని, కీత్‌ను మరణానికి గురి చేసిన నేరస్తుల జీవితాల్ని అధ్యయనం చేస్తూ, అన్యాయాలకు గురైన అనేక చీకటి జీవితాల్లో చిరుకాంతి నందించాలని నిర్ణయించుకుంది.

అలవాటుగా చేస్తున్న నేరస్తులకు తనవంతు కృషితో న్యాయ శాఖలో తన తలాంతులతో కొంత చైతన్యాన్ని కల్గించి సమాజసేవకై నడుము కట్టింది. ప్రభువు సదా తోడుంటారనే స్ఫూర్తితో ముందడుగు వేసింది.

జీవితగమనంలో ఎవరు నన్ను వదిలినా స్నేహాలు, సుఖదుఃఖాలు అన్నీ పోయినా, యిక దుఃఖము నన్నంటదు. నా పాటలు ఆగిపోవు. ప్రభూ నీవే నాతో ఎప్పుడూ ఉంటావు, క్రీస్తులో శక్తి లభిస్తుంది. ఆయన బలపరుస్తారు. ఈనాడు శోకం నన్ను కలవరపెట్టినా ఉదయమయ్యేసరికి అది అందమైన ఆనందమవుతుంది.

కారుచీకట్లో కాంతిరేఖగా ప్రముఖన్యాయవాదిగా సంఘ విద్రోహుల ఘాతుక చర్యలను ప్రతిఘటన ద్వారా ఎదిరించింది.

ఒకరోజు ఆటస్థలంలో ముగ్గురు డ్రగ్ డీలర్సు కాల్చబడిన స్థలం పరిశీలించే బాధ్యతలో నాన్సీకి, పగిలిన గ్లాసుముక్కలు, సిగరెట్టు పీకలు, కాల్చబడి విరిగిపడిన తూటాలు, మత్తుపదార్థాలు వాడిన వస్తువుల ఉనికి, అపస్మారక స్థితిలో కొందరు యువతీ యువకులు పడి ఉండడం చూచింది. మనస్సు ద్రవించింది. అందమైన భవిష్యత్తుకు స్వకీయులకు దూరమై ఊబిలో కూరుకుపోయిన వారిపై జాలిపడింది. తగిన రీతిగా పునరావాసం కల్గించే ప్రయత్నాలు చేయడం, కాల్పులకు గురై, అన్యాయంగా పోషణ లేని కుటుంబాలకు న్యాయాన్ని వాదనతో, క్రియాత్మకంగా పరిచర్యతో ఆర్థిక సహాయాలందించే సంస్థల సంప్రదింపులలో సమాజసేవలో తన ఒంటరి జీవితాన్ని ప్రభు సేవలో అంకితం చేస్తూ అమితమైన తృప్తి; ఆనందాలతో తన జీవితాన్ని మలచుకొని, ఎందరో ప్రశంసలసందడిలో సందడిగా గడిపేస్తుంది నాన్సీ. దేవుడు వాడుకొను వ్యక్తులందరూ శ్రమల ఒడిలో విలువైన డిగ్రీలుపొందినవారే.

గతంలో ఎన్నో మధురమైన ఊహలతో, పల్లెటూరి ప్రకృతిలో పులకరిస్తూ పుస్తక పఠనంతో పలురీతిగా కలలుకన్న నాన్సీ నేడు అతి క్లిష్టమైన రంగంలో నేరాలు నిండి న్యాయవాదంలో మునిగి పోయింది.

ప్రేమికునితో వివాహబంధాన్ని అనుకోని రీతిగా కోల్పోయిన నాన్సీ నేడు అకుంఠిత భక్తివిశ్వాసాల సంపదతో అనేక అనాథ బాల బాలికలకు, విచ్ఛిన్న జీవితాల గాయపు నీడల్లో కుమిలే వారికి, ఆశాభావాల నిచ్చి, ఉత్తమ పౌరులుగా మలిచి, వారి మనోఘోషను విని, ఏ పరిస్థితుల్లో నేరస్తులుగా నిలిచారో సకారణాలను  వెలికితెచ్చి పరిష్కారాల్ని చూపగల్గే ఉత్తమ న్యాయవాదిగా నాన్సీ మరపురాని ఉత్తమ వనిత. తన ఆలోచనలు ఊహలు కలలతో తన జీవితాన్ని ఉహించలేక పోయింది. కేవలము దేవుని ప్రణాళికలో

మాత్రమే తన జీవితం ఆధారపడి ఉందనే సత్యాన్ని గ్రహించింది. చర్చి పాటల భావాలు స్పష్టంగా అర్థమయ్యాయి.

## GOD WILL ALWAYS TAKE CARE OF US

### దేవుడు సర్వదా మనపట్ల శ్రద్ధవహిస్తారు.

ద్వితీ 33:25 నీ పాదరక్షలు ఇనుపవియు, ఇత్తడివియునై యున్నవి. నీవు బ్రతుకు దినములలో నీకు బలము కలుగును.

రాతి బండలున్న దారిగుండా పంపేటప్పుడు దేవుడు ఇనుపచెప్పులు తప్పక యిస్తాడు.

# నెరవేరిన కల

సామెతలు 19:17 బీదలను కనికరించువాడు యెహోవాకు అప్పిచ్చువాడు.

అసహాయులను ప్రేమించడానికి దేవుడు స్పందించే హృదయాన్ని దేవుడు వాడుకుంటాడు.

సామెతలు 14:31 బీదలను కనికరించువాడు ఆయనను ఘనపరచును
సామెతలు 22:2 ఐశ్వర్యవంతులు దరిద్రులును కలిసియుందురు.
మార్కు 9:23 నమ్మువానికి సమస్తము సాధ్యమే

ప్రతి ప్రాణి పట్ల దేవునికో ప్రత్యేక ప్రణాళిక ఉంది. చైనాలో అనాధ పసిబాలిక ఎమ్మాను మేరీ యిష్టమును బట్టి ఆమె ప్రార్ధనా బలమువల్ల దూర దేశాలు దాటి తల్లి రీటా ఒడిలో చేరాలని దేవుని చిత్తము. అనాధలను ప్రేమించే మేరీ ప్రార్ధన నమ్మకాన్ని నెరవేర్చాడు.

నమ్మకము నిలబడే తరుణమిదే
వీక్షించే బాట కన్నా
విశ్వాసపు చూపుమిన్న
కనిపించని పెను చీకటిలో
నమ్మకమే విశ్వాసపు వేకువ వెలుగు

పేదలను ప్రేమించే మేరీ వయస్సు 13 సంవత్సరాలు మాత్రమే. తన స్కూలు వారంతా చైనా మిషనెరీ ట్రిప్పు వినోదయాత్ర ఏర్పరచారు. మేరీ తల్లిదండ్రులు రీటా, డేనీలు దైవ ప్రీతి, దయగల మనస్సున్న కుమార్తె పేదలను ఆదుకునే తపన గుర్తించి చైనా వెళ్లడానికి ప్రోత్సహించారు.

వినోద యాత్రా సమయం రానే వచ్చింది. అవసరమైన వస్తువులతో పాటు తనుదాచుకున్న మంచి ఆట బొమ్మలు, అందమైన బహుమతులు. తనకు (కురచైన) మంచి ప్రాకులన్నీ భద్రంగా పెట్టెలో దాచుకుంది. చైనాలో అందమైన దృశ్యాలతోపాటు అనాధ శరణాలయాల్ని దర్శించింది. ఆనందంగా తిరిగి యిల్లుచేరింది. ఊపిరి సలుపనిరీతిగా ఎన్నో కబుర్లు ఊరించి చెప్పసాగింది.

“అమ్మా, వింతైన కట్టడాలు, ఎత్తైనభవనాలు, అందమైన వివిధ రంగుల వస్త్రధారణతో చైనా అమ్మాయిలు చాల సరదాగా ఉన్నారు. అన్నిటికి మించిన ఉత్తేజాన్నిచ్చిన అనుభవం కేవలము అనాధ శరణాలయంలో పసిపిల్లలే. నాకు చాల ఏడ్పు వచ్చింది. నాకు

మీరున్నట్లు వాళ్ళకు అమ్మ నాన్న లేరు. కానీ ఆనందంగా బోసినవ్వులతో మాతో ఆటలు ఆడారు. మేము పాటలు పాడి, బహుమతులందించి ప్రార్థించి వచ్చాము. వారిని వదిలిరావాలనిపించలేదు. యింత మంచి అనుభవం పొందడానికి కారణం మీరు నన్ను చైనా పంపడమే నేనెంతో కృతజ్ఞత కల్గి ఉన్నాను. దేవుడు, మీరు చల్లని మనస్సుగలవారే."

తల్లి రీటా మేరీని కౌగిలిలోకి లాక్కొని ముద్దుపెట్టుకొని, "మేరీ, నీవు భవిష్యత్తులో మంచి అమ్మగా ఉంటావు. పసిపిల్లల పెంపకం చాల కష్టం పొత్తిగుడ్డలు సకాలానికి నిద్రాహారాలు మాని కనిపెట్టి పసిబిడ్డలను పెంచడంలో మెళుకువలన్నీ ఆడపిల్లగా తెలిసికోవడం తప్పదు. హమ్మయ్యా. నాకీ బాధలన్నీ తప్పాయి. నీవు, తమ్ముడు, జేక్ పెద్దవాళ్ళయ్యారు కదా" అంది. రీటా పిల్లలు పెద్దవాళ్ళయ్యాక భర్త డేనీతో ఎక్కువ కాలం హాయిగా సర్దాగా గడిపేస్తుంది. రీటాకు కోరిన జీవితం దేవుడిచ్చాడనీ ఆనందంగా కుటుంబ సమేతంగా ప్రభువు ప్రేమతో సేవలో సాగిపోతున్నందుకు సంబరపడింది.

ఒకరోజు మేరీ, అమ్మ రీటాను అభ్యర్ధన కాదనకమ్మా అని ప్రాధేయపడింది మేరీ. "అమ్మా, నేను చైనాలో చూచిన అనాధ బాలికల పసిముఖాలే నన్ను వెంటాడుతున్నాయి. వారిలో ఒక్కరికైనా మంచి కుటుంబవ్యవస్థ పొందు అదృష్టం కావాలంటే మనము ఒకరిని తప్పక పెంచుకోవాలి. కాదనకమ్మా" అంది. రీటా ఫక్కున నవ్వసాగింది.

"అమ్మా, మేరీ, నేను పసిపిల్లల బాధ్యతలు తీసికోలేను. నీ కోరిక మార్చుకో" అన్న తల్లి మాటలకు అంగీకరించలేక దుఃఖంతో ఏడ్వసాగింది. ఎంత ఓదార్చినా ఉపశమనం లేక పోగా చాలా బెంగతో గడపసాగింది మేరీ.

జాలిగల మనస్సున్న మేరీ పట్ల జాలితప్ప ఏమీ చేయలేని రీటా ఆలోచించసాగింది.

సరే తండ్రి అయినా దయ చూపకపోతాడా అని తలంచి, రీటా తండ్రిని కూడా బ్రతిమిలాడింది. నాన్న కూడ చాలాచిరాకు పడ్డారు.

"అది అసాధ్యమైన పని మేరీ" అన్నారు.

"ప్రతి చిన్న పిల్లలకు తల్లిదండ్రులు చాలా అవసరము. వారు అనాధలు. మీరు కూడా వారి పరిస్థితి అర్ధం చేసుకోవాలి. ఔనా? మనము క్రీస్తు ప్రేమ ఎరిగినవారమేకదా! తల్లి దండ్రుల నిరాకరణ మేరీని తీవ్రంగా గాయపర్చింది. భోజనపు బల్లదగ్గర నుండి ఏడుస్తూ తన గది చేరి దేవుని ప్రార్థించసాగింది. తల్లి రీటా మరొకసారి గతంలో తన జీవితాన్ని జ్ఞాపకం తెచ్చుకుంది. రీటా ఒక అనాధయే. తన కండ్లు, జుట్టు రంగు పెంచుకున్న తల్లి దండ్రులకు వ్యతిరేకంగా ఉంటాయి. తనను పెంచిన క్రైస్తవ తల్లి

దంఁడ్రులు ప్రేమామయులు. తన జీవితం నేను తన బిడ్డ మేరీ ద్వారా సవాలును ఎదుర్కొంటుంది. రీటా మరొక సంతానాన్ని పొందే వయస్సుంది. కానీ ఆలోచన లేదు.

అనుకోనిరీతిగ ఆ వారాంతరము కుటుంబసమేతంగా రీటా తల్లిదండ్రులను పరామర్శించడానికి వేరే ప్రాంతం తరలివెళ్ళారు. మేరీ, జేక్ యిద్దరికీ తాత, అమ్మమ్మ యిల్లంటే ప్రాణం. అందమైన ప్రకృతి దృశ్యాలతో ఆనందిస్తూ పెంపుడు జూలీ కుక్కతో ఆడుకోవడం, పొలంలో షికారు చేయడం ఎంతో యిష్టం. మేరీకి అమ్మమ్మతో చెప్పే కబుర్లు బోలెడున్నాయి. చైనా వార్తలతో సహా, అనాధశరణాలయం దర్శించడం, అమ్మనాన్నలతో చెప్పిన అభ్యర్ధన నిరాకరణ తనను తీవ్రంగా బాధించడం వివరంగా చెప్తూ, అమ్మమ్మ చెబితే తన అమ్మ తప్పక అంగీకరించి పెంపకానికి చైనా పాపను చెల్లెలిగా తెచ్చుకొని ఆడుకోవాలని మేరీ కోరిక వెల్లడిచేసింది.

“అమ్మా మేరీ, నీకు సున్నితమైన మనస్సుంది. కాని మీ అమ్మకు పసిపిల్లలను పెంచే ఓర్పు, ఓపిక, వయస్సు లేదు. వీలు పడదులే” అని వృద్ధ దంపతుల జవాబుతో మరీ నీరసపడింది మేరి.

మగత నిద్రతో వీరి సంభాషణ వింటూ రీటా జవాబిచ్చింది.

“అమ్మా, నన్ను మీరు ప్రేమతో పెంపకానికి తీసికొన్నప్పుడు మీకు వయస్సు నలభై సంవత్సరాలు. నాకన్నా పెద్దవారే. ప్రస్తుతము నేను పెంచలేనా” అంది.

కాస్త సుముఖంగా యిచ్చిన రీటా జవాబుతో మేరీ దేవుడు తన ప్రార్థన వింటున్నాడని ధైర్యపడింది. ఆలోచించడం ఆపలేదు. రీటా ఆలోచనలో పడింది. తన సంఘములో పేదవారెందరో ఉన్నారు. విదేశీయులు కూడా ఉన్నారు. చైనా నుండే తేవాలా? అని తలస్తూ కలత నిదురలోకి జారింది.

వరుసగా మూడు కలలలో మొదటి రెండు కలలలో వ్యక్తులు స్పష్టంగా లేరు. మూడవ కల చాలా వివరంగా అర్ధవంతంగా ఉంది. కొందరు అపరిచిత వ్యక్తులు ఒక భవనము ఆవరణంలో నిలిచారు. వారిలో ఒక స్త్రీ రీటాను సమీపించింది. 10 నెలల పిల్లను ఎత్తుకొని ఉంది. రీటా చేతులు చాచి పసిపాపను అందుకోదలచింది. ఆ స్త్రీ పాపనందించడానికి నిరాకరిస్తుంది. ఎలాగో అయిష్టంగా పాపను మెల్లగా రీటా చేతుల కందించింది. ఆ పాప చైనా దేశస్తురాలే. అపరిమితానందంతో కేరింతలు కొడుతూ ఆ పాప ఎగిరి దూకి రీటా చేతుల్లో యిమిడి మెడపై చుట్టు చేతులు వేస్తున్న పాపను రీటా ముద్దాడింది.

ఏదో తెలీని మమతానురాగాలతో స్పందిస్తూ తల్లి ప్రేమ మేల్కొంది. ఒక కమ్మని భావం చెలరేగింది. ఒక వేళ దేవుడే మేరీ అభ్యర్ధనను తను అంగీకరించేలా ప్రయత్నిస్తున్నారా? ప్రార్ధించ సాగింది. వెంటనే మెళుకువ వచ్చింది.

"ప్రభూ, నీ చిత్తాన్ని నాకు స్పష్టంగా తెలియజేయండి.

మా కోసం మౌనంగా ఏర్పాటుచేస్తావు. ఆశ్చర్య కారణాలైన అనురాగ బహుమతులు అందిస్తావు. కనీ, విని, ఎరుగని అద్భుతాలు మా కోసం చేస్తావు.

చైనా పాప పెంపకం సమస్యను నీ ముందుంచుతున్నాను. నీవే నా నిరీక్షణ. నీవిచ్చే నడిపింపుకోసం ఆశతో నీనామంలో కనిపెడుతున్నాను. ఆమెన్. మేరీ ప్రార్ధించిన తర్వాత తన భర్తతో కలల వివరాన్ని తెల్పింది. మెల్లగా గొణిగినట్లు భర్తను బ్రతిమిలాడుతూ" డేనీ, మేరీ కోరిక నెరవేర్చడం తప్పదనిపిస్తుంది. కలలో స్పష్టంగా దేవుడే ఆమె ప్రార్ధన ఆలకించి నాకు చూపించారు. నాకు ఏం చెయ్యాలో తోచడం లేదు. మేరీ చాల బెంగతో ఉంటుంది. ఏంచేద్దాం?" అంది. "రీటా, నేను కూడా అదే బాధలో ఉన్నాను. మేరీని సంతోషపెట్టడం మన కర్తవ్యం. అనాధకు ఆశ్రయమిస్తే దేవునికి ప్రీతిపాత్రులము కాగలము. ఆరోజు కుటుంబ ప్రార్ధన సమయంలో సామెతలలో పేదవారి పట్ల దేవుని వైఖరి గూర్చి

మత్తయి 7:7 అడుగుడి మీకివ్వబడును వాక్యధ్యానం వారికి కనువిప్పు కల్గించింది.

దేవుడు తన గుప్పిలి విప్పి ప్రతిజీవి కోర్కె తీర్చునని ప్రార్ధించి, తమ అంగీకారం సూచించిన వెంటనే మేరీ, జేక్ ఒక్క సారిగా ప్రెయిజ్‌ద లార్డ్ అని అరిచారు. అందరూ స్తుతిగానాలు చేసారు. చైనాలో అనాధశరణాలయం బృందాన్ని సంప్రతించి వారు ఆహ్వానించు గడువుకాలం పూర్తికాగానే కుటుంబ సమేతంగా చైనాకు తరలివెళ్ళారు.

చివరకు 2004 సంవత్సరం అక్టోబరు నెలలో ముద్దులొలికే పది నెలల పసిపాప ఎమ్మాను (Emma) పెంపకానికి అందుకున్నారు.

రీటా మూడవ కలలో చూచిన రీతిగా ఒక స్త్రీ అదే ఆకృతి వస్త్రధారణతో ఎదురయింది. అదే భవనపు ఆవరణం. అదే రీతిగా ఆ స్త్రీ మొదట పాపనందించ డానికి నిరాకరించడం. ఆ తర్వాత రీటా పాపను అందుకోగానే ఉరకలు వేస్తూ ఆ పసిపాప రీటా కౌగిలిలో యిమిడి పోవడం, ఆ క్షణంలో భావాలన్నీ పునరావృతం కాగా రీటా కనులు మూసి దేవుని స్తుతించింది. వెంటనే మేరీ, జేక్, డేనీ, రీటాను సమీపించి పాపను అందుకొని తనివితీరా ముద్దుల వర్షం కురిపించారు. ప్రేమ తాకిడికి ఆ పసిపాప ఎమ్మా పరవశించింది.

ఆ దివ్యానుభూతితో కుటుంబంతా నిస్సందేహంగా ఎమ్మా దేవుడందించిన బహుమతిగా స్వీకరించారు. తన కుటుంబం ఎలా ఉండాలనికోరుకున్నదో రీటా తన అనుభవంలో ప్రార్థనలకు స్పష్టంగా కలల ద్వారా జవాబిచ్చిన రీతిని అనేకులకు సాక్షమిచ్చి దేవుని ఘనపర్చింది.

దేవుడు, మన మెరుగని మార్గాల ద్వారా తన వారిని నడిపిస్తాడు. నీ ప్రార్థనకి సమ్మతిస్తే నీలాకాశంలో వెచ్చని ఎండతోడౌతుంది. బాట వెంట పక్షులు పాట పాడుతాయి. సెలయేరు నీరుత్రాగి సంతోషంగా సాగిపోతాము హల్లెలూయా.

# అవరోధాలే ఆరోహణ సోపానాలు

సంఖ్యా.14:24. నా సేవకుడైన కాలేబు మంచిమనస్సు కలిగి పూర్ణమనస్సుతో నన్ను అనుసరించిన హేతువు చేత అతను పోయిన దేశములో అతనిని ప్రవేశపెట్టెదను. సంఖ్యా.14:9. కాలేబు మంచి మనస్సుతో “భయపడకుడి యెహోవాతోడై యున్నాడు” అని చెప్పసాగాడు చంపాలని చూచిన వారినుద్దేశించి కాలేబు పక్షంగా మాట్లాడినవాడు దేవుడే.

దేవుడు మన శక్తిని ఆఖరు అంగుళము వరకు కొలిచిన తర్వాత పరీక్ష పెడతాడు. ఆయనతో మనకున్న శక్తిని మించిన పరీక్ష ఎప్పుడూ మనకు రాదు.

కాలేబు మంచి మనస్సును గుర్తించినట్లే ప్రతి ఒక్కరి హృదయస్థితిని దేవుడు చూస్తూనే ఉంటాడు. ఆటంకాలు, బాధలూ విశ్వాసం వైపు దేవుడు విసిరే సవాళ్ళు, విధి నిర్వహణలో విశ్వాసపాత్రగా, దేవుని శక్తి పరిపూర్ణతలో ప్రతివ్యక్తి ఆయన మీద ఆధారపడాలని గ్రహించాలి. ఆపదల దారిలోనే యాకోబు విశ్వాసంలో, దేవుని గూర్చిన జ్ఞానంలో విశారదుడైనాడు.

దావీదు విశ్వాసము, పరిశుద్ధత అనే దివ్య సూత్రాలతో నిష్టా గరిష్టుడయ్యే విధంగా అంతులేని క్రమ శిక్షణకు గురిచేశాక ఆ విపరీత పరిస్థితులలో నా కృప నీకు చాలుననే వాగ్ధానాన్ని బోధించారు.

అమెరికాలో ఫీబె అనే యువతి శరీరాకర్షణలకు బానిస కాగా పదహారు సంవత్సరాల వయస్సులో చదువుకు అవరోధాలేర్పడ్డాయి. పెండ్లికాని గర్భవతి. పేదరికం, నిరాశ నిస్పృహలలో ఒంటరిగా తపించింది. అనుకోని రీతిగా ఓ రోజు టి.వి చూస్తుంటే బోదకుడు “మీరు తప్పక చూడాల్సిన కార్యక్రమం ఇది. దయచేసి ఆపకండి అని

ప్రాధేయపూర్వకంగా మాట్లాడే దేవుని సేవకుని స్వరం కాస్త ఆసక్తిగా వినే అవకాశాన్నిచ్చింది.

2 కొరింథి 5:17 క్రీస్తును ప్రేమించి ఆశ్రయించి క్రీస్తు రక్తంలో పాపక్షమాపణ పొందిన వారికి నూతన జీవితం ఉంటుందనీ ఎట్టి పరిస్థితినైనా వెళ్ళగొట్టి విరుగగొట్టి నాటగల శక్తి మంతుడు క్రీస్తేననీ ఉన్న పాటున యేసుచెంతకు వేగమే చేరి మంచి స్నేహితునిగా ముచ్చటించి, క్రీస్తు గాయపడ్డ ప్రక్కకు చేర్చమని ప్రార్థించాలి. అవకాశాలను విడనాడక, కాలయాపన చేయక నేడే అనుకూలదినంగా నీ హృదయ భారాల్ని తగ్గించుకోవాలంటే ప్రార్థనాగోపురం ఫోనుకు సంప్రతించండి అని వినబడింది. అంతరాత్మ గద్దింపుకు లోబడి ఫోనుచేయగానే ఆత్మీయానుభవంతో హృదయవేదనను ఓర్పుతో వింటూ, ఆదరణ వాక్యాలు బైబిలులోనివి చెప్తూ ధైర్యపరిచి ప్రార్థన చేయగా ఏకీభవించింది.

ఫీబె రాతిహృదయం కరగడం ప్రారంభమయింది. దేవునికి ఎంతదూరంగా జీవించిందో గ్రహించి కన్నీటితో ప్రార్థించి నెమ్మదిగల మనస్సుతో నిద్రపోయింది.

నిద్రలో ఎవరో వ్యక్తులు ప్రార్థిస్తున్నారనీ, తన పేరు పెట్టి కనికరించమని ఏడుస్తూ గోజాడే పరిస్థితి కళ్ళారా చూచింది ఫీబె. ఒక స్త్రీ లేచి" మనము ప్రార్థించే ఫిబెని దేవుడు దర్శిస్తారు. వచ్చేవారం మన సంఘ కూడికలో సాక్ష్యం చెప్పగలదు. నిరీక్షణతో నమ్మికతో ప్రార్థించుదాము.

ఫీబె హృదయం ద్రవించింది. "క్రీస్తు ప్రేమ ఎంతగొప్పది? ఎందరో స్త్రీలకు నాపై ఎందుకింత ప్రేమ. అసహ్యించుకోగల నీచురాలిని. నా రక్షణ కొరకు కన్నీరుపెట్టే వారి ప్రార్థనలవల్ల నేనెందుకు మారలేను? ప్రభువు నన్ను క్షమిస్తారని ఫోనులో ప్రార్థించిన ఆంటీ చెప్పారు. ఇక ఎన్నటికీ నా పాపాలను జ్ఞాపకం చేసుకోని ప్రభువు క్షమగూర్చి అవగాహన నన్ను ఎంతో ఆనందచకితురాల్ని చేస్తుంది. దేవునికి నాపై ఒక ప్రత్యేక ఉద్దేశ్యం ఉంది. ఈ పరిస్థితిలో కృంగిపోక ధైర్యం కోసం రోజూ కన్నీటి ప్రార్థన చేయగలను." యిర్మీయా 29:11 నేను మిమ్మునుగూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాలమందు మీకు నిరీక్షణకలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములేగాని హానికరమైనవి కావు; ఇదే యెహోవా వాక్కు.

దేవుని దివ్యానుగ్రహాన్ని పొందుకొన్నాననన్న శాంతితో, అపరిమితమైన ఆనందోత్సహంతో ధైర్యంగా జీవించడానికి నిర్ణయించుకుంది. రక్షణానందాన్ని, స్థిరతపొందింది.

బ్రతుకు భారాలు లొంగదీసాయి
నీ ప్రేమధారలు నన్ను నింపాయి
నీకే నా వందనము అని ప్రార్ధించింది.

చీకటి దారైనా, భారమైన, దూరమైనా, చెల్లించవలసిన ధర ఎంతైనా, గమ్యాన్ని ఎలా చేరగలరో ఆమెకు నేర్పారు. ఆ దారి ఇరుకుదారి కాని గమ్యం చేర్చేదే. దేవుడు మన దగ్గర పతకాలు, డిగ్రీలు ఉన్నాయని చూడడు. నీ గాయపు మచ్చల్ని చూస్తాడు. కిరీటం కోసం భరించే కష్టాలు, పడిన నిందలు, దేవుని సేవలో పొందిన అలసట యివే విశ్వాసికి గర్వకారణాలని గ్రహించింది. చేయడానికి చేతనైన పని శక్తివంచన లేకుండా చేయాలని, స్కూలు క్యాంటిన్‌లో టికెట్లు అమ్మేవృత్తి చేపట్టి, సంపాదించిన సొమ్ముతో ఫీజుకట్టి, పుస్తకాలు కొనుక్కొని చదువు కొనసాగించింది.

ఫిలిప్పి 4:13 నేను చేయగలను అనే నిరీక్షణతో ముందుకు సాగింది.

ఆమె ప్రిన్సిపల్‌గారు ఆఫీసురూములో తగిలించిన నియమాలు సూక్తులు ఎందరినో ప్రభావితం చేసాయి.

1. **Release Your Self image**

   సామెతలు 23:7. అంతర్యములో లెక్క చూచుకోవాలి.

   స్వయ శక్తులను అంచనావేసికొని సృజనాత్మకంగా దైవ శక్తితో సాగిపోవాలి.

2. **Be Joyful always**

   ఫిలిప్పీ 4:4 ప్రభువునందు ఆనందించుడి.. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానం మీ హృదయాలకు కావలి ఉంటుంది. కృతజ్ఞత సంతోషాన్నిస్తుంది.

3. **Dont Grumble** : సణుగుడు అనేడి వ్యాధికి దూరంగా ఉండు ఎట్టి పరిస్థితుల్లో సణుగుడు వలదు.

ప్రతి పరిస్థితుల్లో నిబ్బరంగా ఉండాలి.పీల్చే గాలికొరకు, సూర్యోదయ అస్తమానాల కొరకు స్తుతించాలి. జీవితంలో ఎక్కడున్నా ఛాంపియన్‌గా నిలవాలి. సరిచేసికొంటూ ప్రగతిపథంలో నడిపించే దేవుని హస్తాన్ని విడువరాదు. పట్టుదలతో చదివి ఉత్తీర్ణురాలైంది.

బిడ్డ తల్లిగా తల్లిదండ్రులకు దూరంగా హాస్టలు అధికారుల దయతో చిన్నగదిలో నివసిస్తూ, పసిబిడ్డ పెంపకానికి స్వచ్ఛంద సంస్థలకు అప్పగించి, ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించింది.

ప్రతి రంగంలో ప్రత్యేక ప్రగతి సాధించి, ప్రిన్స్‌పల్‌గా అదే స్కూల్లో ఉన్నత స్థానాన్ని చేపట్టింది. ఫీబె బలహీనతను చూడక ఆమెలోని దీక్ష పట్టుదల దైవప్రేమను యితరులుచూడగల్గారు. గత పాత అనుభవాలలో కూరుకుపోయి పాత ఘనతలతో, రాజీపడి, దేవుడు నిర్దేశించే గొప్ప అవకాశాలు జారవిడువలేదు. క్రీస్తులో గొప్ప కలలు కనే కండ్లతో వాక్యాన్ని స్వతంత్రించుకోవాలి. పెనుగులాడే ప్రార్ధన – అద్భుతాలు చేయగలదు. లోతైన అగాధాల్లోంచి లేవనెత్తగలదు. ఇనుప, ఇత్తడి కిటికీలగుండా దూసుకుపోయేలా చేయగలదు. అవసరాల్లో ఎవరికి చేయుతనివ్వాలో వెయ్యికళ్ళతో కనిపెట్టి చూచే చల్లని తల్లిగా ఫీబె ప్రసిద్ధి చెందింది. తనలాంటి అభాగ్యులకు ధైర్యం చెప్పి చేయూతనిస్తుంది. శోధనలోపడకుండా విద్యార్ధులకు ప్రత్యేక బోధనలిచ్చింది.

4. **Live to give** : మీకున్నది యిచ్చి పంచుకొని జీవించండి.

లూకా 6:38 మీ తండ్రి కనికరము గలవాడైయున్నట్లు మీరు కనికరము కలిగి యుండుడి. తలాంతులు, సమయము, డబ్బు ఏదైనా దేవునినామంలో ఉదారతలో పంచండి ప్రతిఫలముంటుంది.

5. **Praise Him for Victory** :నీ విజయ పధాలకై స్తుతించు.

కీర్తనలు 44:5 నీ నామమును బట్టి నిత్యము కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాము.

కీర్తనలు 34:1 నేను ఎల్లప్పుడు యెహోవాను సన్నుతించెదను. నిత్యము ఆయన కీర్తి నా నోటనుండును.

విజయానికి అపజయం పారిపోతుంది. చీకటికి వెలుగున్న చోట తావులేదు. సమస్యలపై చర్చిస్తూ కూర్చోక దేవుని స్తుతించు. స్తుతిలో అసమానమైన శక్తిదాగి ఉంది. విశ్వాసిగా జీవించడం, దేవునితో కలిసి పనిచేయడం, దేవుని ఘనపర్చడం, సాక్ష్యమిచ్చి ప్రకటించడం, పరిశుద్ధాత్మ నడిపింపుతో ప్రతిపని ప్రభువును సంప్రదించి చేయడం అత్యవసరము. ఫీబె వలె సమస్యలకు భయపడేది లేదు. కీర్తనలు 23లో గిన్నె నిండి పొర్లుచున్నది, ఆధారంగా ఆమె ఉత్తమ అనుభవాన్ని ఆశీర్వాదాల గిన్నె, పరిచర్య గిన్నె పొంగి పొర్లుతూనే ఉంది. గిన్నె కొరతగా ఉన్న సమాజంలో పరిచర్య కొరతే గమనించాలని హెచ్చరిస్తూనేఉంది.

ఆత్మాభిషేక వరాలు పొందడానికి ప్రయాసపడాలని హెచ్చరిస్తుంది. యెహెజ్కేలు నెహెమ్యా, ఏలియా, ఎలీషా, మోషే మీదికి బలంగా ఆవరించిన అద్భుత శక్తి నాపై నిలుపు అని ఫీబె ప్రార్ధించేది.

ఫీబె విశ్వాసము విసిరిన సవాలును సమ్మతించిన స్త్రీగా నిలిచింది.

విశ్వాసకార్యముల పరంపర ఒక కార్యంతో ముగిసేదికాదు. అది తిరుగు లేని విధేయతకు అలవాటు పడ్డ స్వభావము. విశ్వాసం దేవుని ఆజ్ఞను ఆశ్రయిస్తుంది. ఫీబె విశ్వాసం విశ్వాసానికి శ్రేయస్సునిచ్చి తన జీవితాన్ని సరిజేసుకుంది. ఎంత పాపినైనను యేసు చేర్చుకొనునని అంతటా చాటించింది.

# "నీవే నాకు వెలుగు ప్రభూ"

నా ప్రియమైన రక్షకుడైన క్రీస్తు పేర మీకు శుభాభి వందనాలు. నా సాక్ష్యాన్ని మీతో పంచుకొనే భాగ్యాన్ని ఆ దేవుడిచ్చినందుకై నేనెంతో ఆనందించి, ఆ దేవదేవునికి స్తుతి మహిమ సమర్పిస్తున్నాను.

నేను తూర్పుగోదావరి జిల్లాలో ప్రత్తిపాడు మండలంలో వెంకట గ్రామ నివాసిని. పల్లెటూరి జీవంతో సమృద్ధిగల పాడి పంటలూ, పచ్చని పొలాలమద్య పచ్చగా గడిచిన బాల్య జీవితంలో అన్నీ ఆనంద జ్ఞాపకాలే ఉన్నాయి.

నాకు 1974 సంవత్సరంలో వివాహమైంది. అనుమాన పిశాచి నా భర్త నన్ను ఎన్నో కష్టాలకు గురి చేసారు. ఆ కష్టాలలో "ఏ దేవుడైనా నన్ను కరుణించలేరా?" అని అంగలార్చాను. క్రైస్తవులను గూర్చి గానీ, ఆ దేవుని గూర్చి గాని వివరంగా నాకు తెలియదు. అస్పష్టమైన భావాలుండేవి. ఎన్నడూ ఆ దేవునిగూర్చి ఆలోచించలేదు.

నశించినవారిని వెదకి రక్షించే దేవుడని 1983 సం॥లో అనగా 23 సం॥ల క్రితమున కన్నీటి సముద్రంలో దిగులు చెందిన రోజుల్లో దర్శనము ద్వారా ప్రత్యక్షమయ్యారు. క్రీస్తు ప్రభువు పటాలు గతంలో చూచిన జ్ఞాపకంలో వెంటనే గుర్తించగలిగాను. కాని నమ్మకం కలుగలేదు. కొంతకాలము గడించింది. అకస్మాత్తుగా నాకిష్టమైన నాతోబుట్టువు నా తమ్ముడు ట్రాక్టరు ప్రమాదంలో మరణించాడు. మరలా విపరీతంగా దుఃఖపడే సమయంలో అదే దర్శనంలో యేసుక్రీస్తును చూచాను. యీసారి నిర్లక్షము చేయలేదు. "అయ్యా, ఎందుకో నా బాధలో నీవే కన్పిస్తున్నావు. నిన్ను నమ్మికోవాలని ఉంది. నీ అండతో నాలో బాధలన్నీ తీసివేసి నాకు సమాధానమివ్వండి. నాపై దయచూపండి. జాలిగల దేవుడవు నీవేనని, సిలువలో మరణించావని ఎవరో చెప్తే విన్నాను. నిన్ను నమ్ముకుంటే మేలని తెలిసింది. నాకిక నీవే దైవం."

నా హృదయంలో బాధ ఆ దేవునికి విన్నవించుకున్నాను. మా పల్లెటూరిలో జనానా పంతులమ్మ గారు యింటింటికి వచ్చి పాటలు పాడి కష్టాల్లో ఉన్నవారిని ఆదరించి ప్రార్థించేవారు.

వారు నాకు దేవుని వాక్యము వివరించి చెప్పి రక్షణ అవసరతను బోధించి మారుమనస్సు అనుభవంలోకి నడిపించారు. స్థిరమైన విశ్వాసము నాలో నిలిచింది. బాప్తీస్మ అనుభవం ద్వారా క్రీస్తు ప్రజలలో పాలివారిగా ఆయనచే ముద్రించబడి రక్తమాంసములలో పాలివాడగుటకు క్రమంగా రొట్టె ద్రాక్షారసము స్వీకరించి క్రీస్తు స్వకీయులమయ్యాము. దేవునికి స్తోత్రం. హల్లెలూయ.

యింతలో నా కన్నీటి ప్రార్ధనను ఆలకించిన క్రీస్తు నా భర్తలో రక్షణాను భవాన్ని తన ప్రణాళికలో ఎదుర్కొన్న నాలుగు గండాల ద్వారా శ్రమలు తప్పించి స్థిరపరిచారు.దేవుని మహిమను గుర్తించి నా భర్త పూర్తిగా తన జీవితాన్ని సమర్పించుకున్నారు.

కానీ సైతాను శోధనలకు గురై తిరిగి నన్ను బాధించసాగారు. మరొక పెద్ద విపత్తు సంభవించగా తిరిగి త్రిప్పుకోలేని స్థితిలో అసహాయదశలో ప్రభువు చెంత చేరారు. ఆఖరి సమయంలో తిరిగి సంసోను వలె పశ్చాత్తాపపడ్డారని నా దృఢనమ్మిక. నేను చేసిన విజ్ఞాపన అబ్రాహాము లోతు ఆత్మీయ స్థితికై గోజాడి విజ్ఞాపన చేసినవిధంగా సాగింది.

నా భర్త చనిపోయిన కొన్ని నెలలకు ప్రభువు తిరిగి నన్ను దర్శించారు. "అమ్మా, అమ్మాజీ, నేను, నిన్ను నీ కుటుంబాన్ని పోషిస్తాను. నేను నిన్ను విడువను ఎడబాయను. అరచేతిలో నిన్ను చెక్కుకున్నాను. ముదిమి వరకు నిన్ను ఆదుకుంటాను. విధవరాలి పక్షంగా న్యాయము తీర్చు దేవుడను." అని మాట్లాడారు.

దుఃఖపడువారు ధన్యులు వారు ఓదార్చబడతారని అభయమిచ్చు వాగ్దానాలు నన్ను ఎంతగానో ధైర్యపరిచాయి. మత్తయి 6:1,6 లో ఉన్నట్లు మా జీవితాలలో అంతరంగ పరిశుద్ధత, అంతర్గత పరిశీలన, రహస్య ప్రార్థన, దేవునికె మహిమ కరంగా మన ప్రవర్తన ఉండాలని, ఉప్పు, వెలుగుగా ఉపయోగకరంగా జీవించాలని, ప్రార్థన చేయునప్పుడు విశ్వాసంగా చేయాలని, వార కూడికల్లో ఆదివారము జరిగే ఆరాధనలో ఎన్నో గొప్ప సంగతులు నేర్చుకుంటున్నాము. ప్రభువు దర్శనంలో ఒక వృద్ధుని చూపించారు. వారి ద్వారా నాకు పోషణ జరుగునని తెలియపర్చారు. అదే రీతిగా మా ప్రాంతమునకు చెందిన వ్యక్తి శ్రీ కృష్ణుని పరమభక్తుడు. శ్రీ పిచ్చయ్య చౌదరిగారు 2006 నేటికి 98 సం॥రాలు పై బడిన ముసలి వృద్ధుడు. గతంలో చాలా గొప్ప ఉద్యోగిగా పదవీ విరమణ

గావించి, తన బిడ్డలు డాక్టర్లు, ఇంజనీర్లుగా విదేశాల్లో స్థిరపడగా భార్య మరణము ద్వారా ఏకాకిగా మిగిలాడు. ఆ తాతగారి జీవితం ఏకాంతము కాగా సంరక్షించుటకు ఒక స్త్రీ సహాయం కోరారు. గతంలో అనేక జిల్లాలకే ఆఫీసరట.

ప్రభువు నాకు ఒక ప్రత్యేక ప్రార్థనాత్మనిచ్చారు. మనస్సు విప్పి ప్రార్థించగానే ప్రభువు నా ప్రార్థనను అంగీకరించిన గుర్తుగా గొప్ప దీపపు వెలుగు కండ్లకు కన్పిస్తుంది. వెంటనే చిత్రపటంలోగల కాకరపువ్వు వత్తిలో వెలుగు జిలుగులు చూస్తున్న అనుభవం కల్గుతుంది. అప్పుడు మాత్రమే ఆ ప్రార్థనను ముగిస్తాను. ఆ దృశ్యం కన్పించు వరకు ప్రతి ప్రార్థనలో వేచియుండుట నా అభ్యాసం. ప్రభువు ఈ దీనురాలి కిచ్చిన కృపయే ఈ అనుభవమని స్తుతిస్తాను.

“అమ్మాజీ చిన్నబిడ్డలతో విధవరాలిగా ఆర్థికంగా దిగజారి అవస్థలో ఉంది. తాతగారికి వంట చేసిపెట్టి సంరక్షణ భారమిస్తే ఆ కుటుంబం బ్రతుకుతారని గ్రామపెద్దలు నిర్ణయించిన సలహా మేరకు నేను విజయవాడలో గీతా మందిరములో తాతగారు ఆ మందిర పోషకులతో ఒకరైనందున స్థిరనివాసంగా ఉంటూ కృష్ణుని ఆరాధించాలని ఎన్నోగొప్ప భవనాలు వదలి, సన్యాసి జీవితాన్ని స్వీకరించి కాషాయవస్త్రాలు స్వీకరించారు.

నేను నా బిడ్డలను, మా అమ్మగారి వద్ద వదలి, సేవ చేయుటకు గీతా మందిరంలో తాతగారికి పరిచర్యలో సాగాను. జీతము డబ్బులు బిడ్డలకు పంపి నా విరామ కాలంలో క్రీస్తుప్రభుని స్మరిస్తూ, ప్రార్థనలో జీవిస్తూ గీతా మందిరములోనికి ప్రవేశించువారికి నా సాక్ష్యం చెప్పుట, తాతగార్కి నా అనుభవాలు దర్శనాలు తెల్పి వాక్యం చదివి వినిపించుట చేస్తున్నాను.

అదే వీధిలో రవిగారు దైవకృపా ప్రార్థనా మందిరము నడిపిస్తున్నారు. అతని భార్య, 2 సం॥రాల బాబుతో చిన్న గృహంలో నివసిస్తూ అదే ఒక్క గదిలో హిందువులమధ్య నమ్మకమైన సేవ చేస్తూ, యింటింటా కరపత్రాలు పంచియిస్తూ, క్రమంగా ఉపవాస కూడికలు, ఆదివార సంఘారాధన జరిగించుట కనుగొన్నాను. నాకు ఎడారిలో సెలయేర్లు దొరికిన సంతోషంతో వారిని తాతగారికి పరిచయం చేయగా, నా మాటలలో దేవుని శక్తిని చూపించుట కాదు గాని ప్రభువే పాస్టరుగారి వాక్య పరిచర్య, విజ్ఞాపన ప్రార్థనలవల్ల తాతగారి హృదయం మెల్లగా కదిలింది. దైవవాక్యము, అద్దమువంటిది సుత్తెవంటిది, ఖడ్గమువంటిది అని తాతగారి రక్షణానుభవం వల్ల గుర్తించాము. నమ్మిన తాతగారు యిటీవల బాప్తీస్మ అనుభవం పొంది విశ్వాసిగా మారారు. 98 సంవత్సరాలున్న వయో వృద్ధుడైన తాతగారిని రక్షించుటకు నయమాను కుష్టరోగాన్ని బాగుచేయుటలో చిన్నదాని పాత్రగా నన్ను ప్రభువు వాడుకున్నారు.

దైవజనుడై దీనుడై చిన్న మందకు సేవ చేస్తున్న గొప్ప విశ్వాసి రవిగారి సాక్ష్యము, సేవ మాలాంటి అన్యులలో విశ్వాసాన్ని పెంచి ఆత్మీయంగా బలపరిచి, పరలోక వారసులుగా చేయుటకు ఆత్మల జాలరిగా నిలబెట్టినందుకు వారి సాక్ష్యం మీరు కూడా చదవాలని పొందుపరిచాము. మా యిద్దరి సాక్ష్యాలు ప్రచురించుటకు సహకరించిన గ్రేస్ విజయమ్మ గారు యిటీవల మా వీధిలో యిల్లు కొనుక్కున్నారు. వారింట్లో క్రీస్తు గెత్సమనె ప్రార్ధన పటము చూచి పాస్టరుగారు వారి కుటుంబంతో పరియం చేసికొని సంఘమున కాహ్వానించారు. అప్పటి నుండి అయ్యగారు సుందరరావు గారు అమ్మగారు వారి బోధలు, హెచ్చరికల ద్వారా అప్పుడప్పుడు మమ్ములను ప్రోత్సాహపరుచుచున్నారు. నేడు తాతగారి బిడ్డలంతా అమెరికాలో స్థిరపడగా, తాతగారు కొన్ని సంవత్సరాలైనా ఆరోగ్యంగా ఉండి, నా జీవితానికి అండగా ఉండాలని నా కోరిక. గాన ఈ సాక్ష్యాన్ని చదివిన మీరు నా విశ్వాస జీవితం బలపడి అనేకులను రక్షణానుభవంలో నడిపించే సమరయ స్త్రీ వంటి సాక్షిగా మరియవంటి ప్రేమగల పాదాల వద్ద నేర్చుకొనే స్త్రీగా, లూదియావలె క్రీస్తు భక్తులను ప్రేమించే దాన్నిగా దొర్కావలె అందరికీ సహాయపడే వ్యక్తిగా దీవించమని దయతో ప్రార్థించండి. నా పేదకుటుంబం నిమిత్తము, మా తాతగారి కోసం పాస్టరు రవిగారి కుటుంబము చల్లగా ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తూ ముగిస్తున్నాను.

*ప్రభువునందు దీన సోదరి, అమ్మాజీ*

**తాతగారి సాక్ష్యం**

“అమ్మాజీ గారూ మీ సేవలు కొనియాడదగినవి. వృద్ధాప్యంలో ఆ ప్రభుని నమ్మి మీ నాన్నగారు పొందిన శాంతికై మీ కృషి ఫలితానికే అభినందిస్తున్నాము. మా కృతజ్ఞత” అని తాతగారు సంతతి పొగిడారు.

“ఎన్నో సంవత్సరాలు వ్యర్థంగా గడిపాను. ఎన్నో దర్జాలు అనుభవించాను. కానీ నేటికి నిజదేవున్ని నమ్మాను. ఇక ఆ పరలోక నాధుని ప్రశాంతంగా చేరే నెమ్మదిలో నున్నాను. హల్లెలూయా !” అని తాతగారు విశ్వాసంలో సాక్ష్యమిచ్చారు.

ముదిమి వచ్చువరకు ఎత్తుకొనువాడు నా ప్రభువు స్తోత్రనీయుడు.

# నా విమోకుడు సజీవుడు

నా సాక్ష్యము చదువుచున్న మీ అందరికీ యేసు ప్రభువు దివ్య నామములో శుభములు. నా పేరు తోట దవనమ్మ. నా భర్తగారి పేరు తోట వెంకటేశ్వరు గారు పేరున్న ఉన్నత కుటుంబంలో జన్మించి, విగ్రహారాధనలో లీనమై గురిలేని జీవితాన్ని జీవించాము. మాకు బంధువులు స్నేహితులు ఎందరో ఉండేవారు. అందరూ నిష్టతో పూజలు పునస్కారాలు ముమ్మరంగా చేస్తూ, పుణ్య క్షేత్రాలు దర్శిస్తూ, ఎన్నో పండుగలు వ్రతాలు, ఉపవాస దీక్షలు చేసేవారము. యేసుక్రీస్తు ప్రభువని, రక్షకుడని వినే అవకాశాలు ఏ నాడూ దొరకలేదు. ప్రయాణాల్లో గానీ, పిల్లల చదువుల ద్వారా, ఉద్యోగము ద్వారా క్రైస్తవులు తటస్థపడినా వారి జీవిత విధానాల్ని మేము పట్టించుకోని స్థితిలో చాల జీవితం గడిచి పోయింది. కేసముద్రం అనే ఊరిలో రైల్వేలో స్టేషన్‌మాస్టరుగా నా భర్త ఉద్యోగం చేసేవారు. అది వరంగల్లు ప్రాంతము. నా భర్తగారితో మేము కూడా హిందూ ఆచారాలపై కడు ప్రీతితో నియమ నిష్టలతో పూజలలో లీనమయ్యాము. మాకు గల ఆరుమంది సంతానంలో ఐదు మంది ఆడపిల్లలు, ఒకే బాబు కల్గారు.

జగత్తు పునాది వేయబడక ముందే ప్రతి జీవిపట్ల శ్రద్ధగల్గి ప్రత్యేక ఉద్దేశ్యములో నడిపించే దేవుడే మా జీవితంలో వింతైన శ్రమానుభవాలు దుఃఖం వేదనలు కల్గించారని నమ్ముతున్నాను. రోమా 8:28 ఆ దేవుని సంకల్పము చొప్పున ప్రతి అనుభవం సమకూడి జరుగుతాయన్న సత్యము వాస్తవము. కన్నీటి లోయలోనడిచాము. కానీ నేడు సాక్షులుగా తీర్చిదిద్ది ఘనంగా ప్రభువు సేవలో నేడు కుటుంబాలతో యెహోషువ 24:18 యెహోషువా వలె నేను నా యింటి వారును యెహోవాను సేవించే కృపనిచ్చారు. హల్లెలూయా.

గతంలో మా పద్ధతులలో యధావిధిగా జీవించే రోజుల్లో మా బిడ్డలు రోగగ్రస్తులయ్యారు. నాల్గవ బిడ్డ భయంకరమైన రక్త విరోచనాలతో బాధపడింది. డాక్టరుకు చూపించి వైధ్యం చేయించినా తగ్గలేదు. ఆ బిడ్డ చనిపోయింది. దుఃఖంలో రోదించాము. అదే సమయంలో ఏకైక పుత్రుడు కూడా అదే వ్యాదికి గురై చావ సిద్ధమయ్యాడు. ఎవరికీ యీ వ్యాధి అంతుపట్టడం లేదు. ఆ గ్రామంలోని డాక్టర్లు ఇది మా వల్ల కాని రోగము గనుక వరంగల్ తీసుకవెళ్లండని అక్కడి డాక్టర్లు చెప్పారు. కనీసము వంశోద్ధారకుడు దక్కాలనే భారంతో చనిపోయిన పసిబిడ్డ అంత్యక్రియలు కూడా బంధువులనే చేయమని చెప్పి, గుండెల్లో పుట్టెడు దుఃఖంతో వరంగల్ ఆస్పత్రిలో చేర్పించాము. అంత్యక్రియలు పూర్తి చేసుకొని మిగిలిన సంతానంతో మా బంధువులు ఆస్పత్రి చేరారు. మిగిలిన పిల్లలు కూడా విరోచనాల వ్యాదికి గురై, విపరీతమైన బాధతో

కృంగిపోయారు. మాకు ఆదరణ లేనేలేదు. ఇక చేసేది లేక ప్రక్కప్రక్కనే నాలుగు పరుపులపై పరుండ బెట్టిన బిడ్డలతో కన్నీరు కార్చుట తప్ప మరేమి తెలియని స్థితి. ప్రార్థన చేయటం ఆ రోజుల్లో మాకు తెలియని విషయం. సరే, ఒక్క రోజుకాదు, ఎన్నోరోజులయినా వ్యాధి తగ్గుముఖం పట్టలేదు. ఒక గది అద్దెకు తీసికొని మకాము పెట్టాము. డాక్టర్లు ఆశ్చర్యంతో కలవర పడేవారు. లోపం లేనిస్థితి యీ సమయంలో మరొకపాప మరణించింది. స్వల్పవ్యవధిలో యిద్దరి బిడ్డలను కోల్పోయాము ఎవరూ తెలియని ప్రాంతంలో వరంగల్‌లోనే సమాధి చేశాము.

మేము చేసిన అధిక పూజలు, ఎందరో దేవుళ్ళకు చేసిన మ్రొక్కుబడులు, ఉపవాసాలు ఏమీ మమ్మును ఆదరించలేదు. మాకు సాయం చేయలేదు. శారీరకంగా, మానసికంగా ఎంతో కృంగిపోయాము. రోగము అంతు బట్టదు, మందులు పనిచేయవు. విలపించే మా దీన స్థితినిచూచి మా అవస్థలకు జాలిపడే బంధువులు, స్నేహితులు మాతో పాటు కన్నీరు కార్చేవారు. ఇల్లువాకిలి వదలి ఆస్పత్రిలో పడే అష్టకష్టాలు చెప్పనలవికానివి. మా బిడ్డలకు పరిచర్య చేసే ఒక నర్సు ఉచిత సలహాయిచ్చింది.

"అమ్మా, రోజూ చూస్తున్నాను. మందులకు గుణం కనబడలేదు. మాయగా ఉంది. తాయిత్తులు కట్టి సాంబ్రాణి పొగవేస్తే మా ముస్లీం మతస్తుడు ద్వారా స్వస్థత ఉంటుందేమో ప్రయత్నించండి. మీ హిందూదేవత బలాన్ని మీరు ప్రయోగించి విఫలులయ్యారని చూస్తున్నానని చెప్పింది. "ఏ పుట్టలో ఏపాముందో ఎవరికి తెలుసు?" అన్నట్లు – నిస్సహాయ స్థితిలో ప్రవాహంలో కొట్టుకుపోయేవారికి గడ్డిపూచ కూడా ఆధారమైనట్లు అనుసరించాము. సాంబ్రాణి పొగ వేసిన కాసేపటికి విరోచనాలు తగ్గిపోయాయి.

ఆ మహమ్మదీయుడు చెప్పిన ఒక ఘోర నిజము మాకు కన్నులు తెరిపించింది. "ఇది చేతబడి ప్రభావము. ఒంట్లో జబ్బు కాదు. మాకు గిట్టనివారు చేసిన పని. మీరు నాశనం కావాలనే చెడు భావంతో సైతాను శక్తులను ఆశ్రయించే చేసినదని నమ్మకంగా చెప్తున్నాను. మీతో నేను వస్తాను. రాగిరేకులు కట్టించి తాయత్తులు కట్టాలి. ఇల్లంతా కడగాలి అన్నాడు. అట్లే చేసాము. కొంతకాలం బాగున్నట్టు అనిపించినా, మరలా మాకు కొత్త శోధనలు ఆరంభమయ్యాయి. నాకు ఎడమచేతి వద్ద చంక భాగంలో పెద్ద చెగ్గడ్డ పుండు ఏర్పడింది. మరలా వైద్యం కొరకు అనేక ప్రాంతాలు తిరగడం ఆరంభించాము. కులాచారం ప్రకారం పుట్టినప్పటినుండి చేసిన భక్తి, ఇప్పుడు మరో మతాచారాలతో అలసిపోయాము. మా సమస్యలకు పరిష్కారం లేకపోయింది.

అప్పుడు మాకు సత్యదేవుడయిన యేసయ్యను గురించి తెలుసుకునే భాగ్యం ఏర్పడింది. మా వారి సహోద్యోగి ఒకరు – వెంకటేశ్వర్లు గారూ, మునిపల్లెలో శీకరగల సుబ్బారావు గారు అని ఒకాయన ఉన్నారు. ఈయన కూడా హిందువుడే, అయితే ఇప్పుడు యేసు ప్రభువునందు విశ్వాసముంచి అనేకుల కోసం ప్రార్థన చేస్తున్నాడు. చాలా మంది మేలు పొందుతున్నారు. మీరుకూడా ప్రయత్నించి చూడండి. వారి ప్రార్థనలతో మీకు తప్పక స్వస్థత కలుగుతుంది" అని చెప్పాడు.

***'పలువిధ పదములరసి ఫలితమేమి గాన లేక***
***సిలువ యెదుట నిలిచి నాడనురా, నీ సిలువే నా శరణాయెనురా"***

నాటి మా స్థితి అచ్చం యిదే! అలాంటి పరిస్థితుల్లో సుబ్బారావు గారిని దర్శించాము. వారిది గంభీర వదనం. మమ్మును ప్రేమతో ఆహ్వానించారు.

ఆ ఇంటి నిండా ప్రార్థనా వాతావరణమే! అక్కడ అడుగుపెట్టగానే నేను ఉన్నట్టుండి అకస్మాత్తుగా క్రిందపడిపోయాను. అపస్మారక స్థితిలో ఉండి పోయాను.

నా గతంలో నేను నాకుటుంబ పరిస్థితులన్నీ సినిమా రీలువలె ఒక్కొక్క సంఘటన, పిల్లల అనారోగ్యస్థితి, మరణాలు, నష్టాలు వివరాలన్నీ నాకు తెలియకుండా చెప్పడం ఆరంభించానట.

సుబ్బారావుగారు చెప్పిన దేమనగా "అమ్మా, మీరు రెండు పడవలపై కాళ్ళు పెడ్తున్నారు. సైతాను ప్రభావంవల్ల మీకీ స్థితి సంభవించింది. ఈ స్థితిలో మీ ప్రార్థనలు ఆలకించేవాడు ప్రభువే! మీరు ఆయనను మీ స్వకీయ రక్షకుడిగా అంగీకరిస్తే, మీరు ఆయన ప్రేమకు పాత్రులవుతారు. ఆయన మిమ్మును స్వస్థ పరుస్తారు. ఆయనే ఏకైక సత్యదేవుడు. యేసయ్య మీకు సైతాను శక్తులమీద విజయమిచ్చి సకల బాధలలోనుండి మీకు విముక్తిని ప్రసాదిస్తారు" వివరించారు.

ఆ మాటలు వింటుంటే మాకెంతో ఆదరణ కలిగింది. ఎంతో నిబ్బరంతో, దృఢనిశ్చయతతో యిల్లు చేరాము. సుబ్బారావుగార్కి దైవ సందేశాన్ని మననం చేసికున్నాము. "దేవుని కుమారుడు క్రీస్తే రక్షకుడు. వారి నోటనుండి వెలువడే శక్తిగల వాక్కులు శూన్యంలో అద్భుతమైన సృష్టిని మలిచి వాటికి వర్ణములు దిద్దినవి. ఆయన దివ్యవాక్కులతో ఆకాశంలో మహాద్భుతమైన దివ్వెలను, వాటి స్థితిగతులను నిర్దేశించేవాడు ఆయనే. జ్ఞానులమని అతిశయిస్తున్న మానవుని జ్ఞానం ఏపాటిదని ప్రశ్నించే వాడు. రక్షణ ప్రణాళికలో ప్రతిమానవుడు ఉండాలి, ఆ సత్యము గుర్తించలేక ఆధ్యాత్మిక అంధత్వములో ఉంటున్నాము. సృష్టికర్తను మరచినా, ఆయన మనల్ని మరువక మనకొరకు

ఈ భువిలో జన్మించి, నిష్కృతి లేని పాపాలకు శాశ్వతమైన నరకశిక్ష అనుభవించ బద్ధులమై యుండగా మనకు బదులుగా పరిశుద్ధుడు సిలువలో శిక్షను భరించి మరణమంత బలమైన ప్రేమ చవిచూసి మృత్యువుపై విజయమొంది ఆత్మలకు రక్షణ, శాశ్వత జీవము అనుగ్రహించారని బాధలనుండి విముక్తి నిస్తారనే సత్యాన్ని గుర్తింపజేసారు."

మా పాపతలంపులను గూర్చిన పశ్చాత్తాపముతో ప్రభువు సన్నిధి చేరాము.

క్రీస్తు ప్రసన్నత సన్నిధి మమ్ములను తాకింది. మమ్ములను ప్రేమతో క్షమించి మా కన్నీరు తుడిచి, యింతకాలము దూరమైన సంబంధాన్ని అతి చేరువచేసి శాంతిని ప్రసాదించారు.

మా గతంలో చేదుజ్ఞాపకాలను మరచిపోయేలా ప్రస్తుత జీవితాన్ని మధురంగా మాలో మలచి అతిశయాస్పదమైన నిరీక్షణ నుంచారు. ప్రభువా, నాలో ఊపిరి నీదే నీ ఆత్మ రక్షణ నీవిచ్చిందే నేను పొందిందంతా నీ అపార కృపవల్లనే అని ప్రార్థించుట నేర్చుకున్నాము.

ఎన్నో విలువైన సందేశాలు అందించిన సుబ్బారావు గారు మమ్ములను బాప్తీస్మ అనుభవానికి నడిపించలేదు. అది కావాలి. అనే సత్యం బైబిలు గ్రంథంలో నమ్మి బాప్తీస్మం పొందువారు రక్షింపబడతారనియు, ఫిలిప్పు గాజా దారిలో ఆఫ్రికా దేశస్తునికి వ్యక్తికి బాప్తీస్మమియ్యుట అర్థం కాని పరిస్థితి ఎదురైంది. మేము మా విగ్రహాలన్నీ తీసివేసాము ప్రార్థించుట నేర్చుకున్నాము. మాకు సమీపంలో క్రీస్తు విశ్వాసులను వెదకి పట్టుకొని క్రీస్తు గూర్చి మరింతగా తెలిసికొన్నాము. పరమాశ్చర్యము మాకందరికీ పూర్తి శాంతి, సంతోషము సమాధానము స్వస్థత పాపక్షమాపణతో పాటుగా పొందుకున్నాము. దేవుని నామానికి స్తోత్రాలు. యోబు ద్యానాలు మమ్ములను ఆదరించాయి. యోబు 23:10, నేను నడుచుమార్గము ఆయనకు తెలియును. ఆయన నన్ను శోధించిన తర్వాత నేను సువర్ణమువలె కనబడుదును. యుద్ధ భూమిలో తుపాకు శబ్దాలు లేకుండా విజయాన్ని చూడలేము. గులాబీ పుష్పము నలుపబడకుండా అత్తరు రాదు. మన కష్టాల ద్వారానే ఆయన ప్రేమను అర్థం చేసుకోగలము. క్రీస్తు సిలువలో ముగించుట ద్వారా మానవాళికి జీవపు వాసన కల్గింది.

ఎఫెసి 5:2 క్రీస్తు మిమ్మును ప్రేమించి పరిమళ వాసనగా నుండుటకు తన్నుతాను అర్పించుకున్నారన్న సత్యాన్ని సంపూర్ణంగా గ్రహించాము. నా భర్తగారు కూడా యేసుక్రీస్తు దేవుని కుమారుడనియు, తన పాపాన్ని, తిరుగుబాటును ఈర్ష్యను కోపాన్ని, అబద్దాల్ని మోసాన్ని తనపై వేసికొని తను పొందాల్సిన శిక్షభరించాడని గ్రహించి నన్ను క్షమించమని పశ్చాత్తాపపడగా క్రీస్తు తననామంలో ఆయన బలం ద్వారా రక్షింపబడి క్రీస్తులో క్రైస్తవుడిగా

కొంతకాలం జీవించారు. గొప్పవరాల నిచ్చి దేవుడు ఘనపర్చారు. స్వస్థతావరం వాక్య పరిచర్యలో సఫలతనిచ్చి వాడుకున్నాడు.

అప్పటికి మాకు బాప్తీస్మఅనుభవం లేదు. ఎందరో హింవులుగా నున్న బంధువులు, స్నేహితులు, జతపనివారు క్రీస్తును నమ్మారు. కేవలం మా జీవితంలో కష్టాలు బాధలతో ఎలా రక్షించాలో చూచి నమ్మిన వారిని మా చార్జీలు పెట్టుకొని ప్రతి వారం సుబ్బారావుగారి ప్రార్థనలకు కలిసి వెళ్ళి అక్కడ దేవుని గూర్చి మరెన్నో సత్యాలు తెలిసికొని బలపడ్డాము. ఆ తర్వాత నా భర్తగారే కొన్ని సంఘాలు స్థాపించారు. గతంలో క్రైస్తవ అనుభవంలో క్రైస్తవ ఆచారంలో పెండ్లికి ఒప్పుకోలేని అల్లుడితో మా అమ్మాయి పెండ్లి హిందూ పద్దతిలో అతి కష్టంతో ఒప్పుకున్నాము. తాత్కాలిక అవసరాలకోసం దేవుని ఎరగనని బొంకిన పేతురుమయ్యాం.

దేవుని ఉగ్రత బలంగా నా భర్తను తాకింది. కేన్సరు వ్యాధిగ్రస్తుడయ్యాడు. ఊపరితిత్తులలో కణితి వల్ల మూడు నెలల్లో మరణిస్తాడన్నారు. కొందరు క్రైస్తవస్నేహితులిచ్చిన ఫోను నంబరు ద్వారా డి.జి.యస్. దినకరన్, యేసు పిలుచుచున్నాడు ప్రార్థనా గోపురానికి సంప్రతించగా "అమ్మా, ప్రభువు అద్భుతాలు చేస్తారు. నీ భర్తను స్వస్థపర్చి దైవసేవకునిగా వాడుకుంటారు. స్వస్థత పొందుతారు. నమ్మి ప్రార్థించండి" అన్నారు.

ఆ మరుసటి వారంలో వైద్య పరీక్షలో పరమాద్భుతం! ఏ వ్యాధిఛాయలు లేవని డాక్టర్లు ఆశ్చర్యపడ్డారు. యీ అనుభవ సాక్ష్యం వల్ల క్రొత్త విశ్వాసులు ప్రభువు చెంతకు వచ్చారు.

యిట్లు శాశ్వతమైన ప్రేమతో ఎన్నడూ విడువను ఎడబాయనని వాగ్ధానమిచ్చిన క్రీస్తు మమ్మును ఒక చెంపదెబ్బ కొట్టి శిక్షించి తన వైపు మరల్చుకున్నారు.

## బాప్తీస్మము సేవ

గతంలో నా భర్తగారికి నాకు మాత్యూస్ గారు వారి సతీమణి పరిచయమయ్యారు. మా విశ్వాసం గూర్చి తెలిసికొని మిమ్ములను ప్రభువునందు గద్దించి, బాప్తీస్మము అవశ్యకత వివరించి 1984 లో నేను నా భర్తగారు కొందరు బిడ్డలతో బాప్తీస్మ అనుభవంతో ప్రభు శక్తిని పొందుకున్నాము. అప్పటినుండి పరిశుద్ధాత్మ నింపుదలను అనుభవిస్తూ అపొస్త 1:8 సాక్షులుగా కనీసం10, 000 మంది ఆత్మల కాపరులుగా ప్రభువే ప్రధాన కాపరిగా నడిపించే ధన్యత నిచ్చారు. హల్లెలూయ.

ప్రభువు ప్రప్రథముగా 1974 సం॥లో వ్యాధుల ద్వారా దగ్గరయ్యి నేటికి 32 వసంతాలు పైగా క్రీస్తు నామాన్ని ధ్యానించి క్రీస్తు నామాన్ని ప్రకటించే ధన్యత పొందిన నేను ధన్యురాలనుగా భావిస్తున్నాను.

**నా అడ్రస్**

శ్రీమతి. టి. దవనమ్మ
డో.నెం. 54-19-34-2, జయప్రకాష్ నగర్. ఆర్ టి టవర్ దగ్గర,
విజయవాడ - 520 008
ఫోన్ : 0866 24396566, సెల్ : 9885248891

గతంలో నా భర్త అనారోగ్య సమయంలో హిజ్కియా విలపించినట్లు గోడవైపు త్రిప్పుకొని కన్నీరు విడువగా నా భర్తకు 20 సుదీర్ఘ సంవత్సరాలు అద్భుతమైన ఆరోగ్యంతో ఆయష్షు పొడిగించారు. ఆ ప్రభుని శిక్షకు లోబడి, వారిని తృణీకరించక, ఆ దేవునికి విధేయులమై మిగిలిన పిల్లలందరినీ ప్రభు విశ్వాసంతో నడిపి ప్రభువు నెరిగిన వారితో పరిశుద్ధ వివాహం జరిపించే కృప నిచ్చిన దేవాది దేవునికి స్తుతి స్తోత్రము యుగయుగాలకు కలుగాలని మా ఆరాధనయై యున్నది.

నేటికి కొన్ని వేలమందిని ప్రభుపాద సన్నిధికి నడిపించే కృపనిచ్చారు. వరంగల్ జిల్లాలో డోర్నకల్లు ప్రాంతాలలో పది ఆలయాలు క్రీస్తుకొరకు నిర్మించి ఆ పది సంఘాలలో విస్తృత సేవనిచ్చారు. మనుష్యులను పట్టుజాలరులుగా మా కుటుంబాన్ని నిలిపారు. 2003 సం॥ అక్టోబరు 18 సం॥లో నా భర్త సాధారణ మరణాన్ని పొంది, ప్రభువుసన్నిధిచేరారు. ఒంటరిగానున్ననూ ఆయా సంఘాలు కుటుంబీకులతో దర్శించి బలపర్చుటతో ప్రభువు హస్తాన్ని చూస్తున్నాను. విజయవాడలో నున్న బిడ్డలవద్ద నివసిస్తున్నాను.

నా సృష్టికర్త ఆత్మల రక్షకుడు మారు మూలనున్న నన్ను శ్రమల కొలిమిలో నుండి పైకిలాగి శుద్ధి చేసి తన సేవలో ఉపయోగించుకుంటున్న నిజదేవుని అందరూ నమ్మాలని క్రీస్తే రక్షకుడని చాటి చెప్పాలని నా విజ్ఞప్తి. త్వరగా రానైయున్న క్రీస్తుకు నా నిండుస్తుతి కృతజ్ఞతా స్తోత్రాలు చెల్లిస్తూ, నాయీ చిన్న సాక్ష్యాన్ని అందిస్తున్నాను.

ఒకరోజు డోర్నకల్ నుండి రైలులో ప్రయాణం చేస్తున్నాను. మా అల్లుడుగారు బైబిలు పుస్తకము చదువుతున్నాడు. నేను మగతగా నిద్రలో ఉన్నాను. గ్రేస్ విజయ టీచర్‌గారు నన్ను లేపి “అమ్మా, మీరు క్రైస్తవులా? మీ ముఖంలో దేవదూత కాంతిఉంది. మీ సాక్ష్యమేమి?” అని అడిగారు. వారు వ్రాసిన మొదటి పుస్తకాన్ని ఆధ్యాత్మిక సత్యాల

కదంబమాల, యీ తరం సాక్షులు నా కందించారు. దయతో మీ సాక్ష్యము అర్జంటుగా ఈ క్రింది అడ్రస్‌కు తెమ్మని ప్రాధేయపడ్డారు.” ఆమె ఇంగ్లీషు పుస్తకంలో సాక్ష్యము ముద్రించినట్లు యిటీవల తెలుగులో వ్రాయాలని ప్రోత్సహించి వ్రాయించినందుకై మీతో యీ సాక్ష్యం పంచుకోగల్గాను. మనమంతా క్రీస్తు సాక్షులమే. నా కొరకు ప్రార్థించండి. ప్రభునందు

**టి. ధవనమ్మ**

# ప్రేమ నమ్మకమైన నా ప్రియ యేసు వందనీయుడు

గోదావరి జిల్లా రాజమండ్రి సమీపాన, రఘుదేవపురమనే గ్రామంలో నా బాల్యం గడిపాను. నా తల్లి దండ్రులు ఆ ప్రాంతంలో పేరున్న వ్యాపారులు. మా అమ్మగారి పేరు సుబ్బలక్ష్మి. మా కుటుంబాలలో ప్రధమంగా క్రీస్తును అంగీకరించిన విశ్వాసి.

“సువార్తను బోధించు వారి పాదములు అతిసుందరములు” దైవ వాక్యానుసారంగా, మరియమ్మగారనే క్రైస్తవ బోధకురాలి సువార్త పరిచర్య ద్వారా, యింటింటికీ అందించిన వాక్యమే వెలుగుగా మా యింటి దీపం వెలిగింది.

మా అమ్మ, మొదటిగా పాఠాలు బోధించి ప్రార్ధనావశ్యకత వివరించేది. చదువు ద్యాసలో ఉంటూ మేమేనాడూ ఆ వాక్యవిలువను పట్టించుకోలేదు. పూజలు పూర్తిగా మానివేసాము. మా అమ్మగారు వాక్యానుసారంగా పాపక్షమాపణ, పశ్చాత్తాప ఫలితంగా క్రీస్తుద్వారా రక్షణానుభవాన్ని పొందుకొని బాప్తీస్మము తీసుకొన్నారు. మాకు తెలియకనే అదొక గొప్ప లాభాలనిస్తుందనే ఆశతో నేను కూడా బాప్తీస్మంకావాలనీ, అమ్మలో ఉండే శాంతి, సంతోషాలు పొందాలనే పేరాశతో అడిగి పొందుకున్నాను.

మేమీ విశ్వాసంలో జీవించడము కేవలము రహస్యంగానే జరిగింది. మా నాన్నగారు వ్యాపార గొడవలతో యింట్లో లేని సమయాల్లో దైవధ్యానమే మా అమ్మగారి ప్రాధాన్యతగా భావించేవారు.

మా అక్క నేను అమ్మ అనుభవాల్ని ఒక పత్రికగా చదివేవారం యిష్టంగా ఉండేది గానీ, అనుసరించలేదు. ఆ తర్వాత నాకు మంచి ఆశయాలు గల భర్తతో వివాహమయింది. మా అమ్మ నాకు ఎన్నో వివేకాన్ని కల్గించే ప్రభోదాలందించింది. “వైవాహిక జీవితంలో విజయానికి మొదటి మెట్టు సరియైన వ్యక్తిని ఎన్నుకొనుటతోపాటు సరియైన భార్యగా మారాలి. 1 పేతురు 3:3-4.

2. మీ హృదయపు అంతరంగ స్వభావము మీకు అలంకారముగా ఉండాలి.
3. భర్త పరివారాన్ని ప్రేమతో ఆదరించాలి.
4. అనుకోనిరీతిగా అందరూ అభిమానంతో చూస్తారనే నమ్మకం లేదు. తిరస్కారాలు, విరోధాలు, కలతలు, దుఃఖాలు ఎదురైతే, ఎవరికన్నీళ్ళు వారే తుడుచుకోవాలి.
5. తల్లి దండ్రుల కన్నా మిన్నగా ప్రేమించే దేవుడు ఒక్కడే, ఆయన యేసుక్రీస్తు. ఆయన ఇమ్మానుయేలు అనగా మనకు తోడుగా ఉంటారు. సరియైన మార్గాన్ని చూపిస్తారు. "సత్యం, జీవం నేనే నన్ను పోలినడుచుకోవాలి. హృదయాన్ని కలవరం వేధిస్తే నన్ను ఆశ్రయించి ధైర్యంతో సాగిపోవాలి" అని చెప్పిన యేసు చేతిలో చేయివేసి కుటుంబాన్ని కాపాడుకొన వలసినదని అమ్మ అప్పగింతలలో చెప్పిన అమూల్య సందేశాలు నమ్మాను.

అనుకోని రీతిగా నా భర్త వ్యాపారాన్ని ఆరంభించారు. బాగా నమ్మిన స్నేహితుల మోసం వల్ల ఆర్థికంగా చాలా చితికిపోయాము.

1. కొన్ని కష్టాలు ఉప్పెనలాగా వచ్చి ఊబిలోకి లాగేస్తాయి.
2. ప్రమాద రూపంలో వచ్చి మానసిక వికలాంగుల్ని చేస్తాయి.
3. భూతంలా వెంటబడి తరుముతుంది.

అదే రీతిగా ఈ సమస్యలు బాధించాయి. అనుకోని అవాంఛనీయ సంఘటనలను జీర్ణించుకోలేని బలహీనమైన మనస్సుతో ఆత్మహత్యా ప్రయత్నం చేశాను. నిద్రమాత్రల ఫలితం తీవ్రం కాకముందే ఆ దేవుడే నన్ను తన ఉద్దేశ్యంలో సాక్షిగా జీవించేందుకై బ్రతికించారు.

1995 సం॥లో విజయవాడ చేరాము. ఎందుకో అమ్మమాటలు, బైబిలు వాక్యాలు జ్ఞాపకంరాసాగాయి. బైబిలులో 127,128 కీర్తనలు ఫలిప్పి 4 అధ్యాయాలలో చివరి అధ్యాయంలో చింత గూర్చిన వివరాలు నన్ను ఆదరించాయి. జగత్పునాది వేయబడకమునుపే ప్రతి జీవిపట్ల ప్రత్యేక ప్రణాళికగల క్రీస్తు మమ్ములను విశ్వాస జీవితంలో స్థిరులుగా నిలుపుటకై మా అమ్మాయి ప్రదీప్తి స్నేహితురాలైన సుధా ద్వారా సహాయం చేసారు.

సుధ తల్లి దండ్రులు శ్రీ రమణ గారు, శ్రీమతి పార్వతి గారు ప్రభువులో విశ్వాసులు. కృపానిధి సంఘ సభ్యులు శ్రీ పంచశిల బంగారపు షాపులో వ్యాపారులు. వారి పరిచయ

ఫలితంగా ఒక గురువారం వారింట్లో వారకూడికలకు హాజరయ్యాను. అప్పటికే నేను స్వయ ఉపాదిపథకంలో బ్యూటీ పార్లర్ పెట్టి నష్టంలోఉన్నాను.

“ఒక వేళ ఈ వ్యాపారంలో నాకు మేలు జరిగితే ఆ క్రీస్తును వెంబడిస్తాను. యిక ఎన్నటికీ దూరంకాను” అని మనస్సులో నిశ్చయతతో ఆ మరుసటి రోజు శుక్రవారం సాయంత్రం జరిగే ఉపవాసకూడికకు వెళ్ళగా ఎందరో హిందూ మతంలో నుండి క్రీస్తును నమ్మిన విశ్వాసులను చూచాను. చాలా ఆశ్చర్యపడ్డాను. నా సమస్య తీరి ఆర్థికంగా గట్టెక్కాను.

క్రీస్తు మృదుమధుర స్వరాన్ని పాస్టరు జాకబ్‌జాను వారి సతీమణి ఆప్యాయత ఆదరణ నన్ను ధైర్యపరిచింది. ఇక పార్వతి గారి కుటుంబంతోపాటు, భారతీ గారు, విజయలక్ష్మి గారు పరిచయమయ్యారు. మేముండే ఇంటికి అతి దగ్గరగా ఉండే వీరి సహచర్యంతో క్రీస్తులో విశ్వాసులుగా నేను మా పాప ప్రదీప్తి స్థిరపడ్డాము. ప్రసంగాల ద్వారా రక్షణ అవశ్యకత గ్రహించాము. దేవుని వాక్యము నెమ్మది నిస్తుంది. తెలివిని పుట్టిస్తుంది. మానవ జీవిత కన్నీళ్ళు, కష్టాలు మనలో అశాంతి, అనారోగ్యం, అసహనాన్ని రూపుమాపి, కనికరాన్ని చూపి, విచక్షణా జ్ఞానాన్ని సమృద్ధిగా ప్రసాదించే శక్తి నిస్తుందని గ్రహించాను. యితర విశ్వాసుల సాక్షాలు దయతో ధైర్యపరిచి, నిత్యం నడిపించే దేవుని కాపుదలతో సైతాను క్రియలు తొలగించి దేవునికిష్టంగా జీవించే విధానాన్ని బోధపర్చాయి.

నేను మా పాప క్షమాపణ ద్వారా రక్షణానుభవాన్ని పొందుకున్నాము. బాప్తీస్మ అనుభవాల్ని స్వీకరించాము. విశ్వాస ఎదుగుదలకు కావలసిన పద్ధతులతో సాగిపోతున్నాము. (అపో. 1:8 ఆధారంగా) జీవితపు పెను తుఫానులలో, అగ్ని జ్వాలల నుండి మనలను భద్రపరచడు గానీ, వాటిలోగుండా మనతో నడుస్తాడు.

“నీవు చేయగల్గిన దానినే నీవున్న చోట, నీకున్న సామర్ధ్యముతో చేయాలి” అనే సత్యాన్ని నమ్మాను. బిడ్డలను విశ్వాసులుగా నడిపిస్తున్నాను. చిన్న పాప ప్రదీప్తి వివాహం మరొక విశ్వాసితో జరిపించాము. నేడు ఆస్ట్రేలియాలో కంప్యూటరు ఉధ్యాగాల్లో స్థిరపడ్డారు. 1 పేతురు 5:1 ఆధారంగా వ్యక్తిగతానుభవాన్ని భద్రపరచుకుంటున్నాను. యేసు రక్తంలో, ఆయన నామంలో విజేతలుగా ఈ తరం సాక్షులముగా సాగి పోవుట మన కర్తవ్యం. సంఘ పాస్టరుగారి ఆధ్వర్యాన్ని గొప్ప విశ్వాసుల సహవాసంలో ఒకరైన గ్రేస్‌విజయ టీచరు గారి ప్రోత్సాహంతో ఒక సాక్షిగా యీ సాక్ష్యాన్ని అందించే ధన్యత నిచ్చిన నా ప్రియ నమ్మకమైన క్రీస్తుకే మహిమ ఆమెన్. నా భర్తగారి రక్షణకై ప్రార్థించ మనవి.

**శ్రీమతి. మీనా**

# ఆగ్రహాన్ని అదుపులో ఉంచుట సాధ్యమా?

ఆనీ తన యవ్వనస్తుడైన కుమారులైన డేనీతో వాళ్ళ అమ్మగారింటికి ప్రయాణమయ్యింది. కారు ప్రయాణం కాస్త విసుగ్గా ఉంది. ఉన్నట్టుండి కాలిన వాసన వచ్చేసరికి కాస్త ఖంగారుపడింది. కాస్త తీవ్రంగా వాసనలు ఘాటుగా ఉండేసరికి "అయ్యా! యిదేమిటి? ఏం జరిగినట్లు" అంటూ ఆనీ అరిచింది. కారు క్రింది భాగం ఎఱ్ఱగా కన్పించింది. వెంటనే ఆనీ, కారు మోటరు ఆపింది. లైటు ఆర్పేసింది. కఠిక చీకటిగా ఉంది. కనుచూపుమేర పట్టణపు ఛాయలేమీ లేవు.

ఆనీకి పట్టలేని ఆవేశం, కోపం ఆవరించాయి. యిక ఆ కోపం తన భర్త స్టీవెన్ పైకి సోకింది. స్టీవెన్ హాయిగా ఒక్కడే ఆనందంగా వేటకై బయలుదేరివెళ్ళాడు. ఆనీ లోలోపల విసుక్కుంది.

"అత్యవసర సమయాల్లో వేటకోసం వెళ్ళాడు. ఎప్పుడూ యిటే" అంటూ సణుక్కోవడం మొదలుపెట్టింది.

"సరే అబ్బాయిలూ, యిదేదో దేవుని చిత్తంలోనే మనకీ ప్రమాధం, సాహస యాత్రగా దేవుడే నిర్ణయించి ఉంటాడు.

కలిసి ప్రార్థిద్దామా "అని ఆనీ ప్రార్థించి ఆమెన్ అని పలికి కళ్ళు తెరిసే సరికి వారందరి కళ్ళముందు మరొక కారు ఆగి ఉంది. ఆకారు నడిపించే వ్యక్తి, ఆనీ నివసించే ప్రాంతవాసి. అతని కుమారుడు జిమ్ ఆనీకి బాగా తెలుసు. ఆప్యాయంగా పలుకరించి ఆనీని, పిల్లలను క్షేమంగా యిల్లు చేర్చాడు. కృతజ్ఞత తెల్పి, యింటి తలుపు తీసి లోనికి వచ్చారు.

ఆనీ లైటు స్విచ్ వేసింది. కాంతి లేదు కరెంటు ఆగిపోయింది. ప్రక్కింటిలో లైటు కాంతి వంతగా కన్పించాయి.

సన్నటి చలి వీళ్ళంతా ప్రాకింది. ఎవరైనా యింట్లో ఉన్నారా? ఎవరైనా కరెంటు లైను ఆపారా? ఫోలీసులను పిలవాలని ఫోను చేరింది.

అంతలో వాళ్ళబ్బాయి" అమ్మా, యిలా చూడు, చిన్న కాగితంలో ఏదో వ్రాసి తలుపుకు తగిలించారు. త్వరగా" అన్నాడు. ఫోను సన్నని కాంతిలో ఆ కాగితంలో వివరాన్ని చదివింది ఆనీ. "డబ్బు కట్టడం ఆలస్యమైనందున కరెంటు ఆపాము." కరెంటు ఆఫీసు బృందము.

“ఏమిటీ, మీ నాన్న యింత పని చేస్తాడని తలంచలేదు. కరెంటు బిల్లు కట్టకుండా ఏం చేసినట్లు? తలతిక్క పనులే చేస్తాడు. సరదాగా వేటకు వెళ్ళే సమయమా? నన్ను ఒంటిరిగా నా డొక్కుకారుకి వదిలేసి కరెంటు లేని పరిస్థితులలో ఒంరిగా నన్ను వదిలి, పిచ్చి సరదాలుకావలసి వచ్చాయా ఈయన గారికి” అంటూ పిచ్చిగా అరుస్తూ కోపంతో రంకెలు వేయసాగింది.

ఎప్పుడూ చూడని దృశ్యాన్ని చూస్తూ పిల్లలిద్దరూ చాలా ఖంగారుతో “అమ్మా, యిక ఆపు. ఏమీ పెద్ద ప్రమాదమేమీ కాదు. మనము సమర్థించుకోగలము” అని సముదాయించారు. ఆనీ తన భర్తనెప్పుడూ అతను లేని సమయంలో పిల్లలముందు తన కోపాన్ని ప్రదర్శించి ఎరుగదు.

“తెలివితక్కువ జంతువులెప్పుడూ బిల్లు కట్టిన పాపాన పోరు.” మౌనంగా ఉన్నారు. అందరూ “ఇక నిద్రపోదాము. రేపు చూచుకుందాము. అన్నారు. ఆనీ ఇంకా కోపంతో పళ్ళు నూరుతూనె ఉంది. ఎలాగో చీకట్లో తడుముకుంటూ పడకలు చేరారు.

తెల్లవారి కూడా ఆనీ కోపంగానె ఉంది. నిజంగా ఆలోచిస్తే కారు చెడిపోవడానికి తన భర్త కారణం ఏ మాత్రంకాదు. కావాలని కరెంట్ బిల్లు కట్టడంలో జాప్యం చేయలేదు. ప్రతి చిన్న విషయాన్ని గోరంతలు కొండతలు చేసింది ఆనీయే.

అంతలో భర్త యిల్లు చేరాడు. కోపంగా ఎదుర్కోవడం యిష్టం లేక మరొక గదిలోకి మారింది. తన బిడ్డలు వివరంగా పరిస్థితులన్ని తండ్రితో చెప్పారని ఆశించింది.

మౌనంగా జరిగిన విషయాలన్ని విన్న భర్త వెంటనే కరెంటు ఆఫీసుకెళ్ళి బిల్లు కట్టి తన ఉద్యోగ ధర్మం చూపుక్యాంపుకు వెళ్ళిపోయాడు.

ఆనీ మౌనంగా ఒంటరిగ ఆలోచించసాగింది. కోపాన్ని గూర్చిన బైబిలు వాక్యాలన్నీ పర్వాలేదుగానీ అది పాపంగా పరిణామం కారాదు. కోపం, పాపంకారాదనే బాధ సన్నగా గుండెల్లో బాధించసాగింది. కోపం వచ్చినప్పుడు ఎలా స్పందించాలీ అని ఆలోచించసాగింది. కోపము వచ్చిన సందర్భాల్లో దాన్ని అనాత్మకంగా నిర్ణయాలు తీసికోవడానికి ప్రయత్నించాలని ఆనీకి ఆలస్యంగా గ్రహింపు కల్గింది. చాల సందర్భాల్లో అతి స్వల్పమైన విషయాలే విషమించి పెద్ద గొడవలు రేగే ప్రమాదము సంభవిస్తుంది. మతిమరుపు ఉన్న భార్య లేదా భర్త ద్వారా బాధ్యత లేని డ్రైవర్లు పొరబాట్ల ద్వారా సహనము లేని సహ ఉద్యోగుల ద్వారా, తిక్క పనులు చేస్తూ విసిగించే బిడ్డల ద్వారా అకారణంగా అలుగుతూ విమర్శించి, ఎక్కువ సహాయాన్ని ఆశించే కొందరు రాబందుల్లాంటి బందువులవల్ల ఎన్నో సందర్భాల్లో చిరాకు, కోపానికి గురవుతాము. ఆనీ స్వతహాగా

చాలా నమ్రత గల గృహిణి. ఏ నాడూ యింతటికోపాన్ని ప్రదర్శించి ఎరుగదు. తన ప్రవృత్తికి వ్యతిరేకంగా ప్రవర్తించినందుకు పరితపించసాగింది. ఎంతగా తన కోపం తనను మానసికంగా దిగజార్చిందో గ్రహించి పశ్చాత్తాపంతో కృంగిపోయింది.

ఒకసారిలా ప్రవర్తించిందంటే తప్పక మరొక సారి తిరిగి ఆ సందర్భం రావచ్చు. బైబిలు తెరచి క్యాలన్నీ చదవసాగింది, ధ్యానించింది.

1. ఎఫెసి 4:31–32 సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి.

2. యాకోబు 1:19–20 నా ప్రియ సహోదరులారా, మీరీసంగతి ఎరుగుదరు గనుక ప్రతి మనుష్యుడు వినుటకు వేగిరపడువాడును, మాటలాడుటకు  దానించువాడును, కోపించుటకు నిదానించువాడునై యుండవలెను. ఎందుకనగా నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు.

3. మత్తయి 5:39 నేను మీతో చెప్పునదేమనగా దుషటని ఎదరింపక, నినిన్ను కుడిచెంపమీద కొట్టువాని వైపునకు ఎడమచెంపకూడ త్రిప్పుము.

4. రోమా 12:18 శక్యమైతే మీ చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి.

5. కొలస్సి 3:8 ఇప్పుడైతే మీరు, కోపము, ఆగ్రహము, దుష్టత్వము, దూషణ, మీనోట బూతులు అను వీటినన్నిటిని విసర్జించుడి.

6. సామెతలు కోపాన్ని తగిన మోతాదులో ప్రయోగించడం అభ్యాసం కావాలి.

ఒకసారి చర్చి ఆవరణంలో కొంతమంది టీ త్రాగుతు మాటల్లో పడ్డారు. ఒకామె మరొక స్త్రీతో కోపంగా "నీ బ్రతుకంతా తెలుసు. నీ వెంత అవినీతితో బ్రతుకుతావో లంచాలు తీసుకొని యింత గొప్పగా ఫోజులు కొట్టడం నాకేకాదు అందరికీ తెలుపు నోరు మూసికో" అంటూ అసభ్యంగా మాట్లాడసాగింది. రెండవస్త్రీ తలుపు గట్టిగా త్రోసింది.

ఆరోజే క్రొత్తగా ఆ చర్చి ఆరాధనలో పాల్గొన్న వ్యక్తికి వీరి సంభాషణ వినిన వెంటనే చాలా ఖంగారు పడింది. క్రైస్తవ విశ్వాసుల ఆరాధన ప్రభావం యిదేనా అని బాధపడి మరలా ఆ చర్చికి రావడానికి వెనుకాడింది. చాలాసార్లు క్రైస్తవులమైన మన బలహీనతలు.

చెడు సాక్ష్యాలు మన స్వకీయులకు, క్రొత్త విశ్వాసులకు, అన్యులకు క్రీస్తును వెంబడించడానికి అభ్యంతరంగా వుండున్నాయనే గ్రహింపు లేనివారిగా ఉంటున్నామేమో తప్పక ఆలోచించి, సరిచేసికోదగ్గ సమయమే. స్వపరీక్ష చేసికొని సరిచేసికొందామా? ఆనీ ముచ్చటగా మూడు ప్రశ్నలను మననం చేసికొని కోపాన్ని అధిగమించే ప్రయత్నం చేసింది.

1. నా కోపము, నా పరిస్థితులకు తగ్గట్టుగా ఉంటుందా?

సరియైన ఆధారమైనదా? పంతంగా ఉందా? కారణ సహితమైనదైతే, అది తప్పక నా ఆధీనములోనే ఉండాలి. అది ఎదుటివారికి సూటిగా అర్ధమయ్యే రీతిగా వివరంగా చెప్పగిలిగి, సర్ధుబాటు చేసికొనే రీతిగానే సాగాలి.

2. తాత్కాలికంగా కల్గిన ప్రవేశం, కోపము వ్యక్తీకరించడం వల్ల దీర్ఘకాల బాధలు సంభవించే ప్రమాధం దాగివుందా? ఆలోచించాలి.

“యిదంతా నీ వల్లే జరిగింది. నీదే తప్పు” అంటూ ప్రతి సందర్భంలో తీవ్రంగా కోపంతో ఎదుటి వారిని నొప్పిస్తూ సగిపోతే విడాకులకు దారితీసే ప్రమాదాలెన్నో ఉంటాయి. నీ వాళ్ళలలా చేశారు, నా వాళ్ళది తప్పులేదు అని వాదించే తరుణాలు కూడా ప్రమాధమే. నా డబ్బు, నీడబ్బు అంటూ డబ్బుతో వచ్చే చిక్కులు కోపాలు కోపాన్ని అదుపులో ఉంచుకోవడము చాలా అవసరము.

3. నా కోపంవల్ల అనవసరంగా సందర్భంలేని వ్యక్తులు లీనమయ్యేరీతిగా వ్యవహరిస్తున్నానా? ఆనీ బిడ్డలిద్దరికీ సమస్యలతో సంబంధం లేక పోయినా ఆనీ కోపోద్రేకాల ప్రభావంవల్ల మానసికంగా దుఃఖానికి గురైయ్యారు. అట్లే మన కోపకారణాలు అమాయకులు బాధకు గురయ్యే ప్రమాదముందని గ్రహించాలి. ఆనీ తన భర్తమద్య సంధి కుదిర్చే ప్రయత్నంలో బిడ్డలు అసహాయులయ్యారు.

అనుకోని రీతిగా కోపంవల్ల చుట్టుప్రక్కలవారు అమాయకంగా అసహానానికి గురయ్యే అవకాశముంది. కొన్నిసార్లు మనకోపాన్ని చూపించి, సమర్ధించే వారి కోసం తాపత్రయపడడం చాల దయనీయమైన స్థితి.

చిన్నపిల్లల గొడవల్లో పెద్దలు తల దూర్చి కోపతాపాలు ప్రదర్శించి, సంవత్సరతరబడి విరోధులుగా నున్న కుటుంబ సమస్యలు సాధారణంగా కోకొల్లలు. కోపము వ్యక్తిగతమైనది. అన్యాయమును సహించానన్న భావమే ఆవేశానికి గురి చేస్తుంది. ఫిలిప్పి 2:3 గమనిస్తే ఒకరికంటె మరి యొకరిని యోగ్యులుగా ఎంచుకోవడంతో అవశ్యకత ఉంది.

మత్తయి 16:24 అప్పుడు యేసు తన శిష్యులను చూచి – ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల, తన్నుతాను  ఉపేక్షించుకొని, తన సిలువనెత్తి కొని నన్ను వెంబడింపవలెను.

నిజానికయితే ఆనీ భర్త మరెన్నడూ బిల్లుకట్టడానికి అశ్రద్ధ చూపలేదు. ఆనీ కోపం కాస్త తగ్గాక చాలా దీనంగా క్షమాపణ కోరాడు కూడా. కాస్త పరిస్థితి మామూలై సర్ధాగా గడిపారు. మరొక సారి కోపం పెరిగే సంఘటన ఆనీ పట్ల జరిగింది. ఆనీ మహిళా సమావేశంలో ప్రసంగం పూర్తిచేసి యింటికి వచ్చి కారు పార్కుచేసే స్థలంలో చూస్తే, తన భర్త వేటవస్తువులన్నీ అడ్డంగా చిందరవందరగా పడిఉన్నాయి.

ఆనీ కారు ఆ వస్తువుల మీదుగానైనా పోనివ్వాలి లేదా తిన్నగా యింట్లోకి వెళ్ళి భర్తపై కోపమంతా కనబరచాలి. వెంటనే ఆనీ తీసికున్న నిర్ణయం మూడు ప్రశ్నలు మననం చేసికుంది. కోపం ప్రదర్శించడం అవసరమా? అసలు కారణమేమిటి? యీ కోపం మరొక బాధకు గురి చేస్తుందా? తాత్కాలిక మార్పు కొరకు శాంతిని దూరం చేసికోవడం అవసరమా?

మరో సారి యింకో ప్రదర్శనలో తన బిడ్డలు అసహాయులై అశాంతికి గురి కావాలా? తల్లిపట్ల ప్రేమ గౌరవం తగ్గే అవకాశాలు పోగొట్టుకోదలచలేదు. వెంటనే కారును కాస్త ప్రక్కగా పెట్టి యింటిలోకి ప్రవేశించి కాస్త గట్టిగ ఊపిరి పీల్చుకొని నవ్వు ముఖాన పులుముకొని అందరినీ పలుకరించింది. అంతేకాదు అడ్డంగా ఉన్న నీ చెత్త వస్తువులన్నీ తీయడానికి  నన్ను కూడా సాయపడమంటావా?" అని ఆప్యాయంగా సర్ధాగా అడిగింది.

"ఏమీ అనుకోకు ఆనీ. నీవు త్వరగా వస్తావనుకోలేదు. లేకపోతే ఎప్పుడో సర్ధుకొనే వాడినే" అని జవాబిచ్చాడు. అంతా ప్రశాంత వాతావరణంలో ఆహ్లాదంగా గడిపారు. ఒక్కొక్క సంఘటనలో చేదు నిజాలు కనువిప్పు కల్గించి సహృదయతతో సుమాత్రిక చూపించే తరుణాలు కల్గిస్తాయి. ఏది ఏమైన క్రైస్తవ విశ్వాసిగా కోపాన్ని ఆధీనంలో ఉంచుకోవడం సాద్యమే. ఒక డాక్టరుగారు అమెరికాలో ఒక ఆస్పత్రిలో పనిచేసేఆరు. విపరీతంగా కోపం వల్ల తన తోటిడాక్టర్లు, రోగులు చాలా యిబ్బందికి బాధకు తరుచుగా గురై అధికారులవరకు వచ్చాక ఉద్యోగం తీసివేసారు.

యింట్లో భార్యా, పిల్లలు అదే బాధతో చేసేదిలేక ఓర్చుకోవడం జరిగేది. ఒక్కసారిగా ఉద్యోగం లేకపోయేసరికి స్వపరీక్షకు గురై, తనొక స్వార్ధపరుడైన ఉగ్రతగల పాపినని గుర్తించాడు. అందువల్ల తనకీ దుస్థితి కల్గిందని, తన తోటివారికి, కుటుంబానికి తీరని వ్యధ కల్గిచానని గ్రహించాడు.  అనే ఆయుధాన్ని సహాయం కోరాడు. అవసరానికి ప్రేమ ఓర్పుగల తన భార్య సహకారంతో సంఘంలో పాస్తరుగారి ముఖాముఖి సంభాషణ

ఫలితంగా తన బలహీనతలను అదుపులోనికి తెచ్చుకోగల్గాడు. తనవలె కోపిష్టులతో సంభాషిస్త, యీవైఖరి నుండి ఎలా విముక్తి పొందగలడో కాస్త మెళుకువలన్నీ తెలిసికోగల్గాడు. జీవిత మంతాపోరాడే యుద్ధమే మీ కోపం అని గ్రహించాడు.

కోపాజ్వాలలను సమసిపోజేయు MAD

జీవితగమనంలో కుటుంవ్యవస్థ ప్రాముఖ్యమైంది. సంఘజీవంలో, ఉద్యోగ ప్రాంతంలో సంతోషాన్ని హరిస్తూ, కోపం స్నేహతుడిగా కాపాడు కోవండ కాక తన కోపమే తన శత్రువు అని భావించి దాన్ని అధిగమించే ప్రయత్నమే MAD

1. Magnifi calion ఘనపర్చుట

2. Accont abils దేవుని ఘనపరచుట దేవునికి లెక్క అప్పజెప్పుట.

3. Decision ప్రత్యేక తార్మాణం చేసికొనుట

1. **ఘనపర్చుట**:- దేవునిని ఘనపర్చాలంటే ప్రార్ధన విజ్ఞాపన అవసరము, దేవుని సహాయంతో కోపాన్ని అదుపులోకి తెచ్చుకొని దయ కోరుకోవాలి.

2. **లెక్కచూచుకోవాలి** :- నేను నా కోపానికి దాని పర్యవసానానికి బాద్యుడను అనేగ్రహింపులో ఉండి బాద్యత కల్గి సక్రమ మార్గంలో కోపం సమసిపోవు ప్రయత్నంచేయాలి.

3. **కోపాన్ని నిర్ణయించుట** :- కోపం పోవాలంటే ఏ నిర్ణయం తీసికోవాలో స్వల్పవ్యవధిలో నిర్ణయించుకోవాలి. వినయముకావాలి. తప్పు ఒప్పుకొని క్షమాపణ అడిగే తీరు తెలియాలి. నీవు ఎదుర్కొనే ప్రతి వ్యక్తితో ప్రతి పరిస్థితుల్లో సౌమ్యంగా నీదార్యంతో మర్యాదతో మెలగడం ప్రతి క్రైస్తవుని విధి.

ప్రార్ధన

యేసూ నా కిచ్చన విలువైన జీవితానికై నీకు స్తుతి స్తోత్రాలు వందనాలు. ఓ ప్రభువా, నీ జీవితంలోకి రండి. నీవు జీవించే ప్రేమతో, నన్నుతాకండి. సహృదయంతో, దయతో, నన్ను తాకండి. సహృదయంతో, దయతో, కృపతో నేను యితరుల పట్ల మెలిగే తీరు నేర్పండి. యీ నా కరుకు జీవితం, దయలేని ప్రపంచంలో మొద్దుబారి పోనీయక నీ కరుణగల చూపులతో శత్రువులను ప్రేమించి క్షమించే నీ విశాల హృదయంతో నా హృదయాన్ని స్పందించండి. నాలో కోపమనే శత్రువును జయించు శక్తిని ప్రసాదించండి. నావల్ల గాయపడిన వారిపట్ల అహాన్ని వదలి క్షమాపణ కోరు తగ్గింపు వైఖరి ప్రసాదించంఇ. యీ మనవులన్నీ, యేసునామమున ఆమెన్.

# అద్భుతాలు చేసే ప్రభువు

నా జీవితంలో ప్రభువు చేసిన అద్భుత కార్యాలను మీతో పంచుకొనటానికి నన్ను ప్రోత్సహించిన సహోదరి గ్రేస్ విజయగారికి నా కృతజ్ఞతలు!

నా పేరు నాగమణి. కాపు కుటుంబంలో పుట్టాను. చిన్నతనంనుండి నేను, నా కుటుంబ సభ్యులు అందరమూ పూజలు, వ్రతాలు చేసేవాళ్ళము.

మా అమ్మ నాగమ్మ గారు ప్రభువును తెలుసు కున్నారు. ఆమె చర్చికి వెళ్ళి ప్రార్థనలలో పాల్గొనేవారు. అప్పట్లో నాకు ప్రభువు అంటే ఎవరో తెలియదు.

1968వ సంవత్సరంలో నా 17వ ఏట యస్వి శేషగిరిరావు గారితో వివాహం జరిగింది. నేను వారి కుటుంబానికి పెద్ద కోడలిని. అత్తగారింటిలో పూజలు, వ్రతాలు, ఆచార సాంప్రదాయాలు ఉండేవి.

నాకు ముగ్గురు కుమారులు. నాగశంకర్, రమణమూర్తి, వెంకట రాజశేఖర్. ఒకసారి మూడవఅబ్బాయి రాజశేఖర్‌కు సైకిల్ పడి చేయి విరిగింది. ఎక్స్‌రే తీసి పిండికట్టు వేశారు, బద్దకట్టు కూడా వేశారు. ఎన్నిరకాల కట్లు వేసినా అది అతకలేదు. చేయి వంకరగా వుండిపోయింది. మా అబ్బాయి రాజశేఖర్ స్కూల్‌లో ఒక స్నేహితుని ద్వారా క్రీస్తుయేసు మహిమలు విన్నాడు. ప్రభువును నమ్ముకొంటే చేయి బాగుచేస్తాడనే విశ్వాసం మా అబ్బాయికి కలిగింది. నన్ను చర్చికి వెళ్ళి ప్రార్థించమని కోరాడు. అప్పుడు నేను మొదటిసారిగా మా అమ్మతో చర్చికి వెళ్ళి, నా బిడ్డ కొరకు ప్రార్థించి, పాస్టర్‌గారు ఇచ్చిన ప్రార్థనా తైలంను మా కోసం సిలువలో ప్రభువు కార్చిన రక్తంగా భావించి, ప్రార్థనతో నేను నా బిడ్డ చేతికి రాసినపుడు ఆ దేవాది దేవుడు నా బిడ్డను ముట్టి, విరిగిన చేతిని అద్భుతంగా, పూర్తిగా బాగుచేశారు. ఇది నిజంగా మా జీవితంలో మరపురాని సంఘటన. యేసుక్రీస్తు నిజమైన సజీవ రక్షకునిగా నాబిడ్డను, మాకుటుంబాన్ని ఆశీర్వదించారు. అయితే ఆయన అద్భుతమైన కృపలు పొందుకున్న నేను, నా కుటుంబం ఆయన చేసిన మేలులు మరచిపోయాము. అయితే దేవుడు మమ్మల్ని వదలలేదు. నాకు శరీరంలో అస్వస్థత ఏర్పడింది. మతిస్థిమితం లేక మూడు సంవత్సరములు తీవ్ర అనారోగ్యంతో ఉన్నాను.

దేవుడు మా కుటుంబాన్ని ఆశీర్వదించి 1984లో “అరుణోదయ” అనే పేరుతో ఒక ప్రింటింగ్ ప్రెస్‌ను అనుగ్రహించారు. నా భర్త, నా పిల్లలు ఆ ప్రెస్‌లో పని చేస్తుండేవారు. “స్పందన” మాసపత్రిక ముద్రణ కొరకు దైవజనులు ఆరార్కే మూర్తిగారు మా ప్రెస్‌కు వచ్చారు. ప్రెస్ అభివృద్ధి కొరకు, నా ఆరోగ్యం కొరకు ప్రార్థించారు. బ్రదర్ దేవసహాయంగారు, పాస్టర్ పి. నరసింహా రావుగారు వస్తుండేవారు. దైవజనులు నా మంచం చుట్టూ నిలబడి ప్రార్థిస్తూ ఉండగా దేవుని యొక్క వెలుగు నాపై ప్రసరించి నాకు

సంపూర్ణ స్వస్థత చేకూరింది. దేవునికి స్తోత్రం! నేను వెంటనే లేచి కూర్చొని దేవుని స్తుతించాను. అప్పటి నుండి యేసు నిజ దేవుడని,మనలో ఉన్న అనారోగ్యాలను, మానసిక అశాంతుల నుండి స్వస్థపరు స్తాడని, రక్షిస్తాడని నేను తెలుసుకున్నాను.

నా భర్త శేషగిరిరావుగారు రాజ కీయాలలో చురుకుగా పాల్గొంటూ, అనేక చెడు అలవాట్లకు లోనై నిత్యం తాగుతూ ఉండేవారు. నేను నా భర్తను రక్షించమని ఆ దేవదేవుడిని వేడుకొని, నాభర్త కోసం మూడు సంవత్సరాలు ఉపవాసం వుండి కన్నీటితో ప్రార్థించాను. దేవుడు నా ప్రార్థనలకు జవాబుగా నా భర్తను ఆ పాప బంధకాల నుండి తప్పించి తనకు సాక్షిగా నిలుపు కున్నారు. దేవునికి స్తోత్రం ! మా దంపతులం మధురానగర్‌లోని పాస్టర్ నరసింహారావుగారి ఆధ్వర్యంలో వున్న నిత్యసువార్త ప్రార్థన సహవాసంలో సభ్యులుగా వుంటూ, ఆచార్య ఆరార్కే మూర్తి గారితో 1992లో నీటి బాప్తిస్మం ద్వారా రక్షణ పొందాము. క్రమముగా ప్రభువు కృపను పొందుకుంటూ ఆయనకు మేము సజీవ సాక్షులుగా నిలిచియున్నాము.

మా ముగ్గురు కుమారుల కుటుంబాల రక్షణ కోసం పాఠకులు ప్రార్దించా లని మనవి. నా ముగ్గురు కుమారులకు వివాహాలు అయిపోయాయి. మూడవ అబ్బాయికి చర్చిలోనే వివాహం చేశాము. రెండవ అబ్బాయికి పెండ్లయి మూడు సంవత్సరములు గడిచినా పిల్లలు కలుగలేదు. అనేక మందులు వాడాము. రెండుసార్లు ఆపరేషన్ జరిగింది. డాక్టర్లు ఇక పిల్లలు పుట్టరని నిర్ధారించారు. మేము దేవుని యందు సంపూర్ణ విశ్వాసముతో రెండవ అబ్బాయికి సంతానం కోసం కన్నీటితో ప్రార్థించాము. అడిగిన వారికి లేదనకుండా దయచేసే దేవుడు మా ప్రార్థనలు విన్నారు. అద్భుతంగా రెండవ అబ్బాయికి పాప, బాబు జన్మించారు. పెద్దబ్బాయికి ఇద్దరు అబ్బాయిలు, మూడవ అబ్బాయికి పాప, బాబు.

దేవుడు తనను నమ్మిన బిడ్డలను విడువను, ఎడబాయను, సదాకాలమూ మీకు తోడుగా, అండగా వుంటానని చేసిన వాగ్ధానము ప్రకారంగా చిన్నగా ఉన్న మా ప్రింటింగ్ ప్రెస్‌ను ప్రభువు ఎంతగానో దీవించారు. సుమారు 200 కుంటుంబాలు అరుణోయ సంస్థలలో పనిచేస్తున్నారు. విజయవాడలో రెండు ప్రెస్‌లు, అలాగే రేణిగుంటలో మరో ప్రెస్ నడిపించటం ప్రభువు మాయెడల చూపిన కృప. మా కుటుంబాన్ని, పిల్లలను నిరంతరం కాపాడుతున్న ఆ దేవాది దేవునికి స్తోత్రములు అర్పిస్తూ వున్నాము.

ప్రభువుకు సాక్షులుగా జీవించుచూ ప్రభువు రాకడ కొరకు నిరీక్షించుచున్నాము.

దేవునికే మహిమ, ఘనత, ప్రభావ ములు కలుగునుగాక. ఆమెన్!

# నమ్మలేని నిజము

ఆది 1978వ సంవత్సరం నవంబరు నెల 7వ తారీఖు రాత్రి 8:30 ని॥ కావస్తోంది. విజయవాడ నుండి కాకినాడ వద్దగల రామచంద్రాపురం వెళ్లడానికి ఎ.పి.కె. 9191 లారీని స్టార్టు చేశాడు. డ్రైవరు శ్రీ తుమ్మల గంగాధరరావు.

లారీ వేగంగా వెళుతోంది. అంతకంటే వేగంగా ఆయన ఆలోచనలు పరుగులు తీస్తున్నాయి. కారణం ఈ లోకానుసారమైన రాజకీయ గుంపులతో చేతులు కలపటం. ఒక గుంపుకు, ఒక గుంపుకు పొసగని కార్యకలాపాలలో నిమగ్నమై దుష్టసాతాను వలలో చిక్కుకొని కోర్టుల చుట్టు ప్రదక్షిణలు చేయటం రోజువారి దినచర్య అయింది. వంగవీటి రాధా, రంగా, దేవినేని నెహ్రూ వర్గీయులతో ముమ్మరంగా తిరిగిన దినాలు.

"ఏమిటో తన పరిస్థితి! ఎంత వద్దనుకొంటున్నా ఏదో ఒక తగాదా తలకు చుట్టుకొంటోంది. ఇప్పటికే రెండుసార్లు తను జైలుకి వెళ్లిరావడం జరిగింది. అప్పుడే కోర్టులకెళ్ళడం? ఎన్నాళ్ళిలా కొట్లాటల్లో చిక్కుకుపోవడం? తిరుపతి వెళ్ళినా తీర్ధయాత్రలు చేస్తున్నా శివునికి నిత్యమూ పూజలు చేస్తున్నా మనసుకు శాంతి లభించడం లేదు. శాంతిని పొందడానికి తను ఏం చేయాలో బోదపడ్డంలేదు. చివరకు తను ఆరాధించే శివునికన్నా తన మీద దయ రావటం లేదు. ఏది ఏమైనా పాలకొల్లులో శివలింగాలు అమ్ముతున్నారు. ఈసారి తప్పకుండా ఒకటి కొని తేవాలి....." అని మదిలో తలస్తూ లారీని స్టార్టు చేయబోతున్న క్షణాల్లో ఊహించని ఉపద్రవం జరిగింది.

అకస్మాత్తుగా ఎవ్వరో ఆయన్ను గట్టిగా పట్టుకొని ఒక్క ఉదుటున వెనక్కి లాగారు. లాగడమే ఆలస్యం, వెనక్కి వెల్లకిల్లా పడిపోయాడు ఆయన. పడీపడ్డంతోనే దాదాపుగా పన్నెండు మంది గొడ్డళ్ళతోను, బరిసెలతోను ఆయన్ని చుట్టుముట్టి కర్కశంగా కొడుతూ పెట్రోలు బంకు వరకు ఈడ్చుకెళ్ళారు. గాలానికి చిక్కిన చేపలా వారి చేతుల్లో ఆఖరి క్షణాలు. విషమ పరిస్థితిని అర్థం చేసుకొన్న శ్రీ గంగాధరరావు తప్పించుకోవటానికి వీలవుతుందేమో అని ఆఖరి ప్రయత్నం చేశాడు.

"తప్పించుకు పోదామనుకుంటున్నావురా?" అంటూ ఒక్క మారుగా అందరూ ఆయనపై విరుచుకుపడ్డారు. ఇష్టమొచ్చినట్లు గొడ్డళ్లతో మోడును నరికినట్టు ఆయన కాళ్ళను నరికారు. బరిసెలతో పొడిచారు. ఆ భయంకర దారణ చిత్రహింసల్ని భరించలేక తన్ను కొట్టవద్దని ఎంతో బ్రతిమిలాడాడు. అయినా వారికి జాలి లేకపోయింది. ఆయన పైకెత్తిన కుడి చేతిని పెద్ద నరం తెగేలా నరికివేశారు. వేర్లు నరకబడిన వృక్షంలా మళ్ళీ లేవలేకపోయాడాయన. దేహం రక్తంతో తడిసిపోయింది. కళ్ళు మూతలు పడిపోతున్నాయి. నవనాడులు కృంగిపోతున్నాయి. ఇంతలో ఓ ఆలోచన ఆయన మనసులో మెరిసింది.

"ఏమిటి తన్నిలా కొడుతున్నారు? ఆనాడు యేసుస్వామిని కొట్టినట్టు కొడుతున్నారే!" అంతే. విచిత్రం జరిగింది. ఎప్పుడైతే గంగాధరరావుగారు శిలువలో చిత్రహింసలకు గురైన యేసుస్మామిని జ్ఞాపకం చేసికొన్నాడో ఆయన జీవితంలో విచిత్రం జరిగింది. ఊహించని పరిస్థితి అది. ఆయన శరీరం బండబారినట్లయింది. వాళ్ళెంతగా తన్ను చిత్రహింసలు పెడుతున్నా కత్తులతో కాళ్ళల్లో పొడుస్తున్నా బరిసెలతో బలంగా గుచ్చుతున్నా మారణకాండ తన దేహంపై జరిగిందో గుర్తించలేకపోయాడాయన.

అంతకుముందెన్నడూ యేసుని తలవని ఆయన, యేసును గూర్చి ఎక్కువ తెలియని ఆయన, తనిప్పుడు యేసుని ఎందుకు తలంచినట్లూ అని తన విషయమూ కవచంగా మారిందే అని యేసునామ ప్రభావాన్ని గూర్చి ఆలోచిస్తున్నాడు. అవును.... యేసు నామం శ్రేష్ఠమైన నామం, ఘనమైన నామం, పాపికి రక్షణయిచ్చే నామం. హృదయపూర్వకంగా ఏ నాలుక ఆ మహిమోన్నతుని ప్రభావ సంపన్నమైన నామాన్ని స్మరిస్తుందో, ఆశ్రయిస్తోందో, స్తుతిస్తోందో ఆ నాలుక ధన్యమైంది. అతని జీవిత మాశీర్వదించబడుతోంది. అంతే జరిగింది.

శ్రీ గంగాధరరావు జీవితంలో యేసు నామమే అతనిని కాపాడింది. అతన్ని కొట్టేవారికి వెళ్ళిపోవాలన్న ప్రేరణ కలిగించింది. "ఇంకెందుకురా!" ఖంగుమందొక కంఠం. "అవును చచ్చాడు పోదాం" మిగిలిన గొంతులన్నీ ఒక్కసారిగా కలిశాయి. కొద్ది క్షణాలు జరగాయో లేదో ఎక్కడివారక్కడే తాను చనిపోయాడని నిర్ధారణ చేసికొని పరుగెత్తుకుంటూ వెళ్ళిపోయారు. కాని, ప్రభువు మాత్రం మరణం నుండి జీవములోకి తిరిగి రప్పించగలిగారు. కారణం.... తన జీవితంలో మారని క్రైస్తవులకు, క్రీస్తు తెలియని బిడ్డలకు, భూధిగంతాలకు తన ద్వారా సువార్త చేయించాలనే ఉద్దేశ్యం దేవుని చిత్తమై యున్నది. అది ఆయన తల్లి గర్భములో ఉండగానే ప్రభువు రూపొందించిన ఆజ్ఞ కాబట్టి అదే రీతిగా నాటి "డ్రైవరు" గంగాధరరరావు నేడు "పాస్టర్" గంగాధరరావుగా మారి అనేక మందికి సువార్త తెలియజేస్తూ సంఘములు కట్టి బహుజనులను ఆయన (క్రీస్తు) రాకడలో ఎత్తబడుటకు క్రీస్తు సామ్రాజ్య పౌరులుగా తీర్చి దిద్దుతూ దేవుని నడిపింపుతో ముందుకు కొనసాగిపోతున్నారు. అంతేగాక వీరు కాశీ నుండి కన్యాకుమారి వరకు ఆయా తెలుగు ప్రజల మధ్య దేవుని సాక్షిగా వాడబడుచున్నారు.

మీరు ఇంకా గంగాధరరరావుగారి సాక్ష్యాన్ని విపులంగా తెలుసుకోవాలంటే ఈ క్రింది అడ్రసుకు తెలియజేయండి లేదా సంఘానికి ఒకసారి వచ్చి ఆధ్యాత్మిక, ఆత్మీయ సహవాసంలో పాల్గొనండి.

**– బ్రదర్. కంభం వేదనాయకం**

# నీవు మంచి పొరుగువానిగా నున్నావా?

ఇంగ్లాండు తీరం సమీపించుచుంగా ఒక ఓడ తుఫానుచే పగులగొట్టబడి మునిగిపోసాగెను. కొందరు ప్రయాసపడి జనులను రక్షించి ఒడ్డుకు చేర్చుచుండిరి. వారిలో ఒకడు తరంగముల మధ్య కొట్టుకొని పోవుచుండగా ఓడ నావికుడు రక్షింప ప్రయత్నించాడు. నావికుని తల్లి అడ్డుపడి "బాబూ, నీవు వెళ్ళితే చిక్కుకుపోయి, నశించిపోగలవు" అని అన్నది. "అమ్మా, చనిపోవు వ్యక్తిని చూస్తూ ఎలా మౌనంగా ఉండగలను"? క్రీస్తును ప్రేమించేవారు సేవ చేయాలను మన విశ్వాసానికి క్రియలు జతకానిదే అది మృతమని సజీవమైన విశ్వాసమే శ్రమించే విశ్వాసమని నీవే నాకు బోధించావు. నన్నెందుకు అడ్డగిస్తున్నావు" అని అన్నాడు. "బాబూ, తండ్రి చనిపోయాడు అన్నయ్య విల్లీ కూడా దేశాలుపట్టుకొని పోయి దూరమయ్యాడు. నీవు కూడా నాకు దూరమయితే నాకు దిక్కెవరు? అని బోరున ఏడ్వ సాగింది. అమ్మా, యెహోవా యీరే. అది 22:14. ఆయనే చూచుకొనును అని దూకి ప్రవాహంలో కొట్టుకొని పోతున్న వ్యక్తిని రక్షించి ఒడ్డుకు చేర్చాడు. తల్లి ఆశ్చర్యంతో చేతులు చాచి ఆ వ్యక్తిని కౌగిటిలో బంధిచుట చూచిన నావికుడు "అన్నా విల్లీ నిన్నా, నేను రక్షించినది" అని దేవుని స్తుతించాడు. నావికుడొక మంచి సమరయునిగా సహాయపడ్డాడు.

ఇతరుల గాయలనే శ్రమకు మందు మనము వారిపై చూపించే కరుణ. ఫలభరితమైన సేవకు నమ్మకమైన పరిచర్య అవసరము.

ఎస్తేరు 4:16, నశంచిన నేను నశిస్తాను గానీ తన జాతి ప్రజలపట్ల ప్రేమతో రాజు సన్నిధికి వెళ్ళడానికి తెగించి సాధించిన ఎస్తేరు పొరుగువానిపై చూపిన అపార ప్రేమయే. అసాధారణమైన ప్రణాళికలు నెరవేర్చడానికి సాధారణ వ్యక్తులను ఉపయోగించుకుంటాడు దేవుడు.

ఒక ఊరిలో ఒక ఉపాధ్యాయుడు రోజూ స్కూటరు పై పయనించి ఉద్యోగం కొరకు రోజూ ఒకే దారిలో సాగిపోయేవాడు. ఒక రోజు రక్తసిక్తమైన బాలుడు కొన ఊపిరితో కన్పించాడు. ఒకింత జాలి కల్గింది. వెంటనే భయపడి పోలీసుకేసులు, సాక్ష్యాలు యివన్నీ చిరాకు అనుబవాలని తప్పించుకొని యిల్లు చేరాడు. భార్య నెమ్మదిగా చెప్పిన మాటను బట్టి బాబు యింటికి రాలేదని సైకిల్ త్రొక్కుకుంటూ వెళ్ళినట్లు తెలిసింది.

సరేనని స్కూటరుపై వెళ్తూ బాబు కోసం వెదకసాగాడు. అకస్మాత్తుగా అనుమానంతో రక్తమడుగులో ప్రాణాపాయ స్థితిలో పడివున్న బాబు చొక్కా చూచి తన బాబుగా గుర్తించి తక్షనం చేతులపై మోస్తూ ఆస్పత్రికి తరలించాడు. రక్తలోపం వల్ల బాబు తండ్రి చేతుల్లో మరణించాడు. కేవలము ఆ తండ్రి యాజకుడు, లేవీయుని వలె తప్పించుకొని

వెళ్ళిపోవుట వల్ల ఆలస్యమై తన చేతుల్లో ఆ ఘోర దృశ్యాన్ని చూచి, గొప్ప శోకాన్ని ఎదుర్కొన్నాడు. దేవుని ప్రేమ యితరులకు పంచితే దేవుని పట్ల మన ప్రేమను ప్రదర్శిస్తున్నామన్న మాట. ఏమీ ఎరుగనట్లు, నాదికాదన్నట్లు ఉండుటకు క్రీస్తు మనలను రక్షించలేదు. ఎవరూ చేయలేని త్యాగం క్రీస్తు చేశాడు.

ఒక తల్లి బిడ్డకు భయంకర అంటు వ్యాధి సోకింది. అమ్మా "నన్ను ముద్దు పెట్టుకోవా" అని అడిగిన బాబుకు ముద్దిచ్చిందా తల్లి. ఆ వ్యాధిసోకి ఆ తల్లి కూడా చనిపోయింది. యిహలోక తల్లి ప్రేమించడానికి ప్రాణంపోయినా పరవాలేదని బావిస్తే మన క్రీస్తు ఎంతట శ్రమను నీకై నాకై భరించారో గుర్తిస్తున్నామా? పాపపు తలంపులు, వ్యతిరేకాలోచనలు, తప్పుడు ఆలోచనలు హానికరమైనవి, బానిసత్వపు స్వీయన్యూనతా భావతలంపులలో క్రీస్తుకు దూరంగా ఉన్నామా? మంచి సమరయుడైన క్రీస్తును ఆశ్రయిస్తే మనోవ్యథలను గుణపరచి తనువు గాయాలన్నీ స్వస్థపరచి, మంచి సహవాసనమనే సంఘానికి నిన్ను చేర్చి ఆదరించగలరు.

మంచి సమరయ్యుని ఉపమానంలో సమరయ్యుడు పడియున్నచోటికి వచ్చి జాలిపడి గాయములు కట్టి, పూటకూళ్ళవాని యంటికి తీసికొని వెళ్ళి పరామర్శించెను. 1. అతడు పడియున్న చోటికి వెళ్ళాడు. పరిస్థితి చూచాడు. జాలిపడ్డాడు దగ్గరగా వెళ్ళాడు. సృష్టికర్తయైన దేవుడు పాపబంధకాలలో ఉండి అశాంతితో వేదనతో, నిరాశ, నిస్పృహలతో జీవితం మీద విరక్తి చెంది మానవాళి దుస్థితికి జాలిపడి యేసు పరలోకము విడిచి మానవావతారిగా వచ్చారు. 2. సమరయుడు తను చేసే ప్రయణాన్ని విరమించుకున్నాడు. జరగబోయే పరిస్థితులకు జంకలేదు. నూనె ద్రాక్షారసం పోసి గాయాలు కట్టాడు. అది ఔషదంగా వాడేవారు. దేవుడు కూడా తను శిలువపై కార్చిన పవిత్ర రక్తంలో మన పాపపు డాగులు కడిగి శుద్ధి చేసి పరిశుద్ధాత్మ ద్రాక్షారసం అనే నూనె పూస్తారు. అభిషేకించగలరు. 3. తన వాహనం మీద ఎక్కించాడు. మత్తయి 27:46, మానవుని స్థానంలో క్రీస్తే మన పాపములకు బదులుగా శిలువ మరణము అనుభవించాడు. నా దేవా అనే పిలుపులో దేవుని కుమారునిగా తన స్థానాన్ని మనకిచ్చి మన స్థానం తను తీసుకున్నారు. 4. పూటకూళ్ళ వాని యింటికి పోయి అతనిని పరామర్శించెను. దేవుని యందు విశ్వాసముంచిన వారికి సహవాసముగా, సమాజంగా, సంఘమును ఉంచి వారికి కాపరిని అనుగ్రహించెను. 5 పూటకూళ్ళవానికి రెండు దేనారాలిచ్చెను. రక్షింపబడిన వారిని దేవునికి ఆయన వారసులుగా సంతానంగా చేర్చుకొని, పరిశుద్ధాత్మతో స్థిరపరచి నిత్య వాక్యముచే భద్రపరచి శక్తిమంతులుగా రూపొందించెను. మరలా వచ్చెదనని చెప్పెను. వాక్యం, పరిశుద్ధాత్మయే రెండు దేనారాలు.

చాలా మంది భక్తిగా ఉంటూ దాని శక్తిని ఆశ్రయించని వారుగా తమ కుటుంబాలకే పరిమిత మయ్యారు. రక్షన పొందని వారిపై బాద్యత భారం, పాప గాయలతో నిండి దారితొలగిన వారిలో ఇరుగుపొరుగు వారిని చూడాలి. వారి గాయాలు కట్టాలి. మంచి సమరయుడైన క్రీస్తును వారికి చూపాలి. ఆ పూచీ మనదే. ఆత్మల భారం, బాధ్యత మనదే ఆ లెక్క మనదే. దారి పక్కన ప్రయాణికుడు దోపిడీ వస్తువుగా పడి ఉన్నాడు. 1. దొంగ అయితే నీదంతా నాదే అంటాడు. 2. యాజకుడు, మత గురువులను చూచిస్తే లేవీయులు కులగోత్రాలు, నిరాదరణ చూపే బంధువులను పోలి నాది నాదే, నీది నీదే అనే స్వార్ధంతో ఉంటారు. 3. మంచి సమరయ్యులు, నాదంతా నీదే అని క్రీస్తును పోలి ఉంటారు. యాజకులు లేవీయులు పట్టింపు లేనివారిగా ఉంటే, పూటకూళ్ళ వానికి ఆధారం చేకూర్చునది సమరయ్యుడే. నీవు యేసుకు ఆ మంచి సమరయునిగా మంచి పొరుగువానిగా ఉన్నావా? లేకపోతే నేడే అనుకూల సమయం సాగిపో.

# కృతజ్ఞతా భావానికి ప్రారంభం మంచి జ్ఞాపక శక్తి

Count your blessings
Name them one by one "2"
It will surprise you what the Lord has done

యీ పాట అందరకూ యిష్టమైనది. అవసరమైనది కూడ. లెక్కించలేని స్తోత్రముల్ దేవా నీ కొరకై పాడెదన్. అంతవరకు మా జీవితంలో నీవు చేసిన మేలులకై స్తుతించి ఆరాధించే బాధ్యత ప్రతి క్రైస్తవునికి ఉంది. క్రైస్తవునిగా ఉండుటే దీవెన ప్రవాహానికి అంతంలేదు. అది అంతరించిపోదు. గుర్తించుకొని జ్ఞాపకంగా కృతజ్ఞత కల్గి ఉండడానికి దేవుడు మనకు ఎన్నో మేళ్ళు చేసారు. కాని మనలో కృతజ్ఞతాభావం జ్ఞాపకముంచుకోగల నేర్పు క్రమేణా ఎదగాలి.

అది ఒక కృపా నిలయం. తాతగారిని మనమడు స్టీవెన్ మెల్లగా "తాతయ్యా మన యింటికి దగ్గరలో రాబిన్ పక్షుల గూడుంది. చూడాలని ఉంది దయతో నన్ను తీసికొని వెళ్ళి చూపించరా" అని ప్రాధేయపడ్డాడు. అంతగా బ్రతిమాలాడే కారణమేమనగా అది అందమైన కప్పు ఆకారంలో గూడు కట్టుకొని అపురూపమైన నీలిరుంగతో గ్రుండ్లను ఐదు పెట్టింది. అది ఒక గుబురుగా ఆకులతో నిండిన పాత ఏఫిల్ చెట్టు ఆశ్రయ స్థానంగా ఎంచుకుంది. తాతయ్య ఒక రోజు చాలా దూరము నుండే ఆ దృశ్యాన్ని చూపించారు. ఆ సుందర దృశ్యం ఆ గూడులో చక్కగా కూర్చొని పొదుగుట కారంభించిన పక్షి ఆ తర్వాత ఎదిగిన ఫాలాలైన పసిపిల్లలను చూపించారు.

తల్లి పక్షి సుతారంగా, ఆప్యాయంగా తన నోటితో ఆహారాన్ని అందిందచే దృశ్యాన్ని మైమరచి ఆశ్చర్యంగా ఆనందంగా తిలకించాడు. మెల్లగా నానమ్మను చేరి "నానీ నీవైనా నన్ను ఆ పక్షులకు అతి సన్నిహితంగా నిలిచి చూచేలాగ సహాయపడలేవా" అని పదే పదే ఒత్తిడి చేయసాగాడు.

వృద్ధదంపతులిద్దరూ ఒక్కమాట మీద నిలిచారు "మాకు బోలెడు పనులు బాధ్యతలున్నాయి. యిప్పుడు కాదులే మాకు తీరిగ్గా ఉన్నప్పుడు చూపిస్తాము అన్నారు. స్టీవెన్ వెంటనే జవాబిచ్చాడు. "తాతయ్యా, మీకు తీరిక దొరికేసరికి ఆ పక్షులు పెద్దవై ఎగిరిపోతాయి కూడా" అని అన్నాడు.

ఒక్కసారిగా క్రిస్టఫర్ గార్కి గత అనుభవాల పరంపర జ్ఞాపకానికి వచ్చి ఉక్కిరిబిక్కిరి చేసింది. క్రిస్టఫర్‌గారి కుటుంబం పరిమితమైన సభ్యులతో నిత్యకళ్యాణం పచ్చని తోరణంగా ఎన్నో తీపి జ్ఞాపకాల సమ్మేళనంగా అలరారేది. గతంలో వసంతకాలపు శోభ, పసుపు

పచ్చని డెఫడిల్స్ అనే ప్రత్యేక పూల సొంపు అనుభవాలు, భార్యా భిడ్డలతో పూలు నిలిచిన స్థలాలు నీటిలో స్థానాలు, విహారయాత్రా దర్శనం ఆనంద కేరింతలు లీలగా కళ్ళలో మెదిలింది. అది అందమైన జ్ఞాపకాల నిధి. ఒకరోజు కృతజ్ఞతతో ప్రార్థించాలని తలంచి, స్త్రీల సమాజాన్ని క్రిస్టాఫర్‌గారు రూతమ్మగారు తమ యింటిలో సమావేశాన్ని నిర్ణయించారు. అందరూ తలా ఒక పని అందుకున్నారు. గదులన్నీ శుభ్రపరచి క్రొత్త కర్టెన్లు, క్రొత్త గాజుసామాను అమర్చి క్రొత్త వెలుగుతో ఇల్లంతా శోభిస్తున్న తరుణంలో ఏదో లోటు ఉన్నట్లు తోచింది.

అదే, పూల అలంకరణ. పుష్పగుచ్చాలు, పెరట్లో కోద్దామంటే మొగ్గలుగా ఉన్నాయి. కొందామంటే గులాబీలు చాలా ఖర్చుతో పని. వాళ్ళ పెద్దబ్బాయి కిరణ్ సలహామేరకు వారి పాత యిల్లుకి చేరారు. ఆ ప్రాంతంలో వరుసలు దీరి విరబూసిన డెఫడిల్స్ అనే శంఖాకృతిలో పసుపు ముద్దువచ్చే అందమైన శోభతో ఆనందపరిచే పూలు కోకొల్లలుగా విరబూసాయి. చల్లని చెట్ల మధ్య అందమైన ప్రకృతిదృశ్యాలతో ఆహ్వాదకరమైన వాతావరణంతో వెచ్చని వెలుతురుతో విరజిల్లే వసంతకాల శోభతో బంగారు రంగుగల సూర్య కిరణాల కాంతిలో పచ్చని చెట్లు, అడవిపూల సొంపైన సువాసనా పరిమళాలతో, పక్షుల కిలికిల రావంతో అంతులేని ఆనందంతో విహార యాత్రగా ఆ ప్రాంతాన్ని దర్శించారు. కన్నులకు పసందైన విందుగా పసుపు పూల పిల్లగాలులకు ఉగ్రూతలూగే దృశ్యం, అందరిని ఆకర్శించింది. ప్రముఖ ఆంగ్ల పద్యరచయిత శ్రీ వర్డ్స్ వర్త్ (Mr. Wordsworth) గారు రచన (Daffodils) డెఫడిల్స్ పద్యంలో వేలకొలది పూచిన అందమైన పూలు ఒకేసారి, ప్రక్కచూపులు ఓరగా చూస్త లయబద్ధంగా ఊగుతూ ఉంటే, వాటితో నా గుండె సవ్వడి అనుకరిస్తూ మానసికంగా నృత్యం చేసే భావన ఎంత తీయనిది! “అబ్బ ఎన్ని పూలో! ఎంచక్కా అన్నీ కోసేసి మనయింటిలో వాజులలో అలంకరిద్దాం. స్త్రీల సమాజానికి విచ్చేసే అతిథులను పుష్పగుచ్చాలతో ఆహ్వానిద్దాం అని బోలెడు పూలు సేకరించారు.

ప్రతి దినం దేవుడిచ్చిన బహుమానమే. అన్ని ఆందోళనలు, భయాలు, చిరాకులు చింతలూ అవతలకు నెట్టేసి సంతోషంగా గడుపుతూ ప్రతి ఒక్కరోజు ముగించక ముందే ఎన్నో మంచి అనుభవాలను గుండెల్లో నింపుకొని స్తుతించాలని హెచ్చరించారు. సంపూర్ణ కుటుంబంతో గడిపే అపురూపు సమయాలుకూడా దేవుని బహుమతే. ఒక్క రోజులో ఎన్నో విలువైన అనుభవాలను పొందుకోగలము. ఎన్నో పనులు యితరులను సంతోషపెట్టేందుకు చేయగలము. ప్రతి ఒక్కరికి కుటుంబంలో తాత, మామ్మ, నానమ్మ, అమ్మనాన్న, తోబుట్టువులు, బంధువులు, స్నేహితులు యిరుగు పొరుగువారు, వారితో

గడిపిన ఎన్నో పండుగలు, పుట్టిన రోజు వేడుకలు, వివాహ వేడుకలు ప్రయాణల్లో ఉద్యోగాల్లో కలిసే వ్యక్తులు వీరితో గడిపే మధురక్షణాలు మరుపురానివి. అవన్నీ గుండె గుడిలో భద్రంగా జ్ఞాపకంగా దాచాలి.

ఆ అనుభవాల సంపుటి, స్మరణ నిజంగానే ఏకాంత ఘడియలలో ఆనందాన్ని, బాదల్లో ఊరటనిస్తుంది. ముఖ్యంగా వృద్ధాప్యపు ఒంటరి తనంలో ఈ జ్ఞాపకాల కదంబమాలలో ఎన్నో పూలకలయికగా ఎందరితోనో పంచుకున్న అనుభవాల పరంపరలు ప్రతి వ్యక్తి మెదడనే కంప్యూటర్‌లో నిధిగా విధిగా ఉంచగల్గిన ఆ దేవుని అత్యున్నత కృపకై కృతజ్ఞత చెల్లించక మానము.

గొప్ప గొప్ప విషయాలు చేయాలని మంచి పథకాలు చేసికోవడం కంటె చిన్న చిన్న పనులు సమర్ధవంతంగా చేయగల్గినప్పుడు గొప్ప తృప్తి మిగిల్తుంది. ప్రతి రోజూ ప్రధానమైనదే నీవు చేయగల మంచి అంతా చేయగల్గిన విధానాలలో మనుష్యులందరికీ చేయగల్గిన రీతిగా చేయడానికి ఆశించాలి. అందరితో బ్రతకాలి. కలిసి కూడడం అందరం కలిసి ఉండడం అభివృద్ధి, కలిసి పనిచేయడం విజయం. క్రిస్టొఫర్ గారి సందేశాన్ని ఆసక్తిగా విన్నారు. అందరూ కలిసి అన్వేషిస్తూ, నవ్వుతూ పాడుతూ హాయిగా సర్దాగా వినోదనాత్మకంగా గడిపేవారు. యిలా ఎన్నో గంటల గడిచాయి. పరలోకంలో సమయమిలాగే గడిపేస్తామా! అనిపించింది.

కొంతకాలం గడిచింది. క్రిష్టొఫర్ గారు సతీమణి ముచ్చటగా చూచుకొనే సన్నీకి ఆటలాడే సమయంలో ప్రమాదానికి గురైై కాలు విరిగి ఆస్పత్రిలో చేరాడు. విల్సన్ విరిగిన కాలు వైపు చూస్తున్న తల్లిదండ్రుల నిట్టూర్పుల భారం గమనించి “మిమ్మలనీ సమయంలో చూడడం నాకు చాలా ఆనందంగా ఉంది. అమ్మకోసం పూల గుత్తులు కోసిన రోజు గుర్తుందా? శ్రమవచ్చింది. మీ ప్రేమను బట్టి దేవున్ని స్తుతిస్తాను” అని అన్నాడు కొందరు ఎదుర్కొన తాత్కాలిక ఆపదలు దేవుని చిత్తములో మరికొందరికి ఆశీర్వాదాలు నిజమే, జీవితంలో ఆస్థి వృద్ధి, బిడ్డల విద్యాభ్యాసాలు, ఉద్యోగాలు, ప్రమోషన్ల గుర్తింపు ఘనత గౌరవాలు సన్మానాలు భౌతిక ఆశీర్వాదాలైతే శ్రమలు, ఇరుకులు, నిందలు అవమానాలు, విమర్శలు, వ్యాధిబాదలు యివన్నీ విలువైన అనుభవాన్నిచ్చి ఆత్మీయ (Spiritual Maturity) పరిణితనిస్తాయి.

హెబ్రీ 13:15, మన హృదయాలు కృతజ్ఞతతో నిండిపోవాలి. ఎల్లప్పుడూ స్తుతియాగం చేయాలి. నామాన్ని ఒప్పుకొని జిహ్వాఫలం అర్పించాలి. పెద్దలు ఆచరించే కృతజ్ఞతా దినాల్ని జ్ఞాపకం చేసికోవాలి. కష్టాలలో ఉన్న ఆప్తులు, ప్రియులను కోల్పోయిన

సమృద్ధిలేకపోయినవారి పట్ల దయచూపాలి. పూర్వీకుల ఉత్సాహదినాల్ని జ్ఞాపకం చేసికోవాలి. కష్టాలలో ఉన్న ఆప్తులు, ప్రియులను కోల్పోయిన సమృద్ధిలేకపోయినవారి పట్ల దయచూపాలి. కృతజ్ఞత చూపక పోవడం పాపం.

రోమా 1:21, మనలను కఠినమైన వారుగా, స్వార్ధపరులుగా తృప్తిలేని వారుగా చేసేది కృతజ్ఞతలేని హృదయమే. "నిజమైన కృతజ్ఞతాభావం కల్గించేటంత సంతృప్తిని రక్షనానందాన్ని మరేదీ కల్గించలేదు. కృతజ్ఞత కల్గిఉండడం జ్ఞాపకంలో ఉంచుకోవడం రెండూ దేవుడు మెచ్చే స్వభావాలు" అని బిల్లీగ్రెహెంగారు అన్నారు. సంతోషముతో నిచ్చెడు వారిని ఎంతో దేవుడు ప్రేమించున్ ఆ సంతోషము నీకు కావలెనా నేడే యేసు చేర వేగముగారా. క్రీస్తు నామాన్ని స్మరించి కృతజ్ఞతతో సాగిపో.

# రెండవ మైలు క్రైస్తవుడిగా ఉన్నావా?

నేడు నీవు కలుసుకోబోయే వ్యక్తి నీకొక సువార్త ప్రకటనకు అవకాశం కావచ్చు. దేవుని ప్రేరణ వల్ల నడిపింపు క్రింద మనము బయటకు వెళ్ళితే ఆయన మాటను బట్టి బయలుదేరితే కలుగబోయే ఫలితాలన్నిటికీ బాధ్యత దేవునిదే.

నిజమే ప్రతి దినం మనకు ఎదురయ్యే నూతన వ్యక్తులతో చూపే అనురాగం నిజంగా నీకు దేవునిపై మమకారాన్ని సూచిస్తుంది. అది దృఢంగా నమ్మిన విశ్వాసి జంట శ్రీ తిమోతిగారు, సతీమణి నయోమి. వారి స్వగ్రామంలో స్వకీయులతో గడపాలని వారంతరము సెలవుల్లో తమ స్వంత కారులో యలుదేరారు. అతి జాగ్రత్తగా కారు నడిపే బాధ్యతలో తిమోతిగారు ఉదయాన్నే దైవధ్యానంలో బైబిలు పఠనంలో మంచి సమరయుని అనుచరులైన క్రైస్తవులంటే ఏమి చేయాలి? అని ఆలోచిస్తున్నాడు. అనుకోనిరీతిగా వారి కారు మార్గం తప్పింది. పరిచయమైన ప్రాంతమైనా ఎదురుగా ముళ్ళకుంపలూ, అడ్డంగా వైరులు చిందరవందరగ పడి ఉన్నాయి. అడివి ప్రాంతంగా జనసంచారంలేని చోట కారు నిలిచింది. కారు ఆగిందన్న ఆందోళనలోనున్న మరొక స్త్రీ అదే దారిలో కలవరంతో ఖంగారుపడుతున్నట్లు గమనించారు. ఆ స్త్రీ వంగి కారు టైరును బాగుచేసుకునే ప్రయత్నంచేస్తూ, అదనపు (స్టెప్నీ) టైరుతో కుస్తీలుపడుతూ తెగ మదనపడ్తూ, ఆపసోపాలతో కన్నీరు పెట్టుకు న్న ఆ స్త్రీని తిమోతిగారు చూచి దరిచేరారు. ఆ కారులో ఒక పాప నిరాశగా ఒక మూలగా కూర్చొని ఉంది. బాబు పసివాడు గనుక కారులో ప్రత్యేక సీటులో బెల్టుతో ఉన్నాడు.

"ఆహా! కారు టైరు యింత బరువుంటుందా? అయ్యా, అమ్మా, నేను ఒంటరి స్త్రీని సమీపంలో ఉన్న ప్రార్థనా మందిరంలో ఆరాధన పూర్తికాగానే తిరుగు ప్రయాణమయ్యాను. బిడ్డలు పసివారు. నాకీ పని క్రొత్త గనుక కష్టపడవలసి వస్తుంది" క్రొత్తగా పరిచయమైన రీటా తెల్పింది. "మీ భర్తగారేరి? వారు మీతో ఉండి సహాయపడవచ్చు కదా" తిమోతిగారు ప్రశ్నించారు. ఆమె మౌనంగా శూన్యంలోకి చూస్తూ తగ్గు స్వరంతో పల్కింది. "అయ్యా, యిటీవల నేను నా భర్త విడాకులు తీసికున్నాము. ఎవరైనా రెండవ మైలు క్రైస్తవులు సహాయం చెయ్యాలని దేవుని ప్రార్థస్తున్నాను. ప్రభువు నా మౌన ప్రార్థనను ఆలకించారు. నేటి ఆరాధనలో పాస్టరుగారు చెప్పిన వాక్యోపదేశానుసారం మీరు నాకు దొరకడం నా ప్రార్థనకు సరియైన తక్షణ జవాబే. దయతో నాకు సాయపడండి. అసహాయురాల్ని" అని అన్నది. అసలు ఆ వాక్య సందేశం ఏమిటంటే ప్రతి దినం దేవుడు మనకు ఆయన పట్ల విశ్వాసం ద్వారా భయాల్ని అధికమించే కృపనిస్తారు. ప్రతి క్షణం కావలసిన బలాన్ని ఎప్పటికప్పుడు అందిస్తూనే ఉంటారు. మత్తయి 5:41, ఒకడు ఒక మైలు దూరము రమ్మని నిన్ను బలవంతం చేసిన యెడల వారితో కూడా రెండు మైళ్ళు వెళ్ళుము. నిన్ను అడుగువానికిమ్ము. నీ పొరుగువాని ప్రేమించు. యిష్టంలేకున్నా లోబడుట విధేయత అడిగిన దాని కన్నా ఎక్కువ చేయుట ప్రేమ.

మొదటి మైలు బలవంతం వల్ల చేసేది. ఆజ్ఞవలన అనుసరించేది అయితే రెండవ మైలు స్వేచ్ఛగా లేక ప్రేమతో అనుసరించునది. ప్రేమ మనలను ప్రేమించుటకు బలవంతము చేయును. బెట్టుగా ఉంటూ పలుకరించడానికి వెనుకాడేవారిని పలుకరించి ఆప్యాయముగా బహుమతులందించడం రెండవ మైలు అనుభవం.

మత్తయి 5:27, వ్యభిచరించే అనుభవానికి దూరమవడం మొదటి మైలు అనుభవం అయితే. మోహపు చూపుకు చోటివ్వకపోవడం రెండవ మైలు అనుభవం. మత్తయి 4:21-22, క్రీస్తు పిలుపును అంగీకరించుట మొదటి మైలు అనుభవం. దేవుని అడుగుజాడలలో వెంబడించి నడవడం రెండవ మైలు అనుభవం. క్రీస్తు ద్వారా స్వస్థతపొంది స్తుతించుట మొదటి మైలు అనుభవం. వెంబడిచుట రెండవ అనుభవం రూతు అత్తగారితో పయనము మొదటి మైలు అయితే, నీ దేవుడే నా దేవుడు అనుట రెండవ మైలు అనుభవం. చెప్పినట్లు చేసేది విధేయత, చెప్పకుండా చేసేది ప్రేమ. ఎలీషా, ఏలియాను వెండించడంలో యెరికో యుద్ధము పోరాటమునకు గుర్తు, యోర్దాను అనగా మరణము ఏలియా ఎక్కడికి వెళ్ళిన నేనూ వస్తానని అన్నీ వదలి వెంబడించుట రెండవ మైలు అనుభవం. రెండింతల దీవెన పొందాడు 1 రాజులు 19:19-21, ఏ వ్యక్తి అయినా ఎక్కువ దేనిని ప్రేమిస్తాడో అదే మాట్లాడి, అదే చేస్తాడు. మంచి హృదయంగల తిమోతి

కాలయాపన అని తలంచక ఒంటరిగా నిలిచిన స్త్రీకి సహాయపడాలని తలంచాడు. తిమోతిగారి భార్య నయోమి గర్భవతిగా ఉంది. సకాలమునకు గమ్యం చేరే అవసరత ఉంది. దారి తప్పి చిరాకులో ఉన్నారు అయితేనేమి? మంచి సమరయుని వలె రెండవ మైలు క్రైస్తవునిగా తిమోతిగారు సమయము వెచ్చించి, అసహాయస్థితిలో ఉన్న యిద్దరి పసిబిడ్డల తల్లితో యాతనలో ఉన్న స్త్రీని యాజకుడు లేవీయుడి వలె చూచి ఉపేక్షించి సాగిపోయిన వారిని పోలి ఉండక ఓర్పుతో ప్రేమతో సహాయపడి టైరు అమర్చి, వారికి తమ వద్దనున్న పండ్లు, కేకులు అందించి క్రీస్తు ప్రేమ పంచుకున్నారు. ఒంటరిగానున్న ఆ స్త్రీ కృతజ్ఞతతో కన్నీరు నిండిన కండ్లతో వారిద్దరికీ చేతులెత్తి నమస్కరిచింది. ఆమె దగ్గరున్న ప్లాస్టిక్కు పూల గుత్తెను బహుకరించింది. “రెండవ మైలు క్రైస్తవుడు ఎవరో కారు మీరే తిమోతి గారు మీ సతీమణి మంచి సుఖ ప్రసవంతో బిడ్డతో ఆనందంగా ఉండేలాగ నా ప్రియ రక్షకుని విజ్ఞాపన తప్పక చేస్తాను. సెలవు” అని వెళ్ళింది.

మరొక అద్భుతం, దారి వివరంగా కన్పించింది. సకాలంలో గమ్యం చేరారు. బంధుమిత్రులతో ఉత్సాహంగా గడిపారు. దేవున్ని స్తుతించారు.

# ఆత్మీయ ఫలాల తరువుకు తల్లి వేరు కృతజ్ఞత

“బాధపడకు సంతోషంగా ఉండు” అనే పోస్టర్లు గోడపై అంటించి ఆనందిస్తే సరికాదు. శాంతి, ఓర్పు, మంచితనం, ఆనందభరిత హృదయం యివన్నీ జీవితమనే చెట్టుకు ఓర్పుతో ఫలించే ఫలాలు. దానికాధారమైన వ్రేళ్ళు కృతజ్ఞత. పోలియానా చిత్రం కృతజ్ఞత కల్గి యుండుట అర్ధానికి మంచి పేరు నిచ్చింది. ఆ సినిమాలో నటించిన అనాధ యువతి, తన నిజ జీవితంలో చిరాకు పుట్టించి శ్రమపెట్టే పిన్నిని, యింటిలో తనతో సుఖంగా జీవించలేని యితర కుటుంబ సభ్యులతో ఆమె మెలిగిన తీరు సంచలనాన్ని ఊపేసిందట.

క్రియాత్మకమైన కృతజ్ఞతాభావ ప్రదర్శన తప్పక మంచి ఫలితాల్నిచ్చి జీవిత గమనాన్ని సాఫీగా సాగించే అనుగ్రహాన్నిస్తుంది. జోని, డేవిడ్ ప్రేమ అను గాలిలో సాగిపోయే అనురాగ దంపతులు. వారు వివాహానికి ముందు డేటింగ్ సమయాలు ప్రధానము చేసికొన్న మధుర క్షణాలు నిత్యనూతనంగా వారి 11 సంవత్సరాల వివాహ జీవితాన్ని దిగ్విజయంగా నడిపించుకుంటున్నారు. వారి ప్రేమలో మార్పు రాలేని కారణాలేమయి ఉంటాయి? పరస్పర కృతజ్ఞతాజీవాన్ని మనస్సు విప్పి చెప్పుకోవడమే.

హెబ్రీ 13:15, జిహ్వా ఫలం అర్పించుట కృతజ్ఞత. దేవుడు మెచ్చే స్వభావం. కృతజ్ఞత అనే ఊపిరి తీసికోవలసి వచ్చినప్పుడు నీ ఊపిరిబిగబట్టవద్దు.

దాంపత్య జీవితం రోజూ చెట్టా పట్టాలు వేసికొని బీచ్‌ల వెంట పరుగెడుతూ డ్యూయెట్లు పాడడం కాలం తెలియని రీతిగా గడిపే రోజులు కాదు. 1. కొన్ని వందల సార్లు భోజనపాత్రలు శుభ్రపరచాలి. 2. యిల్లు శుభ్రం చేసికోవాలి. 3. యింటికి అనుకోకుండా విచ్చేసే అతిథులకు, స్నేహితులకు, బంధువులకు వసతి కల్గించడం, పండుగ వేళ అందరికీ తగిన రీతిగా మర్యాదలు చేస్తూ అవసరాలు చూడడం, బజారుకు వెళ్ళి వస్తువులు కొనుక్కొని రావడం వాటిని తగిన స్థానాలలో సర్ధిపెట్టడం.

4. ఉద్యోగరిత్యా బయటకు వెళ్ళే సమయాల్లో ఒకరికొకరు వంటలో కాలకృత్యాల సమయాల్లో, ఆహార పదార్థాలు తయారీ మరియు దాచుకొనే సమయాలు యివన్నీ భార్య భర్తలు కలిసి చేసికోగల్గితే వారి గృహమే స్వర్గసీమ.

జోనీ డేవిడ్ తమ బిడ్డలను మంచి క్రమంలో పెంచుతూ వారి అవసరాలు ఆత్మీయ, శారీరక వసతులందించడంలో నేర్పరులు. అంతేకాదు వారు ప్రత్యేకంగా సంఘసేవలో, తోటి సహోద్యోగులు, పొరుగువారు, వారి బిడ్డలు, వారి స్నేహితుల పరిధిలో, కష్టాలు, బాధలు, అవసరాల్లో ఉండేవారికి భర్తను కోల్పోయి ఒంటరి కుటుంబాలకు వారికవసరమైన సదుపాయం చేయడంలో ముందుండే వారు. శ్రమించి సాయపడడంలో ఉండే ఆనందం తృప్తి అనుభవిస్తేనే తెలుస్తుంది. మన జీవితాల్లో మనలను గర్భంలో పిండంగా ఉన్నప్పుడే చూచి ముదిమివచ్చు వరకూ కాపాడుచున్న దేవునికి ఈ జీవితానికై కృతజ్ఞత కల్గి ఉండాలనే జోనీ డేవిడ్ గార్ల ప్రధానోద్దేశం. దేవుని మంచితనం తలంచే కొద్ది ఆ దేవుని ఆదరణ, శాంతి సన్నిధి అపురూపంగా అనుభవంలోకి వస్తుంది.

శ్రమలురాక తప్పవు. ఎదుర్కొనే జ్ఞానావగాహనలు ప్రభువేయిస్తారు. ఒకసారి జోనీ భర్తకు శరీరంలో తెలియని నీర్సం ఆవరించింది. నిస్సత్తువతో నలిగిపోయాడు. ఉద్యోగానికి సెలవుపెట్టాటు. డాక్టరు పిలుపుకోసం గదిలో కుర్చీలో కూర్చుని కనిపెట్టి ప్రార్థించసాగాడు.

"ప్రభువా నాలో ఏ వ్యాధి ఉందో గ్రహించే జ్ఞానాన్ని పరమడాక్టరుగా నీవే నా డాక్టరుగారికి తెలియజేయండి. నా బలహీనతలు క్షమించి నాకు స్వస్థత నీయండి ప్రభూ. ప్రార్థన ముగిందచగానే కళ్ళు తెరిచి బల్లపైగల పుస్తకాలను తిరిగేయసాగాడు.

ఆ పుస్తకంలో ఒక వ్యాసం డేవిడ్‌ను ఆకర్షించింది. అందు వివిధ పటాలతో డయాబెటీస్ వ్యాధిలక్షణాలు, వాటి ప్రభావంతో వచ్చే పరిణామాలు నివారణ స్పష్టంగా

వ్రాసారు. 1. ఒక పటంలో యవ్వనస్తుడే కానీ కండ్లు కన్పడక గ్రుడ్డివాడిగా బాధలోనున్న వ్యక్తి 2. రెండవ పటంలో గుండె వ్యాధితో నరాల స్టంటు ఆపరేషన్ చేయవలసిన స్థితిలో బాధపడు మరో వ్యక్తి, 3. ఊపిరి తీసుకోలేని వాడుగా ఆయన పడిన రోగి బాధలు, 4. మూత్ర పిండాలు పాడైపోయి నడవలేని స్థితిలో మరొకరి గాథ, 5. పేగులు పాడై ఆహారం యిమడని వ్యాధితో బాధపడే మరొక రోగి. వివరాలు డేవిడ్ చదివేసరికి డాక్టరు గారు లోనికి పిలిచారు. "డేవిడ్, నేను చెప్పదలచిన విషయాలు ఆశాభావంతో సహృదయంతో గ్రహించాలి. నీకు గొప్ప ఎయిడ్స్ కేన్సర్ వంటి వ్యాధులు లేవుగానీ శరీరం ఎక్కువ శ్రమకు ఒత్తిడులకు, వ్యాయామ లేమికి లోటై డయాబెటిస్ వ్యాధి ఆరంబ దశలో ఉంది" అని డాక్టరు గారు చెప్పారు.

తగిన ఆహార, వ్యాయామం, మందులు నీకు లోటైన భాగాలు బర్తీ చేసికోగల్గితే సామాన్య ఆరోగ్యంతో హాయిగా జీవించగలవు సుమా అని హెచ్చరించారు. ఔను డాక్టరుగారు మీరు చెప్పినవన్నీ యిప్పుడే దేవుడే నాకు నేర్పించి పంపారు. నీ కట్టడాలన్నీ నేర్చుకోవటానికి శ్రమనొందుట నాకు మేలాయెను, అనే మాట నా ఆత్మీయ జీవితానికి కూడా వర్తిస్తుంది. నాలో లోటుగా ఉన్న ఆత్మీయ రోగాల్ని గుర్తించి తగిన ప్రార్థన, సేవ, వాక్యం అనే వ్యాయామం చేస్తు ఆత్మీయాహారాన్ని భుజిస్తూ అతి జాగ్రత్తగా ఉండకపోతే, గ్రుడ్డితనం, గుండెపోటు, ఊపిరితిత్తుల వ్యాధి, అరగని వ్యాది తప్పవు" అని అన్నాడు.

ప్రభువిచ్చిన మరొక క్రొత్త జీవితాన్ని అతి జాగరూకతో డాక్టరు సలహా పాటించి ఆనందంగా సాగిపోయాడు డేవిడ్ శ్రమలు తప్పవు ఆశావాదంతో ప్రతి సమస్యను నేర్పుతో ఓర్పుతో ఎదుర్కోవాలని వారికి తెలుసు.

ఒకసారి జోనీ పని చేస్తున్న సంస్థలు తనతోటి సహోద్యోగి సేహభావంతో ఉంటూనే ఆమెను ఒక నేరంతో పాలిభాగస్తురాల్ని చేసిర అధికారుల ఆగ్రహానికి గురిచేసింది. జోనీ ప్రమేయమేమీ లేదు పాపం. ఏ పొరపాటు చేయలేదు. ఈ కారణాల వల్ల జోనీ అందుకోవలసిన ఉద్యోగంలో ప్రమోషన్ ఆగిపోయింది.

జోనీ ఆవేశంతో ఊగిపోలేదు. చడామడా తిట్టలేదు. యజమానికి విషయం వివరించి తన స్నేహితురాలి నేరాన్ని వివరించలేదు. ఆమె నిజాయితీని వివరించుకోవాలని పదే పదే మనస్సు గలిబిలి చేసింది. నిజాయితీ సవాలు చేసింది. కానీ జోనీ దేవుని కిష్టమైన బిడ్డగా ప్రభువు క్షమతో నేరం చేసిన స్నేహితురాల్ని హృదయ పూర్తిగా క్షమించి ఆగిపోయిన ప్రమోషన్ గూర్చి మర్చిపోయి క్రీస్తు అనుచరిగా శత్రువులను క్షమించింది. ప్రతి రోజూ ఏదో ఒక ఉపయోగకరమైన సేవాకార్యక్రమాల్ని చేపట్టి జోనీ తన బాధను

మర్చిపోవడానికి ప్రయత్నించింది. యితరులకు ఆనందాన్ని కల్గించే అంశాలు వెదికింది. ఆశాభావంతో దేవుని వైపు చూస్తూ ఎంతో ప్రేమతో లాలించే భర్త డేవిడ్ అవసరాలు శ్రద్ధగా చూచుకుంటూ వారి ప్రేమకు ప్రతిరూపాలైన చిన్నారి బిడ్డల ముద్దు మాటలతో సహృదయాలైన బంధువులు ఆత్మీయులు స్నేహితులు తనను ప్రేమించి అభిమానించే అభినందించే కృతజ్ఞత వెల్లడి చేసే కార్డులు చూస్తూ మురిసిపోయేది.

కృతజ్ఞత, కృతఘ్నత ఒక అక్షరమే తేడా తూర్పు పడమరలంత దూరం ఒకటి మేలు తలంచడం. మరొకటి మేలు మరువడం.

గుజరాత్ రాష్ట్రంలో భూకంపంలో ఒక యువతి కుడి చేయి దూలము క్రింద యిరుక్కుపోయింది. కుడి చేయి తొలగించాలని సూచించారు. “దూలం క్రింద చూస్తూ నా కుడి చేతిని నేను కోల్పోయినా నేనింకా సజీవంగా ఉన్నందుకు దేవునికి కృతజ్ఞురాలను. నేను మరణించకుండా దేవుడే నన్ను కాపాడాడు. నాకు ఎడమ చేయి ఉంది కదా! దానితో వ్రాయడం అభ్యాసం చేస్తాను. ఎందరో ప్రాణాలు కోల్పోయారు. దేవుడు నా ప్రాణాన్ని కాపాడాడు. సదా కృతజ్ఞురాల్ని” అని అన్నది. పరిశుద్ధాత్ముని ద్వారా ముందు మన హృదయాల్లోకి దేవుని కనికరాలు చొచ్చుకుంటేనే గానీ మన పొరుగువారిని మనము ప్రేమించలేము.

# యెహోవా నా కాపరి అందరి కాపరి

క్రీస్తు తన అనుచరులను గొఱ్ఱెలని పిలిచారు. అవి కాపరిపై మంచి నమ్మకం పెట్టుకుంటాయి, స్వరం వింటాయి. ఆ మంచి కాపరి ఆధ్వర్యాన నిశ్చలంగా నిబ్బరంగా ధైర్యంగా జీవిస్తాయి.

స్పందించే హృదయ ప్రేమను తెలుపగల్గిన వారెవరు? యెహోవా మంచి కాపరియు. యావె అనే మాటకు హెబ్రీక్రియ ఉండుట చాలిన వాడుగా నుండుట. 1. దావీదు ఒక కాపరి. 1సము. 17:28 ఎడారులలో స్వల్ప సంఖ్యలో నున్న గొర్రెలు మేపేవాడు. జీవిత పాఠాలు నేర్చుకొను మంచి స్థలము ఒంటరి తనంలో ఎడారియే. మంచి కాపరి అని గొర్రెలకు అవగాహన కల్గితేనే గురి నమ్మకం కల్గి వెంబడిస్తాయి. ప్రతి కాపరికి గొర్రెల నడవడి అలవాట్లు గుణ లక్షణాలు, గుర్తులు తెలుసు వాటిని సంరక్షించడంలో మెలుకువలు తెలుసు. రెండు కాపరుల పిలుపులో తేడా గుర్తిస్తాయి. హెబ్రీ 13:5-6 నిన్ను విడువను ఎడబాయని మంచి కాపరి స్వల్ప అపాయము రాకుండా తప్పించి మంచి పచ్చికనిచ్చి శాంతి జలాలనిచ్చి సింహం వలె గర్జించు సాతాను బారి నుండి తప్పక తప్పిస్తాడు.

గొర్రెల కాపరి వలె ఆయన తన మందను మేపి. తన బాహువులతో గొర్రె పిల్లలను కూర్చి రొమ్మున ఆనించుకొని మోయును. పాలిచ్చువాటిని ఆయన మెల్లగా నడిపించును. పసికూనలను జాగ్రత్తగా మోయగలడు. అంగవైకల్యం గలవాటిని పాలిచ్చేవాటిని, వృద్ధాప్యముతో బాధపడే గొఱ్ఱెలను, వ్యతిరేకించి ఎదురాడు వాటిని, పిరికివాటిని, మొండి వాటిని కనిపెట్టి కాపాడు కాపరి. గొర్రెలనే కాదు ఖగోళంలో నక్షత్రముకు పేరు పెట్టగల వాడు మన కాపరి.

గొఱ్ఱెల గొప్ప కాపరియైన యేసు, నశించిన దానిని వెదికి రక్షించు మంచి కాపరి క్రీస్తు.

1. కాపరి హృదయం – ప్రాణం పెట్టేందుకు సిద్దమగును
2. కాపరి కాళ్ళు – ప్రజలను కనిపెట్టి (గొఱ్ఱెల) చూచును.
3. కాపరి నమ్మకత్వం – నిరాదరణగా వదిలి పెట్టదు సంరక్షించి కాపాడును
4. కాపరి శక్తి బలాలు – తోడేళ్ళ నుండి సింహం నుండి (సైతాను నుండి) తప్పించును.

పేతురు తన స్వల్ప జ్ఞానంతో గొప్ప ప్రధాన కాపరి ప్రత్యక్షత తెల్పిన వివరాలు. కాపరిగా ఉండాలని ఉందా? మెళుకువలు నేర్చుకోవాలి. బలముచేకాక ఇష్టపూర్వకంగా దేవుని మందను కాయాలి. ప్రధాన కాపరి ప్రత్యక్షమయి మహిమ కిరీటమిస్తారు. ప్రతి విశ్వాసి, తానున్న చోట, దేవుడు కోరిన చోటు దేవుని యింటి వద్దే తీర్పుంటుందని కష్ట సమయాల్లో తప్పించుకోక, జీతగాళ్ల వలెకాక, నిజమైన కాపరులుగా ప్రోత్సహించబడాలి. పెద్ద అనే మాట అధికారంలోనున్న వారి పరిపక్వతనూ అధ్యక్షుడు పదవిలోగల బాధ్యతలను తెలుపుతాయి. అగ్ని వంటి శ్రమలు వచ్చినప్పుడు నడిపింపుకోసం కాపరిని చూస్తారు.

**విజయవంతమైన కాపరికి కావలసిన అనుభవాలు.**

1. 1పేతురు 5:1, క్రీస్తుతో వ్యక్తిగతానుభవం

క్రీస్తుతో రూపాంతర అనుభవం, దీనత్వంతో చేయు పరిచర్య తువ్వాలు పట్టి కాళ్ళు తుడిచేది అని గ్రహించాడు.

2. 1పేతురు 5:2,3 దేవుని గొఱ్ఱెలను ప్రేమతో శ్రద్ధతో చూచుట, మందను సంతోషపెట్టే కోరిక చాలా అవసరము.

మానక బుద్ధి చెప్పుచూ మెళకువగా ఉండమని తెల్పారు. పాములు, విషపూరిత మొక్కలు, క్రూర జంతువుల బారి నుండి తప్పించి, స్థిరత లేని గొర్రెల పట్ల అతి జాగరూకతతో చూడాలి. వ్యక్తిగత శ్రద్ధ పాటించాలి. సమయము వెచ్చించాలి. అవసరత గల ప్రతి

వారితో మాట్లాడి ధైర్యమిస్తూ సాక్ష్యమిస్తూ నడిపించాలి. శ్రద్ధ అనంతమైనది. మానవాతీతమైనది కాక దైవ శక్తితో చేయాలి.

అన్ని విషయాల్లో దేవుడు మహిమపర్చబడాలి. కాపరి నాయకుడై నిజక్రైస్తవుడై క్రీస్తుతో బలమైన బాంధవ్యంకల్గి, ప్రజల యెడల ప్రేమతో కూడిన భారంతో యేసు క్రీస్తును సంతోషపెట్టే ఆశకల్గి యుండి అవిరామ సేవ చేస్తూ యేసుకు మంచి అనుచరులుగా సాగిపోతూ దేవుని మహిమపర్చి వాడబారని మహిమ కిరీటార్హులు కావాలి.

# తెలుసుకోవలసిన సత్యాలు

By: N.D. Krupavaram, U.S.A.

1. ప్రపంచములోని దేశముల సంఖ్య – 208
2. ప్రపంచ జనాభా 650 కోట్లు
3. ఆమేన్ అనగా – అవును, జరుగుగాక (ప్రపంచ అన్నీ భాషలలో ఆమెన్)
4. హల్లెలూయ – దేవునికి స్తోత్రము కలుగుగాక (ప్రపంచ అన్నీ భాషలలో హల్లెలూయ)
5. బైబిల్ ముద్రింపబడిన అన్ని భాషల సంఖ్య – 1500 పైన
6. ఒక బైబిల్ ముద్రించుటకు పట్టు కాలము – 10 సం॥
7. బైబిల్ వ్రాయడానికి – 1600 సం॥ పట్టింది.
8. బైబిల్ లోని పుస్తకాలు 66, అధ్యాయాలు 1189, వచనాలు 5355

   పాత నిబంధన గ్రంధాలు 39, అధ్యాయాలు 920, వచనాలు 3856

   క్రొత్తనిబంధన గ్రంధాలు 27, అధ్యాయాలు 269, వనాలు 1499
9. బైబిల్ వ్రాసిన ప్రవక్తలు 40 మంది. యూదులు = 39 మంది, అన్యుడు లూకా ఒక్కడే.
10. ఎక్కువ వచనాలు గల అధ్యాయం 119 కీర్తన (176 వచనాలు)
11. పెద్ద వాక్యము – ఎస్తేరు 8:9, బైబిల్‌లో హిందు దేశము అని ఎస్తేరు 1:1, 8:9 లో వుంది.

12. చిన్న వాక్యము 1థెస్స 5:19 (ఆత్మను ఆర్పకుడి)
13. యేసు ప్రభువు శిష్యులు 12 మంది (మత్తయి 10:2-4)
14. ఆదాముకు క్రీస్తుకు మధ్య కాలము 4000 సం॥
15. ప్రపంచాన్ని మొదటగా నెబుకద్నెజరు పాలించెను.
16. కనాను చేరిన వారు కాలేబు, యెహోషువా 40సం॥ ప్రయాణంలో జన్మించినవారు.
17. యేసు క్రీస్తు బొమ్మ వేసిన వారు డా॥ ఆర్. డివెన్సు 16 శ॥లో
18. భయపడకుడి అనే మాట - 365 సార్లు బైబిల్ వుంది.
19. జలము లేక నీరు అనే మాట 666 సార్లు వుంది. ఇది సాతాను సంఖ్య
20. ఆదాము బ్రతికిన కాలము 930 సం॥
21. పుట్టలేదు గాని చనిపోయిన వారు - ఆదాము, అవ్వ,
22. పుట్టి చనిపోని వాడు - హానోకు, ఏలియా.
23. పుట్టి చనిపోయి తిరిగి లేచినవారు - యేసు క్రీస్తు
24. మొదట ప్రార్థన చేసిన వారు షేతు. ఆది 4:8
25. చివరి ప్రార్థన ప్రకటన 19:16
26. మొదట మరణించిన వాడు - హెబేలు. ఆది 4:6
27. యాకోబు (ఇశ్రాయేలు) కుమారులు - 12 మంది. 1. రూబేను 2. షిమ్యోను 3. లేవి 4. యూదా 5. ఇశ్శాఖారు 6. జబూలూను 7. దాను 8. నఫ్తాలి 9. గాదు 10. ఆశారు 11. యోసేపు 12. బెన్యాయమీను.
28. 12 గోత్రాలవారు 1) రూబేను 2) షిమ్యోను 3) యూదా 4) ఇశ్శాఖరు 5) జెబూలూను 6) దాను 7) నఫ్తాలి 8) గాదు 9) అశేరు 10) మనష్షే 11) ఎఫ్రాయిము 12) బెన్యామీను
29. రోమన్ కేథలిక్స్ నుంచి మార్టిన్ లూథర్ బైబిల్ ప్రతి ఒక్కరు చదివే స్వేచ్ఛ కల్పించిన దినము. మతోద్ధరణ - 1517 అక్టోబర్ 31.
30. నోవహు ఓడ తయారు చేసిన కాలము 120 సం॥

31. పాత నిబంధన గ్రంధము 4 బాగములుగా చేసిరి.

1) 5 కాండములు – గ్రంధ వచనం లేక – ధర్మశాస్త్రము.

2) యెహోషువ నుండి ఎస్తేరు గ్రంధము వరకు చరిత్ర లెలిపే గ్రంధాలు.

3) యోబు నుండి పరమగీతముల వరకు పద్య గ్రంధాలు.

4) యెషయా నుండి మలాకి వరకు ప్రవక్తల గ్రంధములు

32. క్రొత్త నిబంధన 4 భాగాలుగా విభజించినారు

1. సువార్తలు 2. అపోస్తుల కార్యములు 3. అపోస్తులు వ్రాసిన 21 పత్రికలు 4. ప్రకటన గ్రంధము

33. ప్రధాన దేవదూతలు – ఏడుగురు. 1. మిఖాయేలు 2 గాబ్రియేలు 3. రెఫాయేలు 4. ఉరియేలు 5. చమూవేలు 6. జోషియేలు 7. లూసిఫర్. లూసిఫర్ త్రోసివేయబడిన తరువాత (సాతాను)గా పిలువబడినాడు. లూసిఫర్ స్థానము "జాడికియేలు" నియమించబడ్డాడు.

34. దేవుని సైన్యం (దేవదూతలు) 1000 కోట్లు

35. దేవుని దూత పొడవు 80 అడుగులు

36. ఇశ్రాయేలీయులకు దేవుడు చూపిన పండుగలు :

1. పస్కా 2. పులియని రొట్టెల పండుగ 3. ప్రభువు ఫలాల పండుగ 4. పెంతెకోస్తు పండుగ 5. ప్రాయశ్చిత్తార్ధ పండుగ 6. పర్ణశాల పండుగ

37. 1945 లో జాన్ గుటన్ బర్గ్ ప్రింటింగ్ మిషన్ జర్మనిలో కనుగొని, పరిశుద్ధ బైబిల్‌ను ముద్రించెను.

40. శిలువ పైని విలాసము I N R I నజరేయుడైన యేసు, యూదుల రాజు

**శిష్యులు దేవుని యందు నిద్రించిన స్థితి**

1. పేతురు అనబడిన సీమోను – తల క్రిందులుగా శిలువ వేయడినవాడు.

2. అతని సహో॥ అంద్రెయ – "×" ఆకారముగా ఉన్న శిలువలో మరణించెను.

3. జెబదయి కుమారుడైన యాకోబు – శిరశ్చేదనము.

4. అతని సహో॥ యోహాను – కాగుచున్న నూనెలో వేసినను మరణించలేదు (సహజ మరణం)
5. ఫిలిప్పును – కొరడాలతోను రాళ్లతోను కొట్టి చంపారు.
6. బర్తులోమయి – చర్మము ఊడదీసి చంపారు.
7. తోమా – తమిళనాడులో విగ్రహారాధికులు బల్లెముతో పొడిచి చంపారు.
8. సుంకరియైన మత్తయి – కత్తితో నరికి చంపారు.
9. అల్ఫయి కుమారుడైన యాకోబు – కర్రలతోను, రాళ్లతోను చితకగొట్టి చంపారు.
10. తద్దయి కుమారుడైన లెబ్బయి – రంపములతో కోయబడినాడు.
11. కనానీయుడైన సీమోను – రంపములతో కోయబడినాడు.
12. ఇస్కరియోతు యూదా యేసును శిలువకు అప్పగించి ఉరి వేసుకొని చనిపోయెను.
13. ఇస్కరియోతు యూదా స్థానంలో నియమింపబడిన మత్తియ్య రాళ్ళతో కొట్టబడి శిరచ్ఛేదనము చేయబడ్డాడు.

# శ్రమలో మొఱ్ఱపెట్టుట గొప్ప భద్రతను ఆహ్వానించుట

కట్టుదిట్టమైన కుటుంబము జీవితంలో అతి శ్రేష్టమైన ఈవి. క్రైస్తవ కుటుంబము ఊరికే ఏర్పడవు నిర్మించబడతాయి. కుటుంబపరంగా ఎదుర్కొన్న ఆపదలు శోధనలు, శ్రమలు సంతోషాలు, ఆనందాలు, విజయాలు, అపజయాలు దేవుడేర్పరిచిన విలువైన జ్ఞాపకాల బహుమానాలే. దైవ భక్తిగల తల్లి ఉండే అక్కడ రక్షణ, భద్రత నిండుతనం సంతృప్తి తప్పక ఉంటుంది. మనం ఒకరికొరము ఇచ్చుకునే గొప్ప బహుమానం సమయం. కుటుంబాలలో గడిపే సమయాలు చాలా విలువైనవి. యింట్లో ఎదుర్కునే దిగుళ్ళు చింతలనే కలుపు మొక్కలు పెకలించడానికి మోకాళ్ళ మీద వంగాలి. గ్రేసమ్మగారు ప్రార్థనా పరురాలు.

సాయంకాలము ఉదయం మధ్యాహ్నం మొఱ్ఱపెట్టి ప్రార్థించుటకు యిష్టపడే తల్లి. భర్త జేమ్స్ గారి అనారోగ్యం వల్ల ఉద్యోగం మానివేసాడు. బిడ్డలిద్దరినీ, భర్తను ఎంతో

ఆప్యాయంగా సంరక్షించుకుంటూ అప్పుడప్పుడు కుటుంబ సమేతంగా విహార యాత్రలకై సమయాన్ని వెచ్చించి ఆనందపర్చడం ఆమె కిష్టం.

అది వేసవి కాలం బగ్ బేర్ లేక్ ప్రాంతం ఎంతో ప్రసిద్ధి గాంచిన స్థలము. కొన్ని వేలమంది వస్తూపోతూ ఉంటారు. బిల్, మైక్ బిడ్డలతో భర్త జేమ్స్‌తో మరుసటి రోజు ప్రయాణం చేయాలనే ఆలోచనతో నిద్రపట్టలేదు. రేపెప్పుడు వస్తుందా? ఆ నీళ్ళలో దూకి ఆడుకోవాలి. యిసుకలో గూళ్ళు కట్టుకోవాలి. అందమైన గవ్వలు ఏరుకోవాలి అని పిల్లలు ఆలోచిస్తున్నారు. ప్రభూ, రాకపోకలలో మమ్ములను కాపాడి తగిన ఆనందాన్ని ప్రసాదించు అని వినయంతో ప్రార్థించింది. పట్టణాలలో రద్దీలో గలగలతో ప్రకృతి అందాలు మరుగైపోతాయి. అందమైన సూర్యకాంతి పచ్చని చెట్లపై పడి వింత కాంతులనిస్తుంది.

మనుష్యుల సందడి లేని ప్రాంతంలో జేమ్స్ గారి కుటుంబం చేరారు. ఎటు చూచినా కోలాహలం సందడిగా ఉంది. బీచ్‌లో జనాలు నిండే సమయంలో చిన్న వాడు మైక్ ఇసుక గూళ్ళు కట్టుకుంటున్నాడు. పెద్దవాడు జన సందోహంలో కలిసి నీళ్ళలో దిగి కేరింతలు కొడ్తూ తల్లిదండ్రులకు కనుమరుగయ్యాడు. గజయీతగాళ్ళు సమీపంలోనె ఉన్నారు.

ఒక్క క్షణం కాలం స్థంభించింది. యింకేముంది బిల్ గారు కేకలు విన్పించాయి. "రక్షించండి, రక్షించండి చాలా ప్రమాదంలో ఉన్నాను రక్షించండి" అనే అర్తనాదం విన్పించింది. జేమ్స్‌కి అసలే కీళ్ళవాతం సరిగ్గా చురుగ్గా నడువలేదు. తల్లి గ్రేస్ వెంటనే మోకరించి ఎలుగెత్తి మొఱ్ఱపెడ్తూ ప్రభువా భయం సంభవించింది నిన్ను ఆశ్రయిస్తున్నాను. కీర్తనలు 56:3,4 ఈ దీనుడు మొర్ర పెట్టగా యెహోవా ఆలకిస్తాడు.

యెషయా 57:15, నలిగిన వారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును వినయముగల వారి యొద్దను దీనమనస్సుగవారి యొద్దను నివసించుచున్నాను. హెబ్రీ 13:5, నిన్ను విడువను ఎడబాయను నిబ్బరంగా ఉండు వాక్యాలన్నీ నోటితో గొణుక్కుంటూ గజయీత గాళ్ళ పురమాయించింది. గ్రేస్‌కి తెలుసు ప్రభువు సిలువ త్యాగంలో మనకిచ్చిన విలువైన అభయం, ఆవేదనలో అనుభంధం, అశృవులలో ఆశీర్వాదం. అర్పణలో అంకురం, అంతంలో అమరత్వం యిచ్చే దేవుడు కృమ్మరించిన హృదయంలో కీర్తన 62:8, కన్నీటిలో దాపరికం తగునా ఆయన సన్నిధిలో మీ హృదయంలో అన్న మాటలు ఆపత్కాలములో నమ్ముకొనదగిన సహాయకుడవు నీవే యేసు, నీవే అంటూ రోదిస్తూ అటూ ఇటూ పరుగెత్త సాగింది. మైక్ ఏడ్పు అందుకున్నాడు. జేమ్స్‌గారు నిశ్చేష్టుడై కళ్ళు మూసుకొని మౌనంగా ప్రార్థిస్తూనే ఉన్నాడు కదలలేదు పాపం.

శరణు జొచ్చితి యేసు నా శక్తిహీనుడయిన బిల్‌ని కాపాడు అంటూ అరుస్తూ ప్రార్థిస్తూనే ఉంది. గజయీతగాళ్ళకు పని తగిలింది. వారి పని వాళ్ళు చేస్తున్నారు. ఎక్కడా బిల్ జాడలేదు. కన్నీళ్ళతో కళ్ళు మసకలు గ్రమ్మాయి. అంతలో ఒక బాలిక 13 సంవత్సరాల వయస్సుగల అందమైన బాలిక నీళ్ళలో ఉండి చేయి ఊపింది. ఆంటీ, భయపడవద్దు మీ అబ్బాయిని నేను రక్షించగలను. మీకు తప్పక అప్పగిస్తాను. ధైర్యంగా ఉండండి" అని బిగ్గరగా అరచి చెప్పింది. కేవలము బిల్‌ని రక్షించడానికి కాచుకొని కూర్చున్నట్లుంది ఆ బాలిక పరిస్థితి. మరలా ఆ పాప నీటిలోకి దూకి గాలించడం ఆరంభించింది. ఒక్క క్షణంలో బిల్‌ని పొదివి పట్టుకొని తన గడ్డం క్రింద బిల్ తల ఆనించి పట్టుకొని దాదాపు ఈడ్చుకుంటూ రక్షించింది. చిన్న బాబు మైక్ అరుపులు హోరెత్తాయి. తల్లి బిల్‌ను హత్తుకొని ఆనందబాష్పాలు కన్నీటి ప్రవాహాలు కాగా దేవుని స్తుతించింది. దేవునికి స్తోత్రం హల్లెలూయా కుటుంబమంతా యిదే నినాదంతో హోరెత్తిపోయింది. అంతలో గ్రేస్ పరుగెత్తుకొని వెళ్ళి తువ్వాళ్ళు తెచ్చి బిల్ తల తుడువ సాగింది. బిల్ పెదవులు నీలి రంగులో పాలిపోయి ఉన్నాయి.

అతని చుట్టుకొని ఆత్రంగా చేసే పరిచర్యలో సహాయం చేసిన బాలికను ఉపేక్షించింది. వెంటనే తేరుకొని "పాపా నా బిల్‌ని రక్షించినందుకు నిండు కృతజ్ఞతలు తల్లీ. రామ్మా నీవు కూడా తడిచిపోయే ఉంటావు. పాపా నీకా నీటిలో తిరగడం అలవాటనుకుంటాను. చలికి నీవేమీ ఒణుకుటలేదు" అంది గ్రేస్. నిర్భయంగా నిశ్చలంగా నిలబడిన అమ్మాయికి తువాలు అందించాలని చూచింది. అది అందుకుందా అమ్మాయి. క్షణం గ్రేస్ కళ్ళుమూసికొని మరలా దేవునికి కన్నీటితో ఆపదనుండి సంరక్షించిన దేవుని స్తుతించడం ఆరంభించి కన్నులు తెరిచి చూసేసరికి అమ్మాయి లేదు. తుండు క్రింద పడి ఉంది. అది చాలా పొడిగా ఉంది. ఎటూ వెళ్ళింది అంటూ అంతా కనుచూపుమేర కలయ చూస్తూనే ఉంది. ఆమె జాడలేదు. ఎక్కడనుండో ప్రత్యక్షమై సహాయపడి అంతర్ధానమై పోయింది.

ప్రార్థనలకు జవాబిచ్చిన దేవునిపై ఆ కుటుంబమంతా విశ్వాసంలో బలపడి దేవుని ప్రేమలో సాగిపోతున్నారు. నిజమే ప్రార్థన విశ్వాస జీవితానికి అతి ప్రాముఖ్యమైన అంశం, అతిశక్తిగల ఆయుధం, అత్యంత ఉల్లాసం కల్గించే అనుభవం, అత్యంత పరంపరకు హేతువు. మోకాళ్ళ మీద ఉండి ప్రార్థించగా ప్రతిఫలం కల్గుతుంది. హృదయ భారం సుళువుగా అవుతుంది.

# వివాహ బంధంలో మూడవ వ్యక్తి క్రీస్తే

క్రిస్ సింధియా కాబోయే వధూవరులుగా ఆరు బయట అందంగా చక్కని పార్టీ చేసికోవాలని తలంచారు. కానీ ఆటంకాల వల్ల నిరుత్సాహపడ్డారు. క్రిస్ తండ్రికి యీ వివాహం యిష్టంలేదు. అభిప్రాయబేధాల వల్ల "క్రిస్, నీ పెళ్ళికి నేను రాను" అని చెప్పేశాడు. క్రిస్ చాలా దుఃఖపడ్డాడు, కాళ్ళవెళ్ళా పడి బ్రతిమిలాడాడు. క్రిస్ కుటుంబము చాలా పరిమితము. తల్లిని రెండు సంవత్సరాల క్రితమే పోగొట్టుకోగా, తోబుట్టువులంతా తాతగారు అతనిని వదలి దూరంగా వెళ్ళి స్థిరపడ్డారు. క్రిస్ ఒంటరిగా రోధిస్తున్నాడని చూచిన సింధియా కూడా చాలా వ్యధకు గురైయింది.

ఆ రోజే క్రిస్ ఏమీ తోచక, బల్ల మీద కనపడిన పుస్తకాన్ని చదవడం ప్రారంభించాడు. గైడ్‌పోస్టు మాస పత్రిక అధినేత డాక్టరు పీల్‌గారి ఆశావాదం భావాలున్న పుస్తకం. సారాంశం చాలా బాగుంది, ఆదరణనిచ్చింది. "దేవుని ధనాత్మక్రియ పని చేయాలంటే ద్వేషానికి తావుండరాదు, బేధాభిప్రాయాలకు తావుండరాదు, ఎవరిపై ఏ కోపతాపాలకు తావుండరాదు, దురభిప్రాయాలెంత మాత్రం ఉండతగవు. యింకా మరెన్నో ఆత్మీయ సత్యాలున్నాయి.

యేసుతో వధూవరుల మూడు ముళ్ళ బంధం. వివాహం అన్ని విషయాల్లో ఘనమైనది. బంధం అనుబంధం ఆనందం, వివాహమే ఒక బంధం. వివాహ బంధం, జీవిత బంధం. నీటిని ద్రాక్షారసంగా మార్చి తన మహిమను ప్రత్యక్షపరిచిన శిష్యుల విశ్వాసాన్ని బలపర్చారు. పెండ్లి గౌరవాన్ని కాపాడాలంటే, బావిలో చేదిన నీరును క్రీస్తు దీవించగా పరిచారకులు పంచగా మంచి ద్రాక్షారసమయింది.

1. ద్రాక్షారసం సంతోసానికి గుర్తు, కీర్తనలు 104:15, దాంపత్యంలో సంతోషం అంతరించినప్పుడు సంపూర్ణ సంతోషం కావాలని ప్రార్థిస్తే అవదులులేని ఆనందాన్ని అనుగ్రహించేది క్రీస్తే.

2. చివరిగా పంచిన ద్రాక్షారసం రుచించినట్లు మీ దాంపత్యం మదురాతి మధురంగా వయస్సులో పెరిగినా ప్రేమ తరిగిపోకుండా వర్ధిల్లేలా చూచుకోవాలి.

వివాహబంధంలో పరస్పర ప్రేమ చాలా అవసరము 1పేతురు 3:7, జీవమును కృపావరములో పాలివారమని భార్యలను సన్మానించాలని చెప్పాడు. ఒకరినొకరు ఘనపరచుకున్నప్పుడు మనము దేవునిని ఘనపరుస్తాము. ఉదా:- ఒక భర్త భార్యకై తలుపు తీసాడు. మరొక స్త్రీ "ఆమె తీసికోగలదు కదా" అనగా ఆ భర్త జవాబు "నా భార్య తలుపు తీసికోలేదు. కాబట్టి నేనీ పనిచేయడం లేదు. ఆమెను ఘనపరచడానికి నేనీ పనిచేస్తున్నాను. అదే క్రీస్తుకి మన పట్ల ప్రేమ.

వైవాహిక జీవితంలో విజయానికి మూలము సరియైన వ్యక్తిని కనుగొనడం కాదు. నీవు సరియైన వ్యక్తిగా మారడమే ముఖ్యము. 1పేతురు 3:3-4, మీ హృదయపు అంతరంగ స్వభావము మీకు అలంకారముగా ఉండవలెను. అందరూ, ఆనందంగా సంతోషంగా ఉంటారన్న గ్యారెంటీ ఏమీ లేదు కొన్ని సార్లు కథ అడ్డం తిరుగుతంది. ఎంత నెమ్మదిగా ఉండాలనుకున్నా తిరస్కారాలు, విరోధాలు, కలతలు, దుఃఖాల్లో మునిగిపోతూ ఉంటాము.

వివాహ జీవితంలో ఆనందం లేకపోతే దానంతటి గుండె మంట మరొకటి లేదు. వైవాహిక జీవితంలో కష్టాన్ని అంటే హృదయపు అంతరంగ స్వభావంలో దేవుడు పూనుకొని సరిచేయగలడు. మన భాగస్వామి (భార్య లేక భర్త) లోని తప్పును మాత్రమే చెప్పేసుకుంటే యిద్దరి హృదయాల్లో ఉన్న చెడుగును (పాపాన్ని) తీసివేయమని నిష్కపటంగా ప్రభువును వేడుకోవాలి.

ఆ దేవుడే దానిలో సున్నితంగా, క్రమంగా దయతో క్రియ చేయగలడు. మనము మనలను ఎక్కువగా ఎంచుకుంటాం. అయితే మనం ఆలోచనాపరులము, సహనం గలవారం, నాగరికులము, దయగలవారము, ఉదారంగా యిచ్చేవారం, నిగ్రహంగల వారము కాక ఎలాంటివారమో అప్పుడే తెలిసికోవడం మొదలు పెడతాము. మనకు జరిగే అన్యాయాలు ద్రోహాల మధ్య క్రీస్తు రక్షకుని క్షమాపణ, మంచి చేయడం, ప్రేమించడానికి ఆత్మ సహాయం ఎంతో కావాలని గ్రహిస్తాము.

కొన్నిసార్లు (భర్త / భార్య) లో మార్పు రాకపోవచ్చు. ప్రభుసహాయంతో మనమే మారగలము. మన వైవాహిక జీవితంలోని అపశృతులన్నీ తొలగిపోక పోయినా దేవుని కృప ఎంతో బాగుచేసి, క్రియ చేస్తుంది.

కొన్నిసార్లు భార్య భర్తలు ఒకప్పుడు తాము కలిసి పంచుకున్న ఆశలు, స్వప్నాలను మరచిపోవచ్చు. గతంలో పొందిన వైఫల్యాలను, నిరుత్సాహాలను గుర్తు చేస్తూ ఉంటుంది. క్రీస్తు మనలోని నీచత్వాన్ని మరచిపోయి శ్రేష్ఠత్వాన్ని వెలికి తీసికొని రావడానికే ప్రయత్నిస్తాడు. ప్రభువే ఆ ప్రేమ వెలుగులో చల్లారిపోయిన భాగస్వామి ప్రేమను తిరిగి కనుగొనడానికి సహాయం చేస్తారు.

వివాహాలు పరలోకంలోనే నిర్ణయం కావచ్చు. కాని వాటిని జరిగించాల్సింది మాత్రం ఈ భూమిపైనే. భార్యభర్తల అపరిపక్వ ప్రవర్తన వల్ల చుట్టు ప్రక్కల వారి మధ్య బిడ్డలుంటే వారి మధ్య వారంతా హేళనలు విమర్శలకు భయపడి బెంగపడతారు. ముడుచుకుపోతారు. కాళ్ళు విరిగిమూల పడేసిన కుర్చీల్లా నిర్జీవులుగా మారుస్తాయి.

చిన్న చిన్న సర్దుబాట్లు పెద్ద సుఖాలనిస్తాయి. పెద్దల అనుభవాలు ఒక లాంతరు దీపంలాగా తాను వెళ్లతలచిన మార్గంలో ఏముందో చూపించి మార్గదర్శకాలవుతాయి. వివాహ జీవితంలో ఎన్నో రకాల మనుష్యులతో కలిసి జీవించే అవకాశాలు పరిచయాలు, బంధాలు, వృత్తి పరంగా బంధుత్వాల ద్వారా ప్రయాణాల్లో, వ్యక్తులతో కాలం గడపడం తప్పదు. ఎన్నో విభిన్న అనుభవాల సమ్మేళనమే జీవితం.

1. ఈ మనస్సు తత్వాలు మాయలేడిలాగ వచ్చి వికృతంగా పరిస్థితులు తారుమారు చేసి మనలను అవిధేయుల్ని చేసి దేవునికి దూరపరుస్తుంది.

**ఉదా :–** ఆదాము హవ్వలతో సర్పం జాడ.

2. భూతంలా వెంటబడి తరుముతుంది. ఉదా :– వ్యభిచారభూతం దెలీలా చేసిన పాపం సంసోనును తరిమి తరిమి శక్తిహీనున్ని చేసింది.

3. పంచెవన్నెల రథంలాగ ఎక్కించుకొని పరుగులు తీయిస్తూ తడబాటున పడేస్తుంది. యెజెబెల్ రాణి జీవితంలాగ.

4. రాక్షసిలా ప్రత్యక్ష్యమై పీకుతుంది. ఉదా: అననీయా సప్పీరాలా డబ్బు వ్యామోహంలో పీక్కొని ప్రాణాలు కోల్పోయేలా చేస్తుంది.

5. మత్తుపదార్థాలు తీసికొన్నప్పుడు కోతిలాగా గంతులు వేయిస్తుంది.

**ఉదా :–** సౌలు రాజై కూడా అసూయతో గంతులేస్తూ దావీదుపై ఈటెదూసేలాగా చేసింది.

6. కొంతమందిని వనవాసం పట్టిస్తుంది. ఉదా:– హాగరు అవిధేయతతో శారా నుండి దూరమై లోబడక శ్రమలపాలయ్యేలా చేస్తుంది.

7. ఉప్పెనలాగ వచ్చి ఊబిలోకి లాగేస్తుంది. ఉదా : – ఫరో రథాలు సైన్యాలు పంతంతో, పగతో ఇశ్రాయేలులను చంపాలనే వారే ఊబికి బయల్యారు.

8. ప్రమాద రూపంలో వచ్చి మానసిక వికలాంగుల్ని చేస్తుంది. ఉదా :– లోతు భార్య అగ్ని శిక్ష నుండి తప్పించుకోవాలని తలస్తూనే మనస్సు వికలమైన లోకాశతో వెనుదిరిగి ఉప్పు స్థంబమైంది. 9. కొంతమంది జీవితంలో ట్రెర్రరిస్టులా వచ్చి హడలెత్తస్తుంది. యూదుల రక్షణకై ఎస్తేరు మొర్దెకైలు ప్రార్థించి ఉపవాసంతో ప్రార్థనలో సమస్యను సాధించు కోగల్గారు.

10. భల్లూకంలాగ పరిశృంగంలో బిగుస్తుంది. ఉదా :– సొలొమోను బహు భార్యల మోజు భక్తిహీనుణ్ణి చేసింది.

క్రిస్, సింధియా యిద్దరూ పుస్తక సారాంశాన్ని జీర్ణించుకొని పండంటి కాపురానికి ముఖ్య సూత్రాలన్నీ జీవితమంతా పాటించడానికి సంసిద్ధులయ్యారు. కలిసి ప్రార్థించారు. వారి ప్రార్థనలో ముఖ్యాంశాలు :

1. క్రిస్ తండ్రి పట్ల మనస్పాయాసం తీసివేసికొని ఆయన భావాల్ని అంగీకరించడం.

2. వివాహ కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని. యిక ఆ శుభ దినం రానే వచ్చింది. అందమైన సూట్‌లో క్రిస్ హుందాగా నలిచి మౌనంగా ప్రార్థిస్తున్న సమయంలో చక్కని దర్శనం పొందాడు. దేవదూత తెల్లని ఆకృతిలో మెల్లని స్వరంతో మాట్లాడింది. "ప్రియమైన క్రిస్, మీరెంత అదృష్టవంతులో మీకు తెలుసా. మీ వివాహానికి ఎవరు వస్తున్నారో తెలుసా? దేవుడే స్వయంగా వచ్చి దీవిస్తారు." క్రిస్, సింధియ ఈ అనుభవాన్ని పంచుకొని 2004 సం॥ సెప్టెంబరు 19వ తేది చలి వాతావరణంలో కాస్త ఒణుకు ప్రారంభమయిన సంయమంలో వివాహ వేదిక సమీపించారు.

వివాహ ప్రమాణాలు ముగిసాయి. ఆరు బయట చేరారు. క్రిస్ స్నేహితుడు ఆకాశాన్ని చూపిస్తూ "ఆహా!, ఎంత ఆహ్లాదకరంగా ఉందో చూచారా? దట్టమైన నీలిరంగులో ఆకాశమంతా మంచి చిత్రకారుడు పేయింటు చేసారా అనిపిస్తుంది. బంగారు రంగు సూర్య కాంతితో ఆకాశం వింత సౌందర్యం వెనుక దేవుని ఉనికిని స్పష్టంగా అనుభవించింది. క్రిస్, సింధియానే దర్శనం ఫలించింది. ఖాళీ పాదాలతో మైదాన ప్రాంతమంతా యిద్దరూ పసి పాపల్లా కేరింతలు కొడుతూ పరిగెత్తారు. పర్వత దృశ్యాలలో తొంగిచూస్తున్న చంద్రకాంతిలో దేవుడందించిన అపురూప వివాహ జీవితాన్ని ఆరంభం చేస్తున్న నవ వధూవరులు దైవము పట్ల నిండు కృతజ్ఞతతో స్తుతిగానాలు పాడారు. మరొక సారి ఈ జీవన తరంగాలలో ఈ జీవిత చదరంగంలో నీకు నేను, నాకు నీవు కలిమిలో, లేమిలో, వ్యాధిలో బాదలో వృద్ధాప్యంలోనే కాదు, మరణం యెడబాపు వరకు దేవునితో తోడుగా ముగ్గురము కలిసి జీవిద్దాం అని దృఢంగా నిర్ణయించారు "ఇదిగో సదాకాలం యుగసమాప్తి వరకు మీతో ఇమ్మానుయేలుగా ఉంటాను" యిదే యేసు వాక్కు.

# దేవుని ప్రేమ ప్రభావం స్పందించిన బాలిక దాతృత్వం

మెకంజీ, 8 సంవత్సరాల వయస్సుగల బాలిక. కథలు చదవడం ప్రాణం. అనాథబాలికలు, వారి అసహాయ స్థితి వారి పోషణ సవ్యంగా జరగని పరిస్థితులన్నీ ఆమె హృదయాన్ని కదిలించినవి.

ఆమె తల్లిదండ్రులు మార్గరేట్ దానియేలు గార్లు ఆమెకు పేదలపట్ల గల జాలి ప్రేమను గమనించి చేయూతనిచ్చారు. మెకంజీ తన పసి హృదయంతో తలంచిన తలంపును బట్టి ఆ పేద బాలబాలికలకు అత్యవసరంగా తినుబండారాలు, స్కూలు సంచి కొనిపెట్టాలని తలంచింది. వారిని సంతోష పెట్టడానికి ఒక మంచి బొమ్మను కూడా కొనిపెట్టదలచింది. మా నుండి మీ కందించే ప్రేమ కానుక అని చిన్న కార్డు నుంచే నిర్ణయం చేసారు. ఆమె యిచ్చిన స్ఫూర్తితో ఆ తల్లిదండ్రులు అవసరములో ఉన్న బాలబాలికలకు ప్రేమ కానుక సంచులను అందించడం ప్రారంభించారు. వీరి స్నేహితులు, సహోద్యోగులు మెకంజీ స్నేహితులు ప్రభావితమై మరిన్ని వందల సంచులు పంచడం ప్రారంభం చేసారు. త్వరలోనే 15,000 డాలర్లు సమకూడాయి. నేటికీ ప్రేమకానుక సంచుల బహుమతులు అందుతూనే ఉన్నాయి.

ఆ చిన్నారిలో అంతటి గొప్ప దాతృత్వ భావమేర్పడుటకు ఆధారమేమి? భక్తిగల తల్లిదండ్రుల పెంపకమే. ప్రేమ అనురాగం, సమర్థత, క్రమము, జ్ఞానం, అంకిత భావన, భక్తి, సంతోషంతో కూడిన ఉత్సాహపూరిత విశ్వాసం. ప్రశాంతతలో ఆశాభావంతో జీవించడం, పేదవారిపట్ల కరుణ, ప్రభువు పరిచర్యలో శ్రద్ధ యివన్నీ ఆత్మీయ ఫలాలతో పాటు కుటుంబంలో భక్తిలో ఫలించే ఆకువాడక నీటి ఓరన నాటబడిన చెట్టు కుటుంబమే. తల్లిదండ్రులు జన్మనివ్వడమే కాదు ఎలా జీవించాలో నేర్పాలి. వారిని ప్రేమిస్తూ, శిక్షిస్తూ, గద్దిస్తూ, ప్రోత్సహించుట మానరాదు.

విల్సన్ గారి కుటుంబం పంపిన ప్యాకెట్టులో పూలు, చెక్‌తో పాటు నీ ముఖం పై కెత్తుకో "దించుకోవద్దు" అంటే ధైర్యంగా నిలిచి జీవించాలి అని అర్థం. పదే పదే ఆ వాక్యాలు నోటితో ఉచ్చరిస్తూ తనింటికి సాగిపోయింది. ఆమె చిన్న హృదయం ఆనందంతో స్పందించింది. "నా తల్లి దండ్రులు ఎంతటి సహృదయులు! ప్రభూ, కన్నీటిని తుడిచి, దుఃఖితులకు ఓదార్పుగా, చిరునవ్వునందిచే నా తల్లిదండ్రులు పూజ్యులు. యింత మంచి కుటుంబాన్ని నాకిచ్చినందుకై నీకు నా కృతజ్ఞతలు దేవా "అని మూడీ ప్రార్థించగా అన్నయ్య లీ ఏకీభవించాడు. గ్రెగోరీ వంటి తండ్రిగా నా తండ్రి లేడనే ఆనందంలో

అకస్మాత్తుగా మూడీ, లీ కలిసి వారి నాన్న గారిని వారి చిన్నారి చేతులతో ఆలింగనం చేసికొని ముద్దులతో ముంచెత్తారు. హటాత్తుగా కారణం లేకుండా వారి చర్యకై ఆశ్చర్యంగా చూస్తున్న విల్సన్ గారికి తన భార్య కంటిలో సన్నని నీటిధార జవాబు తెల్పింది. సంపూర్ణ కుటుంబంగా ఆప్యాయతలకు నిలయంగా నిల్పిన దేవున్ని అంతా స్తుతించి, ఆరాధించారు.

ప్రతి క్రైస్తవ వ్యక్తి, జ్ఞానంగా కాపురం చేస్తూ, పరస్పర గౌరవ మర్యాదలతో జీవిస్తూ, దేవున్ని మహిమపరచమే వివాహంలో పవిత్రత. లోకమంతా ఏకమైనా, వేరు కాకుండా ఐక్యంగా జీవించమే పెండ్లిలోని ఘనత. దాంపత్య దీవెనలు సంసారిక శుభాలు మెండుగా దండిగా కలగాలంటే దేవున్ని హృదయంలోకి ఆహ్వానించాలి. దేవునికి కుటుంబ నాయకునిగా స్థానమిచ్చి క్రీస్తు రక్తంలో కుగబడిన రక్షణానుభవంలో, క్రీస్తు నామాన్ని ఘనపర్చే కుటుంబం ధన్యమైనది. సకల ఆశీర్వాదాల నిలయం పిల్లలే.

కూలిన కుటుంబాలు లేవనెత్తబడాలి క్రీస్తు ప్రేమ సుగంధాలు వ్యాపించాలి. ఆదర్శ కుటుంబంగా జీవిద్దాం.

# గెలిచిన కేకలు

నేటి సమాజంలో విచ్ఛిన్న కుటుంబాలు, అవిధేయతగల సంతానం, తల్లిదండ్రుల గుండెల్లో క్షోభతో యేసు పాదాల వద్ద చేస్తున్న కేకలే వినబడుతున్నాయి. తల్లి దండ్రులు విశ్వాసం, వారి కేకలు ప్రార్థన పిల్లలకు పశ్చాత్తాపం, రక్షణ కల్గించగలవు. నోరు గుండె రెండూ కావాలి. అదుపులేని వారి కోసం అలుపు లేకుండా కరుణించమని కేకలు వేయాలి. విరామము లేకుండా దేవుని పాదాలపై సాగిలపబడి మరువక, మానక కేకలు వేస్తే దీనమనస్సుతో వేడుకుంటే ఆ కేకలు యేసు చెవిలో మారు మ్రోగుతాయి. నేడు కేకలు వేయడం మనం మానితే రేపు వాళ్ళు నరకంలో కేకలు వేస్తారు. గెలిచే కేకలు వేసి వారిని గెలుద్దాం.

అనేకులు క్రీస్తను గూర్చి వింటున్నారు. కేకలు వేసి గెలుస్తున్నారు. అంటే ప్రకటించేవారున్నారు. పరిహాస ప్రసంగాలు వద్దు. పశ్చాత్తాపం కల్గించే ప్రసంగాలు కావాలి. ప్రసంగాల్లో జోకులు కాదు స్తోకులు కావాలి. ప్రసంగాల్లో సాక్ష్యాలలో యేసు కన్పించవలసింది. మన బోధల్లో, రచనల్లో పత్రికల్లో సంపూర్ణంగా కన్పించేది యేసే కావాలి. మనం కన్పించడం మొదలు పెడితే క్రీస్తు మరుగైపోతాడు. క్రీస్తునే చూపిద్దాం. గెలిచే కేకలు వేయుట నేర్పిద్దాం.

యేసు సిలువలో అరచిన కేకలు ఎందుకు? హెబ్రీ 2:15, మరణము యొక్క బలము గలవానిని అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకు జీవితకాలమంతయు మరణ భయము చేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించుటకు ఆయన రక్త మాంసములలో పాలివాడాయెను. యేసు మరణం సాతాను బలమునకు మరణం తెచ్చింది. మరణ విజేత యేసులో ప్రతి విశ్వాసికి నిండు నిరీక్షణ దొరికింది. వారి కేకలు గెలిచాయి. కానీ అవి కేవలము ప్రజల ద్వారా సాతాను వేయించిన కేకలు సిలువపై ఎక్కించే వరకే గెలిచాయి. ఆ పిదప సిలువపై యేసు పల్కిన కేకలే గెలిచాయి. యేసు మరలా బిగ్గరగా కేకవేసి ప్రాణము విడిచెను. మత్తయి 27:50-52, ప్రకృతి స్థంబించెను. భూమి వణికింది బండలు తెరువబడెను. దేవాలయ తెర చినిగెను. ప్రత్యక్ష సాక్షులు రొమ్ముకొట్టుకున్నారు. సిలువపై పల్కిన మాటలు చివరకు సమాప్తమైనదని గొప్ప శబ్దముతో కేక వేసారు. ప్రభువు పల్కిన చివరి కేకలు సంపూర్ణ ఆరోగ్యవంతునిగా ఆయన బలం కన్పిస్తుంది. కేకలు విషాదంగా కాక విజయ బేరిగా విన్పించాయి. ఆ కేకల్లో ఆందోళన ఛాయలేదు. ఆ కేకల్లో శక్తి బలం ధ్వనించింది.

1. సాతాను క్రీస్తు పసితనంలో 2సం॥ బిడ్డలను చంపదలచి క్రీస్తును చంపజూసాడు. 2. మరణంలో ప్రజల కేకలు ద్వారా సిలువకు అప్పగించాడు. క్రీస్తు మహిమపర్చడానికే సైతాను తల చితుకగొట్టి విజయోత్సాహంతో కేకవేసి మరి ప్రాణం యిష్టతతో ధైర్యంగా అప్పగించారు. శతాధిపతి హృదయం చించుకొని నీతిమంతుడు, అని నోరు తెరిచాడు. ఓడగొట్టాలని ప్రయత్నించిన సాతానును ఓడించగా చతికిలపడ్డాడు. క్రీస్తు కేకలు గెలిచాయి

ఓడిన కేకలు 1రాజులు 18:17,

1. బయిలు దేవత ముందు అరచిన కేకలు పరివృద్ధ దేవుని నామమున ప్రార్థించిన ఏలియా సవాలుకు ఓడిపోయారు.

2. మార్కు 5:7, సేన దయ్యం పట్టిన వాడు నాతో నీకేమి పని అని కేకలు వేసాడు. గెరా సీనులో యిద్దరి కేకలు వినబడ్డాయి.

3. క్రీస్తుకు వ్యర్థ కేకలు తెలుసు, వినయంతో విరిగి నలిగిన హృదయంతో అరిచే విశ్వాసి కేకలు గుర్తించగలరు. ఆ దయ్యాల కేకలు ఓడాయి. క్రీస్తు దయ్యాల నుండి విడుదలనిచ్చి కేకలు ఆపించి సాక్షులుగా పంపారు.

4. మత్తయి 9:27, యేసు పరిచర్యలో సాగిపోవుచుండగా యిద్దరు గ్రుడ్డివారు, దావీదు కుమారుడా కనికరించండి అని కేకలు వేసారు. “ఇది చేయగలనని మీరు నమ్ముచున్నారా అని అడిగారు. వారి కేకలు గెలిచాయి. కన్నులు ముట్టి స్వస్థపర్చారు. మత్తయి 20:31, యిద్దరు గ్రుడ్డివాళ్ళ కేకలు విని శిష్యులు ఊరకుండుడి అని వారిని నిరుత్సాహ పర్చారు. ఒక్కొక్కసారి మన స్వకీయులు, స్నేహితులు మన విశ్వాసాన్ని తృణీకరించి నిరుత్సాహాన్ని

కల్గిస్తారు. లూకా 4:34, మరి బిగ్గరగా కేకలు వేసి గెలవాలి. సూటిగా క్రీస్తు ప్రశ్నించారు. మీకే మి చేయగోరుచున్నారు? మన గుండెల్లో నుండి వెలువడే కేక యదార్ధంగా ఉండాలి. నీవు అడిగే ప్రశ్న సూటిగా ఉండాలి. అప్పుడే కనికరం పొందే అర్హత కల్గి ఉంటావు.

5. మత్తయి 21:15, మార్కు 11:10, మట్టలాదివారం జనులు కేకలు వేశారు. జయం జయం అని అరిచారు. ఆ కేకలు చూచి చిన్న పిల్లలపై మండిపడ్డారు. స్తుతికేకలు వేయువారి హృదయాన్ని చూచే దేవుడు రాళ్ళు కేకలు వేస్తాయి అని అన్నారు.

6. మత్తయి 25:7, బుద్ధిగల కన్యకలు, బుద్దిలేని కన్యకలు ఉపమానంలో ఇదిగో పెండ్లి కుమారుడు ఎదుర్కొన రండి అని కేక వినబడింది. సిద్దపాటు లేకపోతే నిద్రమత్తులమై యున్నామా? స్త్రీలు సిద్దెలను వెదకుటలో నిర్లక్ష్యం చేస్తూ ఆఖరు సమయంలో నూనె కోసం పరిగెడుతున్నామా? చూచుకోవాలి.

7. మత్తయి 27:24, మార్కు 15:34, యోహాను 19:15, సిలువ మరణ సమయంలో సంహరించుము అనే కేకలు వేయగా ఎందుకని? అంటే సిలువ వేయుమని మరి ఎక్కువ కేకలు వేసారు. నేటికి ఎందరో భక్తులు కేకలు వేస్తూ టీ.వి.లలో ప్రసంగాలు మమాసభలలో, సండేస్కూలు, సంఘాలలో వేస్తున్న కేకలు వింటున్నామా? కేకలు వినే చెవులున్నాయా? మంద మతులుగా ఉన్నామా?

8. మార్కు 3:11, అపవిత్రాత్మ పట్టినవారు సాగిలపడి దేవుని కుమారుడా అని కేకలు వేసారు. మార్కు 10:46, బర్తిమయి గ్రుడ్డివాడు దావీదు కుమారుడా కేకలు వేసి పిలిచాడు. నన్ను కరునించమని కేకలు వేసాడు ఆ కేకలు గెలిచాయి. ఎందుకు కేకలు వేసారో గమనించి అవసరం తీర్చేవారు దేవుడు. జాలి, దయ, ప్రేమగల దేవుడు మన కేకలు వింటారు.

9. లూకా 17:13, 10 మంది కుష్టురోగులు యేసు ప్రభువా అని సంభోదించారు. మమ్ము కరుణించుమని కేకలు వేసారు. ఆ కేకలు గెలిచాయి. వెళ్లుచుండగా శుద్ధులైరి.

10. మత్తయి 15:22, మార్కు 7:24, కనాను స్త్రీ యేసు చెంతకు వచ్చింది. సురోఫెనికయ వంశమందు పుట్టిన గ్రీసు దేవస్తురాలు. సీదోనులోని షనికయ ప్రాంతమందలి అన్యురాలు. ఆమె కృంగిపోలేదు నేరుగా క్రీస్తు పాదాలు ఆశ్రయించింది. బాద కుమార్తెది, భారము తల్లిది. బాద్యత తెలిసిన తల్లి గనుక పిల్ల బాద తన బాధగా భరిస్తుంది. తన కుమార్తె బాద తన బాధగా మార్చుకుంది. తన కుమార్తె దుఃఖంలో మూల్గుట మానాలంటే ఆమె తల్లి కేకలు వేయాలి. గొప్ప విశ్వాసానికి స్పందించే దేవుడు కుమార్తెను స్వస్థపరిచారు. ఈమె కేకలు గెలిచాయి

నీవు కేకలు వేసి కరుణించమని ఆ ప్రభుని ప్రార్థించగలవా?

# అన్ని కాలాలలో ఇమ్మానుయేలుగా నున్న దేవుడు నీకు తోడున్నాడు. దిగులేలా?

శోధనలు శ్రమలు ఎదురైనప్పుడు విను వీధుల్లో ఎగిరేపక్షులను చూచి రెక్కలుంటే భారభరిత లోకం నుండి దూరంగా ఎగిరిపోయేవాడిని కోరేవాడు. పక్షి నుండి రెండు సత్యాలు నేర్చుకోవాలి. ఆహారం కంటె ప్రాణం వస్త్రం కంటే దేహం శ్రేష్టమైనది. ప్రాణమిచ్చినాడు పోషిస్తాడు. మత్తయి 6:28, దేవుడు మనల్ని పోషించడం కాదు అలంకరిస్తున్నాడు కూడా, ఆకాశపక్షుల్లాగా, అడవి పువ్వల్లాగా సంతోషంగా సౌందర్యంగా లోకంలో 'నిశ్చితంగా బ్రతకాలంటే ప్రభువు ప్రేమ పరిపూర్ణంగా పొందాలంటే సృష్టిలో ఆహారం కంటె ప్రాణం వస్త్రం కంటె దేహం గొప్పదని గుర్తించాలి. అలా బ్రతకాలంటే ఫిలిప్పీ 4:6, దేనిపై చింతపెట్టుకోరాదు. ఆయన సమస్తమును అనుగ్రహించే దేవుడు.

లూకా 12:6, అయిదు పిచ్చుకలు, రెండు కాసులకు అమ్మబడునుగా, అయిను వాటిలో ఒకటియైనను దేవుని యెదుట మరువబదు. 5 పిచ్చుకలు – 2 కాసులు. 2 పిచ్చుకలు – 1 కాసు ధర. 4 పిచ్చుకలు – 2 కాసులకు కొంటే 1 ఉచిత బహుమానము. ఇద్దరు యవ్వనస్థులు దేవుని ఆజ్ఞకు లోబడి 1 అయితే ఇద్దరు, ముగ్గురు, నలుగురవ్వగలరు. ఇద్దరు దేవుని ప్రేమ సాక్ష్యం. ఈ నలుగురు దేవుని సముఖమందు నిలబడితే ఒకటి ఉచిత బహుమానం. ఇదే చిన్న కుటుంబం తండ్రి, తల్లి, కుమారుడు, కుమార్తె, కుమారుడు ఈ అయిదుగురిలో ఒక్కరైనా దేవుని యెదుట మరువబడరు.

కాలం విలువ తెలిసికోవాలి. కాలానికి మూడు తత్వాలున్నాయి.

1. నిరాడంబరత్వం – నీవు లెక్క చేయని ఈ నాడే నిత్యత్వంలో నిరాడంబరత్వం.
2. ఆడంబరత్వం – పోగొట్టుకున్న నిన్నటి దినమే ఆడంబరత్వం.
3. అయోమయత్వం – నీకు నాకు తెలియని రేపే అయోమయత్వం, నిన్న ఆడంబరత్వాన్ని అనుభవించలేవు. అయోమయత్వాన్ని అర్థం చేసుకోలేవు. ఆనందించి అర్థం చేసుకొనేది నేడే అనే నిరాడంబరత్వమే.

నేడే... నేడే.... నేడే.... రక్షణ దినం. 2 కొరింథి 6:2, ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూల సమయం నిన్నటి కంటే రేపటి కంటే నేడు ప్రధానం. నేడు నిన్నటి స్వప్నం రేపటి స్మృతి. గతం స్మృతిగా భవిష్యత్తు స్వప్నంగా మిగులుతుంది. నిన్నటి స్మృతిలో పాఠాలు నేర్చుకుంటూ, రేపటి స్వప్నంలో బాటలు మలచుకుంటున్నాము. భవిష్యత్తు మీద ఆశయే ఆశయం.

**కాలం నిత్య నూతనం :** ప్రతి క్షణంలోని అనుభవం నూతనం.

1. ప్రతి పుష్పంలోని పరిమళం, ప్రతి కోయిల కంఠంలోని మాధుర్యం, ప్రతి ఋతువులోని పరిణామం, ప్రతి బ్రతుకలోని తీయదనం. మానవుడు హృదయ పరివర్తనలో నూతన జన్మ పొందాలని, నూతన సృష్టికి సాక్షిగా ఉండాలని దేవుడు కోరుతున్నాడు. అందుకే నూతన తరుణములిస్తున్నాడు.

2. కాలం క్షణాలు దినాలు, యుగాలు తరబడి దొర్లిపోతాయి. నిత్య జీవం నీలో ఉన్నందున నీలో నిత్య జీవంపై నీకు నిరీక్షణ ఉంది.

3. నూతన సంవత్సరంలో నూతనత్వం నీలో ప్రవేశించిన నీ దినము నూతనం లౌతాయి.

4. నూతన తలంపులు నూతన సిద్ధాంతాలలో కాదు నూతన జన్మతోనే నీ బ్రతుకు నూతనమవుతుంది.

5. పాప పశ్చాత్తాపంతో యేసు క్రీస్తు రక్షకునిగా అంగీకరించి దేవుని యందు విశ్వాసము నూతన జన్మ.

కాలం ధ్యానం మధ్య కాకి అరుపు, కావ్ కావ్ ఉదయానే మన కాలాన్ని సూచిస్తూ లేపేవి కోడి, కాకి మాత్రమే. కావ్, కావ్ అరుపు మానవుని మేల్కొలుపు.

1. భోగభాగ్యాలు, సిరి సంపదలు శాశ్వతము కావ్ కావ్ కావ్ (కావు)

2. అంద చందాలు, తెలివి తేటలు, ఎన్నదగినవి కావ్ కావ్ కావ్ (కావు)

3. మేడమిద్దెలు బంధు బలగాలు స్థిరములు కావ్ కావ్ కావ్ (కావు)

4. తల్లిదండ్రుల ప్రేమ నీడ వలె తరిగిపోవును, కన్న బిడ్డల ప్రేమ కలగా మిగులును శాశ్వతము కావ్ కావ్ కావ్ (కావు)

5. బంధు మిత్రులు ప్రేమ వెలుగున్న ప్రేమ దీపం నూనె ఉన్నంత కాలమే వెలుగునిచ్చి ఆరిపోవును అవన్నీ స్థిరము కావ్ కావ్ కావ్ (కావు)

6. భార్య భర్తల ప్రేమ వికసించిన ప్రేమ పుష్పము, వాడిపోయి రాలును త్వరలో మోడుగా మిగిలిపోవును. ఏదీ స్థిరము  కావ్ కావ్ కావ్ (కావు)

ధరలోని ప్రేమలన్నియు స్థిరము కావ్ కావ్ కావ్ (కావు). కల్వరి ప్రేమయే స్థిరము కావ్ కావ్ కావ్ (కావు) స్థిరమైనది క్రీస్తు ప్రేమ.

సాదాకాలము దేవుని తోడు మనకుంది. ఇమ్మానుయేలుగా తోడుగా ఉండి నడిపించే దేవుని హస్తం గట్టిగా పట్టుకో.

# పరిశుద్ధ గ్రంథ పఠనం - పర్వతారోహణం

దైవ వాక్యం సజీవం వాక్యమే దేవుడై, దేవుడే వాక్యమై మనతో మనలో నివసిస్తూ ఉండేది వాస్తవం. బైబిలు విప్పు ప్రార్థనతో, పఠించు శ్రద్ధతో, అప్పగించుకో సంతోషంతో, దేవుడే వాక్యమై జీవాహారమై మన ఆత్మీయ ఆకలిని తీర్చగలడు. వాక్యంచే నిత్యం బద్రపరచబడితే గుండెల్లో వాక్యాన్ని నింపుకొని దివారాత్రులు ధ్యానిస్తూ వాక్యాన్ని గొణుగుతూ సణుగుతూ ఉంటే అదే సర్వసత్యంలోనికి నడిపిస్తుంది. బైబిలు ఎలా ఉపయోగపడుతుంది? ఏ సమయమైన, ఏస్థితికైనా వాక్యం చాలును.

దావీదు చేసిన ప్రార్థనలలో విలువైనది నేను ఎక్కలేనంత యెత్తైన కొండపైకి నన్ను ఎక్కించుము. ఆ కొండే పరిశుద్ధ పర్వతము అదే దైవ సాన్నిధ్యము. నీ గుడారములో అతిథిగా నుండదగిన వాడెవడు? నీ పరిశుద్ధ పర్వతము మీద నివసింపదగిన వాడెవడు? శుద్ధ హృదయం గలవాడే.

క్రీస్తు కూడా వాడుక చొప్పున ప్రార్థన చేసేవారు. మనం వాడుక చొప్పున వాక్యధ్యానం చేయాలి. వాక్యం, ప్రార్థన కవల అనుభవాలు రెండూ కావాలి. యిర్మీయా 4:12 వాక్యం అగ్ని వంటిది, సుత్తివంటిది. హెబ్రీ 4:12 సజీవమైన బలము గలదైన ఖడ్గం కంటెవాడి గలది. యాకోబు 1:23, దీపమై త్రోవకు వెలుగునిస్తుంది. 1 పేతురు 2:1-3, నిర్మలమైనది. కీర్తన 19:10, బంగారు కంటె మేలిమి బంగారు కంటే తేనే కంటే, జుంటె తేనెల ధారల కంటె మధురమైనది.

**ముఖ్య గమనికలు :**

1. బైబిలు పఠనానికి ప్రత్యేక సమయం 10-15 నిమిషాలు కేటాయించాలి.

2. అలసటవల్ల కొన్ని బాగాలు చదవడంలో జాప్యం కావచ్చు. మిగిలిన నెలలో సర్దుబాటు చేసికొని కాస్త చురుకుదనంగా సాగే అవకాశం వెతుక్కోవచ్చు.

3. గణనీయమైన పద్ధతికి కట్టుబడాలి. ఒక్కసారిగా డిసెంబరునెలలో క్రిస్మస్ నాటికి బైబిలు పూర్తిగా చదవడం ముగించిన అనుభవం పరమానందభరితుల్ని చేస్తుంది. యిదే అనుభవంలో ఆరంభించి ముగించిన స్నేహితులతో అనుభవాలు పంచుకోవడము మరింత ఆహ్లాదాన్ని చేకూర్చుతుంది. పర్వత శిఖరాన్ని చేరే పద్ధతులు వేర్వేరు ఉన్నట్లు, అనేక పద్దతులుంటాయి. ఆదికాండంతో ఆరంభించడం లేదా యిష్టపద్ధతిలో క్రొత్త నిబంధన ప్రవక్తల గ్రంధాలు, కీర్తనలు కూడా ఆరంభించవచ్చు. కానీ క్రమాన్ని పాటించాలి. బైబిలు పఠనంతో పాటు అదనపు పుస్తక పఠనం అనుదిన ధ్యానాలు అర్ధవంతంగా చారిత్రాత్మక సత్యాలతో, ఆకర్షనీయమైన పద్ధతిలో బైబిలు తలంపులను ధ్యానం చేయడం ఆత్మీయ జీవితానికి పుష్టినిస్తుంది.

వాక్యమునకు పాపి విన్నపం

1. వాక్యమా, నీ కృపతో నా నడతను శుద్ధపర్చు
నా పాపం యేసు రక్తంలో కడగబడితేనే పవిత్రపరచబతానని
అప్పుడే రక్షణ దొరుకునని తలంచాను.

2. వాక్యమా నాకు నెమ్మది ప్రసాదించు
అశాశ్వతమైన ఈ లోకంలో అడుగడుగున కలవరములు
అనుదినం చికాకులు సమస్యలు, నెమ్మది లేదు నా జీవితానికి

3. వాక్యమా, నాకు తెలివి పుట్టించుము
మానవ జీవితం కన్నీళ్ళు కష్టాలు, అశాంతి, అనారోగ్యం, అసహనంలో
నిన్ను ఆశ్రయించిన నేను ఏమీ కోరుకోవాలో ఏమి తృణీకరించాలో
విచక్షణా జ్ఞానాన్ని సమృద్ధిగా ప్రసాదించు ప్రభూ,

4. సాతాను కుయుక్తితో దుష్టత్వాన్ని పేరేపిస్తూ శక్తి యుక్తులతో
శోధిస్తుంటే, వాక్యమా, నిత్యం నాకు తోడుగా ఉండు

5. వాక్యమా నాలో నీ భయాన్ని పుట్టించు
దేవుడంటే భయంలేని జనాంగాల మధ్య జీవిస్తున్నాను
తప్పులు చేయడం గొప్పని భావించే తరంలో ఉన్నాను నేను
యెహోవాయే సృష్టికర్తయని నీ యెడల భయాన్ని కల్గించు

6. ఆకాశమందు నిత్యం నిలకడగా ఉండేది వాక్యమే అని నమ్మే జ్ఞానమివ్వు
నిలకలేని సిరిసంపదలు వెండి బంగారాలు నశించిపోయేవని తెలిసి
నిర్లక్ష్యంగా ఉంటూ, అశాశ్వతమైన వాటిపై ఆశలను పెంచుకునే తరం నాది
వాక్యమా నా అజ్ఞానాన్ని తొలగించు

7. వాక్యమా, నన్ను దయతో ధైర్యపరచు
లోకపు సాంప్రదాయాలతో సతమతమౌతూ కృంగిపోతూ శక్తిలేక
మనోధైర్యం లేక నిరాశల మధ్య వలయంలో చిక్కుకున్న నన్ను ధైర్యపరచు

8. వాక్యమా నన్ను నిత్యం నడిపించు
నా ఆలోచనలో దుష్టత్వం, నా ప్రవర్తనలో చెడుతనం
సాతాను క్రియలు పూర్తిగా తొలగించి
దేవునికి ప్రీతికంగా ఎలా జీవించాలో నడిపించు.

(సాక్షిలో, శ్రీమతి సరోజినీ లాజరస్‌గారి గేయానికి కృతజ్ఞతతో .....)

# రండి, రండి చూడండి

క్రీస్తుతో స్వల్ప సంభాషణ, వ్యాధితో బాధతో జీవించిన సమరయ స్త్రీ బాగైన స్త్రీగా, Well Woman బావి దగ్గర స్త్రీగా ప్రసిద్ధిగాంచింది. గుండెల్లో బాధలు, గాథలు దాపరికం లేకుండా చెప్పుకుంది. క్రీస్తు అనుగ్రహాన్ని పొంది. దివ్య ప్రేమతో తన గ్రామస్తులకు యేసు ప్రేమకు పరిచయం చేసింది. సమర్ధవంతమైన క్రీస్తు సాక్షులుగా జవించాలంటే నిజాయితీగా మనలను గూర్చి ఒప్పుకోగల్గాలి. అప్పుడే దేవుని కృప ఆవరించి రక్షణానుభవాన్నిస్తుంది. మొదటిగా నిన్ను గూర్చి నీవు తెలిసికో, నేనెవర్ని? మన జవాబును బట్టి మన నిజ స్థితి స్పష్టంగా తెలిసికోవచ్చు.

యోహాను 4:5, సమరయలో సుఖారను ఊరిలో యాకోబు బావి వద్ద యేసు ప్రశ్నకు జవాబు "యూదుడవైన నీవు సమరయ స్త్రీనైన నన్ను దాహమున కిమ్మని యేలాగు అడుగుచున్నావు" అని యేసుతో సంభాషించెను.

దేవునితో మనస్సు విప్పి మాట్లాడ వలసి వచ్చినప్పుడు హృదయంలో ఘోరమైన వ్యాధి వివరాలు చెప్ప తప్పదు. సాధారణ స్త్రీ ఆమె లోపల ఆరాధన గూర్చిన సద్భావం, ఆత్మీయ అవసరత గూర్చి ముచ్చటించింది. దీనిని బట్టి చదువరీ, నీలో ఏ తృష్ణ ఎట్లుందో గ్రహించావా? ఏనాడైనా యేసుతో స్పష్టంగా చెప్పుకున్నావా? నేడే అనుకూల సమయం. మనస్సు విప్పి ప్రార్థన ద్వారా నీ హృదయాన్ని కుమ్మరించు. చదవడం, ఒక్కక్షణం ఆపు. యేసు సంధించు? అలసిన వారికి నెమ్మది, నలిగిన మనస్సుకు ఊరటనిస్తారు.

క్రీస్తు సంభాషణతో వచ్చిన మార్పు ఏదనగా నీటి కుండతో వచ్చి ఆరాధించే స్థాయికి ఎదిగింది. దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెను. ఆరాధించుటలో నిజాయితీని కనపర్చిన వెంటనే నూతనంగా తాజాగా పరిశుద్ధాత్మ శక్తి ప్రభావం ప్రవాహం మనలను నిజంగా స్పర్శిస్తుంది. ఆ ప్రార్థన, ఆరాధనతో మన హృదయం విరిగి నలిగినదై మన అంతరంగిక గాయాలు, బాధ, కోపము, నిరుత్సాహాలు అన్నీ బయటకు వచ్చేస్తాయి. బయటకు కనబడే బలహీనతలే కాదు, లోపలున్న రహస్య పాపాలు బాధలు గూడు కట్టిన భయాలు బాధలు వచ్చేస్తాయి. నిజమైన ఆత్మీయ ఆరాధన సత్యమునకు నడిపిస్తుంది, వాస్తవానికి దారి తీస్తుంది. సమరయ స్త్రీ క్రీస్తు సహవాసంతో అశాంతిలోనున్న తన గతాన్ని సవరించుకొని యేసుతో శాంతిని పొందింది. సహజంగా నీరు దప్పిక తీర్చగలదు గానీ జీవజలాలు ఆత్మీయ దప్పిక తీరుస్తాయి. ఆమె తన పాప జీవితాన్ని అంగీకరించి క్షమాపణ పొందిన అనుభవం క్రీస్తుతో పయనానికేమి ఆటంకం కల్గించలేదు.

దాహము గొన్న క్రీస్తు దాహం తీర్చుకున్నట్లు వ్రాయబడలేదు గాని, క్రీస్తు ఆమెతో ఒక్కొక్క మెట్టు ద్వారా సంభాషణను పొడిగించి వివరాలు సేకరించి హృదయాంతరంగంలో లోతును గ్రహించడానికి ప్రయత్నం చేసారు. ఆ సమరయ స్త్రీ సృష్టికర్త ఆత్మ సంధించింది. అప్పుడే వాస్తవంతో నిజ ఆరాధన ఆరంభమయింది. స్వచ్ఛందంగా యిచ్చిన సాక్ష్యము. యోహాను 4:29, మీరు వచ్చి నేను చేసినవన్నియు నాతో చెప్పిన మనుష్యుని చూడుడి ఆయన క్రీస్తు కాడా? అని సాక్ష్యమిచ్చింది. ఆమె సాక్ష్య ప్రభావం ఆ గ్రామస్తులను తీవ్రంగా కదిలించింది. వెంటనే పరుగున వచ్చి క్రీస్తు ప్రేమను రుచి చూచారు. ఆ స్త్రీ యొక్క మాటను బట్టి ఆ ఊరిలో అనేకులు ఆయన యందు విశ్వాసముంచారు. యేసును చూచినప్పుడు మాత్రమే ధైర్యముతో సాక్షులముగా నిలుస్తాము. బలమైన సాక్ష్యం ద్వారా ఆమె బావి వద్ద స్త్రీ గాని బాగైన స్త్రీగా మారింది. ఆత్మతో నింపబడితేనే సమర్ధవంతులమైన సాక్షులము కాగలము.

సమరయ స్త్రీ క్రీస్తుతో సంభాషణ ద్వారా తన జీవితంలో కలిగిన ముఖ్యమైన ధేయము మారింది.

స్త్రీల సమాజాలలో చేరినప్పుడు మనస్సు విప్పి హృదయంలో వేదనలు వివరించి చెప్పుకొని ప్రార్థనాపూర్వకంగా ప్రభువు దగ్గర విజ్ఞాపన చేయి పద్ధతులు ప్రోత్సహించగల్గితే సమరయ స్త్రీవలె గొప్ప సాక్షులు కాగలరు.

# మానవ హృదయ దర్పణం

**మానవ హృదయ స్థితి ఘోరమైనది. అయినా దేవుని ఉన్నతమైన ప్రేమ క్షమాపణ ఉంది. ప్రేమతో క్రీస్తుకు దగ్గరై దీనంగా ప్రార్థించాలి. హృదయ స్థితి తెలిసికోవాలి. మనుష్యులు పై రూపాన్ని లక్ష్యపెట్టుదురు గానీ హృదయాన్ని చూచువాడు దేవుడే.**

## మానవుని హృదయ దర్పణం

**నెమలి :** అందమైనది. పింఛము విప్పి నాట్యం ఆడుతుంది. 1000 ఈకలు గలది. అతిశయము కల్గి ఉంటుంది. జ్ఞానమును బట్టి, తలాంతుని బట్టి, ధనమును బట్టి అతిశయము. గర్వంతో యితరులను చులకనగా చూస్తాము. మనకున్నవే ప్రభువు వల్ల కల్గినవి అని తలంచి స్తుతించాలి. విధేయత కల్గి ఉండాలి.

**కప్ప :** వర్షం వచ్చినప్పుడు బెక బెక మంటుంది. రెండు రకాలు చప్పుడ్ల శబ్దాలు చేయును. వ్యర్థ మాటలకు అబద్దాలకు గుర్తు. ఊరికే వాగ్వాదాలు, విమర్శలు, నోటి నిండా మాటలతో యితరుల సమయాన్ని వ్యర్థపరుస్తారు. నాలుక అగ్ని, ప్రమాదాలు, కష్టాలు నాలుకతోనే. 25,000 మాటలు రోజులో మాట్లాడితే 10,000 మాటలు అనాలోచనగా మాట్లాడతాము. అయితే మౌనంగా ఉండడం నేర్చుకోవాలి. దీనికి మన శక్తి చాలదు. కాబట్టి దేవుని శక్తిని ఆశ్రయించాలి.

**పాము :** పగ ప్రతీకారం చేయాలనే వాంఛ గలది. కోపం, పగ మనస్సులో ఉంచుకొనే స్వభావం మంచిదికాదు. విరోధుల్ని క్షమించాలి. అపకారం మనస్సులో ఉంచుకోరాదు. ఆధ్యాత్మిక బలం సంపాదించుకోవటానికి అనుదినం వాక్యం చదవాలి. వ్యాక్యానుసారంగా జీవించాలి.

**ఎలుక :** సోమరితనం, తిండిబోతు తనము గలది. 100 సం॥రాలు 12 క్వింటాళ్లు తింటుంది. 10 Waste రెట్లు చేస్తుంది. ఆహారం ఎక్కువ జబ్బు తక్కువ. సోమరి హృదంలో పాపం ఉంటుంది. లంఛాలుపై ఆధారపడక దేవునిపై ఆధారపడాలి. అన్ని రీతులుగా దేవుడు మనకిచ్చిన సమయాన్ని సద్వినియోగం చేయాలి.

**పంది :** పంది మురికి, అపవిత్రతకు గుర్తు. వివాహ బంధములో పవిత్రత కావాలి. దేహాన్ని దేవాలయంగా కాపాడుకోవాలి.

**రాబందు (డేగ) :** నీచమైన, కుళ్ళిన మాంసం తింటుంది. దురాలోచనలు, కల్పనలు, చెడ్డ ఆలోచనలు వీటిని బట్టి దేవుడు నొచ్చుకుంటాడు. శరీరాశ, నేత్రాశ, జీవపుడంబంకు దూరం కావాలి. ప్రశాంతమైన తలంపులతో నిండిన హృదయ త్యాగ పూరిత దేవుని తలంపులతో నిండి గొప్ప హృదయంలో గొప్పగా దేవుడు దీవించే జీవితాన్ని పొందగలరు.

**ఏనుగు :** మదించిన స్థితి, క్రొవ్విన స్థితి గలది. శరీరమును బట్టి దేవున్ని స్తుతించు వారముగా, దేవుని మహిమార్ధమై జీవించు వారముగా ఉండాలి.

నక్షత్రం, సిలువ, పావురము మొదలగునవి నూతన జీవితము. గుళ్ళు, గోపురాలు, కొండ మెట్టలకు వెళ్లేపని లేదు. ఆత్మ స్వరూపి, సత్య స్వరూపి హృదయంలో ప్రతిష్టించుకోవాలి. నవీన స్వభావంలో సాక్షిగా జీవించాలి. పాట ॥ యేసు లాగా ఉండాలని, యేసు తోనే ఉండాలని, యేసులో నిలవాలని, లోకాన్ని జయించాలని, యేసుతో ఆనందించాలని యాత్ర ముగించే వేళ ఆరోహణమవ్వాలని క్రీస్తు యేసులో సింహాసనం పైకెగసి కూర్చోవాలని.

**పావురము :** పక్షులకు చాలా ప్రాధాన్యత ఉంది. దేవుని పవిత్రకార్యార్థమై ప్రముఖ పాత్రవహించిన విధము వాక్యపు వెలుగులో కన్పిస్తుంది. నల్లపావురము శుభప్రదమైన ఆనవాలు తెచ్చింది. పచ్చని ఒలీవ ఆకును పావురము తన ముక్కున కరిచి తెచ్చింది. అదే ఆదరణ సందేశము. అది 8:11, నీరు తగ్గిందనేగుర్తును యజమాని పంపగానే విధేయతతో సేకరించిన పచ్చని ఆకు నిరీక్షణ నిచ్చింది. మనము కూడా దేవునికి విదేయులమై లోకమందు క్రొత్తదనమును గూర్చి అచిరకాలమునందే సేకరించి యజమానుడైన క్రీస్తునకందించాలి.

పక్షులు, కీటకాలు జంతువులు మానవునికి నేర్పించే విలువైన పాఠాలు యోబు 12:7, ఆకాశము పక్షులను విచారించుము అవి నీకు తెలియజేయును. సోమరి చీమల యొద్ద జ్ఞానాన్ని తెచ్చుకో. బిలాముతో మాట్లాడిన గాడిద పాముల వలె వివేకంగా ఉండండి. పావురాల వలె నిష్కల్మషంగా ఉండండి. దేవుని కాపుదల కోడి తన రెక్కల క్రింద ఎట్లు కాచునో అట్లుకాచు దేవుడు.

యెహోవా కొరకు ఎదురుచూచువారు పక్షిరాజు వలె రెక్కలు చాచి ఎగురుదురు. పక్షి రెక్కల మీద మోయు నట్లు మిమ్ములను మోసాను. గూడు చెదర్చి రెక్కలతో ఎగురుట నేర్పునట్లు మీకు ఆత్మీయ అనుభవాలిస్తున్నానని దేవుని గ్రంథం చెప్తుంది. గాడిదపై ఎక్కిన క్రీస్తు ఘనత. అట్టి ధన్యత నీకు నాకు కావాలనే నా ఆశయం. పరిశుద్ధ గ్రంధములో జీవరాసులకు చాలా ప్రాధాన్యత ఉన్నది. గాలి నీరు ఆహారము విశ్రాంతితోపాటు భూఫలము, గర్భఫలము పశువులు, పక్షులు యింకను అనేకములు దేవుడిచ్చిన జీవన అవసరతలు సృష్టి యంతటి వెనుక ఒక మహోన్నతమైన దైవ హస్తము తేటగా కన్పిస్తుంది.

**చీమ :** సామెతలు 30:24, బలము లేనిది. వేసవిలో ఆహారము సిద్ధపరచుకొనును. కాలమును గుర్తించు జ్ఞానము కలది దానిని బట్టి ఆహారము భవిష్యత్తు కొరకు ముందు

చూపుతో సిద్ధపరచుకొనును. సోమరి చీమ వద్దకు వెళ్ళి జ్ఞానం నేర్చుకోమని సలహాయిచ్చాడు సొలోమోను. దివిటీలతో నూనె సిద్ధపర్చుకొనిన బుద్ధిగల కన్యలకలతో పోల్చవచ్చు. చీమ తనకు మించిన బరువు మోస్తుంది. క్రమము గలది, సంఘజీవి. మానవులు ఆయా కాలాలలో సోమరులుగా ఉంటున్నారని శరీర సోమరిస్థితికాక ఆత్మీయ సోమరి స్థితి మరింత చెడ్డదని గుర్తించాలి.

సామెతలు 15:19, సోమరితనం ముళ్ళకంచె. ఆధ్యాత్మిక సోమరితనం గలవారు ముళ్లలోకి వెళ్తున్నారు. బాతాకానీ తగ్గించి దైవ విషయాలు మాట్లాడుతూ అవిశ్వాసులతో విజ్జోడుగా ఉండక చీమ వలె చురుగ్గా క్రమంపాటించాలి. సోమరి తనం వల్ల దైవ బలాన్ని ప్రార్థనా శక్తిని కోల్పోయి సైతానుకు దాసులమై అది మనలను బలహీనపర్చి ఆత్మీయ పతనాన్ని కల్గిస్తాడు. సోమరి మనస్సు సాతాను కర్మాగారం. దావీదు ఖాళీగా ఉండి పాపంలో పడ్డాడు. దేవుని వాక్య ధ్యానం మనకు ఆత్మీయ పరిపూర్ణులను చేయగల సామర్థ్యం కలుగజేస్తుంది.

**మిడతలు :** మిడతలకు రాజులేడు. అయినను అవన్నియు పంక్తులు తీరిసాగిపోవును. వాటి వెనుక కాళ్ళ రెక్కలు రాసుకొనుట వలన కలుగు శబ్దమును బట్టి గ్రహింపు గలవై ఒకే సమయమున బయలుదేరుచున్నవి. చెవులు శబ్దాల కొరకు కనిపెడ్తాయి. చెవులు గలవాడు వినునుగాక. అంటే వినుట వలన విశ్వాసం కల్గుతుందని. మనం మిడుతల నుండి నేర్చుకోవాలి. గాలి పయనించు దిశలో పయినిస్తాయి. అనగా దైవచిత్తానుసారంగా విశ్వాసులు సాగిపోవుటకు సూచననిస్తుంది. ఆత్మ స్వరూపియగు దేవుడు విశ్వాసులను నడిపిస్తున్నాడు.

**సాలెపురుగు :** సాలెపురుగు అందమైన గూడు సున్నితంగా నిర్మించుకోగలదు. చక్కగా అల్లిన యిల్లు కడుతుంది. స్వార్థపరులై దాగిన క్రైస్తవులు సేవాదృక్పదం లేనివారు. చక్కని యిండ్లు, కళాత్మకంగా నిర్మించుకొని సమర్థవంతంగా పనులు చేయగలరు. డబ్బుతో ఎవరినైనా సంపాదించగలమనే ధీమా. రాజుల గృహంలో గూడుకట్టగలదు. కాని ఐహిక ఆస్థిపాస్తులు లోకమిచ్చే సంపదలన్నీ తాత్కాలికాలే. త్వరలో కూలి పోతాయి. అక్షమైన స్థిరాస్థి చిమ్మెట కొట్టుకొని ఆపై పరలోకంలో నివాసాలు యిండ్లు ఉండాలనే ఆధ్యాత్మిక జ్ఞానంతో ప్రతి క్రైస్తవుడు నింపబడాలి.

**జలగలు :** జలగలు నీటిలో నివసిస్తాయి. నెమ్మదిగా అల్లరిలేకుండా ఉన్నట్లే ఉండి రక్తం పీల్చి, తర్వాత ప్రాణాన్ని తీసేస్తాయి. చిన్ని చిన్ని సమస్యలు విశ్వాసికి జలగలాపట్టుకొని పీడించి విశ్వాస జీవితాన్ని బాధిస్తాయి. కొందరు నెమ్మదస్తులుగా కన్పిస్తారు గానీ, రక్తాన్ని పీల్చి శక్తిహీనుల్నిచేయగలరు.

**ఎంద్రకాయ (పీతలు) :** రెండు ప్రక్కలూ నడువగలవు. లోకం వైపు దేవుని కార్యాలవైపు నడిచే నేర్పుగలది. ఆహారం కొరకు కీటకాల్ని అతి నేర్పుతో బంధించగలదు. చాలా మంది క్రైస్తవ విశ్వాసులకు ద్వంద్వ మనస్సుతో క్రీస్తు వైపు పయనిస్తూనే లోక బంధాలకు లోనై ఏకాగ్రత కోల్పోతారు. స్థిరులుగా గురి చూస్తూ యేసు వైపు సాగిపోవుటకు ప్రయత్నించాలి.

**నత్త :** పై పెంకు చాలా గట్టిగా ఉండు జీవి. కొందరు స్థిరులుగా గట్టివారిగా కన్పిస్తారు. కాని లోపల చాలా సున్నితమైన మనస్సు కల్గి ఉంటారు. అత్యల్ప విషయాలకు నొచ్చుకొని బాధపడతారు. ముఖం చిన్న పుచ్చుకుంటారు. ప్రయోజనకరమైనవే గానీ అట్టివారిలో జాగ్రత్తగా మెలగాలి.

**సీతాకోక చిలుక :** గొంగలి పురుగు నుండి శీతాకోక చిలుక స్థితికి రావాలంటే ఎంతో ఓర్పుతో నిరీక్షనతో రెప్పపాటున అందమైన విలువైన శీతాకోక చిలుకగా మారిన స్థితి క్రీస్తులో పునరుత్థాన శక్తిని పొంది రెండవ రాకడలో ఎగురగల్గే క్రైస్తవ జీవితాన్ని సూచిస్తుంది. గత జీవితం పాత రోత గొంగళిపురుగు స్థితి నుండి నూతన జన్మంతో అందమైన మనస్సులో శీతాకోక చిలుకల్లా ఆకాశంలో విహరించే రీతిగా క్రీస్తుప్రేమలో ఎగురగలం.

**ఊసరవల్లి :** ఊసరవల్లి పరిసరాలను బట్టి రంగు మార్చుకోగలదు. మాటలు మార్చి ప్రవర్తించే వారిని ఊసరవల్లి అంటారు. ఏ ఎండకా గొడుగు పట్టే వారుంటారు. వీరికి స్థిరమైన అభిప్రాయాలుండవు. గుంపులో ఒక మాట, ఒంటరిగా ఉన్నప్పుడొక మాట మాట్లాడుతారు. చాలా మందికి ధైర్యం ఉండదు. తప్పులు ధైర్యంగా ఒప్పుకోలేరు. మంచికి నిలబడలేరు నిజం మాట్లాడటానికి వెనుకాడేవారు పనిలో తప్పించుకొని తిరిగే వారుగా ఉంటారు. నిజ క్రైస్తవునిగా జీవించాలంటే అభిప్రాయంలో తేడా రాకూడదు. మాటలో సూచక క్రియలో ఆచరణ ఒకటై ఉండాలి.

**చేపలు :** చేప క్రైస్తవుల పురాతన సంకేతనం ఇక్తుస్. గ్రీకు పదము చేప అని అర్థం. రహస్య క్రైస్తవుల గుర్తు. (IXOYS)

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| I | = | INOODUS | = | యేసు | = | JESUS |
| X | = | XPLOROS | = | క్రీస్తు | = | CHRIST |
| O | = | OEOU | = | దేవుడు | = | GOD |
| Y | = | YIOS | = | కుమారుడు | = | SON OF GOD |
| S | = | | = | రక్షకుడు | = | SAVIOUR |

యేసు క్రీస్తు దేవుని కుమారుడు రక్షకుడు.

1. చేప గర్భంలో మూడు రోజులు యోనా ఉన్నట్లు క్రీస్తు సమాధిలో ఉండి లేచారు. 2. అరషెకిల్ పన్ను కట్టుటకు సహాయపడంది. 3. 5 వేలమందికి ఆహారానికి 5 రొట్టెలు, 2 చేపలు ఉపయోగపడ్డాయి. యేసు శిష్యులు మనుష్యులను పట్టుజాలరులుగా మారాలని క్రీస్తు ఆశ. చేప తదేకంగా కళ్ళతో చూస్తూ ఉంటుంది. ఎవరినీ పట్టించుకోదు. బ్రతికిన చేప ఎదురీదుతుంది. చచ్చిన చేప ప్రవాహానికి కొట్టుకుపోతుంది. క్రైస్తవ విశ్వాసి సమస్యలకు ఎదురీది జయించాలి. విశ్వాసానికి  గుర్తు చేప.

**రామ చిలుక :** జోష్యం చెప్తుంది. చిలుక పలుకులు పలుకుతుంది. అందమైన పక్షి. గూడులో దాక్కుంటుంది. కొందరు క్రైస్తవులు పైకి భక్తిగలవారై ఉండి శక్తిని ఆశ్రయించక భక్తి మాటలు ప్రసంగాలు బట్టీ పట్టి బ్రతుకు తెరువుకోసం దేవుడి వాక్యాన్ని వల్లించే వారికి సూచన. అలా ఉండరాదు.

**కోడి :** కోడి కోలాహలంతో కాలాన్ని ఉదయాన్నే తెలిపి, మేల్కొలుపుతుంది. కోడి పెట్టిన గ్రుడ్లుపై జాగ్రత్తతో పొదిగి పిల్లల నిస్తుంది. కోడి మాంసం రుచినిస్తుంది, ఉపయోగిస్తుంది. పేతురు మేల్కుల్పుకై వాడబడింది. కోడి రెక్కల నీడ దేవుని సంరక్షణను సూచిస్తుంది. శత్రుబారినుండి కోడి తన పిల్లలను చాలా చక్కగా కాచుకుంటుంది. క్రీస్తు సంరక్షణలో సైతాను నుండి దాచబడి భద్రపరచ్చబడాలి.

లూకా 22:34, పేతురు పశ్తాత్తాపపడుటకు, పేతురును మేల్కొలిపింది. “నీవు నన్నెరుగనని ముమ్మారు చెప్పువరకు నేడు కోడికూయదని నీతో చెప్పుచున్నాననెను” లూకా 22:60–62, కోడి కూసెను, కోడి కూత పేతురు తప్పిదమును గుర్తు చేసింది. కొక్కొరోకో .... కోడి ఎప్పుడైతే కూసిందో ప్రభువు తిరిగి పేతురు వైపు చూచెను సంతాపపడి ఏడ్చెను. కోడి చేసిన పని ప్రతి విశ్వాసికి మేల్కొలుపు కావాలి. కోడి మాంసం మాత్రమే గుర్తుకు రాదు. కర్తవ్యం చక్కగా నెరవేర్చింది. తప్పిపోయిన వారిని మేల్కొలిపింది. అస్థిర, స్థితి నుండి పశ్చాత్తాపంతో పేతురు మేల్కొని స్థిలరుడయ్యాడు.

కోడి కూతతో మాటుమణిగి ఉన్న జనులంతా ఎలా మేలుకుంటారో అలాగే సువార్త కూతతో, కేకలతో పాపపు మాటున అణిగియున్న అనేకులను మేల్కొలుపు పక్షులవలె పని చేయాలి.

**కాకి :** యిర్మియా 16:4, వారి శవము ఆకాశపక్షులకు ఆహారమగును. సామెతలు 30:17, తండ్రిని అపహసించి తల్లిమాట విననొల్లని వాని కన్నులు లోయ కాకులు పీకును. ఆది –15:11, గ్రద్దలు, కాకులు కళేబరము మీద వ్రాలును. కాకి విలువైన జీవముగల పక్షికాజాలదు. దొంగతనానికి గుర్తు. ఎవరి చేతుల్లో తినే వస్తువులున్నా

అపహరించే సహజ స్వభావం గలది. దేవుని ఆజ్ఞకు లోబడి కాకి కూడా దైవజనునికి సహాయపడిన రీతి మనకు ముఖ్యపాఠము. దేవునికి విధేయతయుంచిన ఎట్టి పాపియైన దేవునికి మనుష్యులకు సహాయపడగలడు.

**పక్షిరాజు :** నిర్గమ 19:4, దేవుడు తన స్వాస్థ్యాన్ని పక్షిరాజుగా పోల్చుకున్నారు. యెషయా 40:31, రెక్కలు చూచి పైకి ఎగురుతుంది. అలయదు. తుఫానులో ఎగురుటకు యిష్టపడేది. సూర్యునిలోకి ముఖాముఖిగా చూడగలదు. సామెతలు 23:5, ఎత్తైన కొండమీద గూడు కట్టుకుంటుంది. యోబు 39:27, రాతి కొండమీద నివాసం చేయును. మత్తయి 24:28, తాజా ఆహారము తింటుంది. సహజశక్తిగల పక్షిరాజు తన రెక్కలతో శక్తిని నమ్ముతుంది. పక్షినోటిలో ఆహారాన్ని పసికందులకిచ్చి పోషిస్తుంది. దేవుని నోటి నుండి వచ్చే వాక్యామే మన జీవాహారము. పక్షి రెక్కలతో ఎగురునట్లు విశ్వాసి వాగ్ధానాలనే రెక్కలతో ఎగరాలి.

నిర్గమ 19:4 రెక్కల మీద పిల్లలను మోస్తుంది. నేనే మిమ్ములను మోసేది, ఆదరించెదను అని దేవుడు చెప్పారు. పక్షిరాజు జీవన గమనం విశ్వాస యాత్రకు నిదర్శనము. పక్షిరాజు తల్లిగా ఆపద వచ్చినప్పుడు ఈలవేసినప్పుడు మెళకువగా వాగ్ధానాలు పట్టుకొని తల్లిని ఆశ్రయించునట్లు దేవునిపై ఆధారపడాలి. అలయక పరుగెత్తి సొమ్మసిల్లక నడిచి యహోవా వైపు చూస్తూ సాగిపోవాలి.

**డేగ, రాబందు :** డేగ, రాబందు ఆహార అలవాట్లు అపవిత్రమైనవి. నీచమైన కుళ్ళిన మాంసం తింటుంది డేగ దురాలోచనలకు, చెడ్డ ఊహలకు సంకేతం. ఆది 6:5, శరీరాశ నేత్రాశ, జీవపు డంబం వీటికి దూరంగా ఉండాలి. పక్షులు తలమీద ఎగరకుండా చూచుకుంటూ, తలపై గూడు కట్టుకొనేంత నిర్లక్ష్యం ఉండరాదు. అసూయ, కక్ష్య పొదిగితే గుండెల్లో అది ఆత్మీయతలో దిగజారుస్తుంది. యెషయా 55:7, చెడుతలంపులను మాని యెహోవావైపు తిరిగితే ఆయన జాలిపడతాడు. బహుగా క్షమిస్తారు అని మరువరాదు. ప్రశాంతమైన తలంపులు నింపుకోవాలి. పవిత్రంగా జీవించాలి.

**ఉష్ణ పక్షి (నిప్పుకోడి) :** ఈ పక్షి తన తలభాగాన్ని యిసుకలో దాచిపెడ్తుంది. వాస్తవాన్ని ఎదుర్కొనే సాహసం లేదు. పిరికితనం ఎక్కువ. గొడవలకు దూరంగా సంచరించే మంచి మాదిరి కన్పిస్తుంది. అయితే కొన్ని సార్లు మరీ తప్పించుకొని ఎవరికీ మాట సహాయం కూడ చేయక తప్పించుకొనే స్వభావం మనలో ఉండరాదు. కొన్ని బాధలు ఎదుర్కొనైననూ యితరులకు సహాయపడాలి. నిర్లక్ష్యస్వభావము పనికిరాదు శ్రద్ధతో సంతతిని పెంచాలి.

**గుడ్లగూబ :** ఇది చెడు శకునమునకు సూచన. నెమ్మదిగల నడకగా కన్పిస్తుంది. ఎగురుతుంది కూడా, చాలా తెలివిగలదాన్నని తలుస్తుంది. పెద్దగా అరుస్తుంది. చాలా మంది దీని లక్షణాలు అనుకరిస్తారు. కలుపు మొక్కల వలె చిరాకుకల్గించే రీతిగా

నిరుపయోగంగా జీవిస్తారు. ఉచిత సలహాలు తెగ అరుస్తూ గంటలు తరబడి సమయం వెచ్చించి యితరుల సమయాన్ని వ్యయం చేస్తారు. కాలం సద్వినియోగం చేసి కోవాలంటే గుడ్లగూబ వంటి వ్యక్తులను గుర్తించి వారికి దూరంగా ఉండాలి.

**ఎద్దు :** ఎద్దు శ్రమకు గుర్తు. సౌలు రాజుగా పిలువబడినప్పుడు ఎద్దులతో పనిచేయిస్తున్నాడు. ప్రకటన గ్రంథములో ఎద్దు నాలుగు రూపాలలో ఒకటి. ఎద్దు తన కామందును గుర్తెరుగుతుంది. వెంబడిస్తుంది. ప్రతి విశ్వాసి సోమరులుగా ఉండక ఎద్దును పోలి కష్టించి విరామము ఎక్కువగా తీసికోక శ్రమించాలి. యజమానికి లోబడి, యజమానిని గుర్తించి విశ్వాస యాత్రలో విజేతలు కావాలి.

**ఒంటె :** లేవి 11:4, ఒంటె నెమరువేయును గాని దానికి రెండు డెక్కలు లేవు. అది అపవిత్రము అయితే ఒంటె మోకాళ్లున్న విశ్వాసికి గుర్తు. ప్రార్థనాపరుడైన హైడ్‌కు పేరు. సహనానికి ఒంటె పెట్టింది పేరు. ఎడారి గమనంలో ఓర్పుగా ప్రయాణీకులను మోసుకొని వెళ్ళగల సమర్థత గలది. దూర ప్రయాణం ఎడారిలో చేయగదు. బరువులు మోయగలదు. ఒంటెను మంచి క్రైస్తవ సేవకునితో పోల్చవచ్చు. దైవ జనుడైన అబ్రహాముకు కుడి భుజమైన ఎలియాజరు, ఇస్సాకు కొరకు భార్యను వెదుకుటలో గుర్తుగా ఒంటెలకు నీరు పోసిన వనితను ఎన్నుకున్నాడు.

ఒంటె ఎడారి ప్రయాణంలో చాల నీటిని త్రాగి నిలువ చేసికోగలదు. ఆ తిత్తిలోని నీటికై ఒంటెలను చంపి బ్రతికిన వారి కథలున్నాయి. ముందు చూపుతో నీటిని దాచుకోగల జ్ఞానం ఉంది. మంచి సమరయుని కథలో ఒంటె ప్రయాణ సాధనంగా గమనిస్తాం. ఈ లోక ఎడారి యాత్రలో విశ్వాస సహవాసిని ఒంటెతో పోల్చవచ్చు.

**కుక్క :** కుక్క విశ్వాసమునకు పేరున్న పెంపుడు జంతువు. శత్రువులను దొంగలను కనిపెట్టగలదు. యింటిని జాగ్రత్తగా కాపలాకాయగలదు. సాధారణంగా విదేశీయులకు కుక్క లేని యిళ్లు ఉండవు. ఎంతో శ్రద్ధతో పెంచుతారు. ఆప్యాయంగా తోక ఆడిస్తూ, నాకుతూ సన్నిహితంగా ఉంటాయి. కుక్క వాంతికి తిరిగి తింటుంది. ఆ అలవాటు మనకు కూడా ఉంది. వదిలివేసిన పాత పాపాల్ని మరలా చేయడానికి తెగిస్తాము. కుక్కతోక వంకర. మార్పులేని అవిశ్వాసిగా ఉండరాదు. విశ్వాసంతో యజమానిని ఆశ్రయించి ప్రభువుతో సహవాసం చేయడంతో కుక్కను గమనించడం మంచిది.

**గాడిద :** యేసు కోరుకున్న జంతువు. 1. మూర్ఖపు స్వభావం గలది. తన దృష్టి మార్చుకోలేదు. 2 బిలాముకు మానవ భాషలో బుద్ధి చెప్పింది. 3. అబీగయేలుకు లోబడి దావీదు యొద్దకు ప్రయాణముకు తోడ్పడింది. 4. చచ్చిన గాడిద దవడ యెముకతో సంసోను శత్రువును జయించాడు. 5. యేసును మోసిన గాడిదకు వస్త్రాలు పరిచారు.

6. సాత్వీకముగల జంతువు 7. బరువును మోస్తుంది. 8. మార్కు 11:2, కట్టబడి క్రీస్తుకు అంకితమై క్రీస్తును మోసి వస్త్రాలపై నడిచింది. మన స్వభావం గాడిద వంటి దైనను ఆయనను భరిస్తే గౌరవము పొందగలము. 9. గాడిద, సేవను గర్తుకు తెస్తుంది. యిష్టంగా దేవుని సేవాభారాన్ని రక్షణనుభవంతో ఆత్మల భారంతో తగ్గించుకొని ఎన్నో తిట్లు, దెబ్బలు ఎదుర్కునే గాడిద వలె భరిస్తూ దేవున్ని సేవించి తరించాలి. మనలో ఏ గాడిద లక్షనాలున్నాయో చూచుకుందాం. గాడిద క్రీస్తును మోసి ఘనత పొందునట్లుగా జీవిద్దాం.

**గుఱ్ఱము :** యుద్ధ సాహసానికి, ధైర్యమునకు పేరు గడిచింది. అది నిద్రపోయిన జాడ ఉండదు. యుద్ధ వీరత్వంతో ఎప్పుడూ పని చేయటానికి సంసిద్ధంగా ఉంటుంది. కొందరు గుఱ్ఱాలను బట్టి రథాలను బట్టి అతిశయిస్తే దేవుని నామాన్ని బట్టి విశ్వాసి అతిశయిస్తాడు. విశ్వాసులమైన మనలను గుర్రములవలె బలముగలవిగా దేవుడు చేయగలడు. సైతానును కాలుదువ్వి ఎదుర్కొని కాళ్ళ క్రింద అణగ ద్రొక్కి విజేతలముకాగలము.

**కుందేలు :** సామెతలు 30:25, బలములేని జంతువు. శత్రువుపై దాడిచేయలేదు. కాని జ్ఞానము గలది. బండ సందులలో నివాసం. 1కొరింథి 10:4, ఆ దాగిన బండ క్రీస్తే. 104:18, గొప్ప బండలు కొండ మేకలకు ఉనికి పట్టు కుందేళ్లకు బండలు ఆశ్రయ స్థానము. యుక్తిగల కుందేలు పొందిన జ్ఞానం కల్గి ధన్యుడవుకమ్ము. లేవికాండము 11:5, పొట్టి కుందేలు నెమరువేయును, గాని అది అపవిత్రము.

**తాబేలు :** తాబేలు సోమరితనం నిర్లక్ష్యముగా చురుకుదనం లేక బద్దకంగా ఉండు జీవి. తొందర పెట్టినను త్వరపడక ఆలస్యంగా పని చేస్తుంది. తాబేలు తత్వం మనలో కూడా ఉంది. ప్రభువు కార్యం పట్ల నిరాసక్తితో ఉంటారు. అందరితో కలిసి సర్దాగా జీవించాలని ఇష్టపడరు. అతిగా స్వార్ధము, పిరికితనం. తాబేలు, కుందేలు ఆటలో నిదానంగా పాల్గొని జయం కన్పించినా అది తాత్కాలిక ఫలితం గనుక అందరికీ అభిప్రాయాలు పంచి ఆనందపరిచే స్వభావం తాబేలుకు లేదు. తాబేలులోని బలహీనతలు మనుష్యులలో సాధారణంగా కన్పించడం సహజమే. చురుగ్గా అందరిలో ప్రేమతో పంచుకోవాలని లోపలికి ముడుచుకుపోరాదని గ్రహించాలి.

**కోతి :** మానవుడు కోతి నుండే వచ్చాడని సైన్సు చెప్పినా కోతి లక్షణాలు చాలా మనలో కన్పిస్తూనే ఉంటాయి. అనుకరించడం, అసలే కోతి కల్లుత్రాగింది అంటారు. త్రాగుడుకు బానిసై మానవుడని మర్చిపోయి ప్రవర్తించేవారు కొందరు. దొంగ స్వబావం ఉంది. పిల్లల దగ్గర లాగుకొంటుంది కూడ. కోత యితరుల పనులను ఆటంకపర్చి

చిరాకు కల్గిస్తుంది. యితరుల సొమ్ము ఆశించడం దీని గుణం. మనలోని బలహీనతలు గ్రహించి వివేకంగా జీవించాలి.

**రెనో :** అకారణంగా గొడవ చేసే తత్వం. ఆకృతి నడక చిరాకు కల్గిస్తుంది. చాలా మంది యితరుల విషయాల్లో జోక్యం చేసికొని అడగకుండానే సలహాలిస్తూ ముఖమంతా వికారం చేసికొని చిరాకుగా ప్రయత్నించే వారికి గుర్తు. యితరులతో సౌమ్యంగా ప్రవర్తించాలి.

**పిల్లి :** పిల్లి పెంపుడు జంతువు. ప్రేమ కోరుతుంది. ఎలుకలను వేటాడి యజమానికి సహాయపడ్తుంది. పాలు అజాగ్రత్తగా బయట పెడితే త్రాగకమానదు. దొంగ బుద్ధిలో మార్పురాదు. కళ్ళు మూసుకొని ఎవరూ చూడడం లేదని తలస్తుంది. యితరులు తనపై జాలిపడాలనే అరుస్తుంది. "మ్యావ్" అని భావిస్తాము. మనలో కొందరూ అందరూ నన్నే ప్రేమించాలి, నా కష్టాలు వినాలి. నాతో సన్నిహితంగా ఉండాలనే కోరుకుంటారు. పిల్లి సత్ప్రవర్తన కల్గి జీవించడం నేర్చుకోవాలి.

**జిరాఫీ :** జిరాఫీ మెడ చాలా పొడవుగా ఉండే జంతువు. దానిని చూడాలంటే మెడెత్తి చూడాలి. మనలో చాలా మంది డబ్బున్నవారిని ఉన్నత పదవులలో వారినే చూస్తాము. అట్లే గొప్పవారు, అధికారులు పేదవారిని, క్రిందివారిని చూడాలంటే ప్రయాస పడతారు. తగ్గింపు స్వభావం కావాలి. తల బిరుసు స్వభావం తీసివేసికొని తగ్గింపు స్వభావంలో క్రమంగా పైకిరావాలి.

**ఆవు :** ఆవు సాధుజంతువు ఆవు అన్నివిధాల ఉపకారి పాలు వెన్న, జున్ను, మాంసం కొందరికి ఆహారం. పచ్చని గడ్డి తిని తెల్లని పాలిస్తుంది. క్రైస్తవేతరులు అలంకరించి పూజిస్తారు. ఆవువలె అందరి మన్ననలు పొంది ఉపకారిగా సాత్వీకంతో జీవించాలి. గంగెగోవు పాలు గరిటడైన చాలు.

**పొట్టేళ్ళు :** బైబిలులో ఉపయోగించారు 1. మూడేండ్ల పొట్టేళ్ళు, ఆది 15:9, 2. పొదలో పొట్టేళ్ళు, ఆది 22:13, 3. కళంకంలేని పొట్టేళ్ళు, నిర్గమ 29:1,2 4. నిర్దోషమైన పొట్టేళ్ళు, లేవి 9:2 5. ప్రాయశ్చిత్తార్థమైన పొట్టేళ్ళు. సంఖ్యా 5:8, 6. నది ప్రక్కన నిలిచిన పొట్టేళ్ళు, సంఖ్యా 8:4,7. కొండలోయ మీద పొట్టేళ్ళు, కీర్తన 114:6 ప్రతి ఒక్కరము కల్మష్మములేని వాని వలె జీవించాలి.

**చింపాంజీ** : మనిషిని పోలి ప్రవర్తనుంది. రెండు కాళ్లతో కూడా నడుస్తుంది. కొందరు వ్యాధి గ్రస్తులకు తోడుగా ట్రయినింగు ద్వారా జ్ఞానంగా ప్రవర్తించి సహాయపడుతుంది.

**సింహము :** యూదా కొదమ సింహని క్రీస్తుకు పేరు. నీతి మంతులు సింహము వలె ధైర్యంగా ఉంటారు. అయితే పోరాటమునకు ముందుంటుంది. సాతాను కూడా ఎవరిని మ్రింగుదునా అని తిరుగుతంది. దేవుని మాటకు లోబడి దానియేలును సింహపు

బోనులో ఉంచినప్పుడు నోరెత్తలేదు. సింహం ఠీవిగా నిలిచే విశ్వాసి ధైర్యం కల్గి ఉండే స్థితి సూచిస్తుంది. దానిలో ఎదురాడు స్వభావం మాత్రం, మానవుల్లో అభిప్రాయ బేధాలు కల్గినప్పుడు రెచ్చిపోయి పోట్లాడుటకు దిగి యితరులను తీవ్రంగా హాని చేసి బాధించే క్రూర మనస్సుకు సాదృశ్యము.

# ప్రార్థన

1. అన్ని సమయాల్లో దేవున్ని మహిమ పర్చే విధంగా జీవించుట కొరకు
2. ఎందరో అనాధలుగా ఉన్న పసిడి మొగ్గలు కొరకు
3. ఆరాటపడే మనస్సులకు ఊరట నిచ్చుట
4. శ్రమించే బాధితుల కొరకు
5. ఉన్న వాస్తవాన్ని గ్రహించే జ్ఞానం కొరకు
6. ప్రతి చోట నీ సాక్షిగా ఉండుట కొరకు
7. క్షమించే మనస్సు దయ చేయుట కొరకు
8. ఆపద, ప్రమాదాలు నుండి రక్షించుటకు
9. నీ తపనలోనే ఉండుటకు
10. నాలో నీ చిత్తము జరిగించబడుట కొరకు
11. సహనం కొరకు
12. బాధలో ఉన్నవారి కొరకు
13. ఉదార బావంతో ఉండే మనస్సు కొరకు
14. జైలులోని బందీల కొరకు
15. ఒంటరి తనంలో ఆదరణ కొరకు
16. మా యొక్క ప్రయాణంలో క్షేమము కొరకు
17. నీలో నివసించాలనే. తపన కొరకు
18. నీ ప్రేమ రహస్యాన్ని తెల్సుకొనుట కొరకు
19. నా దేహం నీ ఆలయంగా కాపాడదుట కొరకు
20. నేను ఈ లోకంలో మౌనంగా ఉండుట కొరకు
21. వ్యాధిగ్రస్తుల కొరకు
22. కష్టంలో ఉన్నవారి కొరకు
23. ఇతరులను క్షమించే మనస్తత్వం కొరకు
24. నూతన వధూవరుల కొరకు
25. ప్రభువు రాకడలో ఎత్తబడుట కొరకు ప్రార్థించాలి.




ఈ పుస్తకాన్ని రచయిత సోదరి గ్రేస్ విజయగారు తన పెద్దకుమారుణ్ణి కోల్పోయిన
పుట్టెడు దుఃఖములో వుండి కూడ సిద్ధపరచడం ఎంతో ప్రశంసనీయం.

"భూదిగంత ప్రభుని సాక్షులు" అనే ఈ శ్రేష్ఠమైన ఆధ్యాత్మిక గ్రంథం
**శ్రీమతి గ్రేస్ విజయగారి** మరో అద్భుత రచన.

క్రీస్తునందు ప్రియులు శ్రీ సుందరరావు గారు, శ్రీమతి గ్రేస్ విజయగారు
ఆయా ప్రాంతాలు, సంఘాలు పర్యటిస్తూ ప్రభువు సేవలో సమయాన్ని వెచ్చిస్తున్నారు.
**శ్రీమతి గ్రేస్ విజయగారి** కలం నుండి వెలువడిన 20 వ పుస్తకమిది.

పాప బంధకాలనుండి విడిపించబడిన ఒక వ్యక్తి ఇచ్చే సాక్ష్యం ఎంతో ప్రభావం
కలిగి వుంటుంది. బాప్తీస్మమిచ్చు యోహాను గూర్చి చెబుతూ
ప్రభువు ఇలా అన్నాడు - అతడు సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చెను.
నేను మనుష్యుల వలన సాక్ష్యమంగీకరించను గాని మీరు రక్షింపబడవలెనని
ఈ మాటలు చెబుతున్నాను. ఒక వ్యక్తిని మనం అనితో వాదము పెట్టుకోవడం
వలన రక్షించలేము గాని సాక్ష్యమిచ్చుట వలన రక్షించగలం.
ఈ పుస్తకము వ్రాయబడిన సాక్ష్యాలు చదువుతుండగా
మీరూ సాక్ష్యమిచ్చుటకు ప్రేరేపించబడతారు. ఈ పుస్తకం అనేకులకు
రక్షణార్థముగా ప్రభువు చేయాలని ప్రార్థిస్తున్నాను. రచయిత సోదరి గ్రేస్ విజయగారి
కలం నుండి మరెన్నో అద్భుత రచనలు వెలువడాలని ప్రార్థిద్దాం. దైవాశీస్సులు

**డా॥ దేవసహాయం దండల**
ఎడిటర్, స్పందన,
విజయవాడ